26-10Pg1exHMNWJQEV.qxd:26-10Pg1exHMNWJQEV.qxd 1/1/02 6:45 AM Page 1

సండే వార్త ఆదివారం అనుబంధం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

26-10-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 264 పేజీలు: 16 వెల: 8.00

పిహెచ్‌సి డాక్టర్ల సమ్మె విరమణ 2లో

భారత్ గొప్ప ప్రజాస్వామ్య దేశం: మరియా మచాడో 5లో

## ముంచుకొస్తున్న 'మొంథా'



### రాష్ట్రానికి మరో తుఫాను ముప్పు

### ఐదు రోజులు భారీ వర్షాలకు అవకాశం

### గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు అతిభారీ వర్ష సూచన

### తీరం వెంబడి గంటకు 70 కి.మీ వేగంతో ఈదురుగాలులు

**విజయవాడ,అక్టోబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి తుపాను ముప్పు పొంచి ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా నెమ్మదిగా కదులుతోందని చెప్పింది. తీవ్ర వాయుగుండంగా రూపాంతరం చెందే అవకాశం ఉందని పేర్కొంది.ఆ ప్రభావంతో తుఫాన్‌గా పరిణమించే అవకాశం ఉంది. దీని ప్రభావంతో నేటి నుంచి 48 గంటలనుంచి 72 గంటల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆపైన మరో 48గంటల పాటు వర్షాలు కురిసే అవకాశం లేక పోలేదు,. తర్వాత సోమవారం నాటికి నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తుపానుగా బలపడుతుందని ఐఎండీ అంచనా వేసింది. ఇది తుపానుగా మారితే మొంథా (మొన్‌థా)గా భారత వాతావరణ శాఖ నామకరణం చేయనుంది. దీనికి ఈ పేరును థాయ్ లాండ్ సూచించింది. దీని ప్రభావం >>2

ముందు జాగ్రత్త చర్యలతో అప్రమత్తం: సిఎం చంద్రబాబు 2లో

## భారీగా దుబాయ్ పెట్టుబడులు



### రాయలసీమలో పునరుత్పాదక ఇంధనరంగం వైపు పారిశ్రామికవేత్తలు మొగ్గు

### ఏరోస్పేస్, డ్రోన్‌సిటీ, హార్టికల్చర్, సెమికండక్టర్ పరిశ్రమల ఏర్పాటుపై సహకారానికి సిద్ధం

### యుఎఇ పారిశ్రామికవేత్తలకు విశాఖ సదస్సుకు ఆహ్వానం

### టూరిజానికి దుబాయ్ నుంచి ప్రోత్సాహం: సిఎం చంద్రబాబు

**విజయవాడ, అక్టోబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో భారీ పెట్టుబడులను పెట్టేందుకు యుఏఈ (దుబాయ్) ప్రభుత్వం,అక్కడి వాణిజ్య సంస్థలు అత్యంత ఆసక్తిని కన్పరిచినట్లు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. పెట్టుబడులపై అత్యంత ధీమాతో స్వదేశానికి వచ్చినట్లు ఆయన వివరించారు.దుబాయ్ పర్యటనల్లో మూడు రోజులు ఆయా సంస్థలకు మన రాష్ట్రంలో ఉన్న అవకాశాలను వివరించినట్లు తెలిపారు.వారు రాష్ట్రంలో పెట్టుబడులకు అత్యంత ఆసక్తిని చూపించడంతో పాటు మన రాష్ట్రానికి వస్తున్నట్లు తెలిపారన్నారు.తన మూడు రోజుల పర్యటనపై సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదిక పలు అంశాలను ప్రజలకు వివరించారు.ఈ పోస్టుకు అనుసరణగా సీఎం పర్యటనపై సీఎంవో కీలక వివరాలను వెల్లడించింది. సింగపూర్,ఇటు యూఏఈలతో పాటు వివిధ దేశాల్లోని ప్రముఖ సంస్థలను విశాఖలో జరగబోయే పెట్టుబడుల సదస్సుకు వచ్చేలా చూడాలని ఈడీబీ అధికారులకు సీఎం చంద్రబాబు తన పర్యటనల్లో భాగంగా వారితో జరిపిన సమావేశంలో ఆదేశాలు జారీ చేశారు. ఏపీలో పెట్టుబడులకు ఆసక్తి కనపర్చిన సంస్థలకు చెందిన ప్రతినిధులతో నిరంతరం టచ్‌లో ఉండాలని సూచించారు. వచ్చే నెలలో జరగబోయే భాగస్వామ్య సదస్సుకు ఇంకా ఎంతో సమయం లేదని, ఇప్పటి నుంచి ఆ కార్యక్రమాన్ని సక్సెస్ చేసేలా పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. భాగస్వామ్య సదస్సుకు వివిధ సంస్థల ప్రతినిధులు, సీఈఓలతో పాటు వివిధ దేశాల నుంచి ప్రభుత్వ ప్రతినిధులు, నిపుణులు హాజరయ్యేందుకు వీలుగా ముఖ్యమంత్రి వారిని ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రతిపాదనలతో వస్తాం, పెట్టుబడులు పెడతాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు వద్ద పలువురు యూఏఈ పారిశ్రామిక వేత్తలు ఆసక్తిని కనబరిచారు. మూడురోజుల పర్యటనను ముగించుకుని సీఎం చంద్రబాబు బృందం తిరిగి రాష్ట్రానికి చేరుకున్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా యూఏఈ దేశాల్లో సీఎం చంద్రబాబు విస్తృతంగా పర్యటించారు. మొత్తంగా 25 కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వివిధ రంగాలకు చెందిన సంస్థల అధినేతలతో వేర్వే రుగా భేటీలు నిర్వహించారు. అలాగే పలువురు యూఈఏ ప్రభుత్వ ప్రతినిధులు, ఆ దేశంలోని పలువురు మంత్రులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్న అవకాశాలను వారికి ఆసాంతం వివరించారు. ఏయే ప్రాంతాల్లో ఏయే రంగాలను అభివృద్ధి చేస్తున్నామనే విషయాలను సీఎం చెప్పారు. ఉత్తరాంధ్ర కేంద్రంగా ఐటీ కంపెనీలు, ఏఐ రంగం, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో అభివృద్ధికి అవకాశం ఉందని చెప్పారు. ఈ క్రమంలో విశాఖకు గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయనే అంశానికి సంబంధించిన వివరాలను పారిశ్రామికవేత్తలు ప్రత్యేకంగా సీఎం చంద్రబాబును అడిగి తెలుసుకున్నారు.రాయలసీమ జిల్లాల్లో పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులు, ఎరో స్పేస్, డ్రోన్ సిటీ, హార్టికల్చర్, సెమీ కం డక్టర్ వంటి పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నా యని సీఎం వారికి వివరించారు.గోదావరి జిల్లాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలతో పాటు, ఆక్వాకల్చర్ బాగా అభివృద్ధి చెందుతోందని, ఇక్కడ టూరిజానికి పెద్ద ఎత్తున అవకాశం ఉందని వివరించారు. అమరావతి కేంద్రంగా దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేయబోతు న్నామని, అమరావతి, విశాఖ, గుంటూరు, తిరుపతి, రాజమండ్రి వంటి నగరాల్లో రియల్ ఎస్టేట్ రంగానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని సీఎం బృందం వివరించింది. సుదీర్ఘ తీర ప్రాంతం, లాజిస్టిక్స్ రంగంలో అవకాశాలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వేల ద్వారా కనెక్టివిటీ వంటి అంశాలను సీఎం ప్రత్యే కంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో >>2

## ఒకే యేడాదిలో అద్భుత ఫలితాలు సాధించాం

### ఈ దశాబ్దం ప్రధాని నరేంద్ర మోడీదే: సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఒకే ఏడాదిలో సూపర్ సిక్స్ హామీలను విజయవంతంగా అమలు చేసిందని చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్రానికి కేంద్ర సహకారం లభిస్తే అభివృద్ధి వేగం రెట్టింపు అవుతుంది. డబుల్ ఇంజిన్ మోడల్ దేశ అభివృద్ధికి పునాదిగా నిలుస్తోంద్ధి అన్నారు. అమరావతిలో రాజధాని నిర్మాణం, వ్యవసాయం, గ్రీన్ ఎనర్జీ, లాజిస్టిక్స్, ఉద్యానం వంటి రంగాల్లో పెట్టుబడులు పెంచేందుకు ప్రభుత్వం అనుకూల వాతావరణం సృష్టిస్తోందని వివరించారు. పీటీఐకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వాన్ని ప్రగతిశీల కూటమి గా చంద్రబాబు అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వం సామాన్యుల సాధికారతే లక్ష్యంగా సంస్కరణలు చేపడుతోందని తెలిపారు. జీఎస్టీ సంస్కరణలు ప్రజల సేవింగ్స్‌ను పెంచుతున్నాయని, చిన్న వ్యాపారాలు, ఎంఎస్ఎంఈ రంగం లాభ పడుతున్నాయని చెప్పారు. ప్రజల జీవితాల్లో సాంకేతికతతో కూడిన మార్పు తీసుకురావడమే లక్ష్యంఅని ఆయన వివరించారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అద్భుత విజయాలను ఎన్డీఏ ప్రభుత్వం సాధిస్తుందన్నారు,ఈ దశాబ్దం మోదీదే, అంటే ఆటోమేటిగ్గా భారతీయులదే" అని ఆయన వ్యాఖ్యానించారు.భారత రాజకీయాల్లో కీలకమైన బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుందని చంద్రబాబు నమ్మకం వ్యక్తం చేశారు. బిహార్ సీఎం నీతీశ్ కుమార్, అధికార కూటమి అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తాను అని తెలిపారు. దేశ అభివృద్ధి దిశగా ఎన్డీయే తీసుకున్న నిర్ణయాలు ప్రజలలో నమ్మకాన్ని పెంచాయని ఆయన పేర్కొ న్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజల సాధికారత, అభివృద్ధి, సంస్కరణలతో దూసుకుపోతుందని పేర్కొన్నారు. ప్రధాని మోదీ 2000 నుంచి రాజకీ యాల్లో ఉన్నారు. ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా, ఆ తర్వాత ప్రధాన మంత్రిగా దేశానికి దిశానిర్దేశం చేస్తున్నారు. 2014 నుంచి ఇప్పటివరకు 11 ఏళ్లుగా ప్రజల ఆశీస్సులతో ప్రధానిగా కొనసాగుతున్నారు. మరో నాలుగు సంవత్సరాలు కూడా ఆయనే ప్రధానిగా ఉంటారు. ఆయన నాయకత్వంలో దేశం బలంగా ముందుకు వెళ్తోంది అని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపం చవ్యాప్తంగా తెలుగు ప్రజల ప్రభావం పెరుగుతోందని చంద్రబాబు గర్వంగా చెప్పారు. ఒక రోజు ఈ గ్రహంపై అత్యంత ప్రభావవంతమైన సమాజంగా తెలుగు కమ్యూనిటీ నిలుస్తుంది. ఆ దిశగా మేము కృషి చేస్తున్నాం అని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆవిష్కరణలు, పరిశోధన, పరిశ్రమల కేంద్రంగా మలచాలన్నదే తన లక్ష్యమని పేర్కొన్నారు. దుబాయ్ పర్యటనలో భాగంగా పలు ప్రముఖ వ్యాపారవేత్తలతో చంద్రబాబు సమావేశమైనట్లు వివరించారు. 'వచ్చే నెలలో విశాఖపట్నంలో జరగబోయే సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో పాల్గొనాలని ఆహ్వానించాను' అని తెలిపారు.

## బస్సు దుర్ఘటనలో తప్పెవరిది?



కర్నూలు వద్ద దగ్ధమైన బస్సు(ఫైల్)



డ్రైవర్ లక్ష్మయ్య(ఫైల్)

### స్కిడ్ కావడంతో రోడ్డుపై పడి ఉన్న బైక్

### ఆ వాహనాన్ని ఢీకొట్టినా బస్సు ఆపని డ్రైవర్

### 300 మీటర్లు బైక్‌ను ఈడ్చడం వల్లే బస్సు ఇంజిన్‌లో మంటలు

### తప్పు బైకర్‌పై నెట్టి ట్రావెల్స్‌ను కాపాడేయత్నం?

### బైకర్ మద్యం తాగాడంటున్న పోలీసులు

### లొంగిన ఇద్దరు డ్రైవర్లకు డ్రంకన్ టెస్ట్‌పై నోరు మెదపని పోలీసులు

**కర్నూలు, అక్టోబరు 25, ప్రభాతవార్త :** బస్సు దగ్ధం సంఘటనలో డ్రైవర్ల తప్పు లేదా, కేవలం బైకర్ తప్పు మాత్రమే ఉందా, అనే విషయం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. బైక్ ను బస్సు ఢీకొనలేదని, అప్పటికే బైక్ స్కిడ్ అయి రోడ్డుపై పడి ఉందని, కర్నూలు జిల్లా పోలీసులు స్పష్టంచేశారు. దీంతో తప్పంతా బైకర్‌దే అనే కోణంలో చర్చ జరుగుతోంది. బైక్‌ను గమనించకుండా డ్రైవ్ చేయడం డ్రైవర్ తప్పు కాదా అని చర్చ మరోవైపు ప్రారంభమైంది. రోడ్డుపై పడి ఉన్న బైక్‌ను ఢీ కొట్టిన వెంటనే బస్సు ఆపకపోవడం అసలు తప్పు కాదా అంటున్నారు. బయట పైకి దృష్టి మరలచడం ట్రావెల్స్ యాజమాన్యాన్ని కాపాడే ప్రయత్నమేనని ప్రజా సంఘాలు అంటున్నాయి. వి కావేరి ట్రావెల్స్ బస్సు దగ్ధం కేసులో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. శుక్రవారం తెల్లవారుజామున బస్సు మంటల్లో దగ్ధం కావడంతో 19 మంది సజీవ దహనమయ్యారు. అక్కడే బైక్ శివశంకర్ కూడా చనిపోయాడు. ఈ సంఘటనపై మొదట్లో రోడ్డుపై వెళ్తున్న బైకును బస్సు ఢీకొందన్నారు. ఆ సంఘటనలో బైక్ బస్సు కిందకు వెళ్లి పోయిందని, సుమారు 300 మీటర్లు బైక్‌ను బస్సు ఈడ్చికెళ్ళిందన్నారు. తద్వారా మంటలు వేగాయని చెప్పారు. అయితే శనివారం రోజుకి ఆ విషయంలో కొంత మార్పు జరిగింది. ప్రమాదం జరగడానికి కారణం రోడ్డుపై బైక్ పడి ఉండడమేనంటున్నారు. కర్నూలుకు చెందిన శివశంకర్ అతని మిత్రుడు ఎర్రి స్వామి బస్సు ప్రమాదానికి కొద్దిసేపు ముందు అదే రోడ్లో వెళ్తూ బైక్ స్కిడ్ అయ్యి కిందపడ్డారు. ఆ ప్రమాదంలో శివశంకర్ మాత్రం అక్కడికక్కడే మృతి చెందాడని, ఎర్రి స్వామి స్వల్పగాయాలతో బయటపడ్డాడని పోలీసులు ప్రకటించారు. ఆ క్రమంలో శివశంకర్ రోడ్డుపక్కన పడ్డాడని, బైక్ మాత్రం నడిరోడ్డులో పడిందని తెలిపారు. శివశంకర్ మృతి చెందాడని గుర్తించిన ఎర్రి స్వామి, తర్వాత బైకును పక్కకు తీద్దామనుకున్నాడు. అప్పటికే వి కావేరి ట్రావెల్స్ బస్సు బైక్ పైనుంచి వెళ్ళింది. సుమారు 300మీటర్లు బైకును లాకెళ్ళింది. దీంతో మంటలు చెలరేగాయి. మంటలు చూసిన ప్రత్యక్ష సాక్షి మృతుడు శివశంకర్ మిత్రుడు ఎర్రి స్వామి అక్కడి నుండి పారిపోయాడు. ఈ విషయాన్ని బట్టి బస్సు డ్రైవర్ తప్పులేదని బైక్ రోడ్డుపై పడడమే >>2

## మార్చి 16 నుంచి టెన్త్ పరీక్షలు

### హాల్ టిక్కెట్లపై పరీక్షా కేంద్రం రూట్‌మ్యాప్

**విజయవాడ,అక్టోబరు 25.ప్రభాతవార్తప్రతినిధి:** పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 16 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. నవంబరు ఒకటో తేదీ నుంచి పరీక్ష ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పిస్తారు. అందుకు దాదాపు నెల రోజుల సమయం ఇవ్వనున్నారు. ఈ ఏడాది కొత్తగా హాల్‌టికెట్ల వెనుక భాగంలో పరీక్ష కేంద్రం రూట్ మ్యాప్‌ను ముద్రించనున్నారు. అందులోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే పరీక్ష కేంద్రానికి ఎలా చేరుకోవాలో మ్యాప్ వస్తుంది. మరోవైపు చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా వంద రోజుల ప్రణాళికను డిసెంబరు నుంచి అమలు చేయనున్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమయ్యే చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారి, ఇన్విజిలేటర్లను ఆన్‌లైన్ ద్వారా ఎంపిక చేస్తారు. పదో తరగతి విద్యార్థులెవరినీ డ్రాప్ బాక్సులో పెట్టకూడదని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. >>2

## అధికార యంత్రాంగం అలర్ట్‌గా ఉండండి



### తుఫాను వల్ల భారీ నష్టం వాటిల్లకుండా చర్యలు: డిసిఎం పవన్

**విజయవాడ,అక్టోబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుపాను కాకినాడ పరిసరాల్లో తీరాన్ని తాకే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేప థ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండా లని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదు ర్కొనేందుకు యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. శనివారం కాకినాడ జిల్లా కలెక్టర్‌తో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాకినాడ జిల్లాలో సముద్ర తీరం ఉన్న తుని, పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్ నియోజక వర్గాలతో పాటు తాళ్ళరేవు మండలంపైనా తుపాన్ ప్రభా వం ఎక్కువగా ఉండబోతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ విషయంపై అధికారులతో పవన్ కళ్యాణ్ చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తుపానుపై ప్రజ లను అప్రమత్తం చేయండి. జిల్లావ్యాప్తంగా తీరం వెంబడి ఉన్న గ్రామాల ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోండన్నారు. తుపాను షెల్టర్లలో ఆహారం, ఔషధాలు, పాలు లాంటివన్నీ సమకూర్చి ఉంచండి. వాతావరణ శాఖ హెచ్చరికలకు అనుగుణంగా అన్ని విభా గాలను సిద్ధం చేయాలని సూచించారు. రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల, పోలీస్, అగ్నిమాపక శాఖలతోపాటు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలి. ఉప్పాడ సమీపంలో తీరం కోతకు గురయ్యే ప్రాంతంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. మత్స్యకారులను అప్రమత్తం చేయండి అని స్పష్టం చేశారు. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై ఆరా తీశారు. రిజర్వాయర్ పూర్తి సామర్థ్యానికి చేరువగా >>2



# భారీగా దుబాయ్ పెట్టుబడులు

>> స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా వేగంగా అనుమతులు ఇస్తున్నామని తెలియజేస్తూ, పెట్టుబడిదారులకు మేలు జరుగుతుందని భావిస్తే, అవసరమైతే పాలసీల్లో మార్పులు తేవడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని ప్రకటించారు. భారత్-యూఏఈ మధ్య వాణిజ్య సంబంధాలు పెంపొందించడానికి ప్రధానమంత్రి చొరవను సీఎం ఈ పర్యటనలో ప్రస్తావించారు. దేశాభివృద్ధికోసం ప్రధాని పనిచేస్తున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఆంధ్రాలో అవకాశాలు ఆకర్షిస్తున్నాయని యూఏఈ తెలిపింది. పారిశ్రామికవేత్తలు కూడా తాము ఏయే రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తితో ఉన్నామనే విషయాన్ని చంద్రబాబు దృష్టికి తెచ్చారు. రియల్ ఎస్టేట్, మౌలిక వస తుల రంగంలో శోభా గ్రూప్ ఆసక్తిని కనబరి చింది. అలాగే అమరావతిలో ప్రపంచ స్థాయి గ్రంథాలయం ఏర్పాటుకు రూ.100 కోట్ల విరా ళాన్ని శోభా గ్రూప్ చైర్మన్ రవి మీనన్ ప్రకటిం చారు. ఇక ట్రాన్స్ వరల్డ్ గ్రూప్ దుగరాజపట్నం వద్ద షిప్ బిల్డింగ్ యూనిట్ నిర్మాణంలో భాగ స్వామ్యంపై ఆసక్తి చూపింది. లాజిస్టిక్స్ దిగ్గజ మైన షరాఫ్ గ్రూప్ కూడా ఏపీలో లాజిస్టిక్స్ పార్కులు, గిడ్డంగులు స్థాపించడానికి సుముఖత వ్యక్తం చేసింది. బుర్జిల్ హెల్త్ కేర్ హోల్డింగ్స్ వైద్యారోగ్య రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత తెలిపింది. జీ 42 సంస్థ ఏఐ డేటా సెంటర్లు, ఇన్నోవేషన్ ల్యాబ్స్, స్మార్ట్ గవర్నెన్స్ టెక్నాలజీని రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు ఆహ్వానం అందుకుంది. ముఖ్యంగా, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ - దుబాయ్ సిలికాన్ ఒయాసిస్ మధ్య కొత్త భాగస్వామ్యాలను ఏర్పాటు చేసే అంశంపై అంగీకారం కుదిరింది. ఇంధనం రంగంలో మస్దార్ వంటి సంస్థలను సౌర, పవన, గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టాలని సీఎం ఆహ్వానించారు. అలాగే, ఏపీలో కోకో ఉత్పత్తి బాగున్న నేపథ్యంలో అగ్రియా గ్రూప్‌ను చాక్లెట్ పరిశ్రమ స్థాపించే అంశంపై ఆలోచన చేయాలని కోరారు. వీరంతా ఏపీలో పెట్టుబడులకు ఆసక్తిని కనబరిచారు. వచ్చేనెల విశాఖలో జరిగే పెట్టుబడుల సదస్సుకు హాజరవుతామని చెప్పారు. తాము కచ్చితమైన ప్రతిపాదనలతో వచ్చే అవకాశాలను పరిశీలిస్తామని వెల్లడించారు. యంగెస్ట్ స్టేట్...హయ్యెస్ట్ ఇన్వెస్ట్మెంట్స్ అనే నినాదం బాగుందని పలువురు పారిశ్రామిక వేత్తలు చంద్రబాబు వద్ద ప్రస్తావించారు.

**యుఎఇ ప్రభుత్వ ప్రతినిధులతోనూ భేటీలు:** యూఏఈ విదేశీ వాణిజ్య మంత్రి థానీ బిన్ అహ్మద్ అల్ జయూదీ, ఆర్థిక, పర్యాటక శాఖామంత్రి అబ్దుల్లా బిన్ తూక్ అల్ మర్రీలతో జరిగిన కీలక సమావేశంలోనూ వాణిజ్య బంధం పెంపు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI),లాజిస్టిక్స్ వంటి రంగాల్లో సహకారంపై సీఎం బృందంచర్చించింది. ఈ సందర్భంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్-దుబాయ్ సిలికాన్ ఒయాసిస్ మధ్య కొత్త భాగస్వా మ్యాలను ఏర్పాటు చేసే అంశంపై అంగీకారం కుదిరింది. అలాగే ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించేందుకు రాష్ట్రానికి తమ బృందాన్ని పంపుతామని యూఏఈ ప్రభుత్వ మంత్రులు సీఎంకు చెప్పారు.

# ముంచుకొస్తున్న 'మొంథా'

>> కారణంగా రానున్న 5 రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. నేడు బాపట్ల, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు, ఆదివారం గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, కాకినాడ, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, పల్నాడు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురవొచ్చని వాతావరణ శాఖ తెలిపింది.సోమ, మంగళవారాల్లో దక్షి ణ కోస్తా, రాయలసీమలో అక్కడక్కడ భారీ నుంచి అత్యంత భారీ వానలు కురుస్తాయని అంచనా వేస్తోంది. శుక్రవారం ఏలూరు, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, గుంటూరు కృష్ణా, తదితర జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. గడిచిన రోజులో అత్యధికంగా ప్రకాశం జిల్లా పాకాలలో 152.25 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడింది. విశాఖకు 990 కిలోమీటర్ల దూరంలో ఇది కేంద్రీకృతమై ఉంది. పశ్చిమ వాయవ్య దిశగా ఇది కదులుతోంది. ఇది 24 గంటల్లో బలపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఈ నెల 27న సోమవారం ఉదయానికి తుపానుగా మారే అవకాశం ఉంది. మొంథా తుఫాను ప్రభావం కోస్తాంధ్రపై ప్రభావం ఉండనుంది. దీని ప్రభావంతో నైరుతిపశ్చిమ బంగాళాఖాతం మధ్య తీరం దాటే సంకేతాలు కనిపిస్తున్నాయి. దీని ప్రభావంతో ఏపీలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు, ఆదివారం భారీ నుంచి అతిభారీవర్షాలు, సోమ, మంగళవారాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ, విపత్తుల నిర్వహణ సంస్థల అధికారులు హెచ్చరిస్తున్నారు. తీరం వెంబడి గంటకు 50 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతప్రజలు అలెర్ట్ గా ఉండాలన్నారు. తుపాను సమయంలో అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దని, ఇంట్లోనే సురక్షి తంగా ఉండాలని విజ్ఞప్తి చేసారు. శనివారం కోనసీమ, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతవరణవం,విపత్తుల శాఖల అధికారి ప్రఖర్‌జైన్ తెలిపారు.. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఆదివారం గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు, కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, పల్నాడు, కడప, అన్నమయ్య, చిత్తూరు అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

## ముందు జాగ్రత్త చర్యలతో అప్రమత్తం: సిఎం చంద్రబాబు

### ఆస్తి, ప్రాణనష్టం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచన

**విజయవాడ, అక్టోబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి ఖిమొంథాఖి తుఫాను పొంచివున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.'మొంథా తుఫాన్ రాష్ట్రంపై ఈనెల 26, 27, 28, 29 తేదీల్లో తీవ్ర ప్రభావం చూపించనుందని వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేయడంతో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సీఎం సూచించారు. ప్రధానంగా ఈ నెల 28న సాయంత్రం కాకినాడ సమీపంలో'మొంథా తీవ్ర తుపానుగా మారి తీరం దాటుతుందని, ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుపతి వరకూ దీని ప్రభావం ఉంటుందని... 80 నుంచి 100 మి.మీ. మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వరదల నుంచి ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ఇప్పటి నుంచే సన్నాహక చర్యలు సమగ్రంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రతీ జిల్లా కలెక్టర్ తుఫాన్ రక్షణ చర్యలకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని... తగిన వనరులతో సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. తీరప్రాంత ప్రజలకు తుఫానుపై అవగాహన కల్పించి వారిని సురక్షి త ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అవసరమైతే విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాలని చెప్పారు. అన్ని ప్రధాన, మధ్య తరహా రిజర్వాయర్లలో నీటిమట్టాలను పర్యవేక్షి ంచి నీటి విడుదల శాస్త్రీయంగా జరపాలన్నారు. రియల్ టైమ్‌లో వచ్చే సమాచారాన్ని తక్షణం ప్రభుత్వ యంత్రాంగంలోని కింది స్థాయి వరకు తీసుకువెళ్లాలని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. కాకినాడలో హాస్పిటల్ ఆన్ వీల్స్ సేవలను ప్రారంభించాలని సూచించారు. ఆర్ అండ్ బీ, విద్యుత్, నీటిపారుదల, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు అన్నీ అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, మొబైల్ టవర్స్, సివిల్ సప్లైస్ వంటి అత్యవసర సేవలు నిరంతరం కొనసాగేలా చూడాలని నిర్దేశించారు. తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ఇన్‌ఛార్జి అధికారులను నియమించి, తుఫాను నష్ట నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## భారీ తుఫాను కారణంగా కంట్రోల్ రూమ్ నంబర్లు

**అమరావతి, అక్టోబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అల్పపీడనం తుపానుగా బలపడతుండటంతో అధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. ఈ అల్పపీడనం సోమవారం నాటికి తుపానుగా బలపడుతుందని, నేడు భారీ వర్షాలు, రేపు అతిభారీ వర్షాలు ఉంటాయని అధికారులు తెలిపారు. సోమ, మంగళవారాల్లో అత్యంత భారీ వర్ష సూచన ఉంటుందని మంత్రికి వివరించారు. అయితే తుపాను తీవ్రతను అంచనా వేసి ప్రభావిత జిల్లాలను అలెర్ట్ చేయాలని మంత్రి అనిత అధికారులకు సూచించారు. ముందస్తుగా పటిష్ట జాగ్రత్త చర్యలు అమలు చేయాలని ఆదేశించారు. ఇంకా ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, తుపాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని మంత్రి అనిత చెప్పారు.క్షేత్రస్థాయిలో యంత్రాంగం మరింత అలెర్ట్‌గా ఉండాలని అధికారులను సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండే వారిని సురక్షి త ప్రాంతాలకు తరలించాలని అలానే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ఆహారం అందించాలని ఆదేశించారు.

భారీ వర్షాల దృష్ట్యా వీలైనంత వరకు ప్రజలు ఇంట్లోనే ఉండాలని మంత్రి చెప్పారు. ఏదైనా ఆపద వస్తే విపత్తుల నిర్వహణ సంస్థ కంట్రోల్ రూమ్ నంబర్లు 112, 1070, 18004250101 ఇచ్చారు. కాకినాడ, కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, శ్రీసత్య సాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

# బస్సు దుర్ఘటనలో తప్పెవరిది?

>> తప్పనే విధంగా చర్చ ప్రారంభమైంది. అయితే ఈ విషయంపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. రోడ్డుపై బైక్ పడి ఉంటే.. బస్సు ఆపడం.. లేదా పక్క నుంచి వెళ్లాలి కదా.. అనే వాదన వినిపిస్తుంది. అయితే బస్సు ఉన్న అతివేగం కారణంగా ఆ రెండు పనులు చేయలేక బైక్ పై బస్సు ఎక్కించాడు అంటున్నారు. అయితే కేవలం బైకును మాత్రమే ఢీకొట్టాడా.. బైక్ పై మనిషి ఉన్నాడా.. అనే విషయంపై స్పష్టత లేని డ్రైవర్ యాక్సిడెంట్ జరిగిందని భయపడ్డాడు. తప్పించుకునేందుకు బస్సు వేగం మరింత పెంచాడనే చర్చ జరుగుతోంది. బస్సు కింద ఉన్న బైక్ రోడ్డుకు రాసుకొని మంటలు వ్యాపించే వరకు బస్సును ఆపకపోవడం డ్రైవర్ దుర్మార్గమని స్థానికులు అంటున్నారు. బైక్ పై బస్సు ఎక్కిన వెంటనే 100 మీటర్ల లోపు బస్సును ఆపి ఉంటే.. మంటలు చెలరేగేవి కాదని, 19 మంది ప్రాణాలు నిలబడేవని అంటున్నారు. ఇక్కడ రోడ్డుపై బైక్ ఉన్నప్పటికీ బైక్ విషయంలో బస్సు డ్రైవర్ శ్రద్ధ తీసుకోకపోవడం ప్రమాదానికి అసలు కారణంగా పేర్కొంటున్నారు. అంతేగాక అతివేగం కారణంగా బస్సు కూడా కంట్రోల్ కాలేదని తెలుస్తోంది. ఇది ఇలా ఉండగా బైక్ నడిపిన శివశంకర్ మద్యం తాగాడని చర్చ జరుగుతుంది. ఇక్కడే స్థానికుల నుంచి మరో ప్రశ్న వినిపిస్తోంది. ప్రమాదం జరిగిన రెండు, మూడు గంటలలోపే డ్రైవర్లు పోలీస్ స్టేషన్ లో లొంగిపోయారని తెలుస్తోంది. డ్రైవర్లకు డ్రంకన్ టెస్టులు చేయించారా అని ప్రశ్నిస్తున్నారు. ఆ విషయంపై ఎలాంటి వివరాలు ఇప్పటి వరకు బయటకు రాలేదు. మొదట ఒక డ్రైవర్ మాత్రమే పోలీసులు అదుపులో ఉన్నారన్నారు. తర్వాత ఇద్దరు డ్రైవర్లు పోలీసులు అదుపులో ఉన్నారని ప్రకటించారు. కాగా ఇద్దరు డ్రైవర్లు ఆక్సిడెంట్ జరిగిన రెండు మూడు గంటల లోపే పోలీస్ స్టేషన్లో లొంగిపోయారని తెలుస్తోంది. వారికి డ్రంకన్ టెస్టులు చేయించి ఉంటే.. అసలు విషయాలు బయటకు వచ్చేవంటున్నారు. ఏది ఏమైనా ప్రమాదం జరిగిన మొదటి రోజు ట్రావెల్స్ బస్సు డ్రైవర్ ది పూర్తి తప్పిదమని, రెండవ రోజు బైకర్ శివశంకర్ ది పూర్తి తప్పని చర్చ జరిగింది. అయితే నిపుణులు మాత్రం ప్రమాదానికి డ్రైవర్ బాధ్యత వహించాల్సి ఉంటుందని చెబుతున్నారు.

## కృష్ణా ,ఎన్టీఆర్ జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు

**విజయవాడ,అక్టోబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** తుపాను కారణంగా ఈ నెల 27, 28, 29, తేదీలలో కృష్ణా జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవ కాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటుపాఠశాలలు గురుకులపాఠశాలలు, కళాశాలలు ఇతర విద్యాసంస్థలు అన్నింటికి 3రోజుల పాటు సెలవు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులందరూ ఈనెల 26వ తేదీ సాయంత్రంలోగా ఇళ్లకు వెళ్లే విధంగా అధికారులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. అన్ని ప్రభు త్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు దినాలుగా ప్రకటిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీ ృశ తెలిపారు. జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలుగురుకుల పాఠశాలలు, కళాశాలలు ఇతర విద్యాసంస్థలు అన్నింటికి 3రోజులపాటు సెలవుదినాలుగా ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు.

## కెనడాతో అన్ని వాణిజ్య చర్చలు రద్దుచేసిన ట్రంప్

**ఒంటారియో,అక్టోబరు 25:** అమెరికా టారిఫ్స్ వ్యతిరేకిస్తూ కెనడా ఇచ్చిన ప్రకటనలు ట్రంప్‌ను ఆగ్రహానికి గురిచేసాయి. సుంకాలను వ్యతిరేకించే ప్రకటనల ప్రచారంలో మాజీ అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్‌ను తప్పుగా చూపించారని ట్రంప్ ఆరోపించారు.ఈ యాడ్‌తో యూఎస్ కోర్టు తీర్పులను ప్రభావితం చేయడానికి ఉద్దేశించారని తప్పుపట్టారు. అందుకే కెనడాతో అన్ని వాణిజ్య చర్చలను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. కెనడా మోసపూరితంగా టారిఫ్‌లకు వ్యతిరేకంగా ఒక ప్రకటనను చేసిందని రొనాల్డ్ రీగన్ ఫౌండేషన్ ప్రకటించింది. ఆ యాడ్ ఫేక్. అందులో అమెరికా మాజీ అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్ టారిఫ్‌ల గురించి ప్రతికూలంగా మాట్లాడుతున్నట్లు ఉంది. అమెరికా సుప్రీంకోర్టు, ఇతర కోర్టుల నిర్ణయంలో జోక్యం చేసుకోవడానికి మాత్రమే కెనడా ఇలా చేసింది. అమెరికా జాతీయ భద్రత, ఆర్థిక వ్యవస్థకు సుంకాలు చాలా ముఖ్యమైనవి, వారు దారుణమైన ప్రవర్తన కారణంగా కెనడాతో అన్ని వాణిజ్య చర్చలు రద్దు చేసుకుంటున్నామని ట్రంప్ సోషల్ ట్రూత్ వేదికగా ప్రకటించారు. కెనడాలోని ఒంటారియో ప్రావిన్స్ ట్రంప్ టారిఫ్స్‌కు వ్యతిరేకంగా ప్రచారం ప్రారంభించింది.



మంత్రి సత్యకుమార్‌తో చర్చిస్తున్న పిహెచ్‌సి వైద్య సంఘాలు

# పిహెచ్‌సి డాకర్ల సమ్మె విరమణ

### మంత్రి సత్యకుమార్ భరోసాతో సమ్మె విరమించినట్లు వైద్య సంఘాలు వెల్లడి

**విజయవాడ,అక్టోబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యులు సమ్మె విరమించినట్లు ప్రకటించారు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నుంచి దీర్ఘకాలిక డిమాండ్ల పరిష్కారంపై నిర్దిష్టమైన హామీలు లభించినందున నిరవధిక సమ్మెను విరమిస్తున్నట్లు వైద్య సంఘాల నేతలు వెల్లడించారు. పీజీ మెడికల్ ఇన్‌సర్వీస్ కోటా కొనసాగింపు, ఉద్యోగ సర్వీసు వ్యవహారాలపై సానుకూల ఉత్తర్వుల కోసం గతనెల 28 నుంచి ఆందోళనలు చేపట్టారు. ఈ నెల 3 నుంచి నిరవధిక సమ్మెను చేపట్టారు. ఈ నేపథ్యంలో మంత్రి సత్యకుమార్ను పీహెచ్సీ వైద్యుల సంఘం, ఏపీవీవీపీ వైద్యుల సంఘం (జేఏసీ) నేతలు రవీంద్రనాయక్, వినోద్, కిషోర్, రోహిత్, జయప్రకాష్, వివేక్, అజయ్, ఇతరులు కలిసి, అపరిష్కృత డిమాండ్లను పరిశీలించాలని విజ్ఞప్తిచే శారు. గత రాత్రి బాగా పొద్దుపోయేంత వరకు జరిగిన చర్చల అనంతరం మంత్రి సత్యకుమార్ 2025- 26 విద్యా సంవత్సరంలో పీజీ మెడికల్ ఇన్ సర్వీసు కోటాను 20 శాతం, 2026-27లో 15 శాతం కోటాను సాగించేందుకు స్పష్టమైన హామీ ఇచ్చారు. గతంలో అమల్లో ఉండి.. నిలిచిన డీఎన్బీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించే విషయంలోనూ మంత్రి సానుకూలంగా స్పందించారు. ట్రైబల్ అలవెన్స్, టైం బౌండ్ పదోన్నతులు, నోషనల్ ఇంక్రిమెంట్లు, అర్బన్ సర్వీస్ ఎలిజిబులిటీ ఐదేళ్లకు కుదింపు, ఇతర సమస్యలను కూడా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పినట్లు నేతలు చెప్పారు. సర్వీసులోనికి రాకముందే డిప్లొమా చేసిన వారికి అదే స్పెషాల్టీ కోర్సులో ప్రవేశాలు పొందే వీలు (ఈఓఎల్)ను కల్పించే విషయాన్ని, కొవిడ్ హయాంలో వేతనాలు అందని వారికి కూడా న్యాయం చేస్తామని మంత్రి చెప్పారన్నారు. వైద్యుల సర్వీసు వ్యవహారాలపై జరిగే నిర్ణయాల్లో సంఘాఖిల వారిని భాగస్వాములను చేస్తామని మంత్రి తెలిపారన్నారు. దీనిపై సహచర సభ్యులతో చర్చించిన అనంతరం సమ్మెను విరమించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. తమ ఆందోళనల ద్వారా ప్రజలకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామన్నారు. తమ సమస్యల పరిష్కారంపట్ల మంత్రి సానుకూలంగా స్పందించడంపట్ల నేతలు కృతజ్ఞతలు తెలిపారు.




పాట్నాలో శనివారం ఛాత్‌పూజా సామాగ్రిని పంపిణీ చేస్తున్న దృశ్యం

# ఒక ప్రాజెక్టు కట్టడానికి 37యేళ్లు కూడా సరిపోదా?

### ప్రజలు నిలదీస్తేనే పాలకులు కళ్లు తెరుస్తారు

### సాగునీటి ప్రాజెక్టుల అధ్యయన బృందం

**రాజంపేట,అక్టోబరు 25 ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని పరిపాలించే పాలకులు రాయలసీమ వారైనా ఏ మాత్రం సాగునీటి ప్రాజెక్టుల పట్ల చిత్తశుద్ధి లేదని, ఒక ప్రాజెక్టును కట్టెందుకు 37 ఏళ్లు కూడా సరిపోవడంలేదని, ఇది ప్రజల దురదృష్టమని,అందుకే ప్రజలు సమస్య తీవ్రతను గుర్తించి పాలకులను నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సాగునీటి ప్రాజెక్టుల అధ్యయన బృందం పిలుపునిచ్చింది. పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం గాలేరు నగరి సుజల స్రవంతి ప్రాజెక్టు అని పేర్కొన్నారు. నాలుగేళ్ల క్రితం అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుక పోతే ఇంతవరకు అతిగతి లేదని మండిపడ్డారు.శనివారం బృందం సభ్యులువిశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబి వెంకటేశ్వరరావు, రైతు సేవా సంస్థ, అధ్యక్షులు అక్కినేని భవానీ ప్రసాద్, జలవనరులు, సాగునీటి ప్రాజెక్టుల విశ్లేషకులు టి. లక్ష్మీ ృనారాయణ, సెంటర్ ఫర్ లిబర్టీ, అధ్యక్షులు నలమోతు చక్రవర్తిలతో కూడిన ప్రతినిధి బృందం తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టును పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూకడప జిల్లాకు 1,55,000 ఎకరాలకు, చిత్తూరు జిల్లాకు 1, 05000, ఎకరాలకు గాలేరు నగరి సుజల స్రవంతి పూర్తి కావడం ద్వారా నీరు అందుతుందని అన్నారు. అటువంటి పెద్ద ప్రాజెక్టును పాలకులు ఎందుకు పట్టించుకోలేదని వారు ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు పూర్తి కావడం ద్వారా రాజంపేట రైల్వే కోడూరు నియోజకవర్గాలలో ఉన్నటువంటి చిన్న పెద్ద చెరువులు నిండి భూగర్భ జలాలు నిండుగా ఉంటాయని వివరించారు. కొన్ని ప్రాంతాలలో 1800 అడుగులు బోర్లు వేస్తే గాని ఈ ప్రాంతంలో నీరు అందడం లేదంటే ఎంత దుర్భిక్షంలో ఉన్నామో అర్థమవుతున్నదని ఇప్పటికైనా ముఖ్యమంత్రి కళ్ళు తెరిచి ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. పాలకుల నిర్లక్ష ్యం కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు వరదలకు కొట్టుకొని పోయి నాలుగు సంవత్సరాలు అవుతున్న నేటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఎందుకు పనులు మొదలుపెట్టడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కావచ్చు గత ప్రభుత్వంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడు కావచ్చు ప్రాజెక్టు అవసరాలని నిమిత్తం నిధులు కేటాయించమని అడిగితే కేటాయించకుండా అశ్రద్ధ చేసి ప్రాజెక్టు కొట్టుకొని పోయే విధంగా చేశారని వారు ఆరోపించారు. 1976లో ఈ ప్రాంత అవసరాల నిమిత్తం అప్పటి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తే 8 కోట్లతో ప్రాజెక్టు నిర్మాణం జరిగితే నేడు పాలకుల నిర్లక్ష ్యం కారణంగా అది 800 కోట్లకు చేరిందని ఈ ప్రాజెక్టు నిర్మాణం వలన సుమారు 22,500 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారని ఇదే పరిపూర్ణంగా నిర్మాణం జరిగితే 40 నుంచి 50 వేల ఎకరాలకు నీరు అందుతుందని ఇక్కడి ప్రజలకు తాగడానికి కూడా నీరు అందే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు అన్నారు. వెంటనే ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వచ్చిన నీరు వచ్చినట్టు సముద్రం పాలు కాకుండా ఈ ప్రాంత వాసులకు అవసరాలకు ఉపయోగపడే విధంగా పాలకులు ఆలోచన చేయాలని సూచించారు. ఆలోచన పరుల వేదిక సభ్యులు రాయలసీమ ప్రాంతంలో ఉన్నటువంటి నీటిపారుదల ప్రాజెక్టుల పైన అధ్యయనం చేస్తున్నామని ఈ అధ్యయనం తర్వాత సమగ్రమైనటువంటి రిపోర్టు ప్రభుత్వం కు సమర్పించి ఒత్తిడి తేవడానికి ప్రాజెక్టులో స్థితిగతులు మార్చడానికి ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు.



అన్నమయ్య ప్రాజెక్టును పరిశీలిస్తున్న అధ్యయన బృందం

## వారం - వర్జ్యం

26-10-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
పంచమి పూర్తి
జ్యేష్ఠ ఉ.10.47
వర్జ్యం : రా.12.21-2.08
దు.సా.4.04-4.50
ఉ.6.30-7.30, సా.6.30-7.00
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతాయి. ప్రయాణాలు.

**వృషభం:** కుటుంబ విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**మిథునం:** స్త్రీలతో వివాదాలు లాభించవని గుర్తించండి. సోదరుల కలయిక.

**కర్కాటకం :** పారిశ్రామిక, రాజకీయరంగాలలోని వారికి అనుకూల కాలం.

**సింహం:**బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమవుతాయి. ప్రయాణాలు.

**కన్య :** ఉద్యోగాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. విందు, వినోదాలు.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో మార్పులు చోటు చేసుకుంటాయి. వస్తులాభం

**వృశ్చికం:** సహోద్యోగుల వలన నష్టములు వాటిల్లవచ్చు, తగు జాగ్రత్తలు పాటించింది.

**ధనుస్సు:** తప్పుకు తిరుగువాడు ధన్యుడు సుమతి అన్నారు. వివాదాలకు దూరంగా వుండండి.

**మకరం:** పెండింగ్ లోని కోర్టు వ్యవహారాలు చికాకు కలిగిస్తాయి.

**కుంభం:**అధిక శ్రమను పంచుకోవడానికి నమ్మకస్తులైన వారిని ఎన్నుకొని బాధ్యతలను అప్పగిస్తారు.

**మీనం :** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోరి, హైదరాబాద్

## టెన్త్ పరీక్షలు

>> ప్రతి జిల్లాలో పది ఫలితాల్లో వెనుకబడిన 100 పాఠశాలలను గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకుంటారు. పదో తరగతి పరీక్షలు రాసే అభ్యర్థులందరికి తప్పనిసరిగా అపార్ ఐడీ ఉండాలి. సార్వత్రిక విద్యాపీఠంలో ఈ ఏడాది పదో తరగతి ప్రవేశాలు తగ్గినందున ప్రవేశాలు పెంచాలని విద్యాశాఖ ఆదేశించింది.

## ట్రావెల్స్ బస్సులపై 289 కేసులు

**విజయవాడ,అక్టోబరు 25,పభాతవార్త ప్రతినిధి:** కర్నూలులో బస్సు ప్రమాదం దృష్ట్యా ఏపీలో రవాణా శాఖ ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. రవాణా శాఖ కమిషనర్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ప్రైవేటు వాహనాలపై విస్తృత తనిఖీలు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన ట్రావెల్ బస్సులపై 289 ఏసులు నమోదు చేశారు. 18 ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను సీజ్ చేసి రూ.7.08 లక్షల జరిమానాలు విధించారు. అత్యధికంగా ఏలూరులో 55 కేసులు నమోదు చేశారు. 3 ట్రావెల్స్ బస్సులు సీజ్ చేశారు. తూర్పుగోదావరి జిల్లాలో 17 కేసులు నమోదు చేసి 4 బస్సులు సీజ్ చేశారు. కోనసీమ జిల్లాలో 27,చిత్తూరు జిల్లాలో 22,కర్నూలు జిల్లాలో 12,విశాఖలో 7,నంద్యాలలో 4 కేసులు నమోదు చేశారు.సరైన ధృవపత్రాలు లేవని 8 బస్సులు,అత్యవసర ద్వారంలేదని 13 బస్సులపై కేసులు ఫైల్‌చేశారు. అగ్నిమాపక పరికరాలు లేవని 103 బస్సులపై ప్యాసింజర్ లిస్టు లేనికారణంగా 34 బస్సులపై ఇతర ఉల్లంఘనలపై 127కేసులు నమోదు చేశారు. ప్రత్యేక డ్రైవ్ రోజూ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

## అలర్ట్‌గా ఉండండి

>> నీటి నిల్వలు పెరుగుతున్నాయని, నీటిని వదిలేటప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ తెలిపారు. వరద ముంపు పరిస్థితి వస్తే నీటిపారుదల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని, పిఠాపురం, పెద్దాపురం నియోజక వర్గాల రైతులు, ప్రజలకి సమాచారం ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు.

మొంథా తుపాను ప్రభావం కాకినాడ జిల్లాపై ఉంటుందని తెలిసిన క్రమంలో కాకినాడ వెళ్ళేందుకు ఉప ముఖ్యమంత్రి సిద్ధంగా, ఈ పరిస్థితుల్లో వద్దని సహాయక చర్యల సన్నద్ధతలో యంత్రాంగం నిమగ్నమై ఉంటుందని, ఇప్పుడు జిల్లా పర్యటన వద్దని జిల్లా కలెక్టర్ సున్నితంగా సూచించారు.

26-10Pg3exHMNWJQET.qxd:26-10Pg3exHMNWJQET.qxd 1/1/02 6:28 AM Page 1



# పరకామణి కేసులో 'రాజీ' కుట్ర ఎవరిది?

## అక్రమాల వెనుక 'పెద్ద' లెవరనేది టిటిడి బోర్డు వెల్లడిస్తుందా?

## 28తరువాత అదనపు కౌంటర్ అఫిడవిట్‌కు అవకాశమివ్వాలని ఇఒ విజ్ఞప్తి



**తిరుమల,అక్టోబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు సమర్పించే కానుకల లెక్కింపు పరకామణి నుండి 2023 ఏప్రిల్‌నెలలో 920 అమెరికన్ డాలర్లు చోరీచేస్తూ పట్టుబడిన గుమస్తా కోయంబత్తూర్ వెంకట రవికుమార్ కేసు రాజీచేయడం వెనుక కుట్ర ఎవరిదనేది వెలుగుచూడనుంది. భారీ మొత్తంలో దేవుని సొమ్మును నిర్భయంగా దోచేసిన ఘనుడిపై అప్పటి విజిలెన్స్ విభాగం ఏవిఎస్ఒ ఫిర్యాదు చేయడం, తిరుమల వన్‌టౌన్ పోలీసులు 24/2023 కేసు నమోదు చేశారు. ఆ తరువాత సమగ్ర విచారణ చేయాల్సిన పోలీసులను టిటిడి పెద్దలు ఎవరు నీరుగార్చేలా ప్రోద్బలం చేశారనేది తేలాల్సి ఉంది. ఈ అక్రమాల కేసులో కఠినంగా శిక్షించాల్సిన నిందితుడి తరపున అప్పటి టిటిడి బోర్డు పెద్దలు, ఓ ఉన్నతాధికారి, కొందరు పోలీసు అధికారులు వత్తాసు పలికి ఏకంగా లోక్‌అదాలత్‌తో రాజీ కుదుర్చుకోవడం తెలిసిందే. దాదాపు వందకోట్ల రూపాయలు విలువైన ఆస్తులు కలిగిన నిందితుడి నుండి అప్పటి టిటిడి పెద్దలు కేవలం 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను దేవుడికి విరాళంగా ఇప్పించేయడం వెనుక కుట్ర ఉందనేది ఇప్పుడు చర్చకు దారితీసింది. ఈ అక్రమాలపై నిగ్గుతేల్చాలని శ్రీనివాసులు అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో విచారణ చేసిన న్యాయస్థానం ధర్మాసనం న్యాయమూర్తి తదుపరి ఈ కేసులో రికార్డులన్నీ ,ఆధారాలను కోర్టు ముందుంచాలని ఆదేశించింది. అయితే ఈ తతంగంపై అటు టిటిడి ఇటు పోలీసు అధికారులు నిర్లక్ష్యం చేయడంతో న్యాయమూర్తి ఆగ్రహానికి గురయ్యారు. తదుపరి పూర్తిస్థాయిలో సిఐడి డిజి రవిశంకర్‌అయ్యన్నార్ పదిరోజుల క్రిందట తిరుమలకు చేరుకుని తిరుమల పోలీసుల నుండి పరకామణి చోరీ కేసుకు సంబంధించి రికార్డులను, సిడిలను, ఫైళ్ళను ,సిసికెమెరా పుటేజీలను స్వాధీనం చేసుకుని న్యాయమూర్తి ముందుంచారు. అప్పటికీ టిటిడి నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో కౌంటర్‌దాఖలు చేయాలని న్యాయమూర్తి ఆదేశించిన విషయం తెలిసిందే. 27వతేదీ (రేపు) ఈ కేసు విచారణకు రానుండటంతో ముందుగానే జాగ్రత్తపడిన టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ నివేదికను శుక్రవారం హైకోర్టుకు సమర్పించారు. టిటిడి అనుమతి లేకుండానే 2023లో ఈ కేసు రాజీ చేశారని, అప్పటి ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్ ఆ సమయంలో టిటిడిలో లేరని కోర్టుకు నివేదించారు. అంతేగాక 28వతేదీ మంగళవారం తిరుమలలో బోర్డు సమావేశం జరగనుండటంతో దీనిపై మరింతగా చర్చించి పూర్తిస్థాయిలో వివరణలతో కూడిన నివేదిక సమర్పణకు, అదనపు కౌంటర్ అఫిడవిట్ వేయడానికి కొంత సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇఒ నివేదిక వ్యవహారం ఇప్పుడు టిటిడిలో సంచలనంగా మారింది. అయితే పరకామణి చోరీ కేసు రాజీలో ఏవిఎస్ఒ స్థాయి అధికారి అనుమతి ఇచ్చే వెసలుబాటులేదని, ఎలాంటి సందర్భంలో కేసును రాజీచేశారనేది తెలుసుకోవాల్సి ఉందని ఇఒ విజ్ఞప్తిలో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సతీష్‌కుమార్ పాత్రపై విచారణ చేయాలని ప్రస్తుత సివిఎస్ఒను ఆదేశించడం జరిగింది.



## రుద్రపాదాల వద్ద వేడుకగా నాగుల చవితి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం నాగుల చవితి పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం ఉదయం నుంచి సన్నిధివీధిలోని రుద్రపాదాల చెంత వెలసిన నాగశిలల వద్ద ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఇక్కడ నాగశిలలకు షోడషాభిషేకాలు నిర్వహించారు. ఇక్కడ శిలలకు చక్కగా పూలతో అలంకరించారు. ఈ సందర్భంగామహిళా భక్తులు స్వామి వారికి ఇష్టమైన నువ్వులు, చిమ్మిలు, సద్దలు, పాలు, అన్నంతో నైవేద్యం సమర్పించారు. దివ్యక్షేత్రంలోని ప్రజలు, రైతులు, కార్మికులు, కర్షకులు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో విరాలజిల్లాలని పూజలు నిర్వహించినట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్‌గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి, ఆలయపర్యవేక్షకులు నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ వెంకటస్వామి పరిచారకులు గోవింద్‌శర్మ, శ్రీపాదం పాల్గొన్నారు.

## ద్రాక్షారామం మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి ఆలయంలో అపశ్రుతి

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, అక్టోబర్ 25(ప్రభాతవార్త):** ద్రాక్షారామంకు చెందిన దొంగ భీమన్న శనివారం గడ్డిని కోస్తున్న క్రమంలో విద్యుత్ ప్రమాదానికి లోనై మృతి చెందాడు. గుర్తించిన ఆలయ సిబ్బంది ద్రాక్షారామ పోలీసులకు సమాచారం ఇవ్వగా పోస్టుమార్టం నిమిత్తం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఎస్ ఐ ఎం లక్ష్మణ్ ప్రాథమిక అంచనా కోసం సంఘటన స్థలాన్ని పరిశీలించారు.. ఆలయ ఈవో అల్లు వెంకట దుర్గా భవాని ఆలయాన్ని మూసివేసి సంప్రోక్షణ చేయనున్నట్లు తెలిపారు.

## కల్తీ మద్యంపై వైఎస్సార్సీపీచిల్లర రాజకీయాలు : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 25 ప్రభాతవార్త** కల్తీమద్యంపై వైకాపా చేస్తున్న చిల్లర రాజకీయాలను మానుకోవాలని లేదంటే ప్రజలే బుద్ధి చెబుతారని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన ప్రభుత్వం రూపొందించిన యాప్‌ను ఎక్సైజ్ పోలీసు స్టేషన్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కల్తీ మద్యంకు సంబంధించి వైకాపా పచ్చి అబద్దాలు, చిల్లర ఆరోపణలు చూస్తుంటే ఐదేళ్ళ పాలనలో జే బ్రాండ్‌తో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన విషయం మరచిపోయారా? అని ప్రశ్నించారు. ఏ మాత్రం వారికి పశ్చాత్తపం లేదన్నారు. నేడు గతంలో జరిగిన వాస్తవాలు బయటకువస్తుంటే వైకాపా వారి సోషల్ మీడియా రౌడీ గ్యాంగ్ ద్వారా యాగి చేయటం గమనిస్తే బాధేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కల్తీ మద్యం, వైసిపి వారసత్వ సంపద వచ్చిందనానరు. ఓ వైపు గంజాయి, మరో వైపు కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని ఛిన్నాభిన్నం చేశారని, కల్తీమద్యాన్ని చట్టబద్దం చేసి మరీ విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన వారు నేడు గురువింద సామెతగా వ్యవహారించటం వారి దివాలా కోరుతనానికి నిదర్శనం అని సుధీర్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలు 11కుపరిమితం చేసినా వారి అబద్దాల జోరు తగ్గలేదన్నారు. జంగాంరెడ్డి గూడెంలో కల్తీ మద్యం తాగి 27మంది మరణిస్తే సహజమరణాలని సర్టిఫికేటు చేయించుకున్నది మీరు కదా అని ప్రశ్నించారు. నేడు విచారణకుస్పెషల్ టాస్క్ ఫోర్స్‌ను నియమిస్తే గుండెల్లో రైళ్ళు పరుగెత్తించుకకుంటూ ఎదురుదాడికి పాల్పడటం గమనించదగ్గ విషయం అన్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలోనే కాదు ప్రపంచంలో ఏ నాయకుడు చేయని రీతిలో పారదర్శకంగా కల్తీ కేసు బయటపడిన తక్షణమే సొంత పార్టీ వారైనా ఉపేక్షించకుండా పార్టీ నుంచి సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకున్నారని వివరించారు. కూటమి ఏర్పడిన తరువాత ఐదేళ్ళ వైకాపా పాలనలో దోచుకున్న సొమ్ములు బయటపడుతుండటంతో జగన్‌రెడ్డి తప్పించుకొనుటకు ప్రణాళికలు రూపొందిస్తు న్నారని శివమెత్తారు. చిల్లర రాజకీయాలు, తప్పుడు ప్రచారాలకు కాలం చెల్లిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ ఛైర్మెన్ చెంచయ్య నాయుడు, పార్టీ పట్టణ అధ్యక్షుడు విజయ కుమార్, పేట బాలాజి, కాసరం రమేష్, బషీర్, పోలూరు శ్రీనివాసులు రెడ్డి, మునిరాజా యాదవ్, కన్నల ప్రతాప్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## 30 నుండి త్రైమాసిక మెట్లోత్సవం

### - మూడురోజులు సామూహిక భజనలు



**తిరుమల,అక్టోబర్ 25ప్రభాత వార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 30వతేదీ గురువారం నుండి నవంబర్ 1వతేదీ శనివారం వరకు మూడురోజులు త్రైమాసిక మెట్లోత్సవం జరుగుతుంది. 30,31 తేదీల్లో భజనమండళ్ళతో నామ సంకీర్తన, సామూహిక భజన కార్యక్రమాలు చేపడతారు. సాయంత్రం సంగీత విభావరి, ప్రవచన కార్యక్రమాలు ఉంటాయి. నవంబర్ 1వతేదీ ఉదయం 4గంటలకు అలిపిరి పాదాలమండపం వద్ద మెట్లపూజ నిర్వహిస్తారు. అనంతరం వేలసంఖ్యలో వచ్చే భజన మండళ్ళ సభ్యులతో సాంప్రదాయ భజనలు చేస్తూ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటారు. గతంలో ఎందరో మహనీయులు భక్తిప్రపత్తులతో వేంకటాద్రి పర్వతాన్ని కాలినడకన అధిరోహించి స్వామివారి అనుగ్రహం పొందారు. అలాంటివారి అడుగుజాడల్లో నడిచి ఆ దేవదేవుని కృపకు పాత్రులు కావాలని తలంపుతో దాస సాహిత్య ప్రాజెక్టు మెట్లోత్సవం కార్యక్రమం నిర్వహిస్తోంది.

## వాహనసేవలో మంత్రి నాదెండ్ల మనోహర్



**తిరుమల,అక్టోబర్ 25 ప్రభాత వార్తప్రతినిధి:** నాగులచవితి పర్వదినాన శనివారం రాత్రి ఏడుకొండల శ్రీవేంకటేశ్వరుని ఉత్సవమూర్తి మలయప్పస్వామి ఏడు తలల పెద్దశేషుని వాహనంపై ఊరేగారు. కార్తీకమాసంలో దీపావళి పర్వదిన ఆస్థానం వేడుకగా జరుపుకున్న నాల్గవ రోజు నాగులచవితి పర్వదినం రావడం, శనివారం విశేషమైన రోజున వరుణదేవుడు పలుకరిస్తుండగా పెద్దశేషవాహనాన్ని అధిరోహించిన స్వామివారు ఆలయ మాఢవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు గోవిందనామస్మరణలతో పులకించారు. బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు శ్రీదేవి భూదేవి సమేత మలయప్ప స్వామి ఏడుతలల స్వర్ణ శేషవాహన్ణ అధిరోహిస్తారు. మళ్ళీ నాగులచవితిరోజు పెద్దశేషవాహనసేవను దర్శిస్తే దుష్టశక్తుల వల్ల కలిగే దుష్ఫలితాలు తొలగి భక్తులకు కుండలినీయోగ సిద్ధించి సుఖశాంతులతో ఆనందజీవులవుతారని విశ్వాసం. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, రాష్ట్రమంత్రి నాదెండ్ల మనోహర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.

## అందరికీ శుభాలు కలగాలి: ప్రముఖులు



**తిరుమల,అక్టోబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని పలువురు ఆకాంక్షించారు. శనివారం ఉదయం తమిళనాడు మంత్రి పివి గణేశన్, సినీ నిర్మాత ఇమ్మడి నర్శయ్య, దర్శకుడు మున్నా ధూళిపూడి వేర్వేరుగా ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనంతో మనసు ఎంతో ఉల్లాసంగా ఉంటుందన్నారు. టిటిడి వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మరో వాయుగండం- తిరుమలలో కురుస్తున్న వాన



**తిరుమల,అక్టోబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాలంతో మరో వాయుగుండం ఏర్పడిన ప్రభావంతో శనివారం మధ్యాహ్నాం నుండి భారీ వర్షం కురుస్తోంది. తిరుమలతో బాటు తిరుపతిలోనూ మద్యాహ్నాం, సాయంత్రం జోరువాన కురిసింది. ఉదయం నుండి కాస్త తెరపించినా మళ్ళీ మధ్యాహ్నాం, సాయ ంత్రం మెరుపులతో వాన మొదలైంది. తిరుపతి జిల్లావ్యాప్తంగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ప్రజలు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయరాదని అధికారులు సూచించారు. బలమైన చలిగాలులు వీస్తున్నాయి. సహాయకచర్యలకు పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక సిబ్బంది ,ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు సిద్దమయ్యాయి. ఎక్కడా కూడా ప్రాణనష్టం జరగకుండా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేలా స్పష్టమైన సూచనలు ఇచ్చారు. తిరుమలలో సాయంత్రం కూడా ఎడతెరపిలేని వాన కురిసింది. విపరీతమైన చలితో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీగా కురుస్తున్న వానలతో వాతావరణం మారి చలితీవ్రత పెరిగింది. దీంతో చిన్నపిల్లలు, వృద్ధులు చలికి వణుకుతున్నారు.

## దుబాయ్‌లో ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకాన్ని ప్రారంభించిన సిఎం చంద్రబాబు




ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకాన్ని ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 25,ప్రభాత వార్తప్రతినిధి:** ప్రవా సాంధ్రుల సంక్షేమం అభివృద్ధి, భద్రతలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీఎన్ఆర్టి సొసైటీ ద్వారా ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకాన్ని అందిస్తోంది. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దుబాయ్ లో ప్రారంభించారు." ఎక్స్" వేదికగా సీఎం చంద్రబాబే వెల్లడించారు. ఈ పథకం ద్వారా విదేశాల్లో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఉద్యోగులు, విద్యార్థులు లబ్ధి పొందవచ్చు. ఉద్యోగులు, వలస కార్మికులు మరియు విద్యార్థుల కొరకు ఈ పథకం ప్రవేశపెట్టబడింది. బీమా చేయబడిన వ్యక్తి ప్రమాదం వల్ల మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం కలిగినా 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ నుంచి విదేశాలకు వెళ్లిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. ఈ పథకంలో నమోదు చేసుకోవడానికి ఏపీఎన్ఆర్టి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. ఇక పథకం పరిధిలో మహిళలకు గర్భవతులుగా ఉన్న సందర్భంలో ప్రసూతి ఖర్చులు ఇస్తామన్నారు. అయితే ఆస్పత్రుల్లోనే వారు సాధారణ కాన్పులకు ప్రయత్నించాలన్నారు. తప్పని సరయితే సిజెరియన్ చేయుంచుకోవాలన్నారు.

## రాష్ట్రంలో మైనార్టీ యువతకు జర్మనీలో ఉద్యోగావకాశాలు

### - మంత్రి ఎన్ఎండి ఫరూక్



**అమరావతి,అక్టోబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మైనార్టీ యువతకు జర్మనీలో ఉద్యోగావకాశాలను ప్రభుత్వం కల్పిస్తున్నట్లు మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఓఎంసిఎపి), ఐఇఎస్ సహకారంతో జర్మనీలో ఎలక్ట్రిషియన్ ఉద్యోగాల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండేళ్ల ఐటిఐ, మూడేళ్ల ఎలక్ట్రిషియన్ ట్రేడ్ విద్యార్హత కలిగి, వయోపరిమితి గరిష్టంగా 30 ఏళ్లలోపు ఉండి, ఎలక్ట్రిషియన్ పనుల్లో కనీసం రెండేళ్ల అనుభవం ఉన్న అభ్యర్థులు జర్మనీలో ఉద్యోగాలకు అర్హులన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ.2,600 నుంచి 2,700 యూరోలు (భారత కరెన్సీ ప్రకారం రూ.2.60 లక్షల నుంచి రూ.2.70 లక్షలు) పొందొచ్చన్నారు. అదనపు పనికి అదనపు జీతం, ఇతర సౌకర్యాలు లభిస్తాయని తెలిపారు. వసతి, అనువాద, స్థానిక గుర్తింపు ఖర్చులు యజమాని భరిస్తారని వెల్లడించారు. జర్మనీలో ఉద్యోగాలు పొందేందుకు అర్హులైన అభ్యర్థులకు జర్మనీ భాషపై పట్టు సాధించేందుకు వీలుగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాదాపు 12 నుంచి 14 వారాల పాటు శిక్షణ తరగతులను తాత్కాలికంగా రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఖర్చు అభ్యర్థులే భరించాలన్నారు.

## ప్రహరీ గోడ కూలి పారిశుధ్య కార్మికుడు మృతి

### - మరో ముగ్గురికి గాయాలు.. మృతుడి కుటుంబానికి 8లక్షల సాయం

### - మృతుడు నంద్యాల వాసి.. క్షతగాత్రులు నెల్లూరు వాసులు

**కుప్పం,అక్టోబర్ 25 ప్రభాతవార్త** పొట్టకూటి కోసం వచ్చిన వారిపాలిట ప్రహరీగోడ ప్రాణాంతకంగా మారింది. డ్రైనేజ్ కాలువలో చెత్త చెదారాలు తొలగిస్తున్న పారిశుధ్య కార్మికులపై ఒక్కసారిగా ప్రహరీగోడ కూలడంతో ఓ వ్యక్తి మృతి చె ందగా మరో ముగ్గురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈసంఘటనకు సంబంధించి అర్బన్ సిఐ శంకరయ్య తెలిపిన మేరకు వివరాలిలా.. న ంద్యాల జిల్లా దొర్నిపాడు మండలం కొత్తపల్లికి చెందిన శివయ్య (49), నెల్లూరుజిల్లాకు చెందిన హాజరతయ్య(62), వెంకటేష్ (35), సురేష్(30)లు కుప్పం మున్సిపాలిటీలో రాజుకాలువల శుభ్రం చేసేనిమిత్తం పనికి వచ్చారన్నారు. శనివారం స్థానిక బస్టాండు వద్ద వీరు కాలువలో పని చేస్తుండగా హఠాత్తుగా ఓప్రహరీగోడ వీరిపై పడిందన్నారు. ఇది గమనించిన స్థానికులు హుటాహుటిన బాధితులను కుప్పం ఏరియా ఆస్పత్రికి తరలించగా శివయ్య మృతి చెందాడన్నారు. తీవ్రంగా గాయపడ్డ హాజరతయ్యను పిఇఎస్‌కు తరలించామని మరో ఇద్దరుఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.


ఈ మేరకు కేసున మోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐతెలిపారు. కాగా సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో మృతి చెందిన శివయ్య కుటుంబానికి ప్రభుత్వం తరపున5 లక్షలు, పార్టీతరపున 3లక్షలు, క్షతగాత్రులకు 1.50లక్షలు మేర ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, కడ పి.డి.వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రావు, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్ తక్షణ ం ఆర్థిక సాయం అందజేశారు. బాధితులను ఆస్పత్రిలో పరామర్శించి అండగా ఉంటామని పేర్కొన్నారు.



## తిరుపతిలో ట్రావెల్ బస్సులు తనిఖీలు

**తిరుపతి,అక్టోబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలు విషాదఘటనతో రాష్ట్రప్రభుత్వం ఆదేశాలతో తిరుపతి జిల్లాలో పోలీసు, రవాణాశాఖ అధికారులు సంయుక్తంగా శనివారం సాయంత్రం ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై మెరుపుదాడులు చేశారు. ఈ తనిఖీల్లో బస్సుల్లో ఉన్న సీట్ల సామర్థ్యం, లగేజీబాక్సుల్లో ఉంచే లగేజీ వస్తువులు తదితర వాటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాలతో అదనపు ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు, ఎంవిఐలు సంయుక్తంగా ఆర్టీసి బస్టాండు సమీపంలో, రామానుజ కూడలి, లీలామహల్‌కూడలి, కరకంబాడి ప్రాంతాల్లో ఈ ఆకస్మిక తనిఖీలు చేశారు. బస్సు డ్రైవర్లకు తగిన సూచనలు చేశారు. ప్రయాణీకుల భద్రత, సురక్షిత ప్రయాణం లక్ష్యంగా బస్సులు నడపాలని ఆదేశించారు.

## వరల్డ్ ట్రావెల్ మార్కెట్ సదస్సుకు మంత్రి కందుల దుర్గేష్



**విజయవాడ,అక్టోబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** వరల్డ్ ట్రావెల్ మార్కెట్ సదస్సులో ఏపీ పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ పాల్గొననున్నారు. లండన్‌లో నవంబర్ 4 నుంచి 6వ తేది వరకు ఈ సదస్సు జరుగుతుంది. వరల్డ్ ట్రావెల్ మార్కెట్ (డబ్ల్యుటిఎం)2025 సదస్సులో పర్యాటక శాఖమంత్రి కందుల దుర్గేష్ పాల్గోనున్నారు. ఈ మేరకు రాష్ట్రప్రభుత్వం అను మతులు జారీ చేసింది. మంత్రితో పాటు ఈ పర్యటనలో పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ పాల్గొంటారు. రాష్ట్రంలో అత్యంత పర్యాటక ఆకర్షణీయ ప్రాంతాలు, సముద్రతీర, టెంపుల్ టూరిజం,.చారిత్రక, పురాతన సందర్శన క్షేత్రాల గురించి దుర్గేష్ వివరిస్తారు. అతిధేయ రంగంలో ఇప్పటి పరిస్దితులు తెలిపారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయ చైర్మన్‌గా కొట్టె సాయి ప్రమాణం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా జనసేనకు చెందిన కొట్టె సాయి ఆదివారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి ధర్మకర్తల మండలి పాలన బాధ్యతలను జనసేనకు దక్కింది. ఈ పదవి ఎన్నికలు జరిగి ఇక్కడ తెలుగుదేశం పార్టీ కి చెందిన బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి గెలిచినప్పటి నుంచి తమ పార్టీ మద్దతుదారునికి లభిస్తుందని ఆశించారు. అయితే కూటమి సమీకరణల్లో ఈ పదవి జనసేనను వరించింది. ఇక్కడ జనసేన పార్టీకి ఆదినుంచి తోడుగా ఉంటూ తెలుగుదేశం పార్టీకి కూడా సఖ్యతగా ఉన్న కొట్టెసాయి పేరును సాక్షాత్తు పార్టీ నాయకుడు పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఆయనే స్వయంగా ముఖ్యమంత్రి నారాచంద్రబాఇబునాయుడుతో చర్చించిన మీదట ఖరారు చేసారు. తిరుపతి జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకు శ్రీకాళహస్తీశ్వ రాలయం మీద అవగాహన ఉంది. అంతేకాక శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఇతర శైవాలయాలతో పాటు టిటిడి పర్యవేక్షణలో ఉన్న తొండమనాడు లోని టిటిడి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న అభయ వెంకటేశ్వరస్వామి ఆలయాలకు సంబంధించి అవగాహన ఉంది. గతంలో గోపాలకృష్ణారెడ్డి అధికారంలో ఉన్నపుడు కూడా శ్రీకాళహస్తీశ్వరాలయానికి రాష్ట్ర స్థాయి ఉందని అభిప్రాయపడే వారు. అప్పటిలోనే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు ప్రాధాన్యత కల్పించాలని చంద్రబాబునాయుడు భావించే వారు. కానీ ఈ ప్రాంతాల్లో ఉన్న వారికి నామినేటెడ్ పదవులకు ఉన్న ఒకే ఒక అవకాశం అంటూ గోపాలకృష్ణారెడ్డి వాదించే వారు. అయితే గతంలో నారాచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు 2017లో నామినేట్ చేసిన ధర్మకర్తల మండలిలో జిల్లాకు చెందిన వారికి అవకాశం కల్పించారు. బిజెపికి అవకాశం ఇచ్చారు. అయితే ఈసారి ఉమ్మడి తెలుగురాష్ట్రాలకు చెందదిన వారితో ధర్మకర్తల మండలి కూర్పు చేసారు. ఇందులో మూడు పార్టీలకు చెందిన వారు 7 మందికి మాత్రమే అవకాశం లభించింది. ఇక ప్రత్యేక ఆహ్వానితులుగా ఒకరికి అవకాశం వచ్చింది. 16



మంది సభ్యులు గల బోర్డులో సగం మంది బయటి వారు. ఈ సమీకరణల్లో చైర్మెన్ పదవి జనసేనకు వరించగా పార్టీ అధినేత కొట్టెసాయిని ఎంపిక చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా జనసేన పార్టీకి చెందిన ఓ సామాన్య కార్యకర్త తలుపు తట్టింది. జనసేన పార్టీలో కార్యకర్తలకు అధినాయకుడు ఇస్తున్న ప్రాధాన్యతకు ఇది గుర్తింపుగా చెప్పవచ్చు. శ్రీకాళహస్తిలో ఆది నుంచి కొట్టె సాయి పార్టీ లో ఉన్నారు. 2019లో ఆయన పార్టీ కోసం పాటుపడ్డారు. అయితే అప్పటిలో వైకాపా ధాటికి జనసేన తట్టుకోలేకపోయింది. 2019 నుంచి 2024 వరకు వైకాపా వత్తిడులను ఎదుర్కొవాల్సి వచ్చింది.

## చెట్లమల్లాపురం బస్సు ప్రమాద మృతుల గుర్తింపునకు డిఎన్ఎ పరీక్షలు

**కర్నూలు, అక్టోబర్ 25 (ప్రభాతవార్త):** కర్నూలు జిల్లా చెట్లమల్లాపురం సమీపంలో గురువారం రాత్రి చోటుచేసుకున్న ఘోర బస్సు ప్రమాదంలో మృతి చెందిన 19 మంది ప్రయాణికుల శరీరాలు పూర్తిగా కాలిపోయి గుర్తుపట్టలేని స్థితిలో ఉండడంతో అధికారులు డిఎన్ఎ పరీక్షల ద్వారా గుర్తింపునకు చర్యలు ప్రారంభించారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో నిపుణుల బృందం శుక్రవారం రాత్రి వరకు మృతదేహాల నుండి అవసరమైన భాగాలను సేకరించి విజయవాడలోని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. అదే సమయంలో, మృతుల కుటుంబ సభ్యులలో 16 కుటుంబాల నుండి వారి రక్త నమూనాలను తీసి, సరిపోల్చేందుకు పంపించినట్లు వైద్యాధికారులు తెలిపారు. డిఎన్ఎ పరీక్షల ఫలితాలు రావడానికి సుమారు 48 గంటల సమయం పడుతుందని, రిపోర్టులు అందిన వెంటనే ప్రతి మృతదేహాన్ని సంబంధిత బంధువులకు అప్పగించే ప్రక్రియ చేపడతామని అధికారులు పేర్కొన్నారు..

26-10pg4.qxd:26-10pg4.qxd 1/1/02 5:41 AM Page 1



ఒక పక్క వర్షాలు, మరోపక్కకొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం, ఇంకో పక్క ముంపు బారినపడి దెబ్బతినగా, మిగిలిన పంటలకు మద్దతు ధరలురాకపోగా, తక్కువ ధరలకు కొనుగోలుచేయడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో అన్నదాతల పరిస్థితి దయనీయంగా తయారయింది.భారీ వర్షాలతో పంటలు దెబ్బతినడం వల్ల పంటల కొనుగోళ్ల ప్రక్రియ ఆలస్యం అవుతోంది, అక్కడక్కడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసినా వాటిల్లో తేమశాతం పేరుతో కొనుగోళ్లుచేయడం లేదు. పత్తి,మొక్కజొన్న,వరి వంటి ఖరీఫ్ పంటలకు నష్టం వాటిల్లుతోంది. పంటలు నీటిలో మునిగిపోవడం, శిలీంధ్రవ్యాధులు సంభవించడం, తెగుళ్లు పెరగడంవంటి సమస్యలవల్ల రైతులు నష్టపోతున్నారు.ఇప్పటికే పండించిన పంటలు కూడా తడిసిపోవడంతో, కొనుగోలు కేంద్రాల్లో నాణ్యత లేకపోవడం లేదా కొనుగోలు ధరలు తగ్గడంవంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. భారీవర్షాల కారణంగా పొలాల్లో నీరు నిలిచిపోవడంతో వరి,మొక్కజొన్న,పత్తి,సోయాబీన్, పప్పుధాన్యాలు వంటి పంటలు దెబ్బతింటున్నాయి. పంటలు తడిసిపోవడంవల్ల నాణ్యత తగ్గి,కొనుగోలు ప్రక్రియ ఆలస్యం అవుతోంది. కొన్నిసందర్భాల్లో,తడిసిన పంటలను తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారు.పంట నష్టంతోపాటు,వ్యాపారులు, దళారులు తక్కువ ధరలకు కొనుగోలు చేస్తుండటంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. పత్తికొనుగోళ్లకు సంబంధించి సీసీఐ పెట్టిన నిబంధనలు రైతులకు తీవ్ర ఇబ్బందులు గురిచేసేవిగా ఉన్నాయి. దీనికి తగినట్లుగా వాతవరణం మార్పులతో ఉన్న పంటలకు తెగుళ్లు వ్యాపిస్తున్నాయి.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పంటలపై ప్రధానంగా పత్తిపై తీవ్ర ప్రభావంపడుతోంది. పత్తి,వరి పంటలు చేతికొచ్చే సమయంలో వర్షాలు పడడంతో తెగుళ్ల బారినపడి రైతులు నష్టపోతున్నారు. పంటల సాగు కోసం పెట్టిన ఖర్చులు కూడా వచ్చే అవకాశం లేదు.

# ఇంకెన్నాళ్లీ ‘కష్టాల’ సాగు

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. రెండు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు చేదికంది వచ్చిన పంటలు నీటిపాలవుతున్నాయి. రైతులు దిగుబడి రాక ఇబ్బందులు పడుతుంటే ప్రకృతి రైతుపై కక్ష కట్టినట్లు పంట చేతికొచ్చే దశలో అధిక వర్షాలు పడటంతో పంట మొత్తం దెబ్బతిని తీవ్రంగా నష్టపోతున్నామని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తోంది. కోతకు సిద్ధమైన వరి, పత్తి, పంటలు ఈదురు గాలులు, భారీ వర్షాలతో నీటిలో మునిగి,రాశులైనవి తడిసి, కొన్ని నేలకు కరిచిన స్థితిలో ఉన్నాయి. రైతులకష్టం నీళ్లలో కలిసిపోతుండగా వారి ఆవేదన కన్నీటితో కటకటలాడుతోంది. కోతకు వచ్చిన వరి, మొక్కజొన్న, పత్తి తదితర పంటలు వర్షాలకు దెబ్బతిని పెట్టుబడులు సైతం నష్టపోతున్నారు. భారీవర్షాల వల్ల పంట నీట మునిగి, పత్తి కాయలు రంగు మారాయి. ఫలితంగా దిగుబడి తగ్గనుండగా జిల్లాలోకొనుగోలు కేంద్రాలు అందుబాటులో లేకపోవడం వల్ల పంటను అమ్ముకునేందుకు ఇబ్బంది తప్పడం లేదు. మూడు రోజులుగా కుండపోత వర్షాలు రైతుల కలలను కొట్టిపారేస్తున్నాయి. మెదక్,వరంగల్, సిద్దిపేటలో భారీ వర్షంతో పత్తి మార్కెట్‌లో ఉన్న మొక్కజొన్న, వరి ధాన్యం తడిసి ముద్దయింది. చాలారోజుల కిందటే మార్కెట్‌కు మొక్కజొన్నలు, ధాన్యం తెచ్చినప్పటికీ కొనుగోలు చేయకపోవడంతో ధాన్యం మొత్తం తడిసిపోయింది. తేమ శాతం తక్కువగా ఉన్నప్పటికీ కొందరు వ్యాపారులు కొనుగోలు చేయడం లేదు. ఐకేపీ సెంటర్లలో ఆరబెట్టిన ధాన్యం వర్షంతో తడిసి నీటి పాలైంది. ఖమ్మంజిల్లాలో వర్షాలతో పత్తి పంటదెబ్బతింది. ఎకరాకు 50వేల రూపాయలు పెట్టుబడి పెడితే కనీసం 20 వేల రూపాయల పంటకూడా చేతికివచ్చే పరిస్థితి కనిపించడంలేదు. పత్తి తేమ ఉందని రూ.3,500కే అడుగుతున్నారు. ఎకరాకు రూ.50వేల చొప్పున పెట్టుబడి పెట్టగా, ఇప్పుడు భారీగా నష్టపోవాల్సి వస్తోంది. ఆదిలాబాద్ జిల్లాలో చేతికి వచ్చే మక్క, సోయా, మినుము, పెసరు వంటి పంటలు చేతికి వచ్చే సమయంలో వర్షం కురవడంతో నష్టంవాటిల్లింది. మూడు వారాల నుంచి పత్తి రావడం మొదలైనా ఏరేందుకు కూలీల కొరత ఉండడంతో చాలా మంది రైతులు పత్తి తీయకుండా అలాగే ఉంచారు. పంట చేతికొచ్చిన చోట పత్తిమొత్తం వర్షానికి తడిసి రాలిపోతోంది. కాయలోని పత్తి నల్లబారుతోంది. దీంతో కొన్ని చోట్ల రైతులు పత్తిఏరి రోడ్లపై ఆరబోస్తున్నారు.అయినా రంగు మారుతుండడంతో ఆందోళన చెందుతున్నారు. పంటను అమ్మకానికి తీసుకుపోతే సరైన మద్దతు ధరవస్తుందా? లేదా? అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సిసిఐ కొనుగోలు కేంద్రాలు ఇంకా



పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయకపోవడంతో వర్షాలకు భయపడి గత్యంతరం లేక కొందరు రైతులు చెట్ల నుంచి తీసిన పత్తిని ప్రైవేట్లో అమ్ముకుంటున్నారు. మద్దతుధర రూ.8,200 ఉండగా రూ.2 వేల నుంచి రూ.వెయ్యి తక్కువకు ప్రైవేట్లో అమ్మి తీవ్రంగా నష్టపోతున్నారు.సకాలంలో సీసీఐ సెంటర్లను కూడా ఓపెన్ చేయకపోవడంతో నష్టపోవాల్సి వస్తోంది. ఇక ప్రస్తుతం కొన్ని జిల్లాల్లో కురుస్తున్న వర్షాలతో సోయాబీన్ పంట దెబ్బతింది. రాష్ట్రంలోని నిర్మల్, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో సోయాబీన్ తోటలు పుష్పించే,కోత దశలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు పంటను దెబ్బతీయడంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. నిర్మల్, ఆదిలాబాద్‌లో వర్షాలతో సోయాబీన్ దెబ్బతిని దిగుబడి బాగా తగ్గింది. ఎకరానికి 5 నుండి 3 క్వింటాళ్లకు పడిపోయి రైతులు నష్టపోయారు. సోయాబీన్‌కు కనీస మద్దతు ధరగా క్వింటాలుకు రూ.5,328గా నిర్ణయించగా, గత కొన్ని రోజులుగా పంట కోతలు కొనసాగుతుండటంతో వాటిని రూ.4,200 కూడా అమ్ముకుంటున్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజనులో 67.33 లక్షల ఎకరాల్లో వరి నాట్లు పడగా, తద్వారా 80 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి కానుంది. ఇందులో 62 శాతం మేర సన్న రకాలను రైతులు సాగు చేయగా, 42నుండి 45లక్షల టన్నులు దిగుబడి అవుతుందని అంచనా. సన్నాలకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ అందించాలని నిర్ణయించినా, గత రబీ సొమ్ము పెండింగ్ పడింది. ధాన్యం కొనుగోలు చేసి నెలలు అయినా ఇంత వరకూ రూ.500 చొప్పున రైతులకు బోనస్ చెల్లించకుండా బకాయిలు పడింది. ఈవిధంగా 74.23లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, ఇందులోసన్నరకాలు దాదాపు23.20 లక్షల టన్నులకు బోనస్‌గా రూ.1,160 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంది. ఇక పత్తికి సంబంధించి ఇప్పటికే కొనుగోళ్ల విషయంలో జాప్యం చేసిన సిసిఐ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో సేకరణ ప్రారంభించింది. కొనుగోళ్ల జాప్యం చేయడంతో పాటు, కొత్తగా అమల్లోకి తెచ్చిన నిబంధనలు, ముడి పత్తిపై దిగుమతి సుంకాన్ని రద్దు చేయడం,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వంటి కారణాలు పత్తి రైతులకు టెర్రర్ పుట్టిస్తున్నాయి. పత్తిలో తేమ 12కన్నా ఎక్కువ శాతం ఉంటే కొనుగోళ్లకు అనుమతించబోమని తెలిపింది.తేమ శాతం 8 నుండి 12మధ్య ఉంటే ధర నిష్పత్తి ప్రకారం తగ్గుతుందని తెలిపింది.అలానే పొడవాటి దూదికి క్వింటాలుకు రూ.8,110, మధ్యస్థానికి రూ.7,710గా మద్దతు ధర ప్రకటించింది.ప్రధాన మార్కెట్లలో భారీగా పత్తి సరఫరా అవుతున్నప్పటికీ సిసిఐ మాత్రం కొనుగోళ్లను ప్రారంభించకపో వడంతో గత కొన్ని రోజులుగా వ్యాపారులు, దళారులదే ఇష్టారాజ్యమైంది. వరంగల్, జమ్మికుంట వంటి కీలక మార్కెట్లలో ప్రస్తుతం మండి ధరలు క్వింటాలుకు రూ.5,600-7,303 మధ్య ఉండగా, సగటున రూ.6,600 వరకు ఉన్నాయి. దీంతో రైతులు ఎకరానికి సుమారు రూ.10వేలనుండి రూ.15 వేల వరకూ నష్టపోతున్నారు. ఖరీఫ్‌లో పత్తి సాగు 43-44 లక్షల ఎకరాలు కాగా,నల్గొండ,ఆదిలాబాద్, వరంగల్ వంటి జిల్లాల్లో వర్షాలు పంటలను దెబ్బతీశాయి. దీనివలన అంచనా వేసిన దిగుబడి 29 లక్షల టన్నుల నుండి దాదాపు 25 లక్షల టన్నులకు తగ్గింది. ఇక 15నుండి 20శాతం పంటలో కాయతెగులు, రంగు మారడానికి కారణమైంది. తెలంగాణ, ఆంధ్రాలో కపాస్ కిసాన్ యాప్‌తో మారుమూలప్రాంతాల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. టెలికాం నెట్‌వర్క్ కవరేజ్ సరిగా లేకపోవడం వల్ల యాప్‌లో నమోదు చేసుకోలేక, స్లాట్‌లను బుక్ చేసుకోలేకపోతున్నారు. గ్రామాల్లో సెల్‌ఫోన్ల నెట్‌వర్క్ కవరేజ్ సరిగా లేకపోవడం వల్ల పేరు, భూమి టైటిల్ వివరాలు, ఆధార్ నంబర్ నమోదు చేసుకోలేక స్లాట్ బుక్ చేసుకోలేకపోతున్నారు. దీంతో రైతులు ప్రైవేట్‌లో తక్కువ ధరలకు అమ్మాల్సి వస్తోంది. మార్క్‌ఫెడ్ అధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోళ్లు కూడా సజావుగా సాగడం లేదు. కనీస మద్దతు ధర రూ.2,400 కాగా, వివిధ మార్కెట్లలో కొనుగోలు ధర రూ.1,800 నుండి రూ. 2 వేల వరకూ ఉంది. గత నెల మూడోవారం నుంచే రైతులు మార్కెట్లోకి తీసుకురావడం ప్రారంభించారు. అయితే ఇప్పటి వరకూ చాలా ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారులు చెప్పిన రేటుకే అమ్ముకోవాల్సి వచ్చింది. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు నిజామాబాద్, కామారెడ్డి, కొత్తగూడెం తదితర జిల్లాలో మొక్కజొన్న రైతులను నిండా ముంచాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50వేలకు పైగా ఎకరాల్లో మొక్కజొన్న దెబ్బతింది. వర్షాలతో ఆరబోసిన మొక్కజొన్న పంట తడిసి ముద్దైంది. దీంతో మొక్కజొన్న పంట రంగు మారుతుంది.గింజ ఆరక ముందే నానడంతో గింజలకు మొలకలొచ్చే ప్రమాదం ఏర్పడింది. దీంతో పెట్టిన పెట్టుబడి వస్తుందో రాదోనని ఆందోళన చెందుతున్నారు.

కర్ణాటక

# మూడో కృష్ణుడు!

**ఎ.వి.వి ప్రసాద్**

కానున్నది కాకమానదన్నది వాస్తవమే అయినా, ఏం జరగబోతోంది?అనే ప్రశ్న తలెత్తినప్పుడు రాజకీయాల్లోనైతే అనేక ఊహాగానాలు వెల్లువెత్తుతూంటాయి. కర్ణాటకలో ఇప్పుడు కనిపిస్తున్నది అటువంటి దృశ్యమే. ముఖ్యమంత్రి సిద్దరామయ్య పదవిలో కొనసాగుతారా? లేక రెండో కృష్ణుడో, మూడో కృష్ణుడో వేదిక మీదకు వస్తారా! అనే వాదనలు రాజకీయ వర్గాల్లో ముమ్మరంగా సాగుతున్నాయి. మరో నాలుగు రోజుల్లో నవంబరు లోకి ప్రవేశిస్తామన్నది గుర్తుకు రాగానే అందరిలో 2023లో వినిపించినమాటలే ప్రతిధ్వనిస్తున్నాయి. ఆ సంవత్సరం మేలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు కొత్త సిఎం ఎంపిక విషయంలో చాలా నాటకీయ పరిణామాలే సంభవించాయి.సిద్దరామయ్య,డికె శివకుమార్ మధ్య ‘గట్టి పోరు’ నడిచింది. కారణాలేమైనా, ఈసారి సిద్దరామయ్య కంటే పార్టీ తనకే అవకాశమివ్వాలని శివకుమార్,ఆయన మద్దతుదారులు గొంతు వినిపించారు. అయితే అధిష్ఠానం మొత్తానికి వారిద్దరి మధ్య రాజీకుదిర్చి సిద్దరామయ్యకే పట్టం కట్టింది.కానీ రెండున్నరేళ్ల తర్వాత ముఖ్యమంత్రి పీఠాన్ని డికెకు అప్పగించాలనీ,ఇద్దరూ అలా అధికారాన్ని పంచుకోవాలనీ సిద్దరామయ్యకు అధిష్ఠానం నచ్చజెప్పినట్లు కూడా అప్పట్లో వినిపించింది. వాస్తవం కూడా అదే. అందుకు సిద్ధపడే సిద్దరామయ్య పగ్గాలు చేతిలోకి తీసుకొన్నారు. ఈ విషయాన్ని డికె కూడా మధ్యమధ్యలో చాలాసార్లు తన అనుయాయుల ద్వారాగుర్తు చేస్తున్నారు కూడా. పద వులపై తనకు ఎలాంటి ఆశ లేదనీ, పార్టీ ఏం చెప్తే అది చేసే క్రమశిక్షణ గల సైనికుడననీ అంటూ ముఖ్యమంత్రి పీఠంపై తనకు ఎలాంటి ఆశలు లేవన్నట్లుగా ప్రచారం చేసుకొన్నారు.కానీ ఆయన అనుచరులు మాత్రం ‘మా డికెయే ఇక సిఎం’ అంటూ గత పదిహేను రోజులుగా ము మ్మర ప్రచారాన్ని సాగిస్తున్నారు. బీహార్‌ఎన్నికలు కాగానే కర్ణాటక నాయకత్వాన్ని పార్టీతనకు అప్పగిస్తుందనే ప్రచారం అనుచరుల ద్వారాచేయిస్తూ డికె సంచలనాలుసృష్టిస్తున్నారు. ఆయనే సిఎం అవుతారంటూ ఎమ్మెల్యేలుఇక్బాల్ అహ్మద్, రంగనాథ్,హెచ్‌సి బాలకృష్ణ, శివలింగే గౌడ తదితరులు బహిరంగ వ్యాఖ్యలు చేయడం కూడా గమనించవలసిన పరిణామం. మైసూరు దసరా ఉత్సవాల తర్వాత డికె మరింత చురుకుగా తన వ్యూహాన్ని అమలుచేస్తున్నారని కూడా వినిపిస్తోం ది.బెంగళూరు,ఇతర ప్రాంతాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తూప్రజలతో నేరుగా చర్చలు జరపడం మరో ఆసక్తికర పరిణామం. రాష్ట్రాభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నాననే హామీలు ఇస్తున్నారు. అవి నీతికి పాల్పడే అధికారులపై కఠిన చర్యలు తీసు కొంటానని హెచ్చరిస్తూ పాలనాపరమైన వ్యవహారాల్లోనూ శ్రద్ధ తీసుకొంటున్నారు. బెంగళూరు సిటీలో రహదారుల సమస్య ఇటీవలప్రభుత్వానికి పెద్దతలనొప్పిగా మారడంతోతాను పర్యటించిన ప్రతిచోటా ఆ సమస్య పరిష్కారానికి ప్రాధాన్యమిస్తున్నట్లుచెబుతున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అనారోగ్య కారణాలతో ఇటీవల బెంగుళూరులో విశ్రాంతి తీసుకున్నప్పుడు డికె ఆయనను ప్రతిరోజూ కలుసుకొన్నారనీ, సిద్దరామయ్య కంటే డికెనే ఎక్కువసార్లు ఖర్గేను కలిసారనీ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.‘ ఇప్పటి దాకా వేచి ఉన్నారు కదా!బీహార్ ఎన్నికల తర్వాత అన్ని విషయాలలోను స్పష్టత వస్తుంది. పార్టీ పట్ల గల విధేయతకు ఫలితం కనిపిస్తుంది’ అంటూ ఖర్గే డికెకు హామీఇచ్చినట్లు కూడావినిపిస్తోంది. దీనితో డికె అనుచరులు కూడా కొద్ది రోజులుగా చాలా ఉత్సాహంతో కనిపిస్తున్నారు. ఈ పరిస్థితిలో సిద్దరామయ్య తనయుడు, ఎమ్మెల్సీ అయిన యతీంద్ర చాలా ‘క్యాజువల్’గా మరో బాంబు పేల్చారు. తన తండ్రి రాజకీయ జీవితం చరమాంకంలో ఉన్నదనీ, ఆయన తర్వాత కేబినెట్ సహచరుడైన సతీష్ జర్కిహోళిముఖ్యమంత్రి అయితే బాగుంటుందనీ అనడం గత నాలుగు రోజులుగా రాజకీయ వర్గాల్లో కలకలం సృష్టిస్తోంది. గత బుధవారం ( 22,అక్టోబరు) ఆయన బెళగావిలో ఓ కార్యక్రమానికి హాజరైన ప్పుడు ఈ వ్యాఖ్యలు చేశారు. అప్పుడుజర్కిహోళి కూడా ఆయన వెంటఉండడంతో ఆ వ్యాఖ్యలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. జర్కిహోళి ప్రస్తుతం పబ్లిక్ వర్క్స్ మంత్రిగా ఉన్నారు.ఆయనకు గతంలో కూడా మంత్రిగాచేసిన అనుభవం ఉంది. 2008నుంచి యెమకన్ మార్డి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎస్టీ నాయకుడాయన. యతీంద్ర ఆ మాటలు తానుగా అన్నారో, అధిష్ఠానం అనిపించిందో తెలియదు కానీ, డికెకు చెక్ పెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని మాత్రం దీనితో స్పష్టమవుతోంది. డికెకు ముఖ్యమంత్రి పీఠం అందకుండా చేయడానికే కొత్తగా ‘మూడో కృష్ణుడి’ని ప్రవేశపెడుతున్నారనే ప్రచారం కూడా జరుగుతోంది.అధికార మార్పిడి అంటూ జరిగితే అది డికె, జర్కిహోళిలో ఎవరివైపు మొగ్గు చూపుతుందనే చర్చజోరుగా సాగుతోంది. డికెకు పోటీగా మరో పేరు తెరపైకి రావడంతో అసలుఅధిష్ఠానం మదిలో ఏముందనేచర్చ కూడా సాగుతోంది. యతీంద్ర వ్యాఖ్యల తర్వాత ఖర్గే గాని,రాహుల్‌గాని ఎలాంటి అభిప్రాయం వ్యక్తం చేయకపోవడంతో కొత్త ఊహాగానాలు కూడా ఎక్కువయ్యాయి.కాంగ్రెస్ ఎంపి ఎల్ఆర్‌శివరామే గౌడ రెండు రోజులక్రితం అధిష్ఠానంతో మాట్లాడి వచ్చిన తర్వాత రాష్ట్రంలో తలెత్తిన రాజకీయ గందరగోళానికి త్వరలోనే తెరపడబోతోందంటూ చేసిన వ్యాఖ్యకూడా కలకలం సృష్టిస్తోంది. ఎవరి అభిప్రాయాలు ఎలాఉన్నా తుది నిర్ణయం అధిష్ఠానానిదే అనీ,తగిన సమయంలో తగిన నిర్ణయం వెలువడుతుందనీ ఆయన అనడం కొత్త ఊహాగానాలను రేకెత్తిస్తోంది. అందుకే రెండో కృష్ణుడా,మూడో కృష్ణుడా అనే చర్చకూడా ఎక్కువగానే జరుగుతోంది.ఏదిఏమైనా ఏదో జరగబోతోందనే విషయం స్పష్టమవుతోంది. అదిఏమిటో నవంబరులోకి రాగానే తేలిపోతుందన్నది ఎక్కువమంది మాట.యతీంద్ర, గౌడవ్యాఖ్యల తర్వాత ఊహాగానాలకు ఒకస్పష్టమైన రూపం ఏర్పడుతోంది. అది ఏమిటో త్వరలోనే



సతీష్ జర్కిహోళి

మాంటెనెగ్రో

# ఇయు సభ్యత్వం కోసం తహతహ!

**గన్ని మోహన్**

ఆగ్నేయయూరోప్ భాగంలో ఉన్న అతిచిన్న దేశం ఇప్పుడు ఐరోపా కూటమిలో చేరేందుకు ఉవ్విళ్లూరుతోంది. తమ దేశంపై ఇతర అగ్రరాజ్యాల పెత్తనాన్ని సహించలేని ఈ చిన్న దేశం మాంటెనెగ్రో 2028కల్లా యూరోప్‌లో సభ్యదేశంగా చేరేందుకు అవసరమైన అన్ని సంప్రదింపులు చేపట్టింది. ఆదేశ అధ్యక్షుడు జకోవ్ మిలటోవిక్ మాట్లాడుతూఇతర సరిహద్దు దేశాల నుంచి తమదేశంపై విష ప్రచారం జోరుగా సాగుతోందని విమర్శిస్తున్నారు. అంతే కాకుండా తమ దేశంపై రష్యా ప్రభావం ఎక్కువ కనిపిస్తున్నదన్న భావన పెరిగింది. ఎందుకంటే ఆదేశంలో పెట్టుబడులు పెట్టేవారిలో 80శాతానికిపైగా రష్యా ఇన్వెస్టర్లే ఉన్నారు.సెర్బియానుంచి 2006లో స్వతంత్రదేశంగా ఆవిర్భవించిన తర్వాత మాంటెనెగ్రో 2008లోనే ఈయూలో చేరేందుకు దరఖాస్తు చేసింది. ఇతరత్రా 12 దేశాలతోపాటు మాంటెనెగ్రో కూడా దరఖాస్తుల చేసిన దేశాల్లోఉంది. రెండేళ్ల తర్వాత అభ్యర్థి హోదాను సాధించింది. ఈయూలో చేరేందుకు అవసరమైన 33 చేరిక అంశాల్లో ఏడు పూర్తిచేసింది. మరో ఐదింటిని ఈ ఏడాది చివరికల్లా భర్తీచేసుకోగలమని ధీమాతో ఉంది. యూరోపియన్ సానుకూల రాజకీయ వేత్తలు, పాశ్చాత్య బాల్కన్లు తమపై చేస్తున్న ప్రచారం వల్లనే ఐరోపా కూటమిలో చేరడంలో జాప్యం జరుగుతోందని అధ్యక్షుడు మిలాటోవిక్ వాదనలకు తగినట్లుగానే జాప్యం జరుగుతూ వస్తోంది. అదేరకమైన ఒత్తిడి కూడా మాస్కోనుంచి మాంటెనెగ్రో ఎదుర్కొంటున్నది. ఐరోపాపై ఒత్తిడి తెస్తూ తన కొత్త సైబర్‌రిజర్వు అక్కడ మొహరించాలని ప్రాంతీయ హబ్ ఏర్పాటుకు నిధిని కేటాయించాలంటూ మాస్కో కొంత కాలంగా ఒత్తిడి తెస్తోంది. ఇప్పటికే రష్యా సరిహద్దు దేశాలను ఐరోపా కూటమిలో చేరడాన్ని తీవ్రంగా అభ్యంతరాలు చెపుతున్న రష్యా ఇప్పుడు మాంటెనెగ్రో చేరికపైనా పరోక్షంగా తన వ్యూహాలను అమలుచేస్తున్నది.దీనికితోడు ఆదేశ పార్లమెంటులో కూడా విభేదాలు వచ్చాయి.ఆరులక్షల మంది జనాభాకు మించిలేని ఈ చిన్న దేశంలో ఐరోపా సభ్యత్వంపై ఆదేశ పార్లమెంటులోనేభిన్న స్వరాలు లేచాయి. అలాగే పొరుగుననే ఉన్న క్రోయేషియానుంచి కూడా ఉద్రిక్తతలు ఎదుర్కొంటున్నది. కొన్ని యూరోపియన్ సభ్యదేశాలనుంచి కూడా కొన్ని సందేహాలు వ్యక్తం అవుతుండటంతో2028కల్లా ఈయూ సభ్యదేశంగా పూర్తిస్థాయికి రావడం సాధ్యమేనా అన్నభావన ఆదేశ ప్రజల్లో వ్యక్తంఅవుతోంది. ఇప్పటికే ఐరోపా కూటమిలో సంస్కరణలు అవసరం అని ఫ్రాన్స్‌లాంటి కొన్ని అగ్రరాజ్యాలు గొంతెత్తాయి.కొత్త సభ్యులను చేర్చుకునే ముందు ఈయూను సంస్కరించాల్సింది దేనన్న వాదన కూడా బయలుదేరిన నేపథ్యంలో మాంటెనెగ్రో ఈయూలో చేరిక అనేది గడువులోపు సాధ్యం అవుతుందాఅన్న ప్రశ్నఉదయిస్తోంది. దీనికి తోడు రష్యాతో ఆర్థికసంబంధాలు కూడా ఎక్కువే ఉన్నాయి. మాంటెనెగ్రోలో పర్యటించే రష్యన్లు నెల రోజులపాటు వీసా ఫ్రీ ఎంట్రీ ఉంది. దేశ ఆర్థిక వ్యవస్థకు రష్యా ఇన్వెస్టర్లే సింహభాగం వాటాతో ఉన్నారు. యూరోపియన్ యూనియన్‌లో చేరిన చిట్టచివరి దేశం క్రోయేషియా. పదేళ్లక్రితమే ఈ చిన్నదేశానికి అనుమతి లభించింది. బ్రిటన్ వైదొలిగిన తర్వాత క్రోయేషియాకు స్థానం లభించింది.వాస్తవానికి12 దేశాలు 2014 నుంచే ఈయూలో సభ్యత్వం కోసం పరితపిస్తున్నాయి.భౌగోళికంగా చిన్నదేశాలు కావడం తమకు సరిహద్దు భద్రత కొరవడుతుండటంతో ఐరోపా కూటమిలాంటి పెద్ద ఖండంలో చేరితే తమ భద్రతకు భరోసా లభిస్తుందని, దీనితోడు ఆర్థికంగాను, వాణిజ్యపరంగాను ఎంతో లాభదాయకం అవుతుందన్నది వీటి ఉద్దేశ్యం.ముఖ్యంగా మాంటెనెగ్రోలో అయితే పూర్తిగా పర్యాటకరంగమే ప్రధాన ఆదాయవనరు.అందుకోసమే ఐరోపా దేశాల నుంచి ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించడం ద్వారా దేశ ఆర్థికవృద్ధిని మరింత మెరుగుపరుచుకోవచ్చన్నది ప్రస్తుత అధ్యక్షుడి ఆలోచగా ఉంది. అటు సైబర్ సెక్యూరిటీ, రక్షణరంగ భద్రతతోపాటు ఆర్థిక, వాణిజ్యభద్రతకు కూడా ఐరోపాకూటమి అండగానిలుస్తుందన్న భావనతో ఈచిన్నదేశాలు చిరకాలంగా సభ్యత్వం కోసం పరితపిస్తున్నాయి. ఆగ్నేయ ఐరోపా ప్రాంతంలోని చిన్న పర్వతశ్రేణుల దేశంగా నిలిచిన మాంటెనెగ్రోకు పర్యాటకులు విరివిగా వస్తుంటారు. 2006నుంచి సెర్బియానుంచి స్వాతంత్ర్యం పొందిన తర్వాత తన కాళ్లపై నిలదొక్కుకుంటూ బాల్కన్ దేశాల్లో ఒకటిగా నిలిచింది. యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద కలిగిన దేశాల్లోకూడా గుర్తింపు పొందిన ఈదేశం ఒకవిధంగా చెప్పాలంటే బాల్కన్ దేశంగానే భావిస్తారు.ప్రకృతి అందాలకు పెట్టిందిపేరు అయిన ఈచిన్నదేశంలోపర్యాటకరంగం వృద్ధిపైనే ఆదేశం ఎక్కువ ఫోకస్‌పెడుతుంది. ప్రత్యేకించి రష్యా నుంచి ఎదురవుతున్న విషప్రచారం అడ్డంకులను అధిగమించేందుకు రష్యాకు వ్యతిరేకంగా ఉన్నదేశాలతో కూడా జట్టు కడుతూ ఇతర ఈయూదేశాల మద్దతు కూడగడుతోంది. మొత్తం 12దేశాలు సభ్యత్వంకోసం అహరహం శ్రమిస్తున్న వాటిలో మాంటెనెగ్రో ముందు వరుసలో ఉంది. వీటికితోడు సరిహద్దుల్లో ఉన్న క్రోయేషియా, బోస్నియా,హెర్జెగోవినా,సెర్బియా, కొసావో, ఆల్బేనియా దేశాలనుంచి ఎదురయ్యే అడ్డంకులను కూడా అధిగమించాలి.అన్నింటికంటే ముందు రష్యాను ప్రసన్నం చేసుకోవాలి లేదా ఇతర అగ్రరాజ్యాల దన్నుతో అధిగమించిఅయినా ముందుకుసాగాలి. ఎగువ మధ్యాదాయ కేటగిరీ దేశంగాఉన్న ఈఆగ్నేయ ఐరోపాప్రాంతచిన్నదేశం అభివృద్ధిలోముందుకు దూసుకువెళ్లాలంటేఇయూ సభత్వం అనివార్యం అనే భావిస్తోంది. తక్కువ పన్నులు, సులభతర, జీవనశైలి ఉన్న ఈ దేశం ఎక్కువగా పర్యాటకం,సేవల రంగంపైనే ఆధారపడిఉంది.80శాతంఐరోపా దేశాలనుంచే వస్తున్న పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందాలంటే ఐరోపా శాశ్వతసభ్యత్వం అనివార్యం అనేఈచిన్న దేశంభావిస్తోంది.అయితే అనుకున్న లక్ష్యంమేరకు 2028నాటికి ఈయూలో చేరేవిధంగా చేరడమనేది ప్రస్తుత అధ్యక్షుడు జకోవ్ మిలాటోవిక్‌కుసవాళ్లతో కూడిన ప్రయాణమే



జకోవ్ మిలటోవిక్

# గతి తప్పుతున్న ప్రాంతీయ పార్టీలు!

**కైలసాని శివప్రసాద్**

దేశంలో 8 జాతీయ పార్టీలు, 58 ప్రాంతీయ పార్టీలు, 2763నమోదు కాబడి గుర్తింపు లేని రాజకీయ పార్టీలున్నాయి. గత కొద్ది సంవత్సరాలుగా జాతీయ పార్టీలపై దేశ ప్రజలలో విశ్వాసం సన్నగిల్లుతుంది అనేది నిర్వివాదాంశం. దీంతో దేశవ్యాప్తంగా ప్రాంతీయ పార్టీల ప్రభావం అధికమైపోయింది. జాతీయ రాజకీయాలను శాసించే స్థాయికి ప్రాంతీయ పార్టీలు అభివృద్ధి చెందడం గమనార్హం. గత కొద్దికాలంగా కేంద్రంలో ఏర్పాటుచేస్తున్న సంకీర్ణ ప్రభుత్వాలలో ప్రాంతీయ పార్టీలు చాలా కీలకంగా మారాయి. ప్రాంతీయ పార్టీలు కొత్తగా పుట్టుకొచ్చినవి కావు. శిరోమణి అకాలీదళ్, ఎఐఎంఐఎం, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్, జమ్ము కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ లాంటి అనేకప్రాంతీయ పార్టీలు దేశానికి స్వాతంత్రం రాక ముందే ఆవిర్భవించాయి. స్థానిక రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు, ఆశయాలకు ప్రతినిధులుగా వ్యవహరిస్తూ స్థానిక సమస్యలు,సంస్కృతులకు ప్రాంతీయ పార్టీలు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ ఉంటాయి. ఈ పరిణామాలతో దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ప్రాంతీయ పార్టీల ఆధిక్యంతో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లాంటి అనేక రాష్ట్రాలలో జాతీయ పార్టీలు ఉనికినే కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ప్రాంతీయ పార్టీలు స్థానిక రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు, ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తుండడమే వాటికి ప్రజలలో ఆదరణ ఎక్కువగా లభిస్తూ ఉందనడానికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ప్రాంతీయ పార్టీల ప్రభావాన్ని తట్టుకుని రాష్ట్రాలలో మనుగడ సాగించేందుకు జాతీయ పార్టీలుకూడా ప్రస్తుత పరిస్థితులలో ఆయా రాష్ట్రాలలో ఉన్న స్థానిక సమస్యలపై దృష్టికేంద్రీకరించవలసిన పరిస్తితి ఏర్పడింది. అదే విధంగా సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది ప్రాంతీయ పార్టీలే అనడంలో ఎటువంటి సందేహం లేదు. 1983లో తెలుగుదేశం పార్టీ మొట్ట మొదటి పర్యాయం అధికారం చేపట్టినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అమలుచేసిన రెండురూపాయాలకే కిలోబియ్యం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. రామారావు అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు అనేక రాష్ట్రాలలోని అనేక ప్రాంతీయ పార్టీలతో పాటూ జాతీయపార్టీలకు కూడా మార్గదర్శకంగా మారడం గొప్పపరిణామం. శిరోమణి అకాలీదళ్, ఎఐఎంఐఎం, జమ్ముకాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్,ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్, మీజో నేషనల్ ఫ్రంట్, మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ, జెఎంఎం, డిఎంకె, అన్నా డిఎంకె లాంటి ప్రాంతీయ పార్టీలు తెలుగుదేశం పార్టీ కంటే మునుపేఆవిర్భవించాయి. అయినా దేశంలో సంక్షేమ కార్యక్రమాలను ఆచరణలోకి తెచ్చింది మాత్రం తెలుగుదేశం పార్టీనే అని కచ్చితంగా చెప్పవచ్చు.1971 ఎన్నికల సమయంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి ఇందిరా గాంధీ గరీబీ హటావోదేశ్ బచావో (పేదరికాన్ని నిర్మూలించండి దేశాన్నికాపాడండి) అనే నినాదంతో దేశవ్యాప్తంగా హడావిడి చేసి ఆ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల తరువాత 1975లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో పేదరిక నిర్మూలన కొరకు 20 సూత్రాల కార్యక్రమం ప్రారంభించారు. దానివలన నామమాత్రా సత్ఫలితాలు కూడా వెలువడిన దాఖలాలు లేవు. 20 సూత్రాల కార్యక్రమం దేశంలో ప్రారంభమై 50సంవత్సరాలు దాటినా ప్రజల పేదరికం కేంద్రంగా రాజకీయాలు చేస్తూ దేశంలోని ప్రాంతీయ, జాతీయ పార్టీలన్నీ ఇప్పటికీ మనుగడ సాగిస్తూ ఉండడం చూస్తే దేశంలో ఇంకా పేదరికం ఎంత బలంగా ఉందో సులభంగా అర్థం చేసుకోవచ్చు. అదేవిధంగా పాలనా సంస్కరణలకు పెద్దపీట వేయడం కూడాప్రాంతీయ పార్టీలు ఆయా రాష్ట్రాలలోని స్థానిక ప్రజల మన్ననలు పొందడానికి ఒక కారణంగా భావింపవచ్చు. వాస్తవంగా సంక్షేమ కార్యక్రమాలు,పాలనా సంస్కరణలకు బీజం వేయడమేకాదు ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకూ ప్రాంతీయ పార్టీలు అత్యధిక ప్రాధాన్యమిస్తాయి.కానీ ఇదంతా ఒకప్పటి మాట. ప్రస్తుతం ప్రాంతీయ పార్టీలు ప్రజాస్వామ్య వ్యవస్థను ఎటు తీసుకు



పోతున్నాయో అంతు చిక్కడంలేదు. ఎన్నికల సమయంలో ఆచరణ సాధ్యంకాని అసాధారణ హామీలు ప్రజలకు ఇచ్చి అధికారంలోకి వచ్చేందుకు ప్రాంతీయ పార్టీలన్నీ ప్రయత్నిస్తున్నాయి.హామీలు ఇచ్చేముందు రాష్ట్ర ఆదాయాన్ని, ఖర్చులనుఈప్రాంతీయ పార్టీలు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. అదేవిధంగా తాము ఇచ్చే హామీలు ప్రజలకు నిజంగా అవసరమా?లేదా?అని ఏమాత్రం పరిగణిలోకి తీసుకోవడంలేదు. ప్రాంతీయ పార్టీలు అధికారమే ప్రమావధిగా విచ్చలవిడిగా ప్రజలకు తాయిలాలు హామీలుగా ఇస్తూ ఉన్నాయి. అడ్డూ అదుపులేకుండా ఇచ్చిన హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రాంతీయ పార్టీలు ప్రజలకు తాము ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు అష్ట కష్టాలు అనుభవిస్తూ అప్రజాస్వామిక పద్ధతులకు తెరదీస్తున్నాయి. ఆడంబరాలకు, ప్రచార ఆర్భాటాలకు, నిరూపయోగమైన హామీలకు విచ్చల విడిగా ఖర్చు చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్నాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు సకాలంలో చెల్లించలేకున్నాయి. ఆఖరికి ఉద్యోగులు పొదుపు చేసుకునే సిపిఎస్ మొత్తాన్ని కూడా ఇతర కార్యక్రమాలకు మళ్లించే స్థాయికి ప్రభుత్వాలు దిగజారిపోతున్నాయి. బడ్జెట్‌ను నిర్దిష్ట ప్రణాళికా బద్ధంగా ఉపయోగించుకోకుండా అడ్డదిడ్డంగా ఉపయోగించుకుంటున్నాయి. పాత అప్పులతో ఎఫ్.ఆర్.బి.ఎం పరిమితిమించుతూ ఉండడంతో కొత్త అప్పులు పొందేందుకు ప్రభుత్వాలు అనేక అడ్డదారులు వెతుకుంటున్నాయి. కార్పొరేషన్ల ద్వారా అప్పులు చేయడమే కాకుండా రాష్ట్ర దీర్ఘకాలిక ఆదాయాన్ని, రాష్ట్ర ఆస్తులను ఇష్టానుసారం కుదువ పెడుతున్నాయి. ఈ పరిణామాలతో రాష్ట్రాలు కోలుకోలేని విధంగా అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. సుదీర్ఘ కాలంగా ప్రాంతీయపార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలు సంక్షేమం, అభివృద్ధిపేరుతో అధిక మొత్తంలో అప్పులు చేసినా అక్కడి ప్రజల జీవితాలలో ఏమైనా మార్పులు వచ్చాయా అంటే అదీ జరగడంలేదు. ఆ రాష్ట్రాలలో పేదరికం, నిరుద్యోగం నామమాత్రంగానైనా తగ్గిన దాఖలాలు లేవు. అదేవిధంగా విద్య, వైద్యం, వ్యవసాయ అవసరాలకు ప్రజలు పడే కష్టాలుకూడా ఏమాత్రం తగ్గినట్లు కనిపించడంలేదు. గ్రామాలు కూడా ఏమాత్రం అభివృద్ధి లేకుండా నిర్మానుష్యంగానే ఉన్నాయి. దీని ప్రకారం ఈ ప్రభుత్వాలు చేసే సంక్షేమ కార్యక్రమాలు, నగదు బదిలీలు, ఉచితాలు కేవలం ప్రజలకు ఉపశమనం మాత్రమే కలిగిస్తాయని స్పష్టంగా తెలుస్తుంది. ఉచితంగా విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగం, వ్యవసాయ అవసరాలతో పాటూ పేదలకు గృహ సౌకర్యం కల్పించినప్పుడే కదా పేదరికం తగ్గి ప్రజల జీవితాలు, గ్రామాలు కళకళలాడేది.గతంలో సంక్షేమం పేరుతో ఉచితాలుపంచేందుకు జాతీయపార్టీలు పూర్తిగా వ్యతిరేకంగా ఉండేవి. కానీ ప్రాంతీయ పార్టీల ప్రాభవాన్ని తట్టుకుని రాష్ట్రాలలో పాగావేసేందుకు ప్రాంతీయ పార్టీలను మించి కాంగ్రెస్, బిజెపి లాంటి జాతీయపార్టీలు కూడా ఉచితహామీలు ఇస్తూఉండడం గమనార్హం. ఇటీవల కర్ణాటక, తెలంగాణా రాష్ట్రాలలో జరిగిన సాధారణ ఎన్నికల సమయంలో కాంగ్రెస్, బిజెపి జాతీయ నాయకకత్వం పోటీలు పడీ ఉచిత హామీలు ఇచ్చిన వైనం ఇంకా ప్రజలకు కళ్ళలో మెదులుతూనే ఉంది. రాష్ట్ర, జాతీయ రాజకీయాలలో పరిపాలనలో సుదీర్ఘ అనుభవం కలిగి విజనరీ నాయకులుగా పేరు తెచ్చుకున్న కొంత మంది నాయకులు మొదట్లో ఉచితాలపై అయిష్టంగా ఉండేవారు. కానీ ఇటీవలి కాలంలో వారు కూడా పోటీలు పడీమరీ అలివికాని ఉచిత హామీలు స్వయంగా ఇస్తూఉండడం ఆశ్చర్యకరం.గతంలోప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులుగా ప్రాంతీయ పార్టీలు వ్యవహరించేవి. కేంద్రంలో అధికారంలో ఉన్నజాతీయ పార్టీలు అమలు చేసే అప్రజా స్వామిక పద్ధతులపై గతంలో ప్రాంతీయ పార్టీలు అలుపెరుగని పోరాటం చేసేవి.కానీ ఇటీవలి కాలంలో ప్రాంతీయ పార్టీలే అప్రజాస్వామిక పద్ధతులలో పెద్దఎత్తున పార్టీ పిరాయింపులకు ఎర్ర తివాచీ పరుస్తూ ఉన్నాయి. దీంతో ప్రాంతీయ పార్టీలు కేంద్రప్రభుత్వాలని నిలదీసే అవకాశాన్ని కోల్పోతూవున్నాయి. అదేవిధంగా గతంలో ప్రజలకు సేవ చేయాలని సదుద్దేశ్యంతోనే నూరు శాతం రాజకీయాలలోకి వచ్చేవారు.ప్రాంతీయ పార్టీలు స్వీయ నియంత్రణతో ప్రజల ధనానికి ట్రస్టీలుగా భావించి ప్రజాధనం వృధాచేయకుండా, ప్రజా ప్రయోజనాల కొరకు చిత్తశుద్ధితోపాటు పడినప్పుడే ప్రజలకు, ప్రజాస్వామ్య వ్యవస్థకు, రాష్ట్రాలకు, దేశానికి నిజంగా మంచి చేకూరుతుంది.

26-10Pg5.qxd:26-10Pg5.qxd 1/1/02 5:43 AM Page 1



# భారత్ ఒక గొప్ప ప్రజాస్వామ్యదేశం

## నోబెల్ గ్రహీత మరియా కొరినా మచాడో ప్రశంసలు



**కారకాస్, అక్టోబరు 25:** నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, వెనిజులా ప్రజాస్వామ్య ఉద్యమకారిణి మరియా కొరినా మచాడో భారత్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. భారత్ ఒక 'గొప్ప ప్రజాస్వామ్యం' అని, ప్రపంచంలోని అనేక దేశాలకు 'ఒక ఉదాహరణ' అని కొనియాడారు. వెనిజులాలో ప్రజాస్వామ్యం పునరుద్ధరింపబడిన తర్వాత భారత్‌తో అన్ని రంగాల్లో సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని, భారత్ తమకు గొప్ప మిత్రదేశం కాగలదని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడాలని ఆశిస్తున్నానని, స్వేచ్ఛాయుత వెనిజులాలో ఆయనకు ఆతిథ్యం ఇవ్వాలనుకుంటున్నానని తెలిపారు. గత 15 నెలలుగా అజ్ఞాతంలో ఉన్న ఆమె మీడియా ప్రత్యేక ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా భారత్ ఎన్నో దేశాలకు, తరాలకు ఆదర్శంగా నిలిచింది. ఇది చాలా గొప్ప విషయం. ప్రజాస్వామ్యాన్ని ఎప్పుడూ తేలికగా తీసుకోకూడదు, దానిని నిరంతరం బలోపేతం చేసుకోవాలి. ప్రపంచంలోని ఎన్నో దేశాలు మీ వైపు చూస్తున్నాయని ఆమె అన్నారు. తాను భారత్‌ను మనస్ఫూర్తిగా ఆరాధిస్తానని, తన కుమార్తె కొన్ని నెలల క్రితమే భారత్‌ను సందర్శించిందని, అక్కడి సంస్కృతిని ఎంతో ఇష్టపడిందని ఆమె చెప్పారు. మహాత్ముడి అహింసాయుత పోరాటం తనకు స్ఫూర్తినిచ్చిందని, శాంతియుతంగా ఉండటం బలహీనత కాదని గాంధీ ప్రపంచానికి చాటిచెప్పారని ఆమె పేర్కొన్నారు. వెనిజులాలో నెలకొన్న రాజకీయ సంక్షోభం గురించి మాట్లాడుతూ, 2024 జులై 28న జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో తమ కూటమి ఘన విజయం సాధించినప్పటికీ, నికోలస్ మదురో ప్రభుత్వం ఫలితాలను తారుమారు చేసిందని ఆమె ఆరోపించారు. విపక్షాల అభ్యర్థిగా ప్రైమరీ ఎన్నికల్లో నేను 93 శాతం ఓట్లతో గెలిచాను. కానీ, నియంతృత్వ ప్రభుత్వం నన్ను పోటీ చేయనీయకుండా నిషేధం విధించింది. దాంతో, ఓ దౌత్యవేత్త మా తరఫున నిలబడ్డారు. మేము 70 శాతం ఓట్లతో గెలిచాం. దీనికి సంబంధించిన 85 శాతం ఓటింగ్ పత్రాలను డిజిటలైజ్ చేసి ఆధారాలుగా సేకరించాం. మేం గెలిచిన తర్వాత చర్చల ద్వారా అధికార మార్పిడికి మదురోకు అవకాశం ఇచ్చినా ఆయన నిరాకరించారు. ఆ తర్వాత దేశ చరిత్రలోనే అత్యంత దారుణమైన అణచివేతకు పాల్పడ్డారు. వేలాది మంది అమాయకులు అదృశ్యమయ్యారు. మహిళలు, చిన్నారులపై చిత్రహింసలకు పాల్పడ్డారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వెనిజులాలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ పోరాటంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమకు ప్రధాన మిత్రుడని మచాడో అభివర్ణించారు. అమెరికా, లాటిన్ అమెరికా, యూరప్ దేశాల మద్దతుతో ఏర్పడుతున్న అంతర్జాతీయ కూటమితో మదురో పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని ఆమె అన్నారు. వెనిజులాలో నేరపూరిత సోషలిస్టు పాలన అంతమైన తర్వాత ఇంధనం, మౌలిక వసతులు, టెలికం వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు భారత కంపెనీలకు గొప్ప అవకాశాలు ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు.




# విశ్వాసం కోల్పోతున్న యుఎన్

## విదేశాంగమంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ, అక్టోబరు25:** ఐక్యరాజ్యసమితి పని తీరును విదేశాంగ మంత్రి జైశంకం తప్పుపట్టారు. యునైటెడ్ నేషన్స్‌పై తీవ్ర విమర్శలు చేసిన ఆయన ఆ సంస్థ గ్రిడ్‌లాక్ అయ్యిందన్నారు. ఏకపక్షంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రాతినిధ్యం మరిచిపోయిందన్నారు. ఉగ్రవాదం, ప్రపంచ ప్రగతిపై నిర్ణయాలు తీసుకోవడం విఫలమైన ఆ సంస్థ తన విశ్వాసాన్ని కోల్పోయినట్లు పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితిలో బలమైన దేశంగా భారత్ ఉందన్నారు. కానీ ఆ ప్రపచ సంస్థ ప్రస్తుతం సంక్షోభంలో ఉందన్నారు. చట్టబద్ధమైన, ప్రభావంతమైన పనితీరును వ్యవహరించడం లేదని విమర్శించారు. ఐక్యరాజ్యసమితిలో అంతా సవ్యంగా లేదన్న విషయాన్ని గ్రహించాలని జైశంకర్ తెలిపారు. ఆ సంస్థ తీసుకుంటున్న నిర్ణయాలు.. సభ్య దేశాలకు నిదర్శనంగా లేదన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమస్యలను కూడా ఆ సంస్థ పరిష్కరించడం లేదన్నారు. యూఎన్‌లో జరుగుతున్న చర్చలన్నీ ఏకపక్షంగా సాగుతున్నాయని, ఆ సంస్థ పని విధానం గ్రిడ్‌లాక్ అయ్యిందన్నారు. ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలను నిలిపివేశారని, దానికి తోడు ఇప్పుడు ఆర్థిక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. యూఎన్ భద్రతా మండలిలో మార్పులు చేయాలని, భారత్‌తోపాటు జపాన్, జర్మనీ, బ్రెజిల్ దేశాలకు పర్మనెంట్ సభ్యత్వాన్ని ఇవ్వాలని జైశంకర్ గుర్తు చేశారు. ఉగ్రవాదసంస్థలపైనా కానీ, ఆ దేశాలకు అండగా ఉన్న దేశాలపై చర్యలు తీసుకోవడంలో యూఎన్ విఫలమైందన్నారు. పెహల్గామ్‌లో ఉగ్రదాడికి పాల్పడిన పాకిస్థాన్‌పై ఆంక్షలు విధించకుండా చైనా అడ్డుకుంటోందని ఆరోపించారు.

# బురఖా వేసుకుని మాముందునుంచే తప్పించుకున్నాడు

## బిన్‌లాడెన్‌పై అమెరికా సిఐఎ అధికారి సంచలన వ్యాఖ్యలు

**వాషింగ్టన్, అక్టోబరు 25:** అమెరికాను వణికించిన అల్ ఖైదా చీఫ్ బిన్ లాడెన్ గురించి సీఐఏ మాజీ అధికారి జాన్ కిరియాకో ఒక సంచలన సంఘటన తెలిపారు. 2001 సెప్టెంబర్ 11న అల్ ఖైదా టెర్రరిస్టులు విమానాలను హైజాక్ చేసి అమెరికాలోని ట్విన్ టవర్స్ ను కూల్చివేసిన సంగతి తెలిసిందే. ఈ దాడి తర్వాత అమెరికా బలగాలు అల్ ఖైదా చీఫ్ ఒసామా బిన్ లాడెన్ కోసం వేట మొదలు పెట్టాయి. అమెరికా బలగాలను ముఖ్యంగా సీఐఏను ముప్పుతిప్పలు పెట్టిన లాడెన్ చివరకు 2011 మే 2న పాకిస్థాన్ లోని అబోట్టాబాద్ లో హతమయ్యాడు. ట్విన్ టవర్స్ ను కూల్చివేసిన పదేళ్ల తర్వాత లాడెన్ ను అమెరికా బలగాలు తుదముట్టించాయి. అయితే,లాడెన్ అంతకుముందే తమకు పట్టుబడేవాడని, త్రుటిలో తప్పించుకున్నాడని జాన్ కిరియాకో చెప్పారు. 2001 సెప్టెంబర్ 11న ట్విన్ టవర్స్ కూల్చివేత తర్వాతి నెలలో అంటే అక్టోబర్ లోనే ఆఫ్ఘనిస్థాన్ లోని టోరాబోరా కొండల్లో అల్ ఖైదా స్థావరాన్ని సీఐఏ బలగాలు చుట్టుముట్టాయని వివరించారు. ఆ సమయంలో



బిన్ లాడెన్ కూడా అక్కడే ఉన్నాడని చెప్పారు. లాడెన్ కదలికలపై పక్కాగా నిఘా పెట్టి టోరాబోరా కొండల్లో అతడిని పట్టుకోవడమో లేక హతమార్చడమో చేసేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్లామని వివరించారు.

అల్‌ఖైదా కూడా తమకు కౌంటర్‌గా కుయుక్తులు పన్నిందని, అందులో మొదటగా తమ సానుభూతిపరుడిని మా వద్దకు పంపించిందని జాన్ కిరియాకో చెప్పారు. ఆఫ్ఘనిస్థాన్ లో లాడెన్ కోసం వేటాడుతున్న క్రమంలో తమకు స్థానిక భాషలు తెలిసిన అనువాదకుడి అవసరం ఏర్పడిందన్నారు. ఇందుకోసం తాము నియమించుకున్న స్థానికుడు అల్ ఖైదా సానుభూతిపరుడేనని తర్వాత తెలిసిందన్నారు. టోరాబోరా కొండలను చుట్టుముట్టిన తర్వాత టెర్రరిస్టుల నుంచి తమకు ఓ ప్రతిపాదన వచ్చిందన్నారు. తమ వద్దనున్న మహిళలు, పిల్లలను క్షేమంగా బయటకు పంపించాక తాము లొంగిపోతామని టెర్రరిస్టులు చెప్పారని, ఇందుకోసం సాయంత్రం దాకా వేచి ఉండాలని ప్రతిపాదించారని వివరించారు. తమకు అనువాదకుడిగా పనిచేసిన వ్యక్తి ఈ ప్రతిపాదనకు అధికారులను ఒప్పించాడన్నారు. తీరా సాయంత్రం మసక చీకట్లలో మహిళలతోపాటు బిన్ లాడెన్ కూడా ఓ బురఖా ధరించి తమ పక్క నుంచే వెళ్లిపోయాడని జాన్ కిరియాకో వివరించారు. నాడు అల్ ఖైదా టెర్రరిస్టుల ప్రతిపాదనకు ఒప్పుకోకుంటే లాడెన్ ను 2001లోనే తుదముట్టించే వాళ్లమని కిరియాకో తెలిపారు.



## ఎంట్రీ, ఎగ్జిట్‌లో ఫొటోలు

# అమెరికాలో మరో కొత్త రూల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:**వలసల నియంత్రణ దిశగా ట్రంప్ యంత్రాంగం మరో నిర్ణయం తీసుకుంది. అమెరికాయేతర పౌరులు దేశం వీడే లేక దేశంలోకి అడుగుపెట్టే సమయంలో అధికారులు వారి ఫొటోలు తీయనున్నారు. గ్రీన్‌కార్డుదారుల తో పాటు వలసదారులందరికీ ఈ కొత్త నిబంధన వర్తించనుంది. ఫెడరల్ రిజిస్టర్‌లో తాజాగా ఈ నిబంధనలను ప్రచురించారు. వాటి ఆధారంగా ఏ మార్గంలో అయినా దేశాన్ని వీడే, దేశంలోకి అడుగుపెట్టే వారి ఫొటోలు, డేటా సేకరణను యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ పెంచనుంది. ఫేక్ ట్రావెల్ పేపర్లను గుర్తించేందుకు, జాతీయ భద్రతను బలోపేతం చేసేందుకు డిసెంబర్ 26 నుంచి ఈ నిబం ధనలను అమలు చేయనుంది. వివిధ మార్గాల్లో ఇమ్మిగ్రేషన్ చట్టాల నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించేవారిని, వీసా గడువు ముగిసిన తర్వాత కూడా దేశంలోనే ఉంటున్నవారిని గుర్తించేందుకు వీలవుతుందని ట్రంప్ యంత్రాంగం భావిస్తోంది. ఇక, 2021లోనే ఈ కొత్త నియంత్రణలు ప్రతిపాదించగా ఇప్పుడు పూర్తిస్థాయిలో సాంకేతికత ఉపయోగించి అక్రమవలసదారులకు చెక్ పెట్టనున్నారు. కాగా మేక్ అమెరికా గ్రేట్ అగైన్ అంటూ జాతీయవాదాన్ని బలంగా వినిపిస్తోన్న ట్రంప్ హెచ్ 1 బి వీసాలకు సంబంధించి నిబంధనలు విధించారు. వాటి వార్షిక రుసుమును ఒకేసారి లక్ష డాలర్లకు పెంచేసి సంచలనం సృష్టించారు. అనంతరం పలు సవరణలు చేశారు. ఈ వీసా వ్యవస్థనుసరిదిద్దడానికి, అమెరికన్లకు ప్రాధాన్యం ఇవ్వడానికి అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ లక్ష డాలర్ల ఫీజు నిర్ణయంతీసుకున్నారని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లివిట్ వెల్లడించిన సంగతి తెలిసిందే.

# లాలూ, రబ్రీ సర్కారు వస్తే మళ్లీ ఆటవిక పాలనే

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ధ్వజం



**పాట్నా, అక్టోబరు 25:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో సీనియర్ బిజెపి నాయకుడు, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తన మాటల జోరు పెంచారు. శనివారం ఖగారియాలో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన షా.. ప్రతిపక్ష కూటమిపై దుమ్మెత్తిపోశారు. ప్రతిపక్ష మహాఘట్‌బంధన్‌కు ఓటేస్తే ఆటవిక పాలనను కొనితెచ్చుకున్నట్లేనని ఓటర్లను హెచ్చరించారు. ఎన్డీయె సర్కారు బిజెపిని అభివృద్ధిపథంలో నడిపించిందని అమిత్‌షా అన్నారు. మళ్లీ అధికార కూటమినే గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ఆటవిక పాలన కావాలో, అభివృద్ధి పాలన కావాలో మీరే తేల్చుకోవాలని అన్నారు. లాలూ, రబ్రీదేవీల సర్కారు వచ్చిందంటే.. దాంతోపాటు జంగిల్‌రాజ్ కూడా వస్తుందని వ్యాఖ్యానిం చారు. ఎన్డీ యెను గెలిపిస్తే అభివృద్ధి చెందిన బీహార్‌ను చూస్తారని చెప్పారు. ఎన్డీయే కూటమి ఐదుగురు పాండవులతో కూడిన కూటమి అని, ఈ కూటమిని గెలిపిస్తే రాష్ట్రంలో అన్నీ విజయాలేనని షా అన్నారు. ఈ మహాఘట్‌బంధన్, లఠ్‌బంధన్‌లు రికార్డు స్థాయిలో అవినీతికి పాల్పడ్డాయని షా ఆరోపిం చారు. 'వాళ్లు బీహార్‌ను అభివృద్ధి చేస్తారా?' అని ప్రశ్నించారు. నయాపైసా కూడా అవినీతికి పాల్పడని నరేంద్రమోడీ, నితీశ్‌కుమార్‌లతో బీహార్ అభివృద్ధి సాధ్యమని చెప్పారు.

## పురుషుడిపై మేల్‌నర్స్ లైంగికదాడి: యేడాదిజైలు, రెండు కొరడా దెబ్బల శిక్ష

**సింగపూర్‌సిటీ, అక్టోబరు 25:** సింగపూర్‌లోని ఓ ఆసుపత్రిలో స్టాఫ్‌మేల్ నర్సుగా పనిచేస్తున్న భారతీయుడు దారుణానికి పాల్పడ్డాడు. పురుషుడిపై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో అతడిని దోషిగా తేల్చిన స్థానిక కోర్టు ఒక సంవత్సరం రెండు నెలల జైలు శిక్షతో పాటు రెండు కొరడా దెబ్బలశిక్ష విధిస్తూ శుక్రవారం తీర్పు వెలు వరించింది. 34 ఏళ్ల ఏలిపె శివ నాగు సింగపూర్‌లోని రాఫెల్స్ ఆసుపత్రిలో మేల్ నర్సుగా పనిచేస్తున్నాడు. ఈఏడాది జూన్ 18న ఆసుపత్రిలో చేరిన తన తాతను చూసేందుకు వచ్చిన ఓవ్యక్తిపై అతడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితుడు పేషెంట్ టాయిలెట్‌ను ఉప యోగిస్తుండగా శివనాగు గమనించాడు. ఆ తర్వాత, డిస్ఇన్‌ఫెక్ట్ చేస్తాననే నెపంతో బాధితుడి వద్దకు వెళ్లి, చేతికి సబ్బు రాసుకుని అతడిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని డిప్యూటీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యూజీన్ ఫువా కోర్టుకు తెలిపారు.

# సంక్షిప్తంగా..

## ఆర్జేడిలోకి మళ్లీ రావడం కంటే చావే మంచిది: తేజ్ ప్రతాప్



**పాట్నా, అక్టోబరు 25:** బీహార్ మాజీ మంత్రి, ఆర్జేడి చీఫ్ లాలూప్రసాద్ యాదవ్ పెద్ద కుమా రుడు తేజ్ ప్రతాప్‌యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆర్జేడిలోకి తిరిగి రావడం కంటే మర ణాన్నే ఎంచుకుంటానని అన్నారు. పార్టీతో కుటుంబం నుంచి బహిష్కరణకు గురైన తేజ్ ప్రతాప్‌యాదవ్ జనశక్తి జనతాదళ్ పార్టీని స్థాపించారు. 2015లో తొలిసారి అసెంబ్లీ ఎన్ని కల్లో గెలిచిన మహువా స్థానం నుంచి ఆయన పోటీ చేస్తున్నారు.కాగా, శుక్రవారం పిటిఐకి తేజ్ ప్రతాప్‌యాదవ్ ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆర్జేడికి తిరిగి వెళ్తారా? అన్న ప్రశ్నకు ఆయన సూటిగా సమాధానమిచ్చారు. 'ఆ పార్టీకి తిరిగి రావడం కంటే నేను మరణాన్ని ఎంచుకుంటా. అధికారం చేపట్టాలన్న ఆకలి నాకు లేదు. నైతిక సూత్రాలు, ఆత్మగౌరవం నాకు అత్యున్నతమైనవి' అని అన్నారు.

## యతీంద్ర అలా అనలేదు: సిఎం సిద్ధరామయ్య



**బెంగళూరు, అక్టోబరు 25:** కర్ణాటకలో ముఖ్య మంత్రి మార్పు అంశంపై కొద్ది కాలంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తనయుడు, ఎమ్మెల్సీ యతీంద్ర ఇటీవల చేసిన వ్యాఖ్యలు సొంత పార్టీ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. దీనిపై సిద్ధరామయ్య తొలిసారిస్పందించారు. యతీంద్ర వ్యాఖ్యలను వక్రీకరించారని తెలిపారు. 'అసలు ఏమి చెప్ప దలచుకున్నావని యతీంద్రను నేను అడిగాను. తన సిద్ధాంతాల గురించే చెప్పాలని అనుకు న్నట్టు యతీంద్ర తెలిపాడు. ఫలానా వ్యక్తి సిఎంకావాలని యతీంద్ర అనలేదు' అని సిద్ధరామయ్య వివరించారు. బెళగావి జిల్లాలో ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో యతీంద్ర మాట్లాడుతూ తన తండ్రి రాజకీయకెరీర్ చివరి దశలో ఉందన్నారు. ఈ పరిస్థి తిలో బలమైన, ప్రగతిశీల భావ జాలం ఉన్ననాయకుడు కావాలని, ఆయనకు సిద్ధరామయ్యమార్గదర్శకంగా ఉంటారని చెప్పారు. సతీష్ జార్కిహోళికి ఆలక్షణాలు ఉన్నాయని చెప్పారు.

## లైంగికదాడిని ప్రతిఘటించిన యువతి హత్య

**పుణె, అక్టోబరు 25:** పుణెలో 20 ఏళ్ల యువతిపై అత్యాచారానికి యత్నించి, ఆమె ప్రతిఘటించడంతో కిరాతకంగా హత్య చేసిన ఘటనలో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. హవేలీ తాలుకాలోని ఉరులి కాంచన్‌కు చెందిన దినేశ్ సంజయ్ పటోలే(26) ఈ దారుణానికి పాల్పడినట్టు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. కోరెగావ్ ముల్ గ్రామానికి చెందిన బాధితురాలు ఈ నెల 14న రాత్రి 7:30గంటల సమయంలో రోడ్డు పక్కన శవమై కనిపించింది. ఆమె తలపై గాయంఉండటంతో ఆమె సోదరుడి ఫిర్యాదు మేరకు ఉరులి కాంచన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. లోకల్ క్రైమ్‌బ్రాంచ్‌కు చెందిన ఇన్స్‌పెక్టర్ అవినాశ్ శిలింకర్, ఉరులి కాంచన్ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ సచిన్ వాంగ్డే నేతృత్వంలోని బృందాలు దర్యాప్తు చేపట్టాయి.

# రాజస్థాన్‌లో భారీగా బంగారం నిక్షేపాలు



**జైపూర్, అక్టోబరు 25:** దేశంలో అత్యధిక ఖనిజ సంపద కలిగిన రాష్ట్రాల్లో ఒకటైన రాజస్థాన్, ఇప్పుడు బంగారు నిల్వలపరంగా ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షిస్తోంది. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతమైన బన్స్‌వారా జిల్లాలో భారీగా బంగారు నిక్షేపాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఆవిష్కరణతో బన్స్‌వారా దేశానికి కొత్త స్వర్ణ రాజధానిగా మారే అవకాశం ఉంది. జిల్లాలోని ఘటోల్ తెహసీల్ పరిధిలోని కంకారియా గ్రామంలో ఈ నిల్వలను గుర్తించారు. ఇప్పటికే ఇక్కడ ఉన్న భుకియా, జగ్‌పురా గనుల తర్వాత ఇది మూడో అతిపెద్ద బంగారు గనిగా నిలవనుంది. భూగర్భ శాస్త్రవేత్తలు జరిపిన సర్వేల ప్రకారం, కంకారియా ప్రాంతంలో దాదాపు 3 కిలోమీటర్ల మేర బంగారు ఖనిజం విస్తరించి ఉన్నట్లు బలమైన ఆధారాలు లభించాయి. ఈ ప్రాంతంలో మొత్తం 940.26 హెక్టార్ల విస్తీర్ణంలో 113.52 మిలియన్ టన్నుల బంగారు ఖనిజం ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ ఖనిజాన్ని శుద్ధి చేసిన తర్వాత సుమారు 222.39 టన్నుల స్వచ్ఛమైన బంగారం లభించవచ్చని నిపుణులు చెబుతున్నారు. రాజస్థాన్‌లో ఇప్పటివరకు వెలుగు చూసిన అతిపెద్ద బంగారు నిల్వల్లో ఇది కూడా ఒకటి కావడం గమనార్హం. కంకారియాగారా ప్రాంతంలో బంగారంతో పాటు రాగి, నికెల్, కోబాల్ట్ వంటి ఇతర విలువైన ఖనిజాలు కూడా లభించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అన్ని అనుమతులు లభించి, మైనింగ్ కార్యకలాపాలు ప్రారంభమైతే, భారతదేశంలో బంగారం తవ్వకాలు జరిపే అతికొద్ది రాష్ట్రాల జాబితాలో రాజస్థాన్ కూడా చేరుతుంది. భవిష్యత్తులో దేశం మొత్తం బంగారం డిమాండ్‌లో 25 శాతం వరకు ఒక్క బన్స్‌వారా జిల్లా నుంచే సరఫరా చేసే సామర్థ్యం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇదిలా ఉండగా, గతంలో భుకియా జగ్‌పురా మైనింగ్ బ్లాక్‌ల కోసం ప్రభుత్వం నిర్వహించిన వేలంలో గెలిచిన సంస్థ.. అవసరమైన హామీ మొత్తాన్ని జమ చేయడంలో విఫలమైంది. దీంతో ప్రభుత్వం ఆ లైసెన్స్‌ను రద్దు చేసింది. ప్రస్తుతం ఈ బ్లాక్‌ల కోసం మళ్లీ టెండర్ల ప్రక్రియ పూర్తి కాగా, నవంబర్ 3న బిడ్లను తెరవనున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధిక రెవెన్యూ వాటాను చెల్లించే సంస్థకు మైనింగ్ లైసెన్స్‌ను కేటాయించనున్నారు.

# వైద్యురాలి ఆత్మహత్యలో హౌస్ ఓనర్ కుమారుడు అరెస్టు

**సతారా, అక్టోబరు 25:**మహారాష్ట్రలోని సతారాలో వైద్యురాలి ఆత్మహత్య కేసులో ప్రధాన నిందితుల్లో ఒకడైన ప్రశాంత్ బంకర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. డాక్టర్ అద్దెకు ఉంటున్న ఇంటి యజమాని కుమారుడే ఈ ప్రశాంత్ బంకర్. అరెస్ట్ అనంతరం అతడిని వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు, అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ (పీఎస్ఐ) గోపాల్ బదోనే పరారీలో ఉన్నాడు. బీడ్ జిల్లాకు చెందిన డాక్టర్ సంపద ముండే (28), ఫల్టాన్‌లోని ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. గురువారంరాత్రి ఆమె ఓ హోటల్ గదిలో విగతజీవిగా కనిపించారు. ఘటనాస్థలంలో లభించిన సూసైడ్ నోట్‌లో, పీఎస్ఐ గోపాల్ బదోనే గత ఐదు నెలలుగా తనపై అనేక సార్లు అత్యాచారం చేశాడని ఆమె ఆరోపించారు. ఇంటి యజమాని కొడుకు ప్రశాంత్ బంకర్ తనను మానసికంగా తీవ్ర వేధింపులకు గురిచేశాడని ఆమె పేర్కొన్నారు. పోలీసులు ఆమె అరచేతిపై రాసి ఉన్న నోట్‌ను కూడా ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపారు. పోలీసుల దర్యాప్తు ప్రకారం పీఎస్ఐ గోపాల్‌తో కుమ్మక్కై ప్రశాంత్ బంకర్ డాక్టర్‌ను మానసికంగా వేధించాడు. అద్దె గదిని ఖాళీ చేయాలంటూ పలుమార్లు బెదిరింపులకు పాల్పడ్డాడు. డాక్టర్ ఆరోపణలు చేసిన పోలీసు అధికారులతో ప్రశాంత్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని దర్యాప్తులో తేలింది. ఈ ఘటనపై పోలీసులు అత్యాచారం, ఆత్మహత్యకు ప్రేరేపించడం వంటి సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మృతురాలి కుటుంబ సభ్యులు సంచలన ఆరోపణలు చేస్తున్నారు. తప్పుడు పోస్ట్‌మార్టం నివేదికలు తయారు చేయాలని ఆమెపై రాజకీయ, పోలీసు ఒత్తిళ్లు వచ్చాయని వారు ఆరోపించారు.ఈ విషయంపై ఆమె డీసీపీకి ఫిర్యాదు చేస్తూ లేఖ రాసినా ఎవరూ పట్టించుకోలేదు. ఆమెకు న్యాయం జరగాలని ఆమె బంధువు ఒకరు తెలిపారు. ప్రస్తుతం ప్రశాంత్‌బంకర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు, పరారీలో ఉన్న పీఎస్ఐ గోపాల్ బదానే కోసం ప్రత్యేకబృందాలతో గాలింపు ముమ్మరం చేశారు.

# మాతోకూర్చుని భోజనం చేసినవారే ద్రోహం చేసారు

## నాలుగోసీటు బిజెపి గెలుపుపై సిఎం ఒమర్ అబ్దుల్లా

**శ్రీనగర్, అక్టోబరు 25:** జమ్మూకశ్మీర్‌లో ఇటీవలే జరిగిన రాజ్యసభ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సంతృప్తి, అసంతృప్తి రెండూ వ్యక్తం చేశారు. నాలుగు స్థానాల్లో మూడింటిని నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) గెలుచుకోవడం సంతోషంగా ఉన్నప్పటికీ, మిత్రపక్షాల దగా కారణంగా ఒక సీటును బీజేపీకి కోల్పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీనగర్‌లో విలేకరులతో ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ నాలుగు సీట్లనూ గెలుచుకోవడానికి నేషనల్ కాన్ఫరెన్స్ అన్ని విధాలా ప్రయత్నించింది. కానీ, చిరకాలంగా మాతో కూటమిలో ఉన్న కొందరు మిత్రులు చివరి నిమిషంలో మాకు ద్రోహం చేశారని ఒమర్ అన్నారు. మాతో కూర్చుని, మాతో కలిసి భోజనం చేసిన వాళ్లే చివరికి బీజేపీ వైపు నిలబడటం దురదృష్టకరం. నేను వారి పేర్లు చెప్పదలుచుకోలేదు, ప్రజల ముందు వారే దోషులుగా నిలబడ్డారని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా హంద్వారా ఎమ్మెల్యే సజ్జాద్ లోన్ ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకోవడం బీజేపీ అవకాశాలకు స్పష్టంగా మేలు చేసిందని సీఎం పేర్కొన్నారు. ఆయన కొన్ని కారణాల వల్ల ఓటు వేయకూడదని నిర్ణయించుకున్నారు, కానీ ఆయన చర్య పరోక్షంగా బీజేపీకి లాభం చేకూర్చిందని ఒమర్ వివరించారు. ఈ సందర్భంగా ఎన్‌సీ అభ్యర్థులకు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్, స్వతంత్ర శాసనసభ్యులకు ఒమర్ అబ్దుల్లా కృతజ్ఞతలు తెలిపారు. నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెందిన ఒక్క ఓటు కూడా వృథా కానందుకు నేను సంతృప్తిగా ఉన్నానని ఆయన అన్నారు. తమ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ, ఇతర పార్టీల సభ్యులతో సహా అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్‌సీ నుంచి కొత్తగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులు పార్లమెంటులో కీలక ప్రజా సమస్యలను లేవనెత్తుతారని ఆయన తెలిపారు. జమ్మూకశ్మీర్‌కు పూర్తి రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలన్న డిమాండ్‌ను వారు పార్లమెంటులో బలంగా వినిపిస్తారు. అలాగే, ఈ ప్రాంత ప్రత్యేక హోదాకు సంబంధించి మా అసెంబ్లీ ఆమోదించిన తీర్మానాన్ని ముందుకు తీసుకెళతారని ఒమర్ స్పష్టం చేశారు.



మరోవైపు, వినూత్నమైన ఉద్యానవన కార్యక్రమాల ద్వారా కశ్మీర్ లోయలో పర్యాటక సీజన్‌ను పొడిగించినందుకు ఫ్లోరికల్చర్ విభాగాన్ని సీఎం ప్రశంసించారు. కశ్మీర్‌లో వేసవి తర్వాత పూలు పూయవనే అపోహ ఉండేది. తులిప్ గార్డెన్‌తో పర్యాటక సీజన్‌ను ముందుగా ప్రారంభించి, గుల్‌ఎదావూద్ గార్డెన్‌తో పొడిగించడం ద్వారా పర్యాటకాన్ని గణనీయంగా పెంచవచ్చని మేము గ్రహించామని చెబుతూ, ఇందుకు కృషి చేసిన తోటమాలి, అధికారులందరినీ ఆయన అభినందించారు.

# బాలీవుడ్ సింగర్‌పై లైంగిక వేధింపుల కేసు నమోదు




**ముంబయి, అక్టోబరు 25:** ప్రముఖ బాలీవుడ్ గాయకుడు, సంగీత దర్శకుడు సచిన్ సంఘ్వీపై లైంగిక దాడి కేసు నమోదైంది. ఓ గాయని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముంబైలోని విలే పార్లే పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి, కెరీర్‌లో సాయం చేస్తానని చెప్పి తనను శారీరకంగా, మానసికంగా వేధించాడని బాధితురాలు తన ఫిర్యాదులో ఆరోపించారు. బాధితురాలు, సచిన్ సంఘ్వీకి గతేడాది సోషల్ మీడియా ద్వారా పరిచయం ఏర్పడింది. 2024 ఫిబ్రవరి నుంచి 2025 జూలై వరకు తామిద్దరూ రిలేషన్‌షిప్‌లో ఉన్నామని, ఆ సమయంలో తనను తీవ్రంగా వేధించాడని ఆమె పేర్కొన్నారు. పెళ్లి ప్రస్తావన తెచ్చిన తర్వాత సచిన్ తనను దూరం పెట్టడం మొదలుపెట్టాడని, తమ సంబంధం గురించి బయటకు చెబితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని బెదిరించాడని ఆమె ఆరోపించారు. అంతేకాకుండా, బలవంతంగా తనకు అబార్షన్ చేయించాడని కూడా ఫిర్యాదులో తెలిపారు. గత కొంతకాలంగా తీవ్ర మానసిక ఒత్తిడికి గురవడంతో పాటు, కుటుంబ సభ్యుల నుంచి వస్తున్న ఒత్తిడి కారణంగా ఈ ఏడాది ఆగస్టులో పోలీసులను ఆశ్రయించినట్లు బాధితురాలు వెల్లడించారు. ఈ ఆరోపణలపై సచిన్ సంఘ్వీ తరఫు న్యాయవాది ఆదిత్య మిథే స్పందించారు. నా క్లయింట్‌పై చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి. ఈ కేసులో ఎలాంటి పస లేదు. సచిన్‌ను చట్టవిరుద్ధంగా నిర్బంధించి, ఆ తర్వాత బెయిల్‌పై విడుదల చేశారు. అన్ని ఆరోపణలను మేము కోర్టులో తిప్పికొడతామని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, బాధితురాలి తరఫు న్యాయవాది మాట్లాడుతూ, మా క్లయింట్‌కు న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకం ఉంది. నిందితుడు ఎంతటి పలుకుబడి ఉన్న వ్యక్తి అయినా చట్టం తన పని తాను చేసుకుపోతుంది. న్యాయం జరిగేంత వరకు పోరాడతామని తెలిపారు. ఈ కేసు విచారణలో ఉన్నందున మరిన్ని వివరాలు వెల్లడించలేమని అన్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## జర్నలిస్టులను కత్తులతో పొడిచి చంపిన దుండగులు

**ప్రయాగరాజ్, అక్టోబరు 25:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో దారుణం చోటుచేసుకుంది. లక్ష్మీ నారాయణ్ సింగ్ అలియాస్ పప్పు సింగ్ (54) అనే జర్నలిస్టును దుండగులు అత్యంత కిరాతకంగా నరికి చంపారు. నగరంలోని ఓ హోటల్ సమీపంలో గురువారం ఈ ఘటన జరిగింది. మృతుడు హైకోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అశోక్ సింగ్‌కు మేనల్లుడు. పప్పు సింగ్‌పై కత్తులతో దాడిచేసిన నిందితులు ఆయన మెడ,పొట్ట,చేతులపై విచక్షణా రహితంగా పొడిచారు. ఆయన శరీరంపై 24కు పైగా లోతైన గాయాలయ్యాయి.తీవ్ర రక్తస్రావంతో కుప్పకూలిన ఆయన్ను వెంటనే స్వరూప్ రాణి నెహ్రూ ఆసుపత్రికితరలించారు.అయితే అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## ఇద్దరు బాలీవుడ్ నటులపై చీటింగ్‌కేసు



**లక్నో, అక్టోబరు 25:** ప్రముఖ బాలీవుడ్ నటులు శ్రేయస్ తల్పడే, అలోక్ నాథ్ చిక్కుల్లో పడ్డారు. ఉత్తరప్రదేశ్‌లో ఒక భారీపెట్టుబడి మోసం కేసులో వీరిద్దరితోపాటు మరో 22 మందిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. లోని అర్బన్ మల్టీస్టేట్ క్రెడిట్అండ్ థ్రిఫ్ట్ కోఆపరేటివ్ సొసైటీ పేరుతో జరిగిన ఈ మోసంలో నటులు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించారు. భాగ్‌పత్‌కు చెందిన బబ్లీ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సొసైటీ ఏజెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి, తాము సేకరించే డిపాజిట్లపై భారీ లాభాలు వస్తాయని, ప్రజలను నమ్మిం చారు. శ్రేయస్‌తల్పడే, అలోక్‌నాథ్‌వంటి ప్రముఖ నటులు ఈసంస్థకు ప్రచారం చేస్తుండటంతో చాలామంది వీరిమాటలు నమ్మి లక్షల్లో పెట్టుబడులుపెట్టారు. ఉత్తరప్రదేశ్,ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో సుమారు 500మంది నుంచి రూ.5కోట్లకు పైగా వసూలుచేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి.

26-10pg6exHMNWJQE.qxd:26-10pg6exHMNWJQE.qxd 1/1/02 6:26 AM Page 1



# నిబంధనలు పాటించని ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

## ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరిచూరి రాజేంద్ర



మీడియా సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరిచూరి రాజేంద్ర

**విజయవాడ,అక్టోబరు25,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రైవేట్ ట్రావెల్స యాజమాన్యాలు నిబంధనలు పాటించకుండా ప్రజల జీవితాలతో ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని వరుస ప్రమాద ఘటనలు జరుగుతున్న రవాణా శాఖ అధికారులు పర్యవేక్షణ కొరవడిందని ఏదైనా ప్రమాదం జరిగినటువంటి సమయంలో ఒకటి రెండు రోజులు రవాణాశాఖ అధికారులు మొక్కుబడిగా తనిఖీలు చేస్తూ ప్రైవేట్ ట్రావెల్స్ ఇచ్చేటటువంటి మామూళ్ల మత్తులో జోగుతున్నారని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గండాల సంతోష్ కుమార్లు విమర్శించారు. విజయవాడ హనుమాన్ పేటలోని దాసరి నాగభూషణ్ రావ్ భవన్ లో శనివారం సాయంత్రం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏఐవైఎఫ్) తీవ్ర విచారం వ్యక్తం చేస్తుందన్నారు. ఈ ఘటన అత్యంత బాధాకరమని పేర్కొంటూ, ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన ట్రావెల్స్ యాజమాన్యాలు మరియు నిరక్ష ్యం చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "రాష్ట్రవ్యాప్తంగా అనుమతులు లేకుండా, ఫిట్నెస్ సర్టిఫికెట్లు లేని వాహనాలతో ప్రజల ప్రాణాలతో ఆటలు ఆడుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలపై ప్రభుత్వం ప్రత్యేక దళాలతో తనిఖీలు జరిపి, చట్టపరమైన చర్యలు తక్షణమే ప్రారంభించాలి" అన్నారు. అదేవిధంగా, ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు కనీసం ..50 లక్షల పరిహారం తక్షణమే ప్రకటించి అందజేయాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేస్తుందని అన్నారు. ప్రజల ప్రాణ భద్రతను కాపాడే బాధ్యత రవాణా శాఖ, పోలీసు శాఖలపై ఉందని, ఈ రెండు శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఈ ఘటనలో నిరక్ష ్యం చేసిన అధికారులపై శాఖా చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ విషాదాన్ని తేలికగా తీసుకోకుండా, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కఠినమైన రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా అమలు చేయాలని కోరారు."ప్రైవేట్ ట్రావెల్స్ లాభాల కోసం ప్రజల ప్రాణాలను పణంగా పెడుతున్నాయి. ప్రభుత్వం ఇకనైనా మేలుకొని కఠినమైన నిబంధనలు అమలు చేయాలి. ప్రజల ప్రాణ భద్రతను కాపాడటం ప్రభుత్వ బాధ్యత" అని రాష్ట్రంలో నిబంధనలకు విరుద్ధంగా స్లీపర్ బస్సులను నడుపుతున్నారని నిబంధనలకు విరుద్ధంగా 15 అడుగుల ఎత్తులో సీట్లను నిర్మించడం వల్ల ఇరుకుగా ఉండటం వలన ప్రమాద సమయాల్లో ప్రజలు అత్యవసరం మార్గాల ద్వారా బయటకొచ్చే పరిస్థితులు లేకపోవడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.

# కంప్యూటర్, ఎఐ, డేటాసెంటర్‌కు జగన్ రెడ్డికి తేడా తెలియదా?

## - ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రజాప్రతినిధుల సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర



ఉమ్మడి కృష్ణా జిల్లా ఎన్డీఏ నేతల సమావేశ అనంతరం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,అక్టోబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి కృష్ణా జిల్లాను సంక్షేమ పథకాలు, అభివృద్ధికి కేంద్రంగా మారుస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విజయవాడలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి కృష్ణాజిల్లా ఎన్డీఏ కూటమి పక్షాల నేతలు ఈ సమావేశంలో పలు అంశాలు చర్చించారు.కూటమి పక్షాల నాయకులంతా ఐక్యంగా ఉండాలని నిర్ణయించారు..తిరువూరు ఎంఎల్ఏ కొలికలపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)ల వ్యవహారంపైన ఈ సమావేశంలో చర్చించారు.ఈ నేతల ఇరువురు విషయంలో అధిష్టానం నిర్ణయానికి అనుగుణంగా వ్యవహరించాలని తీర్మానించారు.ఈ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. గత ఐదేళ్లు కృష్ణా జిల్లాను సర్వ నాశనం చేసిన వైసీపీ నేతలు.. ఇప్పుడు కూడా కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కృష్ణా జిల్లా అంటే అభివృద్ధికి, కళలకు నెలవుగా ఉండేదని.. గత ఐదేళ్లు బూతులకు, అరాచకాలకు కేంద్రంగా వైసీపీ నేతలు మార్చారు. నియోజకవర్గాల వారీగా అభివృద్ధి ప్రణాళికలురూపొందించుకుని భవిష్యత్ కార్యాచరణపై చర్చించాం. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని రకాలైన అరాచకాలకు పాల్పడినా జిల్లా అభివృద్ధే కూటమి నాయకుల ప్రథమ లక్ష ్యం అన్నారు. ప్రతి నెలా జిల్లాలోని ఎమ్మెల్యేలందరం సమావేశమై జిల్లాలో చేయాల్సిన అభివృద్ధి గురించి, సమస్యల గురించి చర్చించుకుని వాటిని ముఖ్యమంత్రి వద్దకు, ఉప ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లి పరిష్కరించుకుంటాం. కూటమి నాయకులంతా సమన్వయంతో ముందుకు వెళ్లడం వలనే 16 సీట్లు గెలుచుకున్నాం. అదే స్ఫూర్తితో జిల్లాను కూడా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం. రాష్ట్రంలో జరుగుతున్న మంచిని చూసి ఓర్వలేక జగన్ రెడ్డి రోజుకో రకంగా ప్రభుత్వంపై బురద జల్లుతున్నాడు. ఇష్టానుసారంగా మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారు. నిన్నటి వరకు గూగుల్ సంస్థపై విమర్శలు గుప్పించిన జగన్ రెడ్డి.. ఇప్పుడు తానే గూగుల్ తీసుకొచ్చానని కొత్త భాష్యం చెబుతున్నాడు. డేటా సెంటర్‌కు.. ఏఐకి.. కంప్యూటర్‌కు తేడా తెలియని సన్నాసి జగన్ రెడ్డి. డేటాకు మైండ్ అనుసంధానిస్తే అదే ఏఐ అనడం జగన్ రెడ్డి బుద్ధి రాహిత్యానికి నిదర్శనం. 2018లోనే ఏపీలో అదానీ డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకొస్తే.. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి భూ కేటాయింపులు రద్దు చేసి తరిమేశాడు. అలాంటి జగన్ రెడ్డి.. ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్దదైన డేటా సెంటర్ ఏపీలో ఏర్పాటు చేయడం జీర్ణించుకోలేక రకరకాలుగా ప్రవర్తిస్తున్నాడు. సుమారు 13 దేశాలను అనుసంధానం చేస్తూ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తుంటే ఎందుకింత కడుపు మంట అని ప్రశ్నించారు. గత ఐదేళ్లు రాష్ట్ర సంపద కొల్లగొట్టి అభివృద్ధి లేకుండా చేసిన జగన్ రెడ్డి.. ప్రజలు చీత్కరించిన తర్వాత కూడా అదే అరాచకాన్ని నమ్ముకున్నాడు. మద్యాన్ని పూర్తిగా నిషేధించిన తర్వాతే మళ్లీ ఓట్లు అడుగుతానన్న జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే కల్తీ మద్యంతో వేలాది మంది ప్రాణాలు తీశాడు. అలాంటి కల్తీ జగన్ రెడ్డి.. ఇప్పుడు మద్యం కల్తీ గురించి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుతున్నారని ఎద్దేవా చేశారు. అధికారంలోకి రాగానే కల్తీ బ్రాండ్లు తీసుకురావడం నిజం కాదా? కల్తీ వ్యాపారానికి అడ్డంకులు ఉండకూడదనే ఎక్సైజ్ వ్యవస్థను నాశనం చేయడం నిజం కాదా.? కూటమి అధికారంలోకి వచ్చాక మెరుగైన మద్యం పాలసీని తీసుకురావడంతో పాటుగా, ఎక్కడా తప్పులు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నాం. ఎన్ఫోర్స్ మెంట్ విభాగాన్ని పటిష్టం చేయడం వలనే మొలకలచెరువు, ఇబ్రహీంపట్నంలో కల్తీ దందాను పట్టుకున్నాం. కల్తీ మాట వినిపించకుండా చేయడం కోసమే ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ తీసుకొచ్చాం. షాపు యజమానులతో పాటుగా, వినియోగదారులు కూడా స్కాన్ చేసి బాటిల్ వివరాలు తెలుసుకునే వెసులుబాటు కల్పించాం. ఇప్పటి వరకు 1.50 లక్షల మంది యాప్ డౌన్ లోడ్ చేసుకోగా, 3.20 లక్షల బాటిళ్లు స్కాన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. ఎక్కడా ఒక్క ఫిర్యాదు కూడా నమోదవ్వలేదు.

బెల్టు షాపులపై కూడా కఠినమైన చర్యలు తీసుకుంటున్నాం. బెల్టు నిర్వహిస్తే మద్యం షాపు లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. మద్యం కల్తీ గురించి గంటలు గంటలు ప్రెస్ మీట్ పెట్టే జగన్ రెడ్డి.. ఒక్కచోటైనా కల్తీని నిరూపించారా అని ప్రశ్నించారు.

# ముగిసిన నకిలీ మద్యం కేసు నిందితుల విచారణ

**విజయవాడ,అక్టోబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో కీలక నిందితులుగా అనుమానిస్తున్న అద్దేపల్లి జనార్దన్, అతని సోదరులను జగన్మోహన్‌రావులను ఎక్సైజ్ పోలీసులు విచారించారు.

ఈ విచారణలో వైసీపీ నేత జోగి రమేష్ పేరు నిందితులు ప్రస్తావించినట్లు సమాచారం. జోగి రమేష్ ప్రోద్బలంతోనే నకిలీ మద్యం తయారు చేసినట్లు వాంగ్మూలమిచ్చినట్లు సమాచారం అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక నకిలీ మద్యం తయారీ నిలిపివేశామని వారు చెప్పారంటున్నారు.

జనార్దన్ జోగి రమేష్‌తో పాటు ఇతర పాత్రదారులపై ఎక్సైజ్ శాఖ పోలీసుల ఆరా తీసారంటున్నారు.

కూటమి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నంలో భాగంగా కుట్ర ఆర్థిక లావాదేవీలపై ప్రశ్నల వర్షం కురిపించిన పోలీసులు జగన్మోహన్‌రావును విజయవాడ జైలుకు పోలీసులు తరలించారు.

# సత్యసాయి శతజయంతి సందర్భంగా చెన్నై, గుంతకల్లు మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 25, ప్రభాత వార్త:** ఉమ్మడి అనంతపురం జిల్లా, పుట్టపర్తిలో వెలసిన భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా యాత్రికుల సౌకర్యార్థం రైల్వేశాఖ చెన్నై గుంతకల్లు చెన్నైల మధ్య బై వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పుట్టపర్తిలో నవంబర్ 23న జరిగే సత్యసాయి శతజయంతి ఉత్సవాలు జరుగనున్నాయి. ఈనేపథ్యంలో యాత్రికుల సౌకర్యార్థం రైల్వేశాఖ చెన్నై నుంచి గుంతకల్లుకు వెళ్ళే నెంబర్ 06091 ప్రత్యేక ఎక్స ప్రెస్ నవంబర్ 19,21 తేదీల్లో బుధ,శుక్రవారాల్లో చెన్నై సెంట్రల్ నుంచి రాత్రి 11:50 గంటలకు బయలుదేరి గురు, శనివారాల్లో మధ్యాహ్నం 02:15 గంటలకు గుంతకల్లుకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుంతకల్లు నుంచి చెన్నై వెళ్లే నెంబర్ 06092 ప్రత్యేక ఎక్స్ నవంబర్ 20,22 తేదీల్లో గురు, శనివారాల్లో గుంతకల్లు నుంచి సాయంత్రం 05:30 గంటలకు బయలుదేరి,శుక్ర,ఆదివారాల్లో ఉదయం 09:45 గంటలకు చెన్నై సెంట్రల్ చేరుకుంటుంది ఈరైళ్లు మార్గమధ్యంలో పెరంబూర్, తిరువళ్ళూరు, ఆర్కోణం,కాట్పాడి, జోలార్ పేట్, కుప్పం,బంగారుపేట్, వైట్ ఫీల్డ్, క్రిష్ణా రాజాపురం, యలహంక, హిందూపురం, సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి), ధర్మవరం, అనంతపురం, గుత్తి స్టేషన్లలో నిలుస్తాయి.



# పెన్నానది పొర్లు కట్టలు నిర్మాణాన్ని వేగవంతం చేయండి

## - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

**ఇందుకూరుపేట (నెల్లూరు), అక్టోబర్ 25, ప్రభాతవార్త :** తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో పెన్నా నది పుర్ల కట్టల పనులు వేగవంతం చేయాలని అధికారులు అందుబాటులో ఉంటూ తీర ప్రాంత లోతట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోరారు. ఇందుకూరుపేట మండలంలోని నిడిముసలి గ్రామ వద్ద పెన్నా నది పొర్లుకట్ట పటిష్టతను శనివారం పరిశీలించారు. వర్షం పడుతున్నా లెక్క చేయకుండా గ్రామస్తులతో కలిసి కాలినడకన పెన్నా పొర్లుకట్ట వద్దకు చేరుకున్నారు. 2021లో పొర్లు కట్టకు గండి పడి నిడుముసలి, కుడితిపాళెం, గంగపట్నం, రాముడుపాలెం, ముదివర్తి పాళెం గ్రామాల జల దిగ్భంధంలో చిక్కుకొని ప్రజలు అష్ట కష్టాలు పడ్డ సంఘటనలను స్థానికులు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పెన్నా కరకట్టల తాత్కాలిక మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసేలా జిల్లా అధికారులను ఆదేశించిన సీఎం చంద్రబాబు నాయుడుకి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రానున్న భారీ వర్షాలు, ఎగువనున్న సోమశిల నుంచి పెన్నా నదికి వచ్చే వరద ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకుని పొర్లు కట్టలు నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. తాత్కాలిక మరమ్మత్తులే కదా అని నాసిరకంగా పనులు చేస్తే సహించేది లేదన్నారు. వాతావరణ శాఖ తుఫాన్‌హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండి వీలైనంత వరకు ఆస్తి, ప్రాణ నష్టాలు తగ్గించే ప్రయత్నం చేయాలని కోరారు.మత్స్యకార సోదరులు చేపల వేటకు తాత్కాలిక విరామం పాటించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సూచించారు. అధికారులు పరస్పర సమన్వయంతో ప్రజలను విపత్తు నుంచి రక్షణ కల్పించే చర్యలు తీసుకోవాలని కోరారు. తుఫాను షెల్టర్ల వద్ద జనరేటర్, తాగునీరు తదితర ముందస్తు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్లు వరద కోతకు గురయ్యే ప్రమాదముందని ట్రాక్టర్లు జేసీబీ లాంటి వాహనాలను అందుబాటులో ఉంచుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు.

# కాచిగూడ తిరుచానూర్ మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 25, ప్రభాత వార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ప్రయాణీకుల సౌకర్యార్థం దక్షి ణ మధ్య రైల్వే కాచిగూడ తిరుచానూర్ కాచిగూడ మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. కాచిగూడ నుంచి తిరుచానూరు వెళ్ళే నెంబర్ 07797 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ నవంబర్ 06,13,20,27 తేదీల్లో గురువారాల్లో కాచిగూడ నుంచి రాత్రి 10:25 గంటలకు బయలుదేరి శుక్రవారం ఉదయం 10:30 గంటలకు తిరుచానూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుచానూరు నుంచి కాచిగూడ వెళ్ళే నెంబర్ 07788 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ నవంబర్ 07,14,21,28 తేదీల్లో శుక్రవారాల్లో తిరుచానూరు నుంచి సాయంత్రం 04:40 గంటలకు బయలుదేరి కాచిగూడ కు శనివారం తెల్లవారుజామున 05:30 గంటలకు చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈ రైళ్లు ఉందానగర్,షాద్ నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తి,గద్వాల,కర్నూలు,డోన్, గుత్తి, తాడిపత్రి,ఎర్రగుంట్ల, ఒంటిమిట్ట, రాజంపేట, రేణిగుంట స్టేషన్లలో నిలుస్తాయి.

# దుర్గమ్మ ఆలయంలో నాగుల చవితి

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 25, ప్రభాతవార్త** శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో నాగుల చవితి పర్వదినాన్ని భక్తి శ్రద్దలతో జరిపారు. భక్తులు శ్రీ సుబ్రహ్మణేశ్వర స్వామివార్ల ఆలయంలో వున్న నాగుల పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారి ఆలయంవద్ద జరిగిన సహస్ర దీపాలంకరణలో ఇఒ, చైర్మన్, పాలకమండలి పాల్గొన్నారు.

**- వేదోక్తంగా కార్తీకమాస పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో శనివారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఒ, చైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. కార్తీకమాస పూజల్లో భక్తులు పాల్గొనాలని ఇఒ చైర్మన్లు తెలిపారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవారు ్లు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు.

**- వేదోక్తంగా సహస్ర లింగార్చన:** పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంసంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు.

**- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి మండవ శంకర్, మాదవి దంపతులు, కుమార్డు షణ్ముఖ గోపీనాథ్ లు రు.1,00,116ల విరాళాన్ని శనివారం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మవారి ప్రసాదం చిత్రపటం, శేషవస్త్రాలనందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

# కోనలో పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం



**రాపూరు (నెల్లూరు), అక్టోబర్ 25, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారు జామున 4.30కి స్వామి వారి మూల మూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వ హించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మి అమ్మవార్లతో వేదపండితులు,వేద మంత్రోచ్చరణలతో స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహ, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు.స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, అర్చక స్వాములు మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి నిర్వహించారు.

# రైల్వేలో ముగిసిన స్వచ్ఛతా హీ సేవా పక్షం




స్వచ్ఛత పక్షోత్సవం ముగింపు సందర్భంగా మాట్లాడుతున్న డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా

**గుంతకల్లు రైల్వే,అక్టోబర్ 25, ప్రభాత వార్త:** జాతిపిత మహాత్మాగాంధీ కలలుకన్న పరిశుభ్రమైన భారతావని సాధించడం ఆచరణనీయమని దక్షి ణ మధ్య రైల్వే గుంతకల్లు డి ఆర్ ఎం ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డి ఆర్ ఎం సుధాకర్ స్వచ్ఛతా హీ సేవ ముగింపు కార్యక్రమం శనివారం సాయంత్రం స్థానిక రైల్వే స్టేషన్ లో జరిగింది. కార్యక్రమంలో రైల్వే స్టేషన్ స్వచ్ఛతను ప్రతిరోజూ కొనసాగిస్తామని రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో రైల్వేస్టేషన్‌లు, రైళ్లు,రైల్వే కాలనీలు,ట్రాక్‌లు, కార్యాలయ ఆవరణలు, స్టేషన్లు, కార్యాలయాలు, మెయింటెనెన్స్ డిపోలు, ఆసుపత్రులు,ఆరోగ్య కేంద్రాలలో పరిశుభ్రత అలవాట్లను పాటించడంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి విస్తృతమైన అవగాహన ప్రచార కార్యక్రమాలను నిర్వహించ మన్నారు.స్వచ్ఛతా ప్రతిజ్ఞకు కట్టుబడి స్వచ్ఛతా ప్రచారంలో ప్రతి ఒక్కరూ చురుగ్గాపాల్గొనాలని సిబ్బందికి, విద్యార్థిలోకానికి వారు కోరారు.

# మెంథా తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండండి : కృష్ణా కలెక్టర్ బాలాజీ



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ బాలాజీ

**గన్నవరం(కృష్ణా), అక్టోబర్ 25, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తాలో తీరం దాటే అవకాశం ఉన్న మెంతా తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు అన్ని ప్రభుత్వశాఖల అధికారులు సన్నద్ధం కావాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం జిల్లాకలెక్టరేట్ కార్యాలయంలో సంయుక్త కలెక్టర్ యం.నవీన్, సహాయకలెక్టర్ ఫర్హీన్ జాహిద్, డిఆర్ఓ చంద్రశేఖరరావు, అదనపు ఎస్పీలు వివి. నాయుడు, సత్యన్నారాయణలతో కలసి తుఫాను ముందస్తు సన్నద్ధత సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెంతా తుఫాన్ కారణంగా ఈనెల 27వతేదీ నుండి మూడురోజులపాటు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతా వరణ శాఖ అధికారులు ప్రకటించినందున ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీవర్షాలతోపాటు పెనుగాలలు వీచే ప్రమాదం ఉన్నందున మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. రహదారులపై చెట్లుపడిపోతే వెంటనే తొలగించేలా అధికారులు సిబ్బంది సన్నద్ధంగా ఉండాలన్నారు. విద్యుత్ స్తంబాలు కూలి పోవటంతో పాటు వైర్లు తెగిపడే ప్రమాదం ఉందని వెంటనే విద్యుత్ లైన్‌లను సరిచేసి విద్యుత్ సరఫరా పునరుద్దరించాలని కోరారు. రవాణా వ్యవస్థ స్తంభించకుండా తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాలువలు, చెరువుకట్టలు బలహీనంగా ఉన్న చోట్ల ఇసుకమూటలతో పటిష్టం చేయాలని, వరదముంపును తగ్గించేందుకు అన్ని చర్యలు తీసుకోవలని సూచించారు. వరదముంపు ప్రాంతాల్లో గజ ఈతగాళ్ళను, పడవలను, లైఫ్‌జాకెట్లను సిద్దంగా ఉంచు కోవాలని, తాగునీటికి ఇబ్బందులు లేకుండా వాటర్ ట్యాంకులు నింపాలని సూచించారు. వైద్యఆ రోగ్యశాఖ సిబ్బంది మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అవసర మైన చోట్ల సహాయ పునరావాస శిబిరాలు ఏర్పాటుచేసి వరదబ ాదితులకు ఆహారం అం దించాలని ఆదేశించారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని వాట్సప్‌ద్వారా వచ్చే సమాచారాన్ని బట్టి యుద్దప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. మత్యకారులు వేటకు వెళ్లవద్దని, ఎవరైన వేటకు వెళ్ళి ఉంటే వెంటనే వెనక్కి వచ్చేయాలని కలెక్టర్ సూచించారు. డివిజన్ స్థాయిలో ఆర్డీఓలు, మండలస్థాయిలో తాహసీల్దార్‌లు ఇన్‌సిడెంట్ కమాండర్లుగా వ్యవహరించి ప్రమాదాల నివారణకు ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఆర్డీఓలు, అగ్నిమాపకశాఖ, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి, విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులే దేశానికి ప్రత్యామ్నాయం

## - వందేళ్ల పోరాట స్ఫూర్తితో వేగవంతమైన అడుగులు

### సిపిఐ రాష్ట్ర నూతన కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

**విజయవాడ, అక్టోబరు 25, ప్రభాతవార్త :** పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించడంతో ఆయా రంగాల్లో సమస్యలు తీవ్రతను అధిగమించేందుకు దేశానికి ప్రత్యామ్నయం కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర నూతన కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య స్పష్టం చేశారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన మీట్ ద ప్రెస్ట్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కంచల జయరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈశ్వరయ్య మాట్లాడుతూ కడప జిల్లాలోని వెనుబడిన మారుమూల ప్రాంతంలో ఒక సామాన్య కుటుంబంలో జన్మించి అనాథశ్రమం, బీసీ సంక్షేమ హాస్టల్‌లో చదువుకుని విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ లో క్రియశీలకంగా వ్యవహరించి విద్యార్థులు, యువత సమస్యలపై అలుపెరగని పోరాటం చేశానని, కుటుంబ పరంగా ఆర్థికపరమైన ఇబ్బందులు, కష్టాలు అనేకమైనవి ఎదుర్కొంటూ, కరువు సమయంలో వలసలు కూడా వెళ్లిన పరిస్థితులు ఉన్నాయని తన అనుభవాలను వివరించారు. పార్టీలో అంచలంచెలుగా ఎదిగానని, పార్టీకి చేసిన సేవలు, ప్రజా పోరాటాలపై తనకున్న నిబద్ధతను గుర్తించి కాలక్రమేణా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అర్కుదెన అవకాశాన్ని కల్పించి రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నత స్థానాన్ని కల్పించడం పెద్ద బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఈ స్ఫూర్తితో పార్టీ నాపై పెట్టిన బాధ్యతను పూర్తిస్థాయిలో వినియోగించుకుని రాష్ట్రంలో పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధాని మోదీ పరిపాలనతో దేశం తిరోగమనానికి వెళ్లిందని, కేవలం ప్రసంగాలు, మాటలు తప్పితే ప్రజలకు చేసేందేమీ లేదని విమర్శించారు. దేశంలో నెలకొన్న సమస్యలు ప్రక్కపెట్టి కేవలం అధికార అండతో మత రాజకీయాలపై దృష్టి పెట్టి పాలించడం దురదృష్టకరమన్నారు.

# వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులున- స్వామివారి ఒక్కరోజు ఆదాయంరూ 43.15లక్షలు

**ఉమ్మడి తూర్పు,గోదావరిజిల్లా బ్యూరో, అక్టోబర్, 25,(ప్రభాత వార్త)** ప్రముఖ పుణ్యక్షేత్రం గా విరాజిళుతున్న కోనసీమ తిరుమలగా వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి శనివారం నాగుల చవితి పర్వదినం కావడంతో భక్తులతో పోటెత్తింది. రెండు తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలి రావడంతో.. వాడపల్లి క్షేత్రం మాడ వీదులు గోవింద నామ స్మరణతో మారుమ్రోగింది. తెల్లవారు జామున సుప్రభాత సేవతో ప్రారంభమైన శ్రీవారి దర్శన, పూజా కార్యక్రమాలు.. రాత్రి 9 గంటల వరకు కొనసాగాయి. భక్తులంతా స్వామివారి దర్శనం కోసం గోవింద నామ స్మరణ చేసుకుంటూ ముందుకు కదిలారు. భక్తుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాల నుండి ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఆలయానికి నడిపినట్లు డిప్యూటీ కమీషనర్, కార్యనిర్వాహ్నాధికారి నల్లం సూర్య చక్రధరరావు వెల్లడించారు. వచ్చిన భక్తులకు వికలాంగులకు వృద్ధులకు చంటి పిల్లలకు పాలు బిస్కెట్లు మజ్జిగ మంచినీళ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు దాదాపు 20 వేల మంది అన్నప్రసాదాలు స్వీకరించినట్లు ఆయన వెల్లడించారు.ఈరోజు ఈ క్షేత్రానికి దాదాపు 70 వేలమంది భక్తులు వచ్చినట్లు అంచనా వేస్తున్నామన్నారు. అలాగే ఆదాయం రూ,43,15,403 లక్షల వరకు స్వామివారికి వివిధ సేవల ద్వారా సమకూరినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ కార్యనిర్వాహణాధికారి చెప్పారు.

14-9-TERA PAGE 8.qxd OK:14-9-TERA PAGE 8.qxd 1/1/02 6:49 AM Page 1



# 'డ్యూడ్'100 కోట్లు క్రాస్‌చేయడం హ్యాపీగా ఉంది

## ఈవెంట్‌లో.. హీరో ప్రదీప్ రంగనాథన్




యూత్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ లేటెస్ట్ దీపావళి బ్లాస్ట్ డ్యూడ్. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్ గా పరిచయం అయ్యారు. మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. అక్టోబర్ 17న విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్ తో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకొని హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ డ్యూడ్ బ్లాక్ బస్టర్ 100 జర్నీ ఈవెంట్ ని నిర్వహించారు. డ్యూడ్ బ్లాక్ బస్టర్ 100 జర్నీ ఈవెంట్ లో హీరో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ,డ్యూడ్ సినిమా 100 కోట్లు కలెక్షన్స్ ని క్రాస్ చేసింది. తెలుగు ఆడియన్ కి కృతజ్ఞతలు తెలపడానికి ఈవెంట్ ని నిర్వహించడం జరిగింది. ఆడియన్స్ లేకపోతే ఇది సాధ్యమయ్యేది కాదు. లవ్ టు డే. డ్రాగన్ చిత్రాలకు ఎంత ఆదరణ ఇచ్చారో ఈ చిత్రానికి కూడా అంతకంటే ఎక్కువ ఆదరణ అందించారు. మీ సపోర్ట్‌కి ఎప్పుడూ కృతజ్ఞతలు ఉంటాను. మీ అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. మా టీమ్ అందరికీ ధన్యవాదాలు.

నిర్మాత ఎస్కేఎన్ మాట్లాడుతూ,మైత్రి మూవీ మేకర్స్ 2000 కోట్ల సినిమాని చూసిన నిర్మాతలు. వారికి ప్రతి నెల ఒక బ్లాక్ బస్టర్ వస్తుంటుంది. దీపావళికి వచ్చిన ఈ సినిమా పాన్ సౌత్ బ్లాక్ బాస్టర్ కావడం చాలా ఆనందంగా ఉంది. మైత్రి మూవీ మేకర్స్ నవీన్ రవివిజన్ వేరు. వాళ్ళ కిరీటంలో మరో మైలురాయి చేరినందుకు అభినందనలు. తొలి సినిమా విజయం సాధించడం చాలా స్పెషల్ అందులో 100 కోట్ల సినిమా సాధించిన డైరెక్టర్ కీర్తికి కంగ్రాజులేషన్స్. ఈ సినిమా చూస్తున్నప్పుడు ఒక సుకుమార్ సినిమా చూస్తున్నంత ఇంటెన్సిటీ ఫీల్ అయ్యాను. మమిత లక్కీ హ్యాండ్. అద్భుతంగా నటించారు. తనకు మరెన్నో విజయాలు రావాలని కోరుకుంటున్నాను. సినిమా విషయానికొస్తే తెలుగు తమిళ్ ఒకే స్టేట్. తమిళ్ స్టార్స్ కూడా మా స్టార్స్ గానే ఫీల్ అవుతాము. కమల్ హాసన్, రజినీకాంత్ ,సూర్య, అజిత్ ధనుష్, విజయ్ సేతుపతి ఇలా ఎవరొచ్చినా సరే మా సొంత సినిమాలానే ప్రేమిస్తాం. ప్రదీప్ కూడా ఇప్పుడు ఈ ఎలైట్ క్లబ్ లో జాయిన్ అయ్యారు. మూడుసార్లు ఇండస్ట్రీని షేక్ చేసి వరుసగా మూడు వంద కోట్ల సినిమాలు ఇచ్చారు. ప్రదీప్ కేవలం హీరో మెటీరియల్ కాదు యాక్టర్ మెటీరియల్ స్టార్ మెటీరియల్. ప్రదీప్ ఇంకా ఎన్నో విజయవంతమైన సినిమాలు చేయాలని, మైత్రి మూవీ మేకర్స్ ఎప్పుడూ కళకళలాడుతూ ఉండాలని కోరుకుంటున్నాను.

హీరోయిన్ మమిత బైజు మాట్లాడుతూ, ఈ సక్సెస్ ని సెలబ్రేట్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది. సినిమా 100 కోట్లు కలెక్షన్స్ క్రాస్ చేసింది. ఇది మరింత స్పెషల్ మూమెంట్. ఆడియన్స్ సపోర్టుకి థాంక్యూ. వారి సపోర్ట్ లేకపోతే ఇది సాధ్యం కాదు. ఈ సినిమాకి ఆడియన్స్ నుంచి వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. మై కోస్టార్ ప్రదీప్ కి, డైరెక్టర్ కీర్తికి థాంక్యూ సో మచ్ ఇంత ప్రేమనిచ్చిన తెలుగు ఆడియన్స్‌కి థాంక్యూ.

డైరెక్టర్ కీర్తి ఈశ్వర్ మాట్లాడుతూ,అందరికి నమస్కారం. ప్రదీప్ రంగనాథన్ కి ఇది హ్యాట్రిక్ మూవీ. ఇది నాఫస్ట్ సినిమా. ఇలాంటి కొలబరేషన్లో అద్భుతమైన విజయం వచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది. సినిమాని ఇంత గొప్పగా ఆదరించిన తెలుగు ఆడియన్స్‌కి కృతజ్ఞతలు. ఈ సినిమాలో గగన్ క్యారెక్టర్ రాయడానికి చాలా తెలుగు సినిమాల ఇన్స్పిరేషన్ ఉంది. తెలుగు రాష్ట్రాల్లో సినిమా అద్భుతంగా రన్ కావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. నాకు ఈ అవకాశం ఇచ్చిన ప్రదీప్, మమిత మా టీమ్ అందరికీ థాంక్యు వెరీ మచ్. రైటర్ కృష్ణ మాట్లాడుతూ ,కథ రాసిన కీర్తికి చేసిన ప్రదీప్ కి థాంక్యూ. ఈ క్యారెక్టర్ ని యాక్సెప్ట్ చేసినందుకు మమతకి థాంక్యూ. మైత్రి మూవీ మేకర్స్ అద్భుతంగా తీశారు. డైలాగులు రాస్తున్నప్పుడే ఖచ్చితంగా 100 కోట్లు కొడుతుందని అనుకున్నాను. ఇది డ్యూడ్ దివాళి ఈ అవకాశం ఇచ్చిన రవికి నవీన్‌కి థాంక్యూ.

# సి.వి. కుమార్ దర్శకత్వంలో

## రాబోతోన్న చిత్రం 'ఎక్స్ వై'మోషన్ పోస్టర్ విడుదల..

శ్రీ క్రిష్ పిక్చర్స్, శ్రీ ఇంటర్నేషనల్ బ్యానర్లపై రతిక ప్రధాన పాత్రలో సి.వి. కుమార్ తెరకెక్కించిన చిత్రం ఎక్స్ వై. డిఫరెంట్ కంటెంట్‌తో రాబోతోన్న ఈ మూవీకి సంబంధించిన మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ మోషన్ పోస్టర్ చూస్తుంటే ఇదొక ప్రయోగాత్మక చిత్రమని అర్థం అవుతోంది. కథ ఏంటి? బ్యాక్ డ్రాప్ ఏంటి? అన్న విషయాల్ని రివీల్ చేయకుండా అందరిలోనూన ఆసక్తిని పెంచేలా మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. సి.వి. కుమార్ ఎప్పుడూ కూడా పిజ్జా, సూదు కవ్వుమ్, అట్టకత్తి, శరభం, ఇరుది సుట్రు, మాయావన్ లాంటి ప్రయోగాత్మక చిత్రాలు చేస్తూనే ఉంటారు. దర్శక, నిర్మాతగా సి.వి. కుమార్ మరోసారి ఎక్స్ వై అంటూ ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. తాజాగా రిలీజ్ చేసిన మోషన్ పోస్టర్‌లో కనిపించిన టీ పోసే బౌల్, కెమెరా, మెదడు, డీఎన్ఏ, ఆ తరువాత రాక్షసుడిలా ఓ రూపాన్ని చూపించడం, ఆపై హీరోయిన్ లుక్ చూపించడం, అక్కడ చుట్టూ గర్భంలో ఉన్న శిశువుల్ని చూస్తుంటే ఇదొక డిఫరెంట్ అండ్ న్యూ కంటెంట్ మూవీ అని అర్థం అవుతోంది.తెలుగు, తమిళ్, మలయాళం ఇలా అన్ని భాషల్లో ఈ మూవీని రిలీజ్ చేయనున్నారు. ఈ చిత్రానికి శ్రీకాంత్ కృష్ణ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ సినిమాకి హరిహరణ్ ఆనందరాజ కెమెరామెన్‌గా పని చేస్తున్నారు. త్వరలోనే చిత్రానికి సంబంధించిన ఇతర వివరాల్ని ప్రకటించనున్నారు.



తారాగణం: రతిక, బ్రానా, అనిజ్ ప్రబాకర్, శ్రీదర్ తదితరులు
సాంకేతిక బృందంబ్యానర్: శ్రీ క్రిష్ పిక్చర్స్ శ్రీ ఇంటర్నేషనల్
నిర్మాత: ఎం కె సాంబశివం,కథ , దర్శకత్వం: సి.వి.కుమార్
స్క్రీన్ ప్లే డైలాగ్స్: సి వి కుమార్ సినిమాటోగ్రాఫర్: హరిహరన్ ఆనందరాజా
మ్యూజిక్ కంపోజర్: శ్రీకాంత్ కృష్ణఎడిటర్: పి కె ఆర్ట్ : ప్రేమ్ కె,పీఆర్వో : సాయి సతీష్ .

# చార్మింగ్ స్టార్ శర్వా 36వ మూవీ 'బైకర్'

బైకర్ కోసం చార్మింగ్ స్టార్ శర్వా జాడ్రాపింగ్ ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ చార్మింగ్ స్టార్ శర్వా తన 36వ మూవీ 'బైకర్'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. స్పోర్ట్స్ ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి అభిలాష్ కంకర దర్శకత్వం వహిస్తుండగా, ప్రతిష్టాత్మకమైన యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. దీపావళి సందర్భంగా విడుదలైన టైటిల్ ఫస్ట్ లుక్ పోస్టర్‌తో సినిమా మీద భారీ అంచనాలు ఏర్పడ్డాయి.



ప్రొఫెషనల్ మోటార్‌సైకిల్ రేసర్ పాత్రలో కనిపించబోతున్న శర్వా తన పాత్ర కోసం జాడ్రాపింగ్ ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు. తాజాగా విడుదలైన ఫోటోషూట్ స్టిల్స్ లో ఆయన ఫిజిక్, కాన్ఫిడెన్స్ అంతా కలిపి కొత్త శర్వా ప్రజెంట్ చేశాయి. షర్ట్‌లెస్ లుక్స్‌లో షార్ప్ అబ్స్‌తో, ఫైరీ గేజ్‌తో రేసర్ స్పిరిట్‌ను అద్భుతంగాచూపించారు. శర్వాతన పాత్రకు సరిపడేలా లీన్ అండ్ అథ్లెటిక్ బాడీని తీర్చిదిద్దుకున్నారు. నెలల తరబడి వర్కౌట్స్, డైట్, డెడికేషన్ తో ట్రాన్స్‌ఫర్మేషన్ సాధించారు. ఇంత ఫిట్‌గా, ఎనర్జీగా శర్వా కనిపించడం అభిమానులకు పండుగలా మారింది. ఈ చిత్రంలో మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకి సినిమాటోగ్రఫీకి జె. యువరాజ్, మ్యూజిక్‌కు జిబ్రాన్, అనిల్ కుమార్ పి ఎడిటర్. రాజీవన్ ప్రొడక్షన్ డిజైనర్. ఎ పన్నీర్ సెల్వం ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు, ఎన్ సందీప్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. శర్వా కొత్త లుక్, కథ కాన్సెప్ట్, టాప్ టెక్నికల్ టీమ్ ఇవన్నీ కలిసి బైకర్ సినిమాను ఒక థ్రిల్లింగ్ ఎమోషనల్ రైడ్ గా మార్చబోతున్నాయి. అభిమానులు ఇప్పుడు శర్వా కొత్త అవతార్ ని థియేటర్స్‌లో చూడటానికి ఎదురుచూస్తున్నారు

# 'ఎ కప్ ఆఫ్ టీ 'వాట్‌హాపెండ్ పమోషనల్ సాంగ్ విడుదల

గీతా సుబ్రమణ్యం ఫేమ్ మనోజ్ కృష్ణ తన్నీరు హీరోగా నటిస్తోన్న లేటెస్ట్ మూవీ ఎ కప్ ఆఫ్ టీ . నేటి యువతకు నచ్చే కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రం ద్వారా ఎఫ్పీ రోజర్స్, నిఖిత రావు దర్శకులుగా పరిచయమవుతున్నారు. ఆర్టిస్ట్ క్రియేషన్స్ పతాకంపై మనోజ్ కృష్ణ, నవీన్ కృష్ణ నిర్మించారు. జయ శ్రీ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ మూవీలో నటుడు రాకేష్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ మూవీ నుండి వాట్ హాపెండ్ అనే ప్రమోషనల్ సాంగ్ ని రిలీజ్ చేశారు. డైస్ ఆర్ట్స్ ఫిల్మ్స్ ఈ ఈవెంట్‌ని గ్రాండ్ గా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో

హీరో మనోజ్ మాట్లాడుతూ మా సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడానికి మేము ఎంచుకున్న మార్గమే ఈ ప్రమోషనల్ సాంగ్..ఈ పాటతో మా సినిమాని ప్రమోట్ చేసి థియేటర్స్ వరకూ తీసుకెళ్లాలి అన్నదే మా టీమ్ ఉద్దేశ్యం..పెద్ద సినిమాల వల్ల చిన్న సినిమాలు ఎలా ఎఫెక్ట్ అవుతున్నాయి అన్నది ఈ పాటలో ఫన్నీగా చూపించే ప్రయత్నం చేశాం. ఈ సినిమా ఒక యంగ్‌స్టర్ జర్నీఒక కాలేజ్ యువత జర్నీ ఎలా స్టార్ట్ అవుతుంది.

అది ఎలా డీవియేట్ అవుతుంది దాని వల్ల వచ్చే పరిణామాలు ఏంటి అన్నది ఈ సినిమాలో చూపించాం. నేటి యువత తప్పక చూడాల్సిన సినిమా..డైరెక్టర్ ఎఫ్పీ రోజర్స్ వచ్చి ఈ కథ చెప్పగానే చాలా నచ్చింది. గీత సుబ్రమణ్యం తర్వాత మళ్లీ నాకు అంత హై ఇచ్చిన ఫిల్మ్ ఇది. ఈ సినిమా మీద నేను, మా టీమ్ అందరం చాలా కాన్ఫిడెన్స్‌గా ఉన్నాం. మా టీమ్ అందరికీ మీ సపోర్ట్ ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ కార్తిక్ రోడ్రిగ్జ్ మాట్లాడుతూ ,మాది చిన్న సినిమా అయినా మ్యూజిక్, మేకింగ్‌కి మనోజ్ చాలా ఖర్చు పెట్టారు. పాటలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ చాలా బాగా వచ్చింది. దర్శకులు మంచి ఔట్‌పుట్ తీసుకువచ్చారు. ఆదిత్య ఒక మంచి క్యారెక్టర్లో కనిపిస్తారు. టీమ్ అందరు చాలా కష్టపడి బెస్ట్ ఔట్ పుట్ తీసుకువచ్చారు.సినిమాటోగ్రాఫర్ కమల్ నాబ్ మాట్లాడుతూ ఈ సినిమాకి మనోజ్ ఒక్కడే వన్ మ్యాన్ ఆర్మీ..అన్నీ తానే చూసుకున్నాడు.. మనోజ్ కి యాక్టింగ్ అంటే ప్యాషన్..ఆ ప్యాషన్‌తోనే చాలా కష్టపడి సినిమా కంప్లీట్ చేశాడు..సినిమా చాలా బాగా వచ్చింది. ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీ..ఒక లైఫ్ స్టోరీ అని చెప్పొచ్చు. యువతరం అందరికీ తప్పకుండా కనెక్ట్ అవుతుందని నమ్మకం ఉంది. మా ఫస్ట్ సాంగ్‌కి మంచి రెస్పాన్స్ రావడం హ్యాపీ అన్నారు.నటుడు రాకేష్ మాట్లాడుతూ, నేను మనోజ్‌కి చాలా పెద్ద ఫ్యాన్.. గీత సుబ్రమణ్యం సిరీస్ టైమ్‌లో తన క్రేజ్ ఏంటో..ఏ రేంజ్లో ఉండేవాడో నాకు తెలుసు..ఆ టైమ్‌లో తనకి చాలా ఆఫర్స్ వచ్చేవి..అప్పుడే నువ్వు సినిమా చేస్తే నాకు ఒక క్యారెక్టర్ ఇవ్వు అని అడిగాను.. ఒక ఆర్టిస్ట్‌గా ఈ సమాజానికి మంచి చేయాలనే ఈ కథ ఎంచుకున్నాడు. ఎలాంటి వల్గారిటీ లేని ఒక బ్యూటిఫుల్ లైఫ్ స్టోరీ..ఈ కథలో తనతో పాటు ట్రావెల్ చేసే క్యారెక్టర్..ఈ పాత్ర నాకు రావడానికి కారణమైన మనోజ్ కి థ్యాంక్స్..ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలి..హీరోగా మనోజ్ బాగా బిజీ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు.



# కృష్ణచైతన్య చేతుల మీదుగా 'దేవ్‌పారు' సాంగ్‌లాంచ్





డైరెక్టర్ కృష్ణ చైతన్య చేతుల మీదుగా' దేవ్ పారు' సినిమా నుంచి నా ప్రాణమంత సాంగ్ లాంచ్ ఏకే ప్రోడక్షన్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న దేవ్ పారు చిత్రం నుంచి ఈ రోజు నా ప్రాణమంత అనే పాట విడుదల అయింది. సింగర్ కాలభైరవ పాడిన ఈ పాట డైరెక్టర్ కృష్ణ చైతన్య చేతుల మీదుగా ఈ విడుదల అయింది. ఈ పాట ఆదిత్యమ్యూజిక్ లో శ్రోతలను ఆకట్టుకుంటుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ, కాలభైరవతో కలిసి పనిచేశాను. ఈ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. సినిమా గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. దేవ్ పారు మూవీ ఒక ఫ్రెష్, ఎమోషనల్ లవ్ స్టోరీ అని యూత్‌ను ఆకట్టుకుంటుందని చెప్పారు. సినిమాకు అందరూ రిలేట్ అవుతారని చెప్పారు. పాట కూడా చాలా బాగుంది. ఆడియెన్స్ సపోర్ట్ తో సినిమా పెద్ద విజయం సాధిస్తుందని చెప్పారు. దర్శకుడు అంజి మాట్లాడుతూ, ఈ చిత్రం యూత్‌ను బాగా ఆకట్టుకుంటుందని, అఖిల్ రాజు దర్శకుడిగా గొప్ప భవిష్యత్తు ఉందని ప్రశంసించారు. అందరూ కొత్తవారే అయినప్పటికీ హీరో, హీరోయిన్‌లు అద్భుతంగా నటించారని, వారి మధ్య కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని అంజి తెలిపారు. హీరో మిహాస్ రోమి మాట్లాడుతూ, జగ్గయ్యపేట నుంచి హైదరాబాద్ వరకు తన సినీ ప్రయాణంలో ఎన్నో అవమానాలు, అడ్డంకులు ఎదురైనా, తన పాషన్‌తో ఈ స్థాయికి చేరానని ఎమోషనల్‌గా తెలిపారు. ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత తనకు మంచి పేరు వస్తుందని చెప్పారు. మా టీమ్ పాషన్, ప్రొడ్యూసర్ అలీ, డైరెక్టర్ అఖిల్, డీఓపీ అశ్విన్ సపోర్ట్‌తో ఈ సినిమా గొప్ప విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.. లవర్స్ ఈ సినిమాతో రిలేట్ అవుతారు అని అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ఓషో వెంకట్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని,అఖిల్ మాట్లాడుతూ, మా డాడీ ఎప్పుడూ నన్ను ముందుకు నడిపించేవారు. ఈ సినిమాకు అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఈ సాంగ్ ప్రతి ఒక్కరి ప్లేలిస్ట్‌లో ఉండాల్సిన ఎమోషనల్ ట్రాక్. అందరూ విని, స్ప్రెడ్ చేయాలని కోరుకుంటున్నాం అని అఖిల్ తెలిపారు.

# కమల్, రజిని ప్రాజెక్ట్ కోసం క్రేజీ డైరెక్టర్?




ఈ మధ్య సెన్సేషనల్ బజ్ ని క్రియేట్ చేసిన భారీ మల్టీస్టారర్ కాంబినేషన్ ఏదన్నా ఉంది అంటే అది సూపర్ స్టార్ రజినీకాంత్ అలాగే యూనివర్సల్ హీరో కమల్ హాసన్ ల కలయిక అని చెప్పాలి. అయితే వీరి కాంబినేషన్ కోసం చాలా మంది దర్శకుల పేర్లు వినిపించాయి కానీ ఇప్పుడు మరో క్రేజీ డైరెక్టర్ పేరు వైరల్ గా మారింది కానీ. మరి ఆ దర్శకుడు ఎవరో కాదు సూపర్ స్టార్ తో ఆల్రెడీ జైలర్ లాంటి భారీ సక్సెస్ కొట్టిన దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ అట. ఇప్పుడు జైలర్ 2 చేస్తున్న ఈ దర్శకుడు నెక్స్ట్ ప్రాజెక్ట్‌గా ఆ భారీ కాంబినేషన్ టేకాఫ్ చేయనున్నట్టు ఇప్పుడు రూమర్స్ వినిపిస్తున్నాయి.

# 'జటాధర' నుంచి జో లాలి జో సాంగ్ రిలీజ్



సుధీర్ బాబు, జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా 'జటాధర' నుంచి జో లాలి జో సాంగ్ రిలీజ్నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ అందించే ఈ పాన్‌ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. హైఆక్టేన్ విజువల్స్, పౌరాణిక ఇతివృత్తాలతో ఈ చిత్రం గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది.ఇటీవల రిలీజ్ అయిన టీజర్, ట్రైలర్ నేషనల్ వైడ్‌గా వైరల్ అయ్యింది. సోల్ ఆఫ్ జటాధార, ధన పిశాచి సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి.తాజాగా మేకర్స్ జోలాలిజోసాంగ్ రిలీజ్ చేశారు. రాజీవ్ రాజ్ ఈ పాటని అద్భుతమైన లాలి పాటగా కంపోజ్ చేశారు. శ్రీమాన్ కీర్తి లిరిక్స్, పావని వాసా, రాజీవ్ రాజ్ వోకల్స్ ఆకట్టుకున్నాయి.ఈ చిత్రంలో దివ్య ఖోస్లా, శిల్పా శిరోద్కర్, ఇంద్రకృష్ణ, రవి ప్రకాష్, నవీన్ నేని, రోహిత్ పాఠక్, ఝాన్సీ, రాజీవ్ కనకాల, సుభలేఖ సుధాకర్‌తో పాటు ప్రముఖ నటులు కనిపించనున్నారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరు ణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హాల్,నిఖిల్ నందా నిర్మించారు. అక్షయ్ కేజ్రీవాల్, కుస్సుమ్ అరోరా సహ నిర్మాతలుగా వ్యవహరించార్యూ విజయ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా, భావిని గోస్వామి సూపర్వైజింగ్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు. సినిమాకి పవర్ ఫుల్ సౌండ్‌స్కేప్‌ను జీ మ్యూజిక్ కో అందిస్తోంది.జటాధర నవంబర్ 7న హిందీ, తెలుగు భాషల్లో విడుదల కానుంది.

# 'ది గర్ల్ ఫ్రెండ్' రష్మిక నటనకు బెస్ట్ యాక్టర్ అవార్డ్ వస్తుంది

## ట్రైలర్ లాంచ్‌ఈవెంట్ లో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్




నేషనల్ క్రష్ రష్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా నవంబర్ 7న హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు "ది గర్ల్ ఫ్రెండ్' సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్‌లో గ్రాండ్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీవోపీ కృష్ణన్ వసంత్ మాట్లాడుతూ, "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా టీమ్ తో వర్క్ చేయడం ఎంతో ఇన్స్ పైర్ చేసింది. ఒక ఇంటెన్స్, ప్యాషనేట్ కంటెంట్ ను ఈ చిత్రంలో చూపించబోతున్నాం. మీరంతా మా మూవీని సపోర్ట్ చేస్తారని, మా సినిమా గురించి మిగతా వారికి చెబుతారని కోరుకుంటున్నా అన్నారు. డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ మాట్లాడుతూ నేను స్టూడెంట్ గా హాస్టల్లో ఉండే రోజుల్లో ఈ స్టోరీ ఐడియా వచ్చింది. దాన్ని కొన్నేళ్ల క్రితం స్టోరీగా రాసుకున్నా. మీరు ఇప్పుడు ట్రైలర్‌లో ఏం చూశారో అదే సినిమా. ఇంటెన్స్ ఎమోషన్ తో ఉంటుంది. రిలేషన్ షిప్ ట్రై చేయాలనుకునే వారు ఈ సినిమాకు బాగా కనెక్ట్ అవుతారు. అమ్మాయిలైనా, అబ్బాయిలైనా "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా చూసి ఆ ఎమోషన్ తో బయటకు వస్తారు. మూవీ రియల్ గా, రూటెడ్‌గా, ఇంటెన్స్‌గా, ఎమోషనల్ గా ఉంటుంది. నా టీమ్ అందరూ ప్యాషనేట్ గా వర్క్ చేశారు. హీరో దీక్షిత్, హీరోయిన్ రష్మికతమ పర్ ఫార్మెన్స్‌తో కథకు లైఫ్ ఇచ్చారు. ట్రైలర్ చూశాక మీకు అర్థమై ఉంటుంది ఇదొక డిఫరెంట్ లవ్ స్టోరీ. ప్రతి ఒక్క ప్రేక్షకుడి మనసుకు హత్తుకునేలా మూవీ ఉంటుంది. ఇలాంటి మంచి కథ తీసుకొచ్చిన రాహుల్ కు థ్యాంక్స్. ఈ క్యారెక్టర్ ను రష్మిక తప్ప మరో హీరోయిన్ ఇంత బాగా పర్ ఫార్మ్ చేయలేరు. ఆమె గురించి మరో సందర్భంలో మాట్లాడుతా. తను మమ్మల్ని ఇన్స్ పైర్ చేసేది. దీక్షిత్, రష్మిక తమ పర్ ఫార్మెన్స్‌లతో ఈ కథకు లైఫ్ ఇచ్చారు. నవంబర్ 7న మీ అందరినీ థియేటర్స్ లో కలుస్తాను అన్నారు. రష్మిక లేకుంటే "ది గర్ల్ ఫ్రెండ్' సినిమానే లేదు. దీక్షిత్ మాకు దొరికిన గొప్ప నటుడు. ఆయన టాలీవుడ్ లో "ది గర్ల్ ఫ్రెండ్" తర్వాత మరో పదేళ్ల వరుసగా సినిమాలు చేస్తారు. వీళ్లిద్దరు తమ పర్ ఫార్మెన్స్ తో ఆకట్టుకుంటారు. అల్లు అరవింద్ గారు లేకుంటే నేను లేను. ఆయన మాకు గాడ్ ఫాదర్. అన్నారు.నిర్మాత బన్నీ వాస్ మాట్లాడుతూ, "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా నేను చూశాను. చివరి 30 నిమిషాల సినిమాను మర్చిపోలేక పోతున్నాను. రష్మిక మా గీతా ఆర్ట్స్ గీత. ఈ సినిమాలో తను అద్భుతంగా పర్ ఫార్మ్ చేసింది. ఈ సినిమా చూశాక దీక్షిత్ ను కూడా మర్చిపోలేము. థియేటర్స్ లో కూర్చున్న అమ్మాయిల్లో 60 పర్సెంట్ ఈ కథకు బాగా కనెక్ట్ అవుతారు. ఇది మీరు బాగా కనెక్ట్ అయ్యే కథ. తమ గర్ల్ ఫ్రెండ్ తో ఈ సినిమాకు వెళ్లే అబ్బాయిలు జాగ్రత్తగా ఉండండి. ప్రొడ్యూసర్స్ విద్యా, ధీరజ్ ఈ చిత్రంతో మంచి పేరు తెచ్చుకుంటారు.

# వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ,యువి క్రియేషన్స్‌తో శరవేగంగా జరుగుతున్నషూటింగ్




వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ, యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్, ఎస్ థమన్ విటి15 హైదరాబాదులో శరవేగంగా జరుగుతున్న షూటింగ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ విటి15, టాలెంటెడ్ డైరెక్టర్ మేర్లపాక గాంధీ డైరెక్షన్‌లో, యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై భారీ బడ్జెట్‌తో గ్రాండ్‌గా రూపొందుతోంది.

ప్రస్తుతం ఈ సినిమా షూటింగు హైదరాబాదులో శరవేగంగా జరుగుతోంది మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, ముఖ్య తారాగణం పాల్గొంటున్న ఈ కృషియల్ షెడ్యూల్లో చాలా ఇంపార్టెంట్ సీన్స్ చిత్రీకరిస్తున్నారు.

ఈ సినిమా వరుణ్ కెరీర్‌లోనే వెరీ స్పెషల్, ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌గా ఉండబోతోంది. హారర్-కామెడీ, ఇండియన్ కొరియన్ బ్యాక్డ్రాప్, యూనిక్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతోంది. ఇప్పటికే ఇండియా, విదేశాల్లో మూడు మేజర్ షెడ్యూల్స్ కంప్లీట్ చేసి, గ్రాండ్ విజువల్స్‌ని క్యాప్చర్ చేశారు.ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. తొలిప్రేమ తర్వాత వరుణ్ - థమన్ కాంబో మరోసారి అదరగొట్టే ఆల్బమ్ ఇవ్వబోతోంది. త్వరలోనే మేకర్స్ ఎక్సైటింగ్ అప్డేట్స్‌తో అలరించబోతున్నారు.

తారాగణం: వరుణ్ తేజ్, రితికా నాయక్, సత్య
రచన, దర్శకత్వం : మేర్లపాక గాంధీ
నిర్మాతలు: గీజు క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్
సంగీతం: ఎస్ థమన్
పీఆర్వో: వంశీశేఖర్ మార్కెటింగ్: హాష్టాగ్ మీడియా.

26-10pg10.qxd:26-10pg10.qxd 1/1/02 5:58 AM Page 1



### వరల్డ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్..

## నేహా, పుల్కిత్, సృష్టి, నిషు

# కాంస్యాలు

### భారత్ ఖాతాలో నాలుగు పతకాలు

**న్యూఢిల్లీ:** అండర్ 23 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో నేహా శర్మ, పుల్కిత్, సృష్టి, నిషు కాంస్య పతకాలను సాధించారు. ఇదే సమయంలో హన్సిక లాంబా, సరిక మహిళల 53 కిలోలు మరియు 59 కిలోల బంగారు పతక పోటీలలో ప్రవేశించారు. సెర్బియాలో జరిగిన ఛాంపియన్‌షిప్ లో భారత మహిళల ఫ్రీస్టైల్ రెజ్లర్లు నాలుగు కాంస్య పతకాలను గెలుచుకుని తమ ప్రతిభను కనబరిచారు. నిషు (55



కిలోలు), నేహా శర్మ (57 కిలోలు), పుల్కిత్ (65 కిలోలు), సృష్టి (68 కిలోలు) అద్భుతమైన విజయాల తర్వాత కాంస్య పతకాలను గెలుచుకుని భారత పతకాల సంఖ్యను ఆరుకు చేర్చారు. అలాగే హన్సిక లాంబా (53 కిలోలు) సరిక (59 కిలోలు) ఫైనల్‌కు చేరుకున్నారు. ఇక 53 కిలోల ఫైనల్‌కు చేరుకునే మార్గంలో వర్ధమాన క్రీడాకారిణి హన్సిక లాంబా వరుస ప్రదర్శనలు ఇచ్చింది. ఆమె విక్టోరియా వోక్‌పై 11-0 టెక్నికల్ సుపీరియారిటీ విజయంతో ప్రారంభించి, ఆ తర్వాత కజకిస్తాన్‌కు చెందిన జైనెప్ బయానోవాపై 8-2 విజయంతో, ఉజ్బెకిస్తాన్‌కు చెందిన దిల్షోడా మట్నజరోవాపై 10-0 విజయంతో తన సెమీఫైనల్ స్థానాన్ని ఖాయం చేసుకుంది. మరోవైపు సరికా తన ప్రత్యర్థులను అధిగమించింది, యుఎస్‌ఎ కి చెందిన అలెక్సిస్ జానక్ పై 4-2 విజయంతో ప్రారంభించి, ఆపై నార్వేకి చెందిన ఒథెలీ హోయిాపై 5-2తోను, ఆ తర్వాత సెమీఫైనల్స్‌లో పోలాండ్‌కు చెందిన ఒల్హా పడోషిక్‌పై 12-6 తేడాతో విజయం సాధించి ఫైనల్స్‌లో తన స్థానాన్ని బుక్ చేసుకుంది.




### ఆస్ట్రేలియాతో ఆఖరి వన్డే..

# దుమ్ములేపిన రోహిత్, కోహ్లీ జోడీ

ఆట

### 9 వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా తొలి రెండు వన్డేల్లో ఓటమి పాలైన టీమిండియా చివరిదైన మూడో వన్డేలో మాత్రం అదరగొట్టింది. సిడ్నీ వేదికగా శనివారం జరిగిన ఈ మ్యాచలో అగ్రశ్రేణి బ్యాటర్లైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల పవర్‌ప్యాక్డ్ ప్రదర్శనతో భారత్ ఈ మ్యాచ్‌ను వన్ సైడ్ చేసి 9 వికెట్ల తేడాతో గెలిచి, సిరీస్‌ను విజయంతో ముగించింది. యువ ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా నాలుగు వికెట్లతో ఆస్ట్రేలియాను 236 పరుగులకే కట్టడి చేయగా, రోహిత్ సెంచరీ, కోహ్లీ హాఫ్ సెంచరీతో టీమిండియాకు అఖండ విజయాన్ని అందించాయి. ఈ వన్డేలో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియా భారత బౌలర్ల ధాటికి 50 ఓవర్లు కూడా ఆడలేకపోయింది. కేవలం 46.4 ఓవర్లలోనే 236 పరుగులకు ఆలౌట్ అయ్యింది. భారత్ తరఫున యువ ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా అత్యధికంగా 4 వికెట్లు పడగొట్టి ఆసీస్ పతనాన్ని శాసించాడు. వాషింగ్టన్ సుందర్ 2 వికెట్లు తీయగా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, అక్షర్ పటేల్‌లకు చెరో వికెట్ లభించింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో మాట్ రెన్షా ఒక్కడే 56 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. 237 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్‌క శుభ్‌మన్ గిల్ రూపంలో 69 పరుగుల వద్ద తొలి ఎదురుదెబ్బ తగిలింది. గిల్‌ను జోష్ హేజిల్‌వుడ్ అవుట్ చేశాడు. ఆ తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో కలిసి ఆస్ట్రేలియా బౌలర్లకు ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు. ఈ ఇద్దరు దిగ్గజాలు కలిసి 168 పరుగుల మ్యాచ్ విన్నింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ భాగస్వామ్యం కారణంగా భారత్ కేవలం ఒక్క వికెట్ కోల్పోయి 38.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది, ఇంకా 69 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది. రోహిత్ శర్మ 125 బంతుల్లో 13 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 121 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. విరాట్ కోహ్లీ 81 బంతుల్లో 7 ఫోర్లతో 74 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఆస్ట్రేలియా తరఫున జోష్ హేజిల్‌వుడ్ ఒక్క వికెట్ మాత్రమే తీయగలిగాడు.




### స్టార్ కంటెండర్‌లో

## మనికా విజయం

### దియా, జ్ఞానశేఖరన్ ఔట్

**న్యూఢిల్లీ:** డబ్ల్యూటిటిస్టార్ కాంటెండర్ లండన్-2025లో మొదటి రోజున భారత టేబుల్ టెన్నిస్ ఆటగాళ్లకు మిశ్రమ ఫలితాలు వచ్చాయి. ఇద్దరు తదుపరి రౌండ్‌కు చేరుకోగా, మరో ఇద్దరు రౌండ్ ఆఫ్ 32 లో నిష్క్రమించారు. పురుషుల సింగిల్స్‌లో హర్మీత్ దేశాయ్ దక్షి ణ కొరియాకు చెందిన హ్వాన్ బేను వరుస గేమ్‌లలో 11-8, 13-11, 11-4తో ఓడించి రౌండ్ ఆఫ్ 16కి చేరుకున్నాడు. తోటి భారత ఆటగాడు మానవ్ ఠక్కర్ కూడా తదుపరి దశలో తన స్థానాన్ని బుక్ చేసుకున్నాడు. కానర్ గ్రీన్‌ను నాలుగు గేమ్‌లలో 11-5, 8-11, 11-7, 11-9తో ఓడించాడు. అలాగే గట్టి పోటీ పడిన మ్యాచ్‌లో సత్యన్ జ్ఞానశేఖరన్ ముందుకు సాగలేకపోయాడు. జపా న్‌కు చెందిన సోరా మత్సుషిమా చేతిలో 6-11, 10-12, 9-11 తేడాతో ఓడిపోయి పురుషుల సింగిల్స్‌లో తన ప్రచారాన్ని ముందుగానే ముగించాడు. ఇక మహిళల సింగిల్స్‌లో, మాని కా బాత్రా తన ప్రత్యర్థి మరియా జియావోపై అద్భుతమైన పునరాగమనం చేసింది. ఉత్కంఠ భరితమైన ఐదుసెట్ల మ్యాచ్‌ను 19-17, 8-11, 2-11, 11-8, 11-6తో గెలుచుకుని తదుపరి రౌండ్‌లోకి ప్రవేశించింది. మరోపక్క దియా చిటాలే జపాన్‌కు చెందిన మివా హారిమోటో చేతిలో32వ రౌండ్‌లో తన టోర్నమెంట్ పరు గును ముగించింది. ఈ ఫలితాలతో, భారత్‌కు చెందినముగ్గురు ఆటగాళ్ళు సింగిల్స్ ఈవెంట్లలో ముందుకు సాగుతున్నారు.

### మహిళల వరల్డ్ కప్‌లో..

## ఒక్క విజయం లేని పాక్

### అవమానంతో నిష్క్రమణ.. శ్రీలంక ఆశలు కూడా అడియాసలే

**న్యూఢిల్లీ:** మహిళల ప్రపంచ కప్-2025 నుండి పాకిస్తాన్ జట్టు చివరి మ్యాచ్ అడకుండానే అవమానం భారం, బాధతో నిష్క్రమించింది. దీంతో పాక్ ఆడిన ఏడు మ్యాచ్‌ల్లోనూ ఒక్క విజయం కూడా లేకుండా పోయింది. శ్రీలంకతో జరగాల్సిన పాకిస్తాన్ ఫైనల్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది, ఫలితంగా పాక్ ఓటమితో టోర్నమెంట్‌ను ముగించింది. కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో వర్షం కారణంగా రద్దు చేయబడిన ఈ టోర్నమెంట్‌లోని ఐదవ మ్యాచ్ ఇది. దీంతో నిర్వాహకుల ప్రణాళికపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

శుక్రవారం కొలంబోలో నిరంతర వర్షం కారణంగా శ్రీలంక, పాకిస్తాన్ మధ్య జరగాల్సిన మ్యాచ్ రద్దు చేయబడింది. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 4.2 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 18 పరుగులు చేసిన సమయంలో వర్షం కురవడంతో మ్యాచ్ రద్దయింది. మరోవైపు శ్రీలంక జట్టు ఆశలు కూడా అడియాసలయ్యాయి. ఈ సమయంలో ఈశాన్య రుతుపవనాలు ఈ ప్రాంతంలో చురుగ్గా ఉంటాయనేది రహస్యం కాదు. అయినప్పటికీ, నిర్వాహకులు షెడ్యూల్‌ను కొనసాగించాలని నిర్ణయించుకున్నారు. మ్యాచ్‌ల రద్దు కూడా శ్రీలంక సెమీఫైనల్స్‌కు చేరుకోవాలనే ఆశలను దెబ్బతీసింది. ఎనిమిది జట్ల పట్టికలో ఆతిథ్య శ్రీలంక ఐదవ స్థానంలో నిలిచిం, ఒక విజయం, మూడు ఓటములు మరియు వర్షం కారణంగా రద్దు చేయబడిన మూడు మ్యాచ్‌లతో సహా ఐదు పాయింట్లు సాధించింది. ఈ తుది ఫలితం లేని చివరి గ్రూప్ మ్యాచ్‌లో, దశాబ్ద కాలంగా జట్టుకు నాయకత్వం వహించిన శ్రీలంక కెప్టెన్ చమరి ఆటపట్టుపై అందరి దృష్టి ఉంది.

35 ఏళ్ల ఆమె చివరి ప్రపంచ కప్ ఇదే కావడం విశేషం. ఆమె తన సుదీర్ఘమైన మరియు అద్భుతమైన కెరీర్‌లో అనేక విజయాలు సాధించింది. ఇక పాకిస్తాన్ ఏడు మ్యాచ్‌ల్లో కేవలం రెండు పాయింట్లు మాత్రమే సాధించింది. నాలుగు ఓటములు, మూడు ఫలితాలు రాలేదు. దీంతో టోర్నమెంట్‌లో ఒక్కటి కూడా గెలిచే అవకాశం లేకుండా పోయింది.



## వాణిజ్యం




### రిలయన్స్‌మెటా జాయింట్ వెంచర్

## ఎఐ ప్రాజెక్ట్

### రూ.855 కోట్లతో అవగాహనకు వచ్చిన రెండు సంస్థలు

**ముంబయి, అక్టోబరు 25:** రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థ కొత్త జాయింట్ వెంచర్‌ను ఏర్పాటుచేస్తోంది. రిలయన్స్ ఎంటర్‌ప్రైజ్ ఇంటెలి జెన్స్ ఫేస్‌బుక్ ఓవర్సీస్ ఇంక్ సంస్థతో కలిసి ఒప్పందంచేసుకుని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సేవలు భారత్‌లో అందించేందుకు సిద్ధం అయింది. రిలయన్స్ ఇంటెలిజెన్స్ ఇందుకోసం 2కోట్లు ప్రాథమిక చందాగా పెట్టుబడిపెట్టింది. రెండు మిలియన్ల ఈక్విటీ వాటాలు కొనుగోలుచేసింది. కొత్తకంపెనీ ఆర్యేఐఎల్ రిలయన్స్ ఇంటెలిజెన్స్‌కు అనుబంధంగా కొనసాగుతుంది. ఆ తర్వాత ఫేస్‌బుక్‌తో కలిసి జాయింట్ వెంచర్‌సంస్థగా వస్తుంది. ఈ జాయింట్ వెంచర్‌లో మొత్తం పెట్టుబడులు 855 కోట్లుగా ఉంటాయి. రిలయన్స్ ఇంటెలిజెన్స్ 70శాతం వాటాతోను, ఫేస్‌బుక్ మిగిలిన 30శాతం వాటాతోను కొనసాగుతాయి. రెండుకంపెనీలు కూడా సంయుక్తంగా ముందు 855 కోట్లు ఈప్రాజెక్టుకోసం పెట్టుబడులు కేటాయించాయి. అయితే ఇందుకు ఎలాంటి చట్టపరమైన అనుమతులు అవసరం లేదని చెపుతున్నాయి. ఈ లావాదేవీ పార్టీ లావాదేవీ కిందకు రాదని, ఈ వెంచర్‌లో ప్రమోటర్లు లేదా గ్రూప్‌కంపెనీలకు కానీ ఎలాంటి ఆర్థిక ఆసక్తి లేకపోవడంతో చట్టపరంగా ఎలాంటి అనుమతులు అవసరం లేదని చెపుతున్నారు. అంతేకాకుండా ఆర్యేఐఎల్ విలీనానికి ఎలాంటి అనుమతులు కూడా అవసరంలేదని పేర్కొంటున్నాయి.

### అదానీ పెట్టుబడులపై

# ఎలాంటి ఒత్తిళ్లులేవు






### మాదే ఫైనల్ నిర్ణయం.. అదానీ గ్రూప్ వెల్లడి

**ముంబయి, అక్టోబరు 25:** ప్రభుత్వ రంగానికి చెందిన అతిపెద్ద జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అదానీ గ్రూప్ కంపెనీల్లోని తమ పెట్టుబడులపై వస్తున్న ఆరోపణలపై వివరణ ఇచ్చింది. ఈ పెట్టుబడులపై ఎవరి నుంచి ఎలాంటి ఒత్తిళ్లు లేవని ఇది తమ స్వతంత్ర నిర్ణయమేనని స్పష్టం చేసింది ఎల్ఐసీ. ఈ ఏడాది ప్రారంభంలో అప్పులు, అమెరికా సంస్థల నుంచి ఒత్తిళ్లు ఎదుర్కొంటున్న సమయంలో అదానీ గ్రూప్ కంపెనీల్లో ఎల్ఐసీ పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టిందన్న మీడియా కథనంపై ఎల్ఐసి స్పందించింది. ఆరోపణలపై తాజాగా స్పందించిన ఎల్ఐసీ ఆకథనం తీవ్రంగా ఖండించింది.

ఈ మేరకు దానికి బదులుగా ట్విట్టర్‌లో ఒక పోస్ట్ చేసింది. ఇక్కడ ఆ కథనం పూర్తిగా నిరాధారం అని తెలిపింది. పెట్టుబడులపై తమదే తుది నిర్ణయం అని ఎల్ఐసీ బోర్డు ఆమోదించిన నిర్ణయాలకు అనుగుణంగానే తాము స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేసింది. దేశంలోని టాప్ 500 కంపెనీల్లో పెట్టుబడులు కొనసాగిస్తోంది ఎల్ఐసీ. 2014లో ఈ పెట్టుబడుల విలువ రూ. 1.56 లక్షల కోట్లుగా ఉండగా.. అది 2025 నాటికి 10 రెట్లు పెరిగి రూ. 15.6 లక్షల కోట్లకు చేరడం విశేషం. ఇక్కడ అదానీ గ్రూప్‌లో 4 శాతం వాటా కలిగి ఉంది. దీని విలువ సుమారు రూ. 60 వేల కోట్లుగా ఉంది. అదానీ గ్రూప్ మాత్రమే కాదు దిగ్గజ పారిశ్రామిక వేత్త ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ సహా టాటా గ్రూప్, ఐటీసీ ఇలా చాలా కంపెనీల్లో వాటాలు ఉన్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో 6.94 శాతం వాటాకు సమానమైన రూ. 1.34 లక్షల కోట్ల పెట్టుబడులు ఉన్నాయి. ఐటీసీలో 15.86 శాతం (రూ. 82,800 కోట్లు), బీదీనీది బ్యాంకులో రూ. 64,725 కోట్లు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రూ. 79,361 కోట్ల పెట్టుబడి ఉంది. ఇదే సమయంలో ఒక్క టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లోనే 5.02 శాతం వాటాకు సమానమైన రూ. 5.7 లక్షల కోట్ల పెట్టుబడులు ఎల్ఐసీకి ఉండటం విశేషం.

### రష్యాచమురు దిగుమతులపై అగ్రదేశాల

# ఆంక్షలు పాటిస్తాం

### రిలయన్స్ ఇండస్ట్రీస్ వెల్లడి




**ముంబయి, అక్టోబరు 25:** రష్యా ముడి చమురు దిగుమతులపై అమెరికా, బ్రిటన్, యూరోపియన్ యూనియన్ దేశాలు విధించిన ఆంక్షలను పాటిస్తామని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రకటించింది. రిఫైనరీ ఉత్పత్తుల దిగుమతి విషయంలో ఈయూ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరిస్తామని సంస్థ స్పష్టం చేసింది. అంతర్జాతీయ చట్టాలు, ఆంక్షల నిబంధనలు, నియంత్రణ మార్గదర్శకాలను ఎటువంటి ఉల్లంఘన లేకుండా పాటిస్తాం. ప్రస్తుతం అమెరికా, బ్రిటన్, ఈయూ ప్రకటించిన ఆంక్షల ప్రభావాన్ని సమీక్షిస్తున్నామని రిలయన్స్ వెల్లడించింది. ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధ చర్యలకు ప్రతిస్పందనగా అమెరికా తాజాగా రష్యా చమురు దిగుమతులపై కఠిన ఆంక్షలు విధించింది. రష్యా చమురు దిగ్గజ సంస్థలు 'రాస్‌నెఫ్ట్', 'లుకాయిల్'తో ఏ దేశం, కంపెనీ వ్యాపారం చేయరాదని హెచ్చరించింది. ఈ కంపెనీలతో కొనసాగుతున్న లావాదేవీలను నవంబర్ 21 నాటికి పూర్తిగా ముగించాలని అమెరికా స్పష్టం చేసింది. భారతదేశం రష్యా నుంచి రోజుకు సగటున 1.7 మిలియన్ బ్యారెళ్ల (ఎండీబీ) ముడి చమురు దిగుమతి చేసుకుంటోంది. అందులో దాదాపు 1.2 ఎండీబీ రాస్‌నెఫ్ట్, లుకాయిల్ సంస్థల నుంచే వస్తున్నట్లు అంచనా. ఇందులో రిలయన్స్, నయారా ఎనర్జీ వంటి ప్రైవేట్ రిఫైనరీలు ప్రధానంగా దిగుమతులు చేస్తున్నాయి. పాశ్చాత్య దేశాల ఆంక్షలు కఠినతరమవుతుండటంతో, భారతీయ కంపెనీలు ఇప్పుడు పశ్చిమాసియా దేశాల వైపు ముడి చమురు కొనుగోళ్లను మళ్లిస్తున్నాయి. పరిశ్రమ వర్గాల ప్రకారం, భవిష్యత్‌లో రష్యా చమురు దిగుమతులపై దేశీయ రిఫైనరీల వ్యూహం మారే అవకాశం ఉంది.

### చిన్న బ్యాంకుల్లోనే

# డిపాజిట్లపై వడ్డీలు ఎక్కువ!



**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** ప్రైవేటురంగ పెద్దబ్యాంకులకంటే అదేరంగంలోని చిన్న బ్యాంకులు ఫిక్సెడ్ డిపాజిట్లపై వడ్డీరేట్లతో ఊరిస్తున్నాయి. 0.25 శాతంనుంచి 0.75శాతం వరకూ వీరికి వడ్డీ అధికంగా అందిస్తున్నాయి. దీనివల్ల ఎక్కువ డిపాజిట్లను కూడా రాబడుతున్నట్లు అంచనా. ఇఎస్‌ఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు 444 రోజులకు 8.10శాతం ఆఫర్‌చేస్తుంటే జన స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు 8శాతం అందిస్తోంది. మూడేళ్లు ఆపై ఐదేళ్ల డిపాజిట్లకుఈ వడ్డీలు ఇస్తోంది. సూర్యోదయ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు కూడా 8.10శాతం సీనియర్ సిటిజన్లకు ఇస్తోంది. ఇక ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్‌బ్యాంకు 8.15శాతం వడ్డీ ఆఫర్‌చేస్తోంది. అయితే రెండుమూడేళ్లు కచ్చితంగా డిపాజిట్లు కొనసాగించాలి. ఇక ప్రైవేటురంగంలో మరికొన్ని బ్యాంకులు బంధన్‌బ్యాంకు రెండుమూడేళ్ల డిపాజిట్లపై 7.70శాతం, డిసిబి బ్యాంకు 37 నుంచ4 38 నెలల డిపాజిట్లకు 7.70శాతం, 70 ఏళ్లపైబడినవారికి అదనంగా 0.05శాతం అందిస్తోంది. సూపర్ సీనియర్లకు 0.25శాతం అదనపు ఆఫర్ అని చెపుతోంది. యెస్‌బ్యాంకుపరంగా చూస్తే 7.75శాతం డిపాజిట్లపై వడ్డీ ఇస్తోంది. ఇక ప్రభుత్వరంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 7.20శాతం 366 రోజుల డిపాజిట్లపై వడ్డీ ఇస్తోంది. సెంట్రల్‌బ్యాంకు 2222 లేదా 3333 రోజుల డిపాజిట్లపై 7.25శాతం ఇస్తోంది. ఇండియన్ బ్యాంకు 444 రోజుల డిపాజిట్లపై 7.20శాతం అదనంగా సూపర్‌సీనియర్లకు 0.25శాతం ఇస్తోంది. ఇక ఇండియన్ ఓవర్సీస్‌బ్యాంకు మాత్రం 444 రోజుల డిపాజిట్‌పై 7.20శాతం వడ్డీఇస్తోంది. 80ఏళ్లపైబడినవారికి 0.25శాతం ఇస్తోంది. మొత్తంగాచూస్తే చిన్న ఫైనాన్స్ బ్యాంకులే డిపాజిటర్లకు ఎక్కువ వడ్డీ ఎరవేస్తున్నట్లు తెలుస్తోంది.




### కోటక్‌బ్యాంకు నికర లాభం

## రూ.4468.27 కోట్లు!

**ముంబయి, అక్టోబరు 25:** ప్రైవేటురంగంలోని కోటక్ మహీంద్ర బ్యాంకు రెండోత్రైమాసికంలో 11.4శాతం లాభాల్లో క్షీణత నమోదుచేసింది. గత ఏడాది ఇదే కాలంఒ 5044.05 కోట్లు రాగా ఈ ఏడాది రెండోత్రైమాసికంలో 4468.27 కోట్లు ఆర్జించింది. ఇతర ఆదాయవనరులు, కేటాయింపుల్లో పెరుగుదలకారణంగా లాభాల్లో తగ్గుదలనమోదయిందని బ్యాంకు చెపుతోంది. ఏకీకృత విధానంలో బ్యాంకు నికరలాభం వార్షికపద్ధతిలోచూస్తే మూడుశాతం క్షీణించి 3253 కోట్లుగా ఉంది. కేటాయింపులు ఎకునకవని బ్యాంకు చెపుతోంది. నికరలాభం తొలిత్రైమాసికంలో 3282 కోట్లు ఆర్జించింది. బ్యాంకు నికరవడ్డీ ఆదాయం 4.15శాతం పెరిగి 7311 కోట్లుగా ఉంది. ఇతర ఆదాయవనరులపరంగా 3.5శాతం క్షీణించి 2589 కోట్లుగా ఉందని బ్యాంకు ప్రకటించింది. నికరవడ్డీమార్జిన్ 37 బేసిస్ పాయింట్లు క్షీణించి 4.54 శాతంగా ఉంది. బ్యాంకు నికరవడ్డీ మార్జిన్ తొలిత్రైమాసికంలో 4.65శాతంగా ఉంది. బ్యాంకు లాభదాయకతను నిర్ణయించేంది నికరవడ్డీ మార్జినే. ఇక తక్షణ కేటాయింపులు 43.5శాతంపెరిగాయి. 947 కోట్లుగా బ్యాంకు చూపించింది. ఏడాది క్రితం ఈ కేటాయింపులు 660 కోట్లుగా ఉన్నాయి. ఇక కేటాయింపులు, తక్షణవ్యయాలకింద మొత్తం 1208 కోట్లుగా తన నివేదికల్లో పొందుపరిచింది. ఇక నిరర్థక ఆస్తులపరంగా అడ్వాన్సుల్లో 1.39శాతంగా ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.







## నర్సీపట్నంలో కుటుంబ సమేతంగా 'అయ్యన్న' నాగుల చవితి వేడుకలు



**నర్సీపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శనివారం పవిత్రమైన నాగుల చవితి పర్వదినాన్ని నర్సీపట్నంలో సతీమణి చింతకాయల పద్మావతి, తనయుడు కౌన్సిలర్ చింతకాయల రాజేష్, కుటుంబ సమేతంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ 10వ పేజీలో

# ఘనంగా నాగులచవితి



భక్తులు భక్తిశ్రద్ధలతో పుట్టల వద్ద పూజలు -తమ కుటుంబాలను ఎల్లవేళలా కాపాడాలని మొక్కులు తీర్చుకున్న మహిళలు

10లో

## మొంథా' తుఫాన్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### తుఫాన్ సమయంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలి : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



**గాజువాక, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

రాష్ట్రానికి 'మొంథా' తుఫాన్ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ప్రజలకు అప్రమత్తతకు పిలుపునిచ్చారు. వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసిన నేపథ్యంలో ప్రతి జిల్లా అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. మొంథా తుఫాన్ ప్రభావం ఈ నెల 26 నుంచి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా కనిపించే అవకాశం ఉంది. ప్రత్యేకంగా ఈ నెల 28న సాయంత్రం కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం 10వ పేజీలో

## మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి..



### కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు : జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ ఆదేశించారు. శనివారం జిల్లా, మండల,జోనల్ అధికారులతో ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బంగాళా ఖాతంలో అల్పపీడనం (తుఫాన్) కారణంగా రాబోయే 72 గంటలు (3 రోజులు) అధికారులు, ప్రజలు అప్రమత్తంగా 10వ పేజీలో

## మొంథా తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తమైన ఏపీఈపీడీసీఎల్

### డివిజన్ల వారీగా కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు



**విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులు తలెత్తినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి సంస్థ పరిధిలోని 11 జిల్లాల అధికారులను అప్రమత్తం చేశారు. కాకినాడ, కోనసీమ, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, అనకాపల్లి, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లాలతో పాటు జిల్లాల్లో ఆంధ్రప్రదేశ్ తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ముందస్తు ఏర్పాట్లు 10వ పేజీలో

## ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేటి నుంచి విశాఖ పర్యటన



**విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఈ నెల 26 నుంచి 28 వరకు విశాఖ నగరంలో పర్యటించనున్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ 26న రాత్రి విశాఖకు చేరుకొని హెూటల్ గ్రాండ్ బేలో బస చేస్తారు. 27న ఉదయం ఏఎంసీ సెంటనరీ అలుమ్ని బిల్డింగ్ ఆడిటోరియంలో జరిగే కార్యక్రమంలో పాల్గొని, తర్వాత విమ్స్ క్యాంపస్, అరిలోవలో "రీజినల్ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్"ను ప్రారంభిస్తారు. సాయంత్రం లాసన్ బే కాలనీలోని బీజేపీ కార్యాలయంలో జరిగే కార్యక్రమానికి హాజరవుతారు. 28వ తేదీ ఉదయం విమాన మార్గంలో విజయవాడకు చేరుకుంటారు.

## సమీపిస్తున్న సిఐఐ భాగస్వామ్య సదస్సు.. త్వరితగతిన నగర సుందరీకరణ పనులు

### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



10లో

## నాగులచవితి పూజా వేడుకల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, పద్మజ దంపతులు



**(ప్రభాతవార్త -విశాఖపట్నం)**

నాగులచవితి పర్వదినంను పురస్కరించుకొని జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం నాగేంద్రునికి ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టలో పాలు పోసి, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ సంధర్బంగా మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి పూర్వీకులు ఆచరించిన, ఆచారాలు, సంప్రదాయాలు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. కుటుంబ సమేతంగా జరుపుకునే విశిష్టమైన పండుగ నాగులచవితి అని, ప్రజలందరూ ఆరోగ్యవంతంగా, సంతోషంగా, శ్రేయస్సును కలిగి ఉండాలని ఆకాంక్షించారు.



## బ్లింకిట్ బ్యాగ్‌లో గంజాయి..!

### పీ.ఎం.పాలెం పోలీసుల నిఘా -ఇద్దరు అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు -గంజాయి రవాణా లేదా వినియోగంపై సమాచారం ఉంటే తెలియజేయండి : పీ.ఎం.పాలెం సీఐ బాలకృష్ణ




**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**

గంజాయి సరఫరా చేసే అక్రమార్కులు విభిన్న పద్ధతులు పాటిస్తున్నారు. పోలీసులకు దొరకకుండా ఉండేందుకు.. ఎవరూ ఊహించని విధంగా రవాణా చేస్తున్నారు. కార్లు, ఆటోలు, లారీలంటూ ఏ వాహనంలో తీసుకెళ్దామన్నా.. పోలీసులకు దొరికిపోతున్నామన్న ఉద్దేశంతో ఈ సారి మరింత విభిన్నంగా ఆలోచించారు. ఏకంగా బ్లింకిట్ బ్యాగ్‌లో గంజాయిని సరఫరా చేస్తూ.. అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ ఘటన.. విశాఖలోని పీ.ఎం.పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం ఉదయం సుమారు 9:30 గంటల సమయంలో పి.ఎం.పాలెం పోలీస్ స్టేషన్ ఎస్సై ఎన్. సునీతకి గంజాయి రవాణాపై సమాచారం అందింది. దీంతో ఆమె పీఎం పాలెం సిఐ గేదెల బాలకృష్ణ ఆదేశాల మేరకు ఎస్సై కే. భాస్కరరావు పర్యవేక్షణలో సిబ్బందితో కలిసి కొమ్మాది ప్రాంతంలో నిఘా వేశారు. ఆ సమయంలో ఇద్దరు వ్యక్తులు బ్లింకిట్ డెలివరీ బ్యాగ్‌లో గంజాయి తీసుకెళ్తున్నట్టు గుర్తించారు.. ఈ మేరకు పోలీస్ బృందం వారిని వెంటాడి అదుపులోకి తీసుకున్నారు.. అనంతరం విచారించగా 10వ పేజీలో

## నగర వాసులతో కిటకిటలాడిన వీఎంఆర్డీఏ పార్కులు

### ఉచిత ప్రవేశం కల్పించిన చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్‌కి ప్రశంసలు



**(ప్రభాతవార్త-విశాఖపట్నం)**

నాగులచవితి సందర్భంగా నగరంలోని వీఎంఆర్డీఏకు చెందిన పార్క్‌లు నగరవాసులతో కిటకిటలాడాయి. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ జనసందోహంతో పార్కుల్లో సందడి వాతావరణం కనిపించింది. నాగుల చవితి సందర్భంగా పుట్టలో పాలు పోసేందుకు వచ్చే కుటుంబాలకు గతంలో ఎన్నడూ లేని విధంగా మొదటిసారిగా వీఎంఆర్డీఏకి చెందిన పార్క్‌ల్లో ఉచిత ప్రవేశం కల్పించినట్లు వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ప్రకటించారు. దీంతో విశాఖ చుట్టుపక్కల సమీప ప్రాంతాల ప్రజలు కైలాసగిరి, తెన్నేటి పార్కు, బీచ్ రోడ్డులో ఉన్న వుడా పార్కు, సెంట్రల్ పార్కుల వద్ద బారులు తీరారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న పుట్టల్లో పాలు పోసి, నాగదేవతకు భక్తితో కొలిచి, ప్రసాదాలు పెట్టి, మొక్కులు తీర్చుకున్నారు. పిల్లల నుంచి పెద్దల వరకూ ఆయా పార్కుల్లో పూజలు చేసేందుకు పెద్దఎత్తున తరలి వచ్చారు. ఒకేసారిగా పెద్ద సంఖ్యలో నగరవాసులు పార్కుల వద్ద చేరుకోవటంతో పార్క్‌ల పరిసరాల్లో కొద్ది సేపు ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఉదయం పూజలు, బాణసంచా వెలిగించడం, అల్పాహారం తీసుకోవడంతో పాటు మధ్యాహ్నం భోజనాలు (పిక్నిక్) కూడా చేసి 10వ పేజీలో



## సింహాద్రప్పన్న స్వామి.. ఎవరొచ్చినా.. ఇన్‌చార్జుల పాలనలోనే మీకు సేవలు..!

10లో

## నర్సీపట్నంలో కుటుంబ సమేతంగా..

9వ పేజీ తరువాయి ..

నాగుల చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. నాగేంద్ర స్వామి ఆశీస్సులతో తెలుగువారందరి కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆనందంగా ఉండాలని, సర్వతోముఖాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. అంతే కాకుండా, నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధిలో తెలుగు ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించేలా నాగేంద్ర స్వామి ఆశీస్సులు అందించాలని ప్రార్థిస్తున్నట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.

## మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో..

9వ పేజీ తరువాయి ..

ఉండాలని, ఎలాంటి పరిస్థితి ఎదురైనా ఎదుర్కోవడానికి అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు. ఆస్తి, ప్రాణ, పశు, పంట నష్టం జరగ కుండా అధికార యంత్రాంగం అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా, డివిజన్, మండల ,గ్రామ స్థాయి అధికార యంత్రాంగం అంతా పనిచేసే ప్రదేశాల్లోనే (హెడ్ క్వార్టర్స్ లో) ఉండాలని, హెడ్ క్వార్టర్స్ వదలి వెళ్ళ రాదని అన్నారు. ఉద్యోగులకు ఎలాంటి సెలవులు మంజూరు చేయరాదని తెలిపారు. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా చూడాలన్నారు. ఇప్పటికే ఎవరైనా సముద్రంలోకి వెళ్లి ఉంటే ఒడ్డుకు చేరుకోవడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తుఫాను వల్ల భారీ వర్షాలు, పెనుగాలులు వచ్చే అవకాశం ఉన్నందున నది ఒడ్డులో, కొండ వాలులలో, నీటిమంపుకు గురయ్యే పల్లపు ప్రాంతాల్లో ప్రాంతాల్లో ఉండే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. పల్లపు ప్రాంతాల్లో నీరు చేరితే వెంటనే నీటి తొలగింపునకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అధికారులు రిలీఫ్ సెంటర్ల ఏర్పాటుకు సిద్ధంగా ఉండాలని, చెట్లు పడిపోతే వెంటనే తొలగించడానికి ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ కి అంతరాయం కలిగితే వెంటనే పునరుద్ధరించడానికి చర్యలు చేపట్టాలన్నారు. జనరేటర్లు, డీజిల్ అందుబాటులో సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. పీహెచ్ సీలలో డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్. టీమ్‌లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు.జిల్లా కలెక్టరేట్లో 0891-2590102, 0891- 2590100 నెంబర్లతో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి, షిఫ్ట్‌ల వారీగా సిబ్బందిని నియమించామని, తుఫాను సమయంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.

## నగర వాసులతో కిటకిటలాడిన విఎంఆర్‌డిఎ పార్కులు

9వ పేజీ తరువాయి ..

ఆనందంగా గడిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా నాగుల చవితి పురస్కరించుకొని వీఎంఆర్డీఏకు చెందిన పార్క్‌ల్లో ఉచిత ప్రవేశం కల్పించిన వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ కి నగర వాసులు ప్రశంసించారు. తామెప్పుడూ ఇంతగా ఆనందం గడపలేదని, బంధువులు, కుటుంబ సభ్యులతో కలిసి హాయిగా సంబరాలు చేసుకోలేదని సందర్శకులు పేర్కొన్నారు. ఇదంతా ఆయా పార్కుల్లో తమకు ఉచిత ప్రవేశం కల్పించడం వలనే అంటూ విఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ సేవల్ని కొనియాడారు. శనివారం నాగుల చవితి పూజలతో పాటు కుటుంబ సభ్యులతో కలిసి రోజంతా పార్కుల్లో సరదాగా గడిపేందుకు అవకాశం కల్పించటం కోసం ఈ ఉచిత ప్రవేశం నిర్ణయం తీసుకున్నామని విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ తెలిపారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు పెద్ద ఎత్తిన ఉపయోగించుకున్నారని తెలిపారు. నగర ప్రజల సంతోషంగా ఆనందంగా గడిపేందుకు విఎంఆర్‌డిఎ పార్క్ ల్లో సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు.

## బ్లింకిట్ బ్యాగ్‌లో గంజాయి..!

9వ పేజీ తరువాయి ..

నిందితులు నల్లబిల్లి గణేష్ (32), హెూరో సంజయ్‌కుమార్ (29)గా గుర్తించారు. నిందితుల నుండి 2 కేజీల గంజాయి స్వాధీనం చేసుకొన్నారు..వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గంజాయి రమణ కేసును పీఎంపాలెం ఎస్ఐ కే భాస్కరరావు పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నారు.

**గంజాయి రవాణా లేదా వినియోగంపై సమాచారం ఉంటే తెలియజేయండి : సీఐ బాలకృష్ణ**

నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్స్టాన్సెస్ (గంజాయి) అక్రమ రవాణా, నిల్వ, విక్రయం చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని పీఎంపాలెం సిఐ బాలకృష్ణ హెచ్చరించారు.సామాన్య ప్రజలు తమ పరిసరాల్లో గంజాయి అక్రమ రవాణా లేదా వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే పి.ఎం. పాలెం పోలీస్ స్టేషన్ (ఫోన్: 9440796060) కు తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మొంథా' తుఫాన్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

9వ పేజీ తరువాయి ..

ఉన్నందున అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి. శ్రీకాకుళం నుంచి తిరుపతి వరకు గాలివానలు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ముందస్తు సన్నాహాలు సమగ్రంగా చేయాలి అని అన్నారు. అత్యవసర సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మార్గదర్శకాలను అధికారులు ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో నిరంతరం అందుబాటులో ఉండి, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

## ఘనంగా నాగులచవితి

విశాఖపట్నం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

నాగులచవితి సందర్భంగా శనివారం భక్తులు నాగేంద్రునిపుట్టల వద్దకు చేరుకొని ఘనంగా పూజలు నిర్వహించారు. నాగుల చవితి నాడు పుట్టలో పాలు పోస్తే అష్టైశ్వర్యాలు చేకూరుతాయని భక్తుల విశ్వాసం. సౌభాగ్యానికి, సంతానప్రాప్తికి సర్పపూజ చేయడం అనాదిగా వస్తున్న సంప్రదాఎం.కుజ, రాహుదోషాలున్నవారు, సాంసారిక బాధలున్నవారికి శుభం కలుగుతుందనే నమ్మకం. ఇంటి వద్ద నుండి నాగదేవతకు ప్రసాదాలు కొబ్బరికాయలు, అరటి పళ్లు, నాగుల ప్రతిమలు, పాలు కోడిగుడ్లు తీసుకొని కుటుంబ సమేతంగా పుట్టల వద్దకు చేరుకున్నారు. పుట్టలో పాలుపోసి నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడే ప్రసాదాలు స్వీకరించిన అనంతరం పిల్లలు పెద్దలు టపాకాయలు కూడా కాల్చి తమ ఇష్ట దేవత అయినా నాగదేవతకు నమస్కరించుకున్నారు. ఆంధ్ర యూనివర్సిటీ, జూ పార్కు, కైలాసగిరి కొండవాలు ప్రాంతాలు నాగదేవతకు ముక్కులు చెల్లించేందుకు భక్తులతో కిటకిటలాడాయి. వీటితోపాటు నగర్ శివార్లు కూడా భక్తులతో రద్దీగా మారింది. ఎంబిపి పార్క్ నుండి బీమిలి వరకు బీచ్ రోడ్డు పొడవునా ఉన్న పుట్టలలో పాలు పోసేందుకు చేరుకున్నారు. మధురవాడ నగర శివారులో కూడా నగరంలో నుండి భక్తులు అవకాశం ఉన్నంత మేరకు పుట్టలో పాలు పోసేందుకు బయలుదేరి వెళ్లారు. హెచ్.బీ కాలనీ నుండి మాధవధార వరకు కొండ వాలు ప్రాంతాల్లో భక్తులు పాలు పోశారు. నగరంలో కొన్ని ప్రాంతాల్లో మట్టి కుప్పలుగా వేసి అక్కడ పాలు పోసి తమ ముక్కులు తీర్చుకున్నారు.

## మొంథా తుఫాన్ నేపథ్యంలో ..

9వ పేజీ తరువాయి ..

చేసింది. విద్యుత్తు సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా చూడాలని, అవసరమైన యంత్రాంగాన్ని, పరికరాలను, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఎస్ఈ, ఈఈలను ఆదేశించారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయంనుంచి ఎప్పటికప్పుడు టెలీ కాన్ఫరెన్స్ లు నిర్వహిస్తూ విద్యుత్తు పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకు సంస్థ డైరెక్టర్లు మరియు 11 జిల్లాల అధికారులను అవసరమైన సూచనలు చేస్తున్నారు. విద్యుత్ పునరుద్ధరణ చర్యలను పర్యవేక్షించేందుకు కార్పొరేట్ కార్యాలయం నుంచి సీజీఎం, జీఎం, ఈఈ, డీఈఈ లను ప్రత్యేక అధికారులుగా నియమించారు. ఇతర విద్యుత్ సంస్థల నుంచి సిబ్బందితో పాటు, పోల్స్, ఇతర సామాగ్రిని తుఫాన్ ప్రభావ జిల్లాలకు తరలిస్తున్నారు.తుఫాను సహాయక కేంద్రాలకు, హాస్పిటల్లకు, సెల్ టవర్లు వంటి అత్యవసర సర్వీసులకు తప్పనిసరిగా విద్యుత్ సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలని సర్కిల్ ఎస్ఈలకు ఆదేశించారు. తుఫాన్ ప్రభావంతో ఏర్పడే విద్యుత్ అంతరాయాలకు సంబంధించిన సమాచారాన్ని తెలిపేందుకు ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని అన్ని డివిజన్లలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసారు. తీవ్ర గాలులకు, వర్షాలకు తెగిపడిన విద్యుత్ వైర్లు, వాలిపోయిన విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైన్లపై పడిపోయిన చెట్లకొమ్మల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని వినియోగదారులకు సూచించారు. వాటి సమాచారాన్ని కార్పొరేట్ కార్యాలయంలోని టోల్ ఫ్రీ నెం.1912 లేదా కంట్రోల్ రూమ్ నంబర్లకు ఫోన్ చేసి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం కార్పొరేట్ కార్యాలయం - 8331018762 **శ్రీకాకుళం :** శ్రీకాకుళం-9440635529, టెక్కలి- 9490610050, పలాస-7396615568, పలాస-6281655632, పలాస- 9550568756, పలాస- 7981310114, **పార్వతీపురం మన్యం :** పాలకొండ- 8332843546, పార్వతీపురం-9492016109, **విజయనగరం :** విజయనగరం టౌన్- 8465090654, విజయనగరం రూరల్-8332826430, బొబ్బిలి- 9492666989, **విశాఖపట్టణం :** జోన్-1- 9490610018, జోన్-2-9490610020, జోన్-3- 9491030721, **అనకాపల్లి :** అనకాపల్లి- 9490610023, కశింకోట- 8333811271, కశింకోట- 8333811272, నర్సీపట్నం- 9491030723, **అల్లూరి సీతారామరాజు :** పాడేరు- 9440812511, రంపచోడవరం- 9059194449, **కోనసీమ :** అమలాపురం- 9490610101, రామచంద్రపురం- 9493178821, **కాకినాడ :** జగ్గంపేట- 9490610096, కాకినాడ-9493178778, పెద్దాపురం-9059034479, **రాజమహేంద్రవరం:** రాజమహేంద్రవరం రూరల్- 9490610003, రాజమహేంద్రవరం టౌన్- 9490610855, **పశ్చిమ గోదావరి :** నరసాపురం- 9490610151, భీమవరం- 9490610143, **ఏలూరు కంట్రోల్ రూమ్ నెంబర్లు :** ఏలూరు -9440904037, జంగారెడ్డిగూడెం 9491030712

## సమీపిస్తున్న సిఐఐ భాగస్వామ్య సదస్సు..

విశాఖపట్నం అక్టోబర్ 25, ప్రభాతవార్త

విశాఖ వేదికగా జరుగనున్న అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సు కు తక్కువ కాలం ఉన్నందున నగర సుందరీకరణ, సంబంధిత అభివృద్ధి పనులను త్వరతగతిన పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన జోన్ 3, 4, 5, 8లోని తెలుగుతల్లి ఫ్లై ఓవర్, తాటిచెట్లపాలెం, ఊర్వశి జంక్షన్, ఎన్ఏడి ఫ్లై ఓవర్, ఎయిర్ పోర్ట్ వరకు, ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్‌లో సిఐఐ భాగస్వామ్య సదస్సు ప్రధాన వేదిక ప్రాంతం, అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సు కొరకు చేపడుతున్న అభివృద్ధి, నగర సుందరీకరణ పనులను జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, ఆంధ్రప్రదేశ్ గ్రీన్ అర్బన్ కార్పొరేషన్ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు.జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నవంబర్ నెలలో విశాఖ వేదికగా జరుగనున్న అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సుకు కాలం తక్కువగా ఉన్నందున నగర సుందరీకరణతో పాటు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి తెలుగు తల్లి ఫ్లై ఓవర్ కింద చేపడుతున్న సుందరీకరణ పనులతో పాటు రైల్వే న్యూ కాలనీ రోడ్డు ,తాటిచెట్లపాలెం, ఊర్వసి, ఎన్.ఎ.డి ఫ్లైఓవర్, ఎయిర్పోర్ట్ హైవే వరకు చేపడుతున్న రోడ్ డివైడర్స్, సెంటర్ మీడియన్, ఐలాండ్స్, ఫుట్ పాతులు, రోడ్డు మరమ్మతులు, లైటింగ్,పెయింటింగ్ పనుల నాణ్యతను పరిశీలించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే సెంటర్ మీడియన్ లలో మొక్కలను యూనిఫామ్ గా ఆకర్షణీయంగా ట్రిమ్మింగ్ చేయాలని, పెద్ద చెట్లు యొక్క బ్రాంచెస్ కటింగ్ చేయడంతో పాటు సెంటర్ మీడియన్ లలో పాడుబడిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని ఆదేశించారు. అనంతరం అంతర్జాతీయ వేదిక జరిగే ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్ హెలిప్యాడ్ ను పరిశీలించి అక్కడ చేపడుతున్న పెయింటింగు, సుందరీకరణ పనులను పరిశీలించి పనులలో నాణ్యతా ప్రమాణాలను తప్పకుండా పాటించి త్వరగా పూర్తిచేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటన లో పర్యవేక్షక ఇంజనీరు కె.శ్రీనివాసరావు,కార్యనిర్వహక ఇంజనీరు తారా ప్రసన్న, దిలీప్ పాల్గొన్నారు.

## పొంచి వున్న భారీ వర్షాలు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### సహాయక చర్యలకు జీవీఎంసీలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రభావం రాబోయే కొన్ని రోజుల్లో విశాఖపట్నం తీరప్రాంతాలను తాకే అవకాశం ఉన్నందున, నగరంలో భారీ వర్షాలు పొంచి ఉన్నకారణంగా నగర పౌరులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు సహాయక చర్యలు దిశగా జీవీఎంసీలో 24 గంటలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనదని గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ కేతన్ గార్గ్ శనివారం తెలిపారు. భారీ వర్షాలు పొంచి ఉన్నందున ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా కొండవాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం 24 గంటల కంట్రోల్ రూమ్ ను ఏర్పాటుచేసి మూడు షిప్టులలో శనివారం నుండి అక్టోబర్ 30వ తేదీ వరకు సహాయక చర్యలకు ఉద్యోగులకు ఉత్తర్వులు జారీ చేసి అందుబాటులో ఉంచామన్నారు. అలాగే అన్ని జోనల్ కార్యాలయాల్లో కూడా కంట్రోల్ రూమ్ లను, సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. విశాఖ నగరంలో వున్న కొండవాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షం, గాలివాన సమయంలో విద్యుత్ స్తంభాలు, చెట్లు, ప్రకటనల బోర్డులు క్రింద, శిథిలావస్థలోనున్న పాత భవనాలలో ప్రజలు ఉండరాదన్నారు. వర్షాలు సమయంలో ఎటువంటి ప్రమాదాలు నగర పరిధిలో జరిగినట్లయితే ప్రజలు కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 0891-2507225 లేదా జీవీఎంసీ సిటీ ఆపరేషన్ సెంటర్ టోల్ ఫ్రీ 1800-425-0009 నంబర్ కు సమాచారం అందించాలన్నారు. అత్యవసర సేవలకు సంబంధించి జీవీఎంసీ కంట్రోల్ రూమ్ 24 గంటలూ సిద్ధంగా ఉంటుందన్నారు. ప్రజలు, వ్యాపారస్తులు కాలువలలో వ్యర్థాలు పార వేయకుండా వర్షపు నీరు సునాయాసంగా పారేలా చూసుకోవాలన్నారు. అనధికారిక ప్రకటనలు, సామాజిక మాధ్యమాలలో వచ్చే తప్పుడు సమాచారం నమ్మకుండా అధికారిక ప్రకటనలనే విశ్వసించాలన్నారు. "పౌరుల భద్రతే ప్రాధాన్యంగా వర్షాలు తీవ్రతను బట్టి రక్షణ చర్యలను మరింత బలోపేతం చేస్తామని కమిషనర్ తెలిపారు.

## ఘనంగా గ్యార్మీ షరీఫ్ వేడుకలు

విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త



ఆంధ్రాయూనివర్సిటీ ఔట్ గేట్ సమీపంలో సందాని ఇస్లామిక్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హాజరత్ మహబూబ్ సుభాని, గౌస్ పాక్ వారి గ్యార్మీ షరీఫ్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు మధ్యాహ్నం అసర్ నమాజ్ అనంతరం ఖురాన్ ఖాని, సాయంత్రం సమీప పరిసర ప్రాంతాల్లో గౌస్ పాక్ వారి సందల్ సందాని ఇస్లామిక్ ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు జరిగింది. నరై తక్బీర్ అల్లాహు అక్బర్, గౌస్ క దామాన్ నహి చోడేంగే అంటూ గౌస్ అజం వారిని ప్రశంసిస్తూ వారి భక్తిని చాటుకున్నారు. అనంతరం రాత్రి గౌస్ పాక్ నిషాని వద్ద సలాతు సలాం, ఫాతేహ, సర్కార్ గౌస్ పాక్ వారి జెండా ఆవిష్కరణ జరిగింది. పెద్ద ఎత్తున (తబ్ రుఖ్), ప్రసాద వితరణ, ఆమ్ దావత్ జరిగింది. నగర పరిసర ప్రాంతంల నుండి పెద్ద ఎత్తున ముస్లిం లు పాల్గొన్నారు

## 27వ తేది పిజిఆర్ఎస్ కార్యక్రమం రద్దు



అనకాపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో మంతా తుఫాన్ ఏర్పడిన కారణంగా వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో సోమవారం 27వ తేదీన నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్)ను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. బంగాళా ఖాతంలో ఏర్పడిన తుఫాను కారణంగా 27, 28 తేదీలలో అతి భారీ వర్షాలు, గాలులు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని, కావున ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలులో భాగంగా 27వ తేది సోమవారం జరుగు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) నిర్వహించబడదని ఆమె తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

## సింహాద్రప్పన్న స్వామి.. ఎవరోచ్చినా..

( ప్రభాతవార్త -విశాఖపట్నం)

ఉత్తరాంధ్ర ఇలవేల్పు అయిన సింహాద్రి అప్పన్న స్వామి ఇన్ చార్జుల పాలలోనే తరిస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నా.. పట్టుమని సంవత్సరం ఉండే శాశ్వత ఈవోలను నియమకం చేసే దిక్కు లేకుండా పోయింది. ప్రభుత్వాలు మారినా.. సింహాద్రి అప్పన్న పాలనను పట్టించుకునే నాథుడే కరువేయ్యారు. ఇదిలా వుండగా..గత కొంతకాలంగా ఇన్చార్జిగా ఉన్న దేవదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ (రాజమండ్రి) వి. త్రినాధ రావు స్థానంలో విశాఖపట్నం డిప్యూటీ కమిషనర్ సుజాతనికి ఇన్చార్జి బాధ్యతలు అప్పగిస్తూ దేవదాయ శాఖ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఆమె సింహా చలం ఇన్చార్జ్ ఈవోగా బాధ్యతలను స్వీకరించారు. గడిచిన ఆరేళ్లుగా రెవిన్యూ శాఖ నుండి డిప్యూటేషన్లు, దేవాదాయ శాఖ నుంచి ఇన్చార్జులను నియమిస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. వేల కోట్ల రూపాయల ఆస్తులు భూత గాదాలతో ఒక్కరి బిక్కిరి అవుతున్న దేవస్థానానికి శాశ్వతమైన ఈవో లేకపోవడం విమర్శలకు తావిస్తుంది. దేవాదాయ శాఖ అధికారుల పదోన్నతుల వ్యవహారం న్యాయస్థానంలో ఉండడం, ప్రధాన దేవాలయాల హెూదాకు తగ్గ అధికారులు లేకపోవడం పెద్ద సమస్యగా పరిణమించింది. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులను డిప్యూటేషన్ పై తీసుకురావడం అనివార్యంగా మారింది. ప్రస్తుతం డిప్యూటీ కమిషనర్ హెూదా కలిగిన సుజాతను ఈఓ గా నియమించినప్పటికీ త్వరలోనే రెవెన్యూ శాఖ నుండే మరోసారి డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారిని డిప్యూటేషన్ పై తీసుకువచ్చే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతుంది.



శ్రీ కనక మహాలక్ష్మి అమ్మ వారి దేవస్థానంలో శనివారం నిర్వహించిన తులసి దళార్చన పూజా కార్యక్రమం. ఈ పూజలో ఉభయధాతలు, అర్చకులు, వేదపండితులు, పాల్గొన్నారు. (ప్రభాతవార్త - విశాఖపట్నం)

## ఉత్సాహంగా ప్రారంభమైన ఏయు సెంటినరీ క్రికెట్ టోర్నమెంట్

### సూపర్ ఓవర్ విజేత గాయత్రి ఇంజనీరింగ్ కళాశాల -రన్నర్ గా వి.మాడుగుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల -సూపర్ ఓవర్ విజేతకు 50,000, రన్నర్ కు 30,000 నగదు బహుమతి ప్రధానం - ఆరంభం నుంచి ఉత్సాహం, ఉత్కంఠ నింపిన టోర్నమెంట్




(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న శతాబ్ది క్రికెట్ టోర్నమెంట్ 2025- 26 శుక్రవారం సాయంత్రం అట్టహాసంగా ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సూపర్ ఓవర్ మ్యాచ్లో విజేతగా గాయత్రీ విద్యా పరిషత్ ఇంజనీరింగ్ కళాశాల ఋషికొండ జట్టు నిలిచింది. రన్నర్ గా వి.మాడుగల ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు నిలిచింది. ఈ పోటీలకు మొత్తం 75 జట్లు రిజిస్ట్రేషన్ చేసుకోగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి 55 జట్లు హాజరయ్యాయి. ఈ జట్ల నుంచి లక్కీ డిప్ ద్వారా రెండు జట్లను ఎంపిక చేశారు. ఈ రెండు జట్ల మధ్య సూపర్ ఓవర్ మ్యాచ్ జరిగింది. విజేతగా నిలిచిన గాయత్రి విద్యా పరిషత్ కళాశాల జట్టుకు 50వేల రూపాయల నగదు పురస్కారాన్ని, ట్రోఫీని ప్రధానం చేశారు. రన్నర్ గా నిలిచిన వి .మాడుగుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టుకు 30 వేల రూపాయల నగదు బహుమతిని, మెమెంటోను ప్రధానం చేశారు. క్రికెట్ టోర్నమెంట్ని ఏయూ క్రీడా విభాగం పూర్వ సంచాలకులు పి.ఆర్ నారాయణస్వామి, ఏయు ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి పి.ఆర్ నారాయణస్వామి మాట్లాడుతూ శతాబ్ది ఉత్సవాలలో ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశాన్ని క్రీడా విభాగం అందిపుచ్చుకోవడం అభినందనీయమని చెప్పారు. ఈ క్రీడా ఉత్సవాలతో శతాబ్ది ఉత్సవాలు మరింత ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. క్రీడకు మరింత వన్నె తెచ్చే విధంగా క్రీడాకారుల తమ ప్రతిభతో రాణించాలని సూచించారు. ఏయూ వైస్ చాన్సలర్ ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఒక నూతన విధానంతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించాలనే ప్రతిపాదనను తీసుకువచ్చిన ఆచార్య ఎన్. విజయ మోహన్ ను అభినందించారు. టోర్నమెంట్ ప్రారంభం నుంచి ముగింపు వరకు కార్యక్రమం మొత్తం ఎంతో ఆసక్తిని కలిగించే విధంగా నిర్వహణకు ఏర్పాటు చేశారని చెప్పారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో, నిష్పక్షపాతంగా, నిజాయితీతో క్రీడల్లో పాల్గొనాలని చెప్పారు. దాదాపు 5 లక్షల రూపాయల విలువైన నగదు బహుమతులను సైతం విద్యార్థులకు అందించడం జరుగుతుందని అన్నారు. క్రీడలో పాల్గొనే ప్రతి క్రీడాకారుడికి శతాబ్ది ఉత్సవాల లోగో తో కూడిన ప్రత్యేక మెడల్, సర్టిఫికెట్లను విభిన్న దశలలో ట్రోఫీలను, నగదు పురస్కారాలను అందిస్తున్నామని చెప్పారు. ఈ క్రీడా పోటీలలో భాగమవుతున్న జట్లను పరిచయం చేసుకొని క్రీడాకారులను అభినందించారు. క్రీడా విభాగం సంచాలకులు ఆచార్య ఎన్వి, జయమోహన్ మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయం జిమ్నాజియం మైదానం, ఆంధ్ర మెడికల్ కళాశాల మైదానంతో, పాటు విజయనగరం, అనకాపల్లిలో రెండు క్రీడా మైదానాలలో నాలుగు పూల్లుగా విభజించి ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు ఈనెల 28వ తేదీ నుంచి టోర్నమెంట్ మ్యాచ్లను ప్రారంభిస్తామని తెలిపారు. సూపర్ ఓవర్ విజేతల కు ఏయూ పూర్వ విద్యార్థి ఎన్.ఆర్.ఐ నన్నపనేని సత్యంబాబు నగదు బహుమతులను స్పాన్సర్ చేశారు. సూపర్ ఓవర్ మ్యాచ్లో టాస్ గెలిచి తొలిత బ్యాటింగ్ చేసిన వి. వమాడుగుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు మూడు బంతులో రెండు వికెట్లు కోల్పోయి నాలుగు పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన గాయత్రీ విద్యా పరిషత్ జట్టు తొలి బంతికే వికెట్ కోల్పోయింది. దీంతో క్రీడాకారుల్లో తీవ్ర ఉత్కంఠను మ్యాచ్ రేకెత్తించింది. అనంతరం రెండో బంతిని సిక్స్ గాయత్రీ విద్యా పరిషత్ క్రీడాకారుడు యుగి మార్చడంతో సూపర్ ఓవర్ విజేతగా గాయత్రీ కళాశాల జట్టు నిలిచింది. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, ప్రిన్సిపాల్స్ ఆచార్య జి. శశిభూషణరావు, ఏ.నరసింహారావు, జి.గిరిజా శంకర్, ఎం.వి.ఆర్ రాజు, కె. సీతామాణిక్యం, ఆర్. పద్మశ్రీ, క్రీడా విభాగాధిపతి ఆచార్య ఏ. పల్లవి. టోర్నమెంట్ నిర్వాహక కమిటీ సభ్యులు ఆచార్య టి. షారోన్ రాజు, ఆచార్య ఎన్.ఎమ్.యుగంధర్, ఆచార్య సిహెచ్ ఆశ ఇమ్మానియేల్ రాజు తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి నారాయణ స్వామిని వర్సిటీ తరపున సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా ఏయూ యునైటెడ్ క్లబ్ సభ్యులు ప్రదర్శించిన ఫ్లాష్మాబ్ నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## నాగుల చవితి వేడుకల్లో మాజీ మేయర్ గొలగాన దంపతులు

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

నాగులచవితి సందర్భంగా నగర మాజీ మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి, శ్రీనివాస్ కుటుంబ సమేతంగా ముదసార్లలోవ ప్రాంతంలో నాగదేవతకు పూజలు నిర్వహించారు. అనంతరం విశాఖ నగర మాజీ మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి శ్రీమివాస్ మాట్లాడుతూ విశాఖ నగర్ ప్రజలుకు నాగ దోషాలు తొలిగి సంతోషంతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.

## ఘనంగా ఏ.వీ ఎన్. కళాశాలలో ఆధునిక తరగతి గదులు ప్రారంభం

(ప్రభాతవార్త -విశాఖపట్నం)



చారిత్రిక మిస్సెస్ ఏవీఎన్ కళాశాలలో నూతన తరగతి గదులు, ఆధునీకరణ విభాగాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రాజెక్టు ప్రధాన దాత పూర్వ విద్యార్థి సి.హెచ్ వెంకట సుబ్బారావు, ఆంధ్ర విశ్వ కళా పరిషత్ ఉపకులపతి ఆచార్య జి. రాజశేఖర్ శుక్రవారం ప్రారంభించారు. కళాశాల కరస్పాండెంట్ ఏ.వి. అదీప్ భానోజీరావు, మిస్సెస్ ఏవీఎన్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు అజ్జరపు సర్వేశ్వరరావు ఆధ్వర్యం లో నూతన ప్రాజెక్టు ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో పూర్వ విద్యార్థుల సంఘం మాజీ అధ్యక్షులు మాకిన శ్రీనివాసరావు, కార్యదర్శి ఎన్.వి.ఎన్. రామ సాయి, కోశాధికారి భారతి, సభ్యులు నారాయణ స్వామి, శ్రీనివాసరావు, త్యాగ రాజన్ సహా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పి.కృష్ణకుమారి, పూర్వ ప్రిన్సిపల్ ఎం.సింహాద్రి నాయుడు, కళాశాల సిబ్బంది అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు ఈ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. కొత్తగా నిర్మిం చిన బోర్డు రూమ్, బోటనీ ల్యాబ్, మహిళల ప్రత్యేక విశ్రాంతి గది, ఆధునీకరించిన 11 తరగతి గదులను పరిశీలించారు. జరిగిన పనులు పట్ల దాతలు సంతృప్తి వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలతో సుమారు కోటి రూపాయల వ్యయంతో ఈ ప్రాజెక్టును కళాశాల పూర్తి చేసింది. దాతలకు పూర్వ విద్యార్థులు సంఘానికి కళాశాల కరస్పాండెంట్, వైస్ చైర్మన్ ఏవీ అదీప్ భానోజీరావు కృతజ్ఞతలు తెలియజేశారు. 167 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ కళాశాలలో మొదటి అంతస్తులోని తరగతి గదులు శిథిలావస్థకు చేరు కోవడంతో పూర్వ విద్యార్థుల సహకారంతో ఆధునీకరణ పనులను చేపట్టారు. కొత్త తరగతి గదులు, బోర్డు రూమ్, బోటనీ ల్యాబ్, మహిళ విద్యార్థుల విశ్రాంతి గదుల నిర్మాణ, ఆధునీకరణ పనులు సుబ్బారావు సహకారంతో విజయవంతంగా పూర్తి చేశారు. కళాశాలలో 1976-77 విద్యా సంవ త్సరంలో బీఎస్సీ మొదటి సంవత్సరం చదివిన సి.హెచ్. వెంకట సుబ్బారావు రూ.70 లక్షలు విరాళంగా అందజేశారు. చెన్నై కేంద్రంగా సన్మార్ షిప్పింగ్ లిమిటెడ్ నిర్వహిస్తున్న సుబ్బారావు కళాశాల కోసం పెద్ద మొత్తంలో విరాళంగా ఇచ్చారు. కళాశాల పూర్వ విద్యార్థి, ఆంధ్ర విశ్వ కళాపరిషత్ ఉప కులపతి ఆచార్య జి. రాజశేఖర్ వారి మిత్రులు పదిన్నర లక్షల రూపాయలు అందజేశారు. పూర్వ విద్యార్థుల సంఘం మాజీ అధ్యక్షులు, పూర్వ న్యాయమూర్తి మాకిన శ్రీనివాసరావు, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పి.కృష్ణకుమారి, ఎం స్వర్ణ లక్ష్మి, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు అజ్జరపు సర్వేశ్వర రావు, కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి శ్రీనివాసరావు వారి మిత్రులు మూడేసి లక్షల రూపాయలు, సంఘం ప్రతినిధి పి. నారాయణ స్వామి, సీ. వీ. ఎస్. నాయుడు లక్ష రూపాయల చొప్పున తరగతి గదుల ఆధునీకరణకు నిధులు సమకూర్చారు. ఇలా సమకూరిన సుమారు కోటి రూపాయల నిధులతో ఈ ప్రాజెక్టును యాజమాన్యం విజయవంతంగా పూర్తి చేసింది. కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ ఎం సింహాద్రి నాయుడు పర్యవేక్షణలో ఏడాదిన్నర కాలంలో ఈ ప్రాజెక్టు పూర్తి అయ్యింది.

## ఎస్‌జిఎఫ్ అండర్ 19 రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు మధురవాడ విద్యార్థులు

(ప్రభాతవార్త -విశాఖపట్నం)



ఆనంద్ తైక్వాండో అండ్ మార్షల్ ఆర్ట్సుకు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికయ్యారు. పరవాడలో ఇటీవల జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్( ఎస్ జి ఎఫ్ ) అండర్ 19 ఉమ్మడి విశాఖ జిల్లా తైక్వాండో పోటీలలో బాలికల 19 ఏళ్ళ లోపు వయసు 42 కిలోల విభాగంలో ఎన్.ఆర్.ఐ జూనియర్ కాలేజ్ విద్యార్థిని సతివాడ తులసీ ,బాలుర 45 కిలోల విభాగంలోసియ్యాద్రి నిఖిల్ (మార్కివలస ఆదిత్య జూనియహర్ కాలేజ్), 55 కిలోల విభాగంలో ఎస్ కె రజాక్ (మార్కివలస ఆదిత్య జూనియర్ కాలేజ్), 59 కిలోల విభాగంలో ఎస్ కే మొహమ్మద్ అష్రాఫ్ (ఆసెంట్ జూనియర్ కాలేజ్)లు ప్రథమ స్థానాలలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపిక కావడం విశేషం. ఈ నెల తేదీ 26, 27లలో అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో జరుగనున్న ఎస్‌జిఎఫ్ అండర్ 19 రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో ఉమ్మడి విశాఖ జిల్లా జట్టు తరపున వీరు తలపడనున్నారు. ఈ సందర్భంగా మధురవాడ శిల్పారామం శిక్షణా కేంద్రం వద్ద ఆంధ్రప్రదేశ్ అమేచ్చూర్ తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బసనబోయిన ఆనంద్ రావు విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిట్నెస్ ట్రైనర్ తైక్వాండో కోచ్ బి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



నాగాలాచవితి సందర్భంగా మహా విశాఖ నగర్ మాజీ మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి శ్రీనివాస్ కుటుంబ సమేతంగా ముడసార్లోవా ప్రాంతంలో నాగదేవతకు పూజలు నిర్వహించారు. అనంత్రం విశాఖ నగర్ మాజీ మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ నగర్ ప్రజలకు నాగ దోషాలు తొలిగి సంతోషంతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. (ప్రభాతవార్త -విశాఖపట్నం)

## దేవదాయ శాఖలో నలుగురు ఉద్యోగులకు ఈవోలుగా పదోన్నతి

విశాఖపట్నం అక్టోబర్ 25, ప్రభాతవార్త

దేవదాయ ధర్మాదాయ శాఖలో పనిచేస్తున్న నలుగురు ఉద్యోగులకు థర్డ్ గ్రేడ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా పదోన్నతి కల్పిస్తూ ఆ శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. చెంగల్రావ్ పేటలోని శ్రీ సీతారామస్వామి స్వామి ఆలయంలో సీనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న సీహెచ్ సత్యనారాయణ, జగదాంబ జంక్షన్ సమీపంలోని శ్రీ విశ్వేశ్వరస్వామి దేవస్థానం మేనేజర్గా పని చేస్తున్న అడపా దేముళ్ళు దొండపర్తిలోని శ్రీ ఎరుకుమాంబ అమ్మవారి దేవస్థానంలో సీనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న తాటికొండ రాంబాబు,పాడేరులో దేవదాయ శాఖలో పనిచేస్తున్న చంద్ర తేజలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి త్వరలో నలుగురికి విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో ఆలయాలను కేటాయించనున్నారు చంద్ర తేజ మినహా మిగిలి ముగ్గురు టెంపుల్ ఎంప్లాయిస్గా పనిచేస్తున్నారు. ఈ ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులుగా నియమితుల య్యారు. పదోన్నతి పొందిన నలుగురికి అధికారులు, సిబ్బంది, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు శు భాకాంక్షలు తెలియజేశారు.

## సింహాచలంలో ఘనంగా నాగుల చవితి పర్వదిన వేడుకలు

### భారతీయ సంస్కృతికి ప్రతీక పండుగలు

సింహాచలం, అక్టోబర్ 25, ప్రభాతవార్త



నాగుల చవితి పర్వదినం భారతీయ సంస్కృతికి ప్రతీక అని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు.. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అన్నారు. నాగుల చవితి పండుగ సందర్భంగా ఇక్కడ ఆయిల్ మిల్లు ప్రాంతంలో కుటుంబ సభ్యులు, స్థానికులతో కలిసి పుట్టలో పాలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సమాజంలో అందరూ బాగుండాలని ఆ నాగేంద్రుడుని కోరుకున్నట్లు చెప్పారు. ప్రకృతిని ఆరాధించడం జీవవైవిధ్యాన్ని గౌరవించడమేనని వ్యవసాయానికి సర్పాల సహాయాన్ని గుర్తించడాన్ని తెలియజేస్తుందన్నారు. ఈ పండుగలో నాగులను నాగ దేవతలుగా, నాగరాజులుగా పూజించడం ద్వారా ప్రకృతిలోని ప్రతి అంగాన్ని, జీవులను దైవంగా చూసే హిందూ సంస్కృతిలోని లోతైన భావనను ప్రతిబిం బిస్తుందని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, ప్రకృతితో మమేకమై జీవించే సంస్కృతి లో భాగమని తెలిపారు. ప్రకృతిని దైవంగా భావించే భారతీయ సంస్కృతిలో భాగంగా చెట్టు, పుట్ట, నది, పర్వతం వంటి వాటిని పూజిస్తారని వెల్లడించారు. నాగులు పంటలను నాశనం చేసే కీటకాలను తిని, రైతుల కు పరోక్షంగా సహాయపడతాయన్నారు. ఈ విధంగా, ప్రకృతికి, వ్యవసాయానికి సర్పాల సహకారాన్ని గుర్తించి, కృతజ్ఞత తెలియజేసే సంస్కృతిని ఇది సూచిస్తుందని అన్నారు. నాగులను దైవంగా పూజించడం ద్వారా, మానవులతో పాటు జీవకోటిలో ప్రతి ప్రాణికి ఒక ప్రత్యేక స్థానం ఉందని, వాటిని గౌరవించాలని ఈ పండుగ తెలియజేస్తుందన్నారు. శ్రీ గణేష్ యువజన సేవా సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి ఉత్సవాలు

ఆనందపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త:



మండలంలోని పలు గ్రామాలలో శనివారం నాగుల చవితి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపు కున్నారు. తెల్లవారు జాము నుంచి ప్రజలు కుటుంభ సమేతంగా పుట్టలు వద్దకు చేరుకొని నాగేంద్రుడుకు పూజలు చేశారు. పుట్టలో పాలు, కోడి గ్రుడ్లు, చిమ్మిడి వేసి మొక్కులు చెలించు కున్నారు. బాణా సంచా వెలిగించి సందడి చేశారు.

## ఎమ్మెల్యే గంటా చొరవతో వెల్లంకి సర్వీసు రోడ్డు సమస్యకు పరిష్కారం

ఆనందపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

**వార్త ప్రభావం**



తగరపువలస నుండి విశాఖకు వెళ్లే రహదారిలో వెల్లంకి వద్ద గల సర్వీస్ రోడ్డుపై నీరు చేరిపోయి అధ్వానంగా ఉందని విషయమై శనివారం వార్త దినపత్రికలో 'చెరువుగా మారిన వెల్లంకి సర్వీసు రోడ్డు' శీర్షికన వెలువడిన వార్త కథనానికి స్పందించారు. ఈ మార్గంలో వాహన రాకపోకలకు ఇబ్బంది లేకుండా తాత్కాలికంగా పనులు చేపట్టారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, అతని తనయుడు గంటా రవితేజాల ఆదేశాలతో శనివారం ఉదయం జాతీయ రహదారుల విభాగం అధికారులు స్థానిక నాయకులతో కలిసి వెల్లంకి సర్వీసు రోడ్డును పరిశీ లించారు. రోడ్డుపై నిలిచి పోయిన నీటిని జేసిబి సహాయంతో గెడ్డ వైపు దిశగా మళ్ళించారు. తాత్కాలికంగా సమస్యను పరిష్కరించినప్పటికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, అతని తనయుడు గంటా రవితేజల సమక్షంలో సోమవారం రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, నేషనల్ హైవే అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కార మార్గానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు స్థానిక టిడిపి సీనియర్ నాయకులు కాకర వెంకటరమణ స్థానిక సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు తెలిపారు. పిన్నింటి వెంకటరమణ, కాకర సురేష్ కుమార్, పెసల సాయి తదితరులు రోడ్డును పరిశీలించిన వారిలో ఉన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో భక్తి శ్రద్ధలతో నాగుల చవితిని జరుపుకున్న ప్రజలు

పద్మనాభం, అక్టోబరు 25, ప్రభాతవార్త



మండలంలో పలు గ్రామాలలో ప్రజలు నాగుల చవితి పర్వదినంను శనివారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రజలు,ముఖ్యంగా రైతులు నాగేంద్రునికి విశేష పూజలు చేసారు. పిల్లా పాపలతో రైతులు సాంప్రదాయ దుస్తులతో పంట పొలాలలోకి, తోటలలోకి బయలుదేరి పుట్టల వద్దకు చేసుకున్నారు. అక్కడ పుట్టలను శుభ్రం చేసి పాలు,గుడ్లు, నువ్వుల ఉండలు వేసి పాడిపంటలను రక్షించాలని నాగేంద్రునికి పూజలు చేసారు.అనంతరం పుట్టల వద్ద టపాసులు కాల్చారు.

## భక్తి శ్రద్ధలతో నాగులచవితి

### -పుట్టల వద్ద బారులు తీరిన భక్త జనం

గాజువాక, అక్టోబర్ 26 ప్రభాతవార్త



గాజువాక నియోజక వర్గం, పశ్చిమ పారిశ్రామిక ప్రాంతంలో శనివారం నాగు లచవితి పండుగ భక్తి శ్రద్ధలతో అత్యంత ఘనంగా జరిగింది. పాత గాజువాక, కొత్తగాజువాక,పెద గంట్యాడ, స్టీల్ ప్లాంట్, అక్కిరెడ్డి పాలెం, అగనంపూడి, కూర్మన్న పాలెం, ములగాడ, శ్రీహరిపురం, సిందియా ప్రాంతాల్లో పుట్టల వద్ద భక్తులు బారులు తీరి పూజలు చేశారు. వేకువజామునుంచే మహిళలు కుటుంబ సమేతంగా పుట్టల వద్దకు చేరి పాలు పోసి, చలిమిడి, తేగలు, పానకం, బుర్రగుంజు, వడపప్పు, పువ్వులు సమర్పించి భక్తి శ్రద్ధలతో నాగదేవతను ఆరాధించారు. "నాగన్నా పాహిమాం" అంటూ వేడుకున్న భక్తులు ప్రదక్షిణలు చేశారు. చెట్టూచేమా మధ్య దీపావళి వాతా వరణాన్ని తలపించేలా పిల్లలు, పెద్దలు టపాసులు కాల్చి సందడి చేశారు. నగరంలోని ప్రధాన దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో నాగేంద్రుని విగ్రహాలకు పాలాభిషేకాలు నిర్వహించారు. పూజలు అనంతరం కుటుంబ సమేతంగా సహపంక్తి భోజనాలు చేసి భక్తులు ఆనందంగా గడిపారు. మధ్యాహ్నం వరకు పుట్టల వద్ద భక్తులతో సందడి నెలకొంది. అయితే కొన్ని ప్రాంతాల్లో పుట్టలో వేసిన కోడిగుడ్లను కొందరు వాటిని తిరిగి తీసుకుంటూ ఉండటంపై కొందరు భక్తులు అసహనం వ్యక్తం చేశారు. అయితే మొత్తం మీద నాగులచవితి ఉత్సాహంగా, భక్తి వాతావరణంలో, ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగింది.

## చిన్నాపురం నుండి నర్సాపురం వరకు రోడ్డులో గోతులను పూడ్చిన టీడీపీ నాయకులు





పద్మనాభం, అక్టోబరు 25, ప్రభాతవార్త

మండలంలో చిన్నాపురం నుండి నర్సాపురం వరకు ఉన్న విజయనగరం, సింహాచలం రోడ్డులో వర్షాలకు పడిన గోతులను శనివారం తునివలసకి చెందిన మాజీ సర్పంచ్ బుచ్చిపంతులు,ప్రస్తుత భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వి నందిని సొంత నిదులతో పూడ్చివేసారు.చిన్నాపురం నుండి ఈ రోడ్డులో వర్షాలకు పడిన గోతుల వల్ల వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. దీంతో బుచ్చిపంతులు, నందిని సొంతనిధులు సుమారు నలబై వేల రూపాయలతో గోతులను పడ్చివేసారు. దీనిపై వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతిభకు ప్రోత్సాహం

### ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు రివార్డులు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూనే వారి ప్రతిభను గుర్తిస్తూ రివార్డులు అందించి ప్రోత్సహిస్తున్నారు.. తాజాగా 69 మంది పోలీస్ అధికారులు, సిబ్బందికి ఆయన రివార్డులను అందజేసారు. శనివారం క్రైమ్ రివ్యూ సమావేశంలో గత నెల ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది సేవలను ప్రోత్సహిస్తూ 69 మందికి రివార్డ్ మంజూరు ఆర్డరును అందజేసారు.గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ నగరం గుండా రవాణా అవుతున్న గంజాయిని సీజ్ చేసిన పలు కేసులలో, చోరీ కాబడిన సొత్తు,ఇతర వస్తువులను రికవరీ చేసి, నిందితులను అరెస్టు చేసిన పలు కేసులలో, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పేరుమోసిన నేరస్తులను అరెస్టు చేయడంలో ముఖ్యపాత్ర పోషించిన కేసులో, సైబర్ క్రైమ్ కేసులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 69 మంది, హోం గార్డు నుండి సీ.ఐ వరకూ గల సిబ్బందికి రివార్డులు మంజూరు చేసి, సిబ్బంది అందరూ ప్రేరణ చెంది మరింత మెరుగ్గా విధులు నిర్వర్తించేలా నగర పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో రివార్డు మంజూరు ఆర్డర్లను అందజేశారు..స్వయంగా సిపి శంఖబ్రత బాగ్చి తమ ప్రతిభను గుర్తించి, ఉన్నతాధికారుల సమక్షంలో ఈ రివార్డులు అందజేయడం పట్ల సిబ్బంది అందరూ విధులు మరింత సమర్ధవంతముగా నిర్వహించడానికి ఇది ఎంతో ప్రేరణగా ఉందని తెలుపుతూ సిపి కి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## రాబోయే మంత తుఫాను కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

పద్మనాభం, అక్టోబరు25, ప్రభాతవార్త



బంగాళాఖాతంలో త్వరలో ఏర్పడనున్న మంతా తుఫాను కారణంగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహా శీల్దారు కె.ఆనందరావు, ఎంపిడిఒ కె.రూపేష్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఎన్ హరీంద్రప్రసాదు ఆదేశాల మేరకు గ్రామాలలో గ్రామ సచివాలయ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంచారని అన్నారు.ఈ నెల 26,27,28,29వ తేదీలలో తుఫాను కారణంగా బారినుండి అతి బారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు చెప్పారని అన్నారు. అలాగే తహాశీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూమును ఏర్పాటు చేసారని,అనుకోని ప్రమాదాలు జరిగినపుడు కంట్రోల్ రూముకి సమాచార ఇవ్వాలని అన్నారు.

## అక్రమ మద్యం విక్రయాలపై ఎమ్మార్ పేట పోలీసుల నిఘా

### బార్ అండ్ రెస్టారెంట్లో అక్రమంగా మద్యం విక్రయించే వ్యక్తి అరెస్ట్

### - 212 మద్యం సీసాలు స్వాధీనం



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఓ వ్యక్తి తాను పనిచేస్తున్న బార్ అండ్ రెస్టారెంట్ లోనే యజమానుల కళ్ళు కప్పి అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడు.. దీనిపై ఎమ్మార్ పేట సీఐ దివాకర్ యాదవ్ కు సమాచారం అందరంతో అక్రమ మద్యం విక్రయాలకు చెక్ పెట్టి నేరస్థుని అరెస్ట్ చేశారు.. పోలీసుల సమాచారం మేరకు పందిమెట్ట ప్రాంతంలో శివ సాయి రెడ్డి బార్ అండ్ రెస్టారెంట్ లో కుంచంగి కనక రాజు అనే వ్యక్తి సర్వీస్ బాయ్ గా పని చేస్తున్నాడు. తన ఆర్థిక ఇబ్బందులు కారణంగా అదే రెస్టారెంట్లో కొన్ని మద్యం బాటిల్స్ కొనుగోలు చేసుకొని రాత్రి 12 గంటల కు బార్ మూసివేసిన తర్వాత అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తున్నాడు. ఈ మేరకు బార్ లోపలికి రావడానికి ఉండే మెట్లు కింద ఖాళీ అట్ట బాక్సులలో మద్యం సేసాలను ఉంచి ఒక సీసాపై సుమారు యాభై రూపాయలు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్టు ఎమ్మార్పేట సిఐ దివాకర్ యాదవ్ కు సమాచారం అందింది..దీంతో ఆయన అక్కడికి వెళ్లి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కనకరాజును పట్టుకున్నారు. అతని వద్ద నుండి 212(పెద్దది, చిన్నవి ) మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్నారు.అతని పై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు.

## వైభవోపేతంగా ప్రభు పాదుల తిరోభావ దినోత్సవం

ఆనందపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త:



మండలంలోని గంభీరంలో ఉన్న హరే కృష్ణ వైకుంఠ మందిరంలో శనివారం సాయంత్రం హరే కృష్ణ మూవ్ మెంట్ వ్యస్థాపకులు శ్రీ భక్తి వేదాంత స్వామి ప్రభు పాదుల 48 వ తిరోభావ దినోత్సవాన్ని అత్యంత వైభోగంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయనకు వివిధ పండ్ల రసాలు, పంచ గవ్యాలతో, సప్త నదుల జలాలతో, వివిధ రకాల పుష్పాలతో అంగరంగ వైభోగంగా వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ అభిషేకం నిర్వహించారు. శ్రీ భక్తి వేదాంత స్వామి ప్రభు పాదుల వారి ప్రాముఖ్యతను, జీవిత విశేషాలను హరే కృష్ణ మూవ్ మెంట్ ప్రెసిడెంట్ డాక్టర్ నిష్కించిన భక్తదాస భక్తులకు వివరించారు. దామోదర అష్టకమును ఆలపించి శ్రీ కృష్ణ బలరాముల, దామోదర చిన్ని కృష్ణునకు సంకీర్తనల నడుమ హారతిని సమర్పించారు. భక్తులు కార్తీక మాసం, నాగుల చవితి సందర్భముగా నెయ్యి దీపాలతో భగవంతునికి దీపారాధన చేశారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ టేబుల్ టెన్నిస్ పోటీలు ప్రారంభం



గోపాలపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలోని ఇండోర్ స్టేడియంలో శనివారం అంతర్ జిల్లాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ టేబుల్ టెన్నిస్ పోటీలు ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ పి.గణబాబు క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం కూడా సాధ్యపడుతుందని అందువల్ల ప్రతి ఒక్క చిన్నారి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చిన్నారులను విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల మక్కువ పెంచుకునేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. 14? 17, 19 వయసు విభాగాల్లో సుమారు 500 కు పైగా పాఠశాలకు చెందిన విద్యార్థులు పోటీ పడుతుండడం గమనార్హం. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్, ఉప విద్యాశాఖ అధికారి సోమేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు వెల్లంకి విద్యార్థులు

ఆనందపురం, అక్టోబర్ 24, ప్రభాతవార్త:




స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హ్యాండ్బాల్ జిల్లా స్థాయి ఎంపికల్లో వెల్లంకి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్-17 బాల, బాలికల విభాగాలలో ఏ. సత్యనారాయణ, టి. కుసుమ, టి. పూజిత, పి. ధనలక్ష్మి, జి. శిరీషా అనే విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అలాగే జిల్లా స్థాయి ఫుట్బాల్ పోటీలకు టి.కుసుమ, జి. లాస్య ప్రియా ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ కుమార్ తెలిపారు. వారిని డి.రమేష్ కుమార్తో పాటు వ్యాయమ ఉపాధ్యాయురాలు తోనంగి సరిత ఉపాధ్యాయులు అభినందించారు.

## విజిబుల్ పోలీసింగ్, పీకేట్, అవసరం మేరకు డికొయ్ టీంలను ఏర్పాటు చేసుకోండి

### లాంగ్ పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించండి -అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పూర్తిగా నివారించండి -క్రైమ్ రివ్యూ మీటింగ్లో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విజిబుల్ పోలీసింగ్, పీకేట్, అవసరం మేరకు డికొయ్ టీంలను ఏర్పాటు చేసుకో వాలని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పోలీస్ అధికారులను ఆదేశిం చారు.. శనివారం కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ఏడీసీపీలు నుండి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో ఆయన క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు.. ఈ సందర్భంగా ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ల పనితీరును పరిశీ లించారు. నగరంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టివ్ గా ఉన్న రౌడీ షీటర్లు,వారిపై పెడుతున్న నిఘా చర్యలను ఆరా తీశారు, నిన్నటి వరకూ నమోదు చేసిన ఎన్డిపి లఎస్ కేసు వివరాలను సమీక్షించి, నగరం గుండా ఏటువంటి ఎన్డిపిఎస్ రవాణా జరగకుండా పూర్తిగా నిరోధించాలని తెలిపారు. ట్రాఫిక్, క్రైమ్, లా అండ్ ఆర్డర్లకు నిర్వహించిన ఈ నెల రివ్యూ మీటింగ్ నందు ఆయా విభాగాల పనితీరును పూర్తిగా సమీ క్షించారు. లాంగ్ పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు, కేసు పెండింగ్ ఉండడానికి గల కారణాలు తెలుసుకొని సదరు పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించివలసిందిగా ఆదేశించారు. కోర్టు తీర్పు వెలువరించిన కేసుల వివరాలు తెలుసుకున్నారు.ఆయన ఇచ్చిన ఫోన్ నంబరుకు వచ్చిన ఫిర్యాదులు ఆధా రముగా పలు సమస్యాత్మక ప్రాంతాలను తెలియజేసి, ఆయా ప్రాంతాలకు సంబంధించిన స్టేషన్ ఎస్.హెచ్.ఓలతో ఆయా సమస్యలకు పూర్తి అడ్డుకట్ట వేసేలా నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ స్టేషన్ పరిధిలో యెటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పూర్తిగా నివారిం చాలని, ఆయా స్టేషన్ పరిధిలో గల నిర్మానుష్యప్రాంతాలను, సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పూర్తి అదుపులో ఉండాలనీ, గంజాయి ఎక్కడా ఉండరాదని, ఈవ్ టీజింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ వంటి ఏ స్టేషన్ పరిధిలోనూ చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, అందుకు అదనంగా వెహికల్, మెన్ ఇతర అవసరాలు ఏమైనా ఉన్నచో తనకు తెలియజేయాలని తెలిపారు. అన్ని పోలీస్ స్టేషన్ల లో కేసులు నమోదు చేస్తున్న తీరు, అధికారులు ఫిర్యాదుదారులతో ప్రవర్తిస్తున్న తీరు పై ఆరా తీసి, తగు ఆదేశాలు జారీ చేశారు. పొక్సో కేసుల పైన ఆరా తీశారు, నగరంలో క్రైమ్ రేటు తగ్గు ముఖం పట్టేలా రాత్రి పూట నిఘా మరింత పటిష్టం చేయాలనీ తెలిపారు. విజిటర్స్ మానిటరింగ్ సిస్టమ్ను పూర్తిగా లా అండ్ ఆర్డర్ మరియు క్రైమ్ సిబ్బంది అందరూ వినియోగిస్తూ నిందితులను మరింత వేగముగా గుర్తించాలని తెలిపారు. సైబర్ క్రైమ్ పై మరింత బలోపేతం చేసే చర్యలపై చర్చించారు, ప్రజలకు పూర్తి అవగాహన అయ్యేలా మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు, పలు కొత్త సాఫ్ట్ వేర్ లను తీసుకొని వినియోగించాలని సూచించారు. ఉమెన్ సేఫ్టీకు ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళల పైన వేదింపులు, మహిళ మిస్సింగ్ సంబంధిత కేసులలో జాప్యం లేకుండా తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో వారితో వ్యవహరించాలన్నారు,పొక్సో కేసుల పైన ఆరా తీశారు.కోర్టు నందు కేసులు ఎటువంటి జాప్యం లేకుండా, కన్విక్షన్ పడే కేసులు సంఖ్య పెరిగే విధముగా చేయుటకు, అధికారులు, సిబ్బంది సందేహాలను నివృత్తి చేసేందుకు లోక్ ఆధాలత్ నందు గతం లో కంటే మరిన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పబ్లిక్ ప్రాసిక్యూ టర్లను ఆహ్వానించి పలు న్యాయ సంబంధిత అంశాలపై పరస్పరం చర్చించి, పోలీసు అధికారులు పలు న్యాయ సంబంధిత అంశాలలో తమ సందేహాలను పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ను అడిగి నివృత్తి చేసుకున్నారు. వచ్చే నెల నిర్వహించబోవు రివ్యూ మీటింగ్ నందు ప్రతి పోలీస్ స్టేషన్ గత నెల కంటే మెరుగ్గా, క్రైమ్ తగ్గు ముఖం పట్టే విధముగా పోలీసింగ్ ఉండాలని తెలిపారు.నగర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పూర్తి పార దర్శకముగా తమ విధులు నిర్వర్తించాలని, విధులలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, అధికార దుర్వినియోగానికి పాల్పడినా, అవినీతికి పాల్పడినా తక్షణమే వారిపై కఠిన చర్యలు ఉంటాయనీ తెలిపారు. ఈ సమావేశంలో డి.సి.పి-2(ఎల్ అండ్ ఓ) డి.మేరీ ప్రశాంతి, డి.సి.పి(క్రైమ్స్) లతా మాధురి, నగర ఏ.డి.సి.పిలు, ఏ.సి.పిలు, స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ పోలమాంబ అమ్మవారికి సారె





విశాఖపట్నం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

డెంకాడ వీధిలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ వల్లమాంబ అమ్మవారి మహోత్సవాలు సందర్భంగా శనివారం మహిళలు అమ్మవారికి సారె సమర్పించారు. కార్యక్రమాన్ని శ్రీ పోలమాంబ మాలకుల సేవా సంఘం ఆధ్వర్యంలో మహిళలు కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఉత్సవాలు నవంబర్ 18 వ తారీకు వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు సంఘం సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆశీర్వదించారు.

## ప్రతి ఆదివారం విశాఖలో ఆర్గానిక్ సంత

### ఆదివారం ఉదయం 9 గంటల నుండి ఎయు నార్త్ క్యాంపస్ ఎం.హబ్లో - దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, జిల్లా అధ్యక్షులు, గో ఆధారిత ప్రకృతి రైతులు సంఘం

విశాఖపట్నం, అక్టోబర్ 25 ప్రభాతవార్త



విశాఖ నగరంలో నిర్వహించే ప్రకృతి ఆధా రంగా నుండె పంటల సంతను జయప్రదం చేయండని గో ఆధారిత ప్రకృతి రైతులు సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ పిలుపునిచ్చారు. శని వారం మధ్యాహ్నం ఎ హబ్ వద్ద కలిసిన విలేఖరులతో మాట్లాడారు. 26 వి తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకూ ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఎ.హబ్, మద్దిలపాలెంలో నిర్వహించబోయే విశాఖ ఆర్గానిక్ సంతను జయప్రదం చేయాలని కోరారు. ఎటువంటి హానికర కెమికల్స్ వాడకుండా పండించిన బియ్యం, పప్పులు, కూరగాయలు,చెక్క గానుగ నూనెలు, బెల్లం, ఖాదీ, చేనేత వస్త్రాలు విక్రయించడం జరుగుతుంది అన్నారు. కంపోస్టింగ్, టెర్రస్ గార్డెన్, బయో ఫెర్టిలైజర్స్, హస్తకళలు మొదలైన వాటిపై వర్క్ షాప్లు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి పాలెం నేచురల్స్ అశోక్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పాల్గొని మాట్లాడారు.

## ఘనంగా ప్రారంభమైన గౌరీదేవి ఉత్సవాలు



మాధవధార, అక్టోబర్ 25 ప్రభాతవార్త

శనివారం, 25వ తేదీ నుండి రెండు వారాలపాటు జరగనున్న గౌరీ పౌర్ణమి ఉత్సవాలను ఈ సంవత్సరం భారీగా నిర్వహిస్తున్నట్లు సనపల అమ్ములు శనివారం ప్రభాతవార్తతో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాధవధార గ్రామంలో 50 ఏళ్ల క్రితం వెలసిన గౌరమ్మకు ఎన్నో ఏళ్లు ఉత్సవాలు చేసేవారు, కానీ గత కొన్నేళ్లుగా అవకాశం లేకపోవడం వల్ల ఉత్సవాలు నిర్వహించడం లేదు, మళ్లీ గౌరమ్మ ఉత్సవాల కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా శనివారం నుండి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు అని ఆమె తెలిపారు. ఈ ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారి దీవెనలు అందుకోవాలని అమ్ములు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పూజారి మధుసూదన్ రావు, బిజెపి నాయకురాలు బగాది శ్యామల, టీడీపీ వార్డ్ అధ్యక్షులు సనపల వరప్రసాద్, మాధవధార గ్రామస్తులు సనపల సత్యనారాయణ, కెవిఆర్ మూర్తి, కూన భవాని శంకర్, సనపల వెంకట్రావు, పేడాడ చిరంజీవి, కంచరాన హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Main tab page 12_Main tab page 12.qxd 10/25/2025 11:06 PM Page 1






## 40 దేవాలయాలకు పూజాసామాగ్రి పంపిణీ

**రాజవొమ్మంగి, అక్టోబరు 25, ప్రభాతవార్త**



కార్తీకమాసం సందర్భంగా దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ డి. వి. డి ప్రసాద్ వారి ద్వారా మండలంలో 40 దేవాలయాలకు పూజా సామాగ్రి ని శనివారం మండల బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు పంపిణీ చేశారు. పూజలు జరగని ఆలయం ఉండకూడదని సూరిబాబు అన్నారు. కొండపల్లి, బోయపాడు, లబ్బర్తి, లాగరాయి, నెల్లిమెట్ల, చికిలింత, పెద గర్రంగి తో బాటు 40 గ్రామాల్లో ఆలయాలకు సామాగ్రి అందించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు, బిజెపి నాయకులు బొరగా రామకృష్ణ, అర్చకులు, మహిళలు పాల్గొన్నారు.

## 5 నుండి భవానీ దీక్షలు ప్రారంభం..

### - గురు భవాని తోట సూరిబాబు



**రాజవొమ్మంగి, అక్టోబరు 25, ప్రభాతవార్త**

నవంబరు ఐదో తేదీన భవానీ దీక్షలు ప్రారంభమవుతాయని జడ్డంగి గురుభవాని తోట సూరిబాబు తెలిపారు. 41 రోజులు పాటు పూర్తిగా బ్రహ్మచర్యం పాటించాలన్నారు. మద్యం, మాంసం, దూమపానం, ఒకపూట శాత్విక భోజనం, చాపపై నిద్ర, మూడు పూటల ఛన్నీటి స్నానం, పూజలు తప్పనిసరిగా చేయాలన్నారు. అర్ధమండల దీక్షలు కూడా చేయవచ్చునని అన్నారు. 1981 సం. నుండి ఇప్పటి వరకూ 44 సం. గా భవానీ దీక్షలు చేస్తున్నట్లు గురుభవాని సూరిబాబు తెలిపారు.

## సి.సి రోడ్లకు మోక్షం కలిగేనా?

## బురదతో నరకయాతన పడుతున్న గ్రామస్తులు...

### - చిన్న వర్షం పడితే బురద మయంగా మారుతున్న రహదారులు..

**ఎటపాక, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



మండల పరిధిలోని నెల్లిపాక గ్రామపంచాయతీ లో ఉన్న నెల్లిపాక ఎస్సీ కాలనీ వాసులకు ఏళ్ల తరబడి సిసి రోడ్లు లేక బురదలో నడవలేక నరకయాతన పడుతున్నారు. ఎన్నో సార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న వర్షం పడితే చాలు రహదారులు అన్ని బురద మయంగా మారి నడవడానికి వీలు లేకుండా రహదారులు అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. ఇటీవల ఐదు నెలల క్రితం సిసి రోడ్లు వేయడానికి కొలతలు తీసుకొని అధికారులు నాయకులు వెళ్లారే తప్ప ఇప్పటివరకు ఆ ఊసే ఎత్తడం లేదు అని ఆరోపిస్తున్నారు.నెల్లిపాక గ్రామంలో ఎస్సీ కాలనీ వాసులకు సీసీ రోడ్లు లేక అనేక ఇబ్బందులు పడుతూ ఉంటే అధికారులు రాజకీయ నాయకులు పట్టి పట్టనట్లుగా వ్యవహరించడం చాలా దారుణమన్నారు . అధికారులు స్పందించి సిసిరోడ్లు మంజూరు చేయాలని ఎస్సీ కాలనీవాసులు కోరుతున్నారు.

## రాజవొమ్మంగిలో గంజాయి వద్దు బ్రో ర్యాలీ..మానవహారం

**రాజవొమ్మంగి, అక్టోబరు 25, ప్రభాతవార్త**



పోలీసు అమరవీరుల వారోత్స వాల్లో భాగంగా శనివారం రాజవొమ్మంగిలో పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ గౌరీశంకర్ ఆధ్వర్యంలో ఎస్. ఐ శివకుమార్ పర్యవేక్షణలో గంజాయి వద్దు బ్రో కార్యక్రమంలో ర్యాలీని నిర్వహించారు. అల్లూరి జంక్షన్ వద్ద మానవహారాన్ని చేశారు. ఈసందర్బంగా సి. ఐ. గౌరీశంకర్ మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా, అమ్మడం, సహకరించడం నేరమన్నారు. గంజాయి సమాచారం తెలుస్తే టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయవచ్చునని అన్నారు. ఈకార్యక్రమంలో సి. ఐ గౌరీశంకర్, ఎస్. ఐ శివకుమార్, మండల విద్యాధికారి టి. సూరయ్యరెడ్డి, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోలీసులు వ్యాసరచన పోటీలు

**అరకులోయ, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



పోలీస్ అమరవీరుల దినోత్స వాన్ని పరిష్కరించుకొని శనివారం అరకులోయ మండలంలోని ఏపీ టీ డబ్ల్యూ ఆర్ బాలికల పాఠశాలలో పోలీసులు విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి నేతృత్వంలో, సబ్ ఇన్స్పెక్టర్ గోపాల్ రావు ఆధ్వర్యంలో జరిగిన వ్యాసరచన పోటీల్లో మొదటి మూడు స్థానాలు కైసం చేసుకున్న విద్యార్థులకు పోలీసులు బహుమతులను ప్రధానం చేశారు.

## రికార్డులు లేని 10 వాహనాలకు రూ. 64 వేలు జరిమానా

**రాజవొమ్మంగి, అక్టోబరు 25, ప్రభాతవార్త**



రాజవొమ్మంగిలో శనివారం వాహన తనిఖీల్లో రికార్డులు లేని 10 వాహనాలకు రూ. 64,300 లు జరిమానాలను రంపచోడవరం మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ రాజేష్ వేయడం జరిగిందని రాజవొమ్మంగి ఎస్. ఐ శివకుమార్ తెలిపారు. ఏడు మోటార్ సైకిళ్ళు, రెండు కార్లు, ఒక ఆటోకు అపరాధ రుసుం విధించినట్లు వివరించారు.

## ప్రాణం తీసిన అతివేగండివైడర్‌ను ఢీకొన్న బైక్..యువకుడు మృతి

**గూడెం కొత్తవీధి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



మండలంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. అడ్డతీగల మండలం సోములపాడు గ్రామానికి చెందిన వాసిరెడ్డి దావీదు (27) గత కొంతకాలంగా గూడెంకొత్త వీధి మండలం లక్కవరపుపేట పంచాయతీ పరిధిలోని సురవరం గ్రామంలో చంద్రు లక్ష్మణరావు అత్తమామల వద్దే ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం వ్యక్తిగత పనుల నిమిత్తం చింతపల్లి పట్టణానికి వచ్చిన దావీదు తిరుగు ప్రయాణంలో పెంటపాడు-రింతాడ గ్రామాల మధ్యనున్న బ్రిడ్జి వద్ద బైక్ వేగాన్ని నియంత్రించలేక డివైడర్‌ను బలంగా ఢీకొట్టాడు. ప్రమాద సమయంలో మద్యం సేవించి ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మద్యం మత్తులో అధిక వేగమే ప్రమాదానికి కారణమై ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చింతపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. యువకుడి అకస్మిక మరణంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

## కొయ్యూరులో ఘనంగా నాగుల చవితి...!

**కొయ్యూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



మండలంలో శనివారం భక్తులు ఘనంగా నాగులచవితి పండుగను జరుపుకున్నారు. మండల కేంద్రంలోనే కాకుండా ఎం.మాకవరం, పనసలపాడు, నడింపాలెం, శింగవరం, రాజేంద్రపాలెం మండలంలోని ఉన్న పలు గ్రామాలకు దగ్గరలోని పుట్లల్లో సాంప్రదాయంగా పాలు పోసి, నాగేంద్రుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రనకా పగలనకా నిరంతరం చేలల్లోకి వెళ్లే రైతులను చల్లగా చూడాలని నాగేంద్రుడికి పూజలు నిర్వహించారు.

# ప్రాణ,ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టండి

### - 28,29 తేదీలు కీలకం

### - జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

**పాడేరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ అన్నారు. అక్టోబర్ 26 నుండి 29 తేదీ వరకూ భారీ వర్ష సూచనని వాతావరణ శాఖ ప్రకటించారని కలెక్టర్ పేర్కొన్నారు. 28, 29 తేదీలు చాలా ముఖ్యమని, 28 అర్ధరాత్రి, లేదా 29 తెల్లవారుజామున సమయం లో ఆంధ్రప్రదేశ్ లో మంతా తుఫాన్ తీరం దాటనున్నదని కలెక్టర్ అన్నారు. 4 రోజులు విస్తృతంగా వర్షాలు పడే అవకాశం ఉన్నందున ముందస్తు చేపట్టవలసిన చర్యలు దృష్ట్యా అన్ని శాఖలు సమన్వయంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలోని అధికారులు ముఖ్యంగా జలవనరులు, రెవిన్యూ, పోలీసు,రవాణా, మత్స్యశాఖ, పంచాయతీ రాజ్, రహదారులు భవనాలు, వ్యవసాయ తదితర శాఖల అధికారులు వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసుకుని తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. డివిజన్, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంచుకోవాలని, అలాగే లోతట్టు ప్రాంతాల ప్రజలకు అప్రమత్తం చేయాలన్నారు. జనరేటర్లు, త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గ్రామాల్లో దండోరా వేసి ప్రజలకు అప్రమత్తం చేయాలని సూచించారు. నిత్యావసర సరుకుల పంపిణి పై ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆర్ అండ్ బి, ఈపిడిసిఎల్, వైద్య ఆరోగ్య, మత్స్య సంబంధిత శాఖలు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు అప్రమత్తం అవసరమన్నారు. మత్స్యకారులు ఎవరు వేటకి వెళ్లకుండా అప్రమత్తం చేయాలన్నారు. ముంపుకు గురైన ప్రాంతాలను గుర్తించి అక్కడి ప్రజలను తుఫాన్ రిలీఫ్ కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంత ప్రజలను ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, పాలిచ్చు తల్లులు, చిన్నారులు, వృద్ధులను, వైద్య సహాయం అత్యవసరంగా కావలసినవారిని ప్రత్యేక శ్రద్ధతో పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అలాగే ఎక్కడైనా రహదారులు దెబ్బతిని రాకపోకలకు అంతరాయం కలిగితే పునరుద్ధరణ పనులు తక్షణమే చేపట్టాలన్నారు. కచ్చా ఇళ్ళు, అంగన్వాడీలు, పాఠాశాల భవనాలు పై ప్రత్యేక దృష్టి సారించి సత్వరచర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ, సబ్ కలెక్టర్లు, తహాసీల్దార్స్, ఎంపీడీఓలు, డిఎస్పిలు, ఆర్అండ్బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఎపిఎస్పిడిసియల్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, జిల్లా విద్యాశాఖాదికారి, వ్యవసాయ, మత్స్య, అగ్నిమాపక అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కాఫీకు మద్దత్తు ధర ప్రకటన చేయాలి

### - కాఫీ రైతు సంఘం జాతీయ నాయకులు గెమ్మెలి చిన్నబాబు

**అరకులోయ, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లాలో బెర్రీ బోరార్ పురుగు కారణంగా నష్టపోయిన గిరిజన కాఫీ రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కాఫీ రైతు సంఘం జాతీయ నాయకులు గెమ్మెలి చినబాబు, అల్లూరి జిల్లా అధ్యక్షులు పి లక్కు డిమాండ్ చేశారు. శనివారం విలేకరులతో వారు మాట్లాడుతూ అరకులోయ మండలం లోని చినలబుడు, చొంపి, పెదలబుడు, మాదల, కొత్త బల్లుగుడ పంచాయతీలో సుమారు 3 వేల ఎకరాల్లో బెర్రి బోరార్ పురుగు కారణంగా కాఫీ పంటకు నష్టం జరిగిందని. దీనివలన సుమారు 2 వేల 6 వందల మంది గిరిజన కాఫీ రైతులు ఆర్థికంగా నష్టపోయినట్లు తెలియజేశారు. దీనికి ప్రభుత్వం తెగుళ్ళు చోకిన కాఫీ కు కిలో 50 రూపాయలు, ఎకరాకు 5000 రూపాయలు నష్ట పరిహారం ఇస్తామని ప్రకటన చేసిందని, ఇది రైతులకు ఏ మాత్రం సరిపోదని అన్నారు. బెరి బోరార్ సోకిన కాఫీ కు కిలో 200 రూపాయలు చొప్పున, ఎకరాకు 50 వేల రూపాయలు చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. బెరి బొర్రర్ సోకిన కాఫీ పంటను తీసిన కూలీలకు ఉపాధి హామీ ద్వారా కాకుండా, ఐ టీ డి ఏ ద్వారా ప్రభుత్వమే నేరుగా చెల్లించాలని డిమాండ్ చేశారు. 202425 ఆర్థిక సంవత్సరం లో జిల్లా వ్యాప్తం గా పాత తోటల పునరుద్దరణ కోసం బేగ్ ఫిల్లింగ్ చేసి తోటలు పునరుద్దరణ చేసిన 10వేల ఎకరాల రైతులకు చెల్లించాల్సి న బకాయి డబ్బులును కూడా తక్షణమే చెల్లించాలన్నారు. అరకు, పాడేరు, చింతపల్లి కేంద్రాల్లోనే కాఫి ప్రాసెస్ యూనిట్ లు ఏర్పాటు చేసి స్థానిక యువత కు ఉపాధి కల్పించాలని చెప్పారు. ఈ సంవత్స రం కాఫీ పళ్ళు కోత దశకు వచ్చినా ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించక పోవడంతో దళారులు ఇష్టం వచ్చిన ధరలతో రైతుల నుండి కొనుగోలు చేయడానికి సిద్ధపడుతున్నట్లు తెలిపారు. కిలో పార్చి మెంట్ కాఫీ కి 600 రూపాయలు, పండు కాఫీ కి కిలో కి 150 రూపాయలు, చెర్రీ కాఫీ కిలో కు 300 రూపాయలు చెప్పునా, అలాగే మిరియాలు కిలో వెయ్యి రూపాయలు చొప్పున మద్దత్తు ధర ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు. కాఫీ రైతుల సమస్య లు తక్షణమే పరిష్కరించాలని, లేని యెడల భవిష్యత్ లో కాఫీ రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశం లో కాఫీ రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు పి సురేష్ పాల్గొన్నారు.

## 79 ఆశ్రమ పాఠశాలల్లో గ్యాస్ సోలార్ ఏర్పాటుకు ప్రతిపాదనలు..

### - డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య

**రాజవొమ్మంగి, అక్టోబరు 25, ప్రభాతవార్త**



రంపచోడవరం నియోజకవర్గ పరిధిలో 79 గిరిజన సంక్షేమ ఆశ్రమ, ఆశ్రమోన్నత పాఠశాలల్లో 16 వేల మంది గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు సౌకర్యాల్లో భాగంగా సోలార్, గ్యాస్ సౌకర్యం కల్పనకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య అన్నారు.శనివారం మండలంలో జడ్డంగి, రాజవొమ్మంగి ప్రాంతాల్లో ఆశ్రమోన్నత పాఠశాలలు, ఎ.పి.ఆర్ బాలికల కళాశాలలను అయన ఆకస్మికంగా తనిఖీలుచేశారు. స్టోర్ రూమ్స్, బాత్ రూమ్స్, ల్యాబ్ లు, త్రాగునీటి పథకాలను పరిశీలించారు. విద్యార్థినీ, విద్యార్థులు పఠనాశక్తిని పరిశీలించారు. వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొన్నారు. విద్యార్థులు ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు పరిశీలించడం, ఉన్నత స్థాయి అధికారులకు నివేదికను ఇస్తున్నామన్నారు. 11 మండలాల్లో 50 బాలురు, బాలికొన్నత పాఠశాలల్లో 1,500 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదోతరగతి విద్యాభ్యాసం చేస్తున్నట్లు తెలిపారు. సికిల్ సెల్ ఎనీమియా, రక్తహీనత సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఆర్వో త్రాగునీటి పథకాలు కూడా కొత్తగా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఆశ్రమ పాఠశాలల్లో శిదిలావస్థస్థితికి చేరిన భవనాలను తొలగించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్. యం వారాతి శైలజ, సత్యనారాయణమ్మ, వై.రాజులు, కోపూరి రాజబాబు, నాగ సుశీల, ఎ.పి.ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ షీలా,లక్ష్మమ్మ,వెంకటరత్నం,రీతూ వినయ్,ఆశ,పద్మ, హైమ పాల్గొన్నారు

## గడ్డి మందు త్రాగిన మూడేళ్ల బాలుడు మృతి

**రాజవొమ్మంగి, అక్టోబరు 25, ప్రభాతవార్త**

గడ్డి మందు త్రాగిన మూడేళ్ల బాలుడు మృతి చెందినట్లు దూసరపాము సర్పంచ్ చీడి శివ తెలిపారు. అయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దూసరపాము గ్రామానికి చెందిన ప్రశాంత్ బాబు (3)సం. తల్లిదండ్రులు ఆనంద్, ప్రసన్నలతో కలిసి చీటకం అనే గ్రామానికి కార్తీక మాస పూజలకు వెళ్లారు. 23 తేదీ గురువారం అక్కడ ఒక బాటిల్ లో ఉన్న గడ్డి మందు ప్రశాంత్ బాబు త్రాగడంతో రాజమండ్రి లో ఓ ప్రవేటు ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు. అక్కడ రెండు రోజులు పాటు వైద్య సేవలను అందించి బిల్లు చెల్లించిన తరువాత రాజమండ్రి ప్రభుత్వ అసువత్రి కి తీసుకొని వెళ్లమని సూచించారన్నారు. శనివారం ఆసుపత్రికి వెళ్లగా వైద్యులు చనిపోయినట్లు నిర్ధారించారని సర్పంచ్ చీడి శివ తెలిపారు.

## కొండరెడ్డి మహిళకు ఇంటి నిర్మాణ సామగ్రి అందించిన జమాల్ ఖాన్

**వి.ఆర్.పురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**




నిరుపేద కొండరెడ్డి మహిళకు ఇల్లు నిర్మించుకునేందుకు, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, జె.కె.సి.టి సంస్థ ఛైర్మెన్ మహమ్మద్ జమాల్ ఖాన్ ఇంటి నిర్మాణ సామగ్రిని వితరణగా అందజేశారు. పోలవరం ప్రాజక్ట్ ముంపు ప్రాంతమైన మండలంలోని శ్రీరామగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని చొక్కనపల్లి గ్రామం ప్రతీ ఏటా గోదావరి వరదలకు ముంపుకు గురవుతుంది. దీంతో గ్రామానికి చెందిన కొండరెడ్డి మహిళ ముర్ల.శిరీష ఇల్లు గత వరదలకు కూలిపోయింది. తిరిగి ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేని శిరీష, ఇల్లు లేక ఇబ్బందులు పడుతుంది. ఆమె పరిస్థితిని స్థానికులు నల్లారపు.సత్యనారాయణ, సయ్యద్.సర్ఫ్ రాజ్ అలీలు బాధితురాలి పరిస్థితిని జమాల్ ఖాన్ దృష్టికి తీసుకొని వెళ్ళారు. బాధితురాలి దీనగాథ తెలుసుకున్న జమాల్ ఖాన్ ఆమెకు ఇల్లు నిర్మించుకునేందుకు చేయుత ఇస్తానని వారికి హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు శనివారం బాధిత మహిళకు ఇనుప పైపులు, సిమెంట్ రేకులు తదితర ఇంటి నిర్మాణ సామగ్రిని వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి సభ్యులు పసుపులేటి.సాల్మన్ రాజు, చొక్కనపల్లి గ్రామస్తులు అందెల.శ్రీనివాసరెడ్డి, తోడెం.వెంకటేష్. ట్రస్ట్ సభ్యులు జాన్ సుందర్, అబ్రార్ ఖాన్, ఎస్.కె.రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన

**మోతుగూడెం, ప్రభాతవార్త**



చింతూరు మండలం మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిదిలో తులుగొండ గ్రామంలో ఉన్నా గర్ల్స్ హైస్కూల్ నందు ఎస్సై షేక్.సాధిక్ విద్యార్థుల నుద్దేశించి డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గంజాయి మత్తు పదార్థాల వినియోగానికి విద్యార్థులు దూరం గా ఉండాలన్నారు.ప్రధానంగా గంజాయి మత్తుపదార్థాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అలవాటు పడకూడదన్నారు. గంజాయి సేవించడం వలన ఆరోగ్యసమస్యలు ఏర్పడి జరిగే నష్టాల గురించి తెలియచేసారు. గంజాయి అక్రమ రవాణా చేసినా వారెవరైన కనిపించిన వెంటనే 1972 నెంబరుకు మరియు 9440900757 కు కాల్ చేసి సమాచారం ఇవ్వగలరని విద్యార్థులకు తెలిపారు. గంజాయి అక్రమ రవాణా సేవించేవారి సమాచారం పోలిసులకు ఇవ్వడం ద్వారా గంజాయి నిర్మూలనకు సహకరించినవారౌతారని ఎస్సై తెలిపారు.

## అరకులోయలో ఘనంగా నాగుల చవితి పండగ

**అరకలోయ, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



అరకలోయ మండలంలో శనివారం నాగుల చవితి వేడుక భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా జరిగింది. వేడుకను పురస్కరించుకొని భక్తులు వేకు జామునే నిద్రలేచి తలంటు స్నానాలు చేసి, పుట్టలు వద్దకు చేరుకుని నాగేంద్రుడికి భక్తిశ్రద్ధలతో పూజలు జరిపారు. పుట్టలో పాలు పోసి మొక్కులను తీర్చుకుని, తమను చల్లగా చూడాలని పూజించారు. అనంతరం పుట్టల వద్ద బాణాసంచా కాల్చి కుటుంబ సభ్యులు ఆనందంగా గడిపారు. కాగా నాగల చవితి సందర్భంగా అరకులోయ లో పుట్టలన్నీ భక్తులతో నిండిపోయాయి. ముఖ్యంగా అటవీశాఖ కార్యాలయం ప్రాంగణంలో భక్తులు భారులు తీరారు.

## సమ్మె నుండి వైద్య సేవల విధుల్లోకి 36మంది వైద్యులు..

### - అడిషినల్ డియంహెచ్ఓ డా. సరిత

**రాజవొమ్మంగి, అక్టోబరు 25, ప్రభాతవార్త**



20 రోజులుగా సమ్మెలో ఉన్న 36 మంది పి. హెచ్. సి వైద్యులు సోమవారం నుండి విధులకు హాజరవుతున్నట్లు రంపచోడవరం అడిషినల్ డి. యం అండ్ హెచ్ ఓ డా.సరిత శనివారం తెలిపారు. గిరిజన ప్రాంత ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులకు ప్రమోషన్లు, అలవెన్స్ లు, 104 వై ద్య సేవలకు ఇవ్వాల్సి న బకాయిలు వంటి పలు సమస్యలపై సమ్మెలో ఉన్న విషయం తెలిసిందే. 19 పి. హెచ్. సి ల్లో విధులకు యధావిధిగా హాజరవుతారన్నారు.

# వైసీపీ ప్రభుత్వ హయాంలో జీసీసీని నిర్వీర్యం

### - కూటమి ప్రభుత్వంలో జీసీసీ ఉద్యోగులను ప్రమోషన్లు ఇచ్చి అదుకున్నాం

### - రాష్ట్ర జీసీసీ ఛైర్మన్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



వైసిపి ప్రభుత్వం హయాంలో జీసీసీ నిర్వీర్యం చేసిందని.. జీసీసీపై విమర్శించే నైతిక హక్కు వైసీపీ పార్టీకి..మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి లేదని మాజీ మంత్రి,జి.సి సి రాష్ట్ర చైర్మన్ కి డా రి శ్రావణ్ కుమార్ తీవ్ర స్థాయిలో విమర్శించారు.అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు కిడారి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీసీసీ పై విమర్శించే నైతిక హక్కు వైసీపీ పార్టీకి లేదని 2020 మార్చి 2024వ సంవత్స రంలో ఎం ఎల్ ఎస్ గోడౌన్లు సివిల్ సప్లయ్ కి ఇవ్వాలని వైసీపీ ప్రభుత్వంలోనే నాటి ప్రభుత్వనికి జీసీసీ మేనేజంగ్ డైరెక్టర్ 21052020 అలాగే 0403 2024వ సంవత్స రాములో ప్రభుత్వనికి లేఖ రాసిన మాట వాస్తవం కదా! నాటి నుండి నేటి వరకు జీసీసీని బలోపేతానికి కృషి చేసింది తెలుగుదేశం పార్టీయే నని గత వైసీపీ ప్రభుత్వంలో జీసీసీ లో ఒక ఉద్యోగం గాని గిరిజన కార్పొరేషన్ ఒక ఉద్యోగం గాని ఒక ప్రమోషన్ కానీ ఇచ్చారా!అని రాష్ట్ర జీసీసీ చైర్మన్ వైసీపీ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు వైసీపీ నాయకులపై ఘాటు విమర్శలు చేసారు కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి రెండు పెట్రోల్ బంకులు 1982వ సం లో ఉద్యోగం పొందిన జీసీసీ ఉద్యోగస్తులకు ప్రమోషన్ లు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని శ్రావణ్ కుమార్ అన్నారు. త్వరలో సేల్స్ మెన్‌లను జూనియర్ అసిస్టెంట్‌లుగా ప్రమోషన్‌లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని కూటమి ప్రభుత్వంలో గిరిజన ప్రాంత కాఫీ రైతులకు ఎన్నడూ లేని విధంగా కాఫీ రేట్లు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదని కానీ గత వైసీపీ ప్రభుత్వంలో కాఫీ రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని వైసీపీ నాయకులు ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు. నిరధార ఆరోపణలు చేయడం మంచిది కాదని వైసీపీ నాయకులు ఆత్మవిమర్శన చేసుకోవాలని రాష్ట్ర జీసీసీ ఛైర్మన్ ఘాటుగా స్పందించారు. వైసిపి ప్రభుత్వంలో ఎంఎల్ ఎస్ గోడౌన్లు వద్దని అప్పటి పాడేరు ఎమ్మెల్యే గా ఉన్న కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి హయాం లో సివిల్ సప్లై అప్పగించాలని వైసిపి ప్రభుత్వంలో అప్పటి జి సి సి చైర్మన్,అప్పటి గిరిజన మంత్రి విశ్వప్రయత్నాలు చేసారని వాటి అదారాలు మా వద్ద ఉన్నాయని వాటి లేఖలను చైర్మన్ శ్రావణ్ కుమార్ పత్రికా సమావేశంలో చూపించారు.సివిల్ సప్లై వారు జీసిసి ప్రోడక్ట్ ఇస్తారు. గోదాములకు,వాహనాలకు వారు వాడుకున్న వాటన్నింటికీ సివిల్ సప్లై నిధులు చెల్లిస్తుందని అవగా హన లేకుండా మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో కూడా అత్యవసరం అయినట్టుగా 2024 మార్చి నెలలో ఏం ఎల్ ఎస్ గోడౌన్లు మాకొద్దు అని రారని శ్రావణ్ కుమార్ తెలిపారు.వైసిపి ప్రభుత్వం లో మీ మంత్రి,మీ చైర్మన్,మీ సి ఏం మీరు ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో మీ ఒత్తిడి వలన ఈరోజు అందరూ నష్టపోయే పరిస్థితి నెలకొందని చైర్మన్ శ్రావణ్ తీర్వ స్థాయిలో విమర్శించారు.సివిల్ సప్లై వారు జి సి సి 30 కోట్లు ఇవ్వాలని భాగ్యలక్ష్మి చెప్పారు అది వాస్తవమే కానీ నేను చైర్మన్ అయినా నెల రోజుల్లో 30 కోట్లు సివిల్ సప్లై నుంచి 10 కోట్లు రికవరీ చేసానని మీ హయాంలో ఎందుకు రికవరీ చేయలేకపోయారని గత వైసిపి ప్రభుత్వాన్ని చైర్మన్ శ్రావణ్ కుమార్ ప్రశ్నించారు.కుతము ప్రభుత్వం ఏడాదిలో రికార్డు స్థాయిలో జి సి సి అభివృద్ధి పృదలో నడిపిస్తున్నామని చైర్మన్ శ్రావణ్ కుమార్ అన్నారు.వైసిపి ఐదేళ్లలో చేయని పనులు నా హయాంలో చేస్తున్నామని అయన వివరించారు. జి సి సి కోసం మాట్లాడే నైతిక హక్కు వైసిపి కి లేదని శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమం బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు,దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ముంచంగిపుట్టు మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగన్నాయ్, మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవ రావు,అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నెగెలా సుందర్ రావు,మాజీ కో ఆపేరేటివ్ డైరెక్టర్ టమికె నూకరాజు, క్లస్టర్ ఇంచార్జి త్రినాథ్,మహిళా ప్రధాన కార్యదర్శి ఎల్ బి కళావతి,గూడ వైస్ సర్పంచ్ రాంబాబు గూడ వార్డు మెంబెర్ కిల్లో రాంబాబు టీడీపీ యువ నాయకులు మురళి, సాగర్, స్వామి,శోభన్ తదితరులు పాల్గొన్నారు




## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**





నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పెద్ద ఎత్తున ప్రజలు భక్తిశ్రద్ధలతో కుటుంబ సభ్యులు కలుపుకొని మొదట నుండి వస్తున్న ఆచారం ప్రకారం వలుపోట్ల కుటుంబాల సమేతంగా పుట్టల వద్దకు వెళ్లి పాలు పోసి నమస్కరించి పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారికి నిర్వహించాల్సిన పూజలను ఆచరించారు. ముందుగా పుట్ట వద్దకు చేరుకొని పుట్టను పూజకు అనుకూలంగా తయారు చేసి పుట్ట వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించగా కొన్నిచోట్ల ప్రత్యేక పందిర్లు వేసి కుటుంబాల సమేతంగా కూర్చొని పూజలు నిర్వహించారు. మండలంలోని పాటిమీద ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ వ్యవసాయ క్షేత్రంలో కుటుంబ సమేతంగా పుట్టలో పాలు పోసి వేడుకల్లో పాల్గొన్నారు. అదే విధంగా రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు నానాజీ, ఉప సర్పంచ్ రాజు, శ్రీను లతోపాటు కుటుంబ సభ్యులు నాగుల చవితి వేడుకలను సమీపంలో ఉన్న వారి వ్యవసాయ క్షేత్రం వద్దకు వెళ్లి పుట్టలో పాలు పోసి ఆచరించారు. మాజీ సర్పంచ్ తుమ్మ కల్యన్, ఎల్లేటి సత్యనారాయణ కుటుంబీకులతో పాటు పెద్ద దొడ్డిగల్లు శివారు సీతంపాలెం గ్రామంలో ఎంపీటీసీ గొర్ల గోవిందు, దుర్గ ఆధ్వర్యంలో గొర్ల కుటుంబీకులు ఈ వేడుకల్లో పాల్గొనగా, ముకుంద రాజుపేట గ్రామంలో విద్యుయ కుటుంబీకులు సర్పంచి శ్రీను ఆధ్వర్యంలో వేడుకల్లో పాల్గొన్నారు.

## భూలోకమాంబ, సుబ్రహ్మణ్యేశ్వర స్వాముల దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

**- ఆఖరి రోజు భారీగా తరలివచ్చిన భక్తులు..**

**ఎలమంచిలి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**





ఉత్తరాంధ్రలోనే పేరుగాంచిన భూలోకమాంబ, సుబ్రహ్మణ్యేశ్వర స్వాముల పంచరాత్రుల మహోత్సవాలలో భాగంగా శనివారం నాగుల చవితి రోజు ఆఖరి రోజు కావడంతో లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పిల్లా రామకుమారి, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు,జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, గండం శివ, చిట్టిబాబు, కమిటీ సభ్యులు మల్ల కొండబాబు, జానకిరామ్, తదితరులు పాల్గొన్నారు.మాజీ ఎంపీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం భారీ స్టేజ్ ప్రోగ్రాములు తో, భక్తులతో కిటకిలాడాయి. ఆలయ ధర్మకర్త ఉత్సవ కమిటీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఈ మహోత్సవములను ఘనంగా నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పరవాడ డి.ఎస్.పి విష్ణు స్వరూప్ ఆధ్వర్యంలో సీఐ ధనుంజయ్ రావు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అన్నపూర్ణాదేవి అలంకరణలో భూలోకమాంబ అమ్మవారు..

**ఎలమంచిలి, అక్టోబర్ 25,ప్రభాతవార్త**



పట్టణంలోని తులసి నగర్ లో వేంచేసి ఉన్న భూలోకమాంబ అమ్మవారి పంచరాత్రుల మహోత్సవాలలో భాగంగా ఆఖరి రోజు భూలోకమాంబ అమ్మవారు అన్నపూర్ణాదేవి అమ్మవారి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.

## భారీగా స్తంభించిన ట్రాఫిక్...

**- ఉత్సవాల ఆఖరు రోజు భారీగా తరలివచ్చిన ప్రజలు..**

**ఎలమంచిలి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



పట్టణంలోని పంచరాత్రుల మహోత్సవాలలో భాగంగా నాగుల చవితి రోజు శనివారం ప్రజలు భారీగా తరలివచ్చారు. అనకాపల్లి నుండి ఎలమంచిలి పట్టణంలోకి వచ్చే చెరుకుల కాటా నాయుడు పెట్రోల్ బంక్ వద్ద భారీగా ట్రాఫిక్ పెరిగిపోయింది. ఒక పక్కన ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ తన సిబ్బందితో ప్రజలకు చెరుకుల కాటా వద్ద పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేశామని ఎంత చెప్పినా ద్విచక్ర వాహనదారులు పోలీసులతోనే వాగ్దానికి దిగారు. ఎట్టకేలకు రామకృష్ణ ప్రజలకు నచ్చజెప్పి చెరుకుల కాటా వద్ద ద్విచక్ర వాహనాలను నిలుపుదల చేయించారు. ఒక ప్రక్కన విఐపి హడావిడి కార్లతో ఈ ట్రాఫిక్ లోనే వారు కూడా ఊర్లోకి రావడానికి ప్రయత్నం చేశారు. కొందరికి మాత్రమే వీఐపీ పాసులు మంజూరు చేసి ఆ వాహనాలను మాత్రమే అనుమతించారు.

## అందరూ అప్రమత్తంగా ఉండాలి: ఎంపీడీవో "దెందుకూరి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ కారణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. తుఫాన్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు విషయమై శనివారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తుఫాను నేపథ్యంలో పూర్తి జాగ్రత్త చర్యలు తీసుకోవాలి ప్రధానంగా మత్స్యకారుల గ్రామాల్లో వేటకు వెళ్లకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు ఏ విధంగా తీసుకోవాలి అనేదానిపై పూర్తిస్థాయిలో చర్చించారు .అన్ని గ్రామాల్లో దండోరా ద్వారా తెలియజేయాలని సూచించారు. తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి రెవెన్యూ కార్యదర్శిలకు తుఫాన్ జాగ్రత్త చర్యలపై అన్ని గ్రామాల్లో అందుబాటులో ఉండి ప్రజలకు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తెలియజేయాలని ఆదేశించారు. ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా ఉండకుండా గ్రామాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు, కార్యదర్శులు మజ్జి శ్రీనివాసరావు, జయప్రకాష్, పివిపి రాజశేఖర్, కిరణ్, నరసింహారావు తదితరులు ఉన్నారు.




# తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ఉద్యోగుల సెలవులు రద్దు

*- జిల్లా, మండల అధికారులు అప్రమత్తంగా ఉండాలి*

*- జిల్లా, డివిజన్ మండలం స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు*

*- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్*



**అనకాపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా రాబోయే 72 గంటలు (3 రోజులు)అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసారు. శనివారం కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తుఫానుకు ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి పరిస్థితి ఎదురైనా ఎదుర్కోవడానికి అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఆస్తి,ప్రాణ, పశు, పంట నష్టం జరగకుండా అధికార యంత్రాంగం అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, జిల్లా, డివిజన్, మండల ,గ్రామ స్థాయి అధికార యంత్రాంగం అంతా పనిచేసే ప్రదేశాల్లోనే (హెడ్ క్వార్టర్స్ లో) ఉండాలని తెలియజేశారు. ఉద్యోగులకు ఎలాంటి సెలవులు మంజూరు చేయ బడవన్నారు. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా చూడాలని, ఎవరైనా ఇప్పటికీ సముద్రంలోకి వెళ్లి ఉంటే ఒడ్డుకు చేరుకోవడానికి చర్యలు తీసుకోవాలని మత్స్య శాఖ, రెవిన్యూ, పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ ,ఆర్డీవో కార్యాల్నయ, తాసిల్దార్ కార్యాలయాలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి ప్రజలకు తెలిసేలా ప్రచారం చేయాలన్నారు. తుఫాన్ నేపథ్యంలో విద్యుత్ అంతరాయం వలన వైద్య సేవలకు ఇబ్బంది లేకుండా ఆసుపత్రులలో జనరేటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. హైరిస్కు గర్భిణీ స్త్రీలను ముందుగానే ఆసుపత్రిలకు తరలించాలని ఆదేశించారు. రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ అధికారులు రోడ్లపై చెట్లు పడిపోతే తొలగించుటకు అవసరమైన మిషనరీ, కూలీలను సిద్ధం చేసుకోవాలన్నారు. జలాశయాలు, కాలువలను నిరంతరం పర్యవేక్షించాలని, గండ్లు పడుటకు అవకాశం గల ప్రాంతాలలో తక్షణ రక్షణ చర్యలు చేపట్టకు కావలసిన మెటీరియల్ సిద్ధం చేసుకోవాలన్నారు. వాగులు వంకలు పొంగినప్పుడు వాహనాలు, ప్రజలు వాటిని దాటకుండా రెవెన్యూ, పోలీస్ సిబ్బందిని రక్షణగా నియమించాలని తెలిపారు. తుఫాను షెల్టర్లను సిద్ధం చేయాలని, అత్యవసర సమయాల్లో ప్రజలను తరలించుటకు ఇతర సురక్షిత ప్రభుత్వ భవనాలు గుర్తించి సిద్ధం చేసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సివిల్ సప్లై కి సంబంధించి నిత్యవసర సరుకులను సేకరించి నిల్వ చేసుకోవాలని, తుఫాను ప్రభావిత ప్రాంతాలలో రేషన్ దుకాణాలకు ముందుగానే సరుకులను చేరవేసి సిద్ధం చేసుకోవాలన్నారు. జాతీయ రహదారి, రోడ్లు భవనాల రోడ్లలో ఏర్పడిన పెద్ద గోతులను వెంటనే పూడ్చివేయుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తుఫాను వల్ల భారీ వర్షాలు , పెనుగాలులు వచ్చే అవకాశం ఉన్నందున నది ఒడ్డులో, కొండ వాలులలో, నీటిమంపుకు గురయ్యే పల్లపు ప్రాంతాల్లో ప్రాంతాల్లో ఉండేవారు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలనన్నారు. త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేసుకోవాలని, క్లోరినేషన్ చేసిన మంచినీటిని సరఫరా చేయాలని, మంచినీటి సరఫరా పథకాలు వద్ద జనరేటర్లు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. పారిశుద్ధం పాటించాలని, బ్లీచింగ్ సిద్ధం చేసుకోవాలని, ఎక్కడ మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిరంతర సమాచారానికి అంతరాయం లేకుండా సెల్ టవర్లు వద్ద గల జనరేటర్లలో డీజిల్ నిల్వలు సరిపడే ఉండేలా ముందు జాగ్రత్త తీసుకోవాలన్నారు. విద్యుత్ కి అంతరాయం కలిగితే వెంటనే పునరుద్ధరించడానికి చర్యలు చేపట్టాలని, అత్యవసర సేవల విభాగాలలో జనరేటర్లు,డీజిల్ అందుబాటు లో సిద్ధం గా ఉంచు కోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావు, పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, వైద్యశాఖ, ఇంజనీరింగ్, పోలీస్ మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు - కలెక్టర్ విజయ కృష్ణన్

**అనకాపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రానున్న మూడు రోజులు విస్తారంగా వర్షాలు కురుసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ కలెక్టర్ కార్యాలయం, డివిజన్ మరియు మండల కేంద్రాలలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని సహాయం కొరకు కంట్రోల్ రూమ్ నకు ఫోన్ చేయవచ్చునని తెలిపారు. కలెక్టర్ కార్యాలయం కంట్రోల్ రూమ్ నెంబర్ లు 08924 222888,.08924 225999, 08924 226599 మండల కార్యాలయ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు పాయకరావుపేట 08931 520529, నక్కపల్లి 08931 293541, ఎస్ రాయవరం 7670978797, ఎలమంచిలి 08931 293155, అచ్చుతాపురం 08924 247241, పరవాడ 08924 247433 కు ఫోన్ చేయాలని తెలిపారు.

## విద్యుత్ ఘాతకానికి మహిళ మృతి..

**ఎలమంచిలి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



పట్టణంలోని ధర్మవరం, సిపి పేట లో నివసిస్తున్న పెరిసెట్టి దీపిక (24) తన భర్తతో అద్దె ఇంట్లో నివసిస్తుందని, శనివారం ఉదయం బట్టలు ఆరబెట్టడానికి మేడ మీదకి వెళ్లడంతో మేడ మీద నుంచి 11 కేవీ విద్యుత్తు లైను వండడం తడి బట్టలు విద్యుత్ లైన్ కి తగిలి మహిళ అక్కడికి అక్కడే పడుకోవడంతో వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారని వారి బంధువులు వెలిశెట్టి లోవరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పట్టణ ఎస్సై సావిత్రి తెలిపారు. మేడ మీద నుంచి విద్యుత్ వైర్లు పట్ల భద్రత దూరం పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు..

**ఎలమంచిలి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలో మండలం లో నాగుల చవితి పండుగను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని నాగేంద్ర కాలనీలో గల నాగేంద్ర స్వామి గుడిలో నాగుల చవితి సందర్భంగా సుమారు 5,000 మంది భక్తులు స్వామివారిని దర్శించుకునే అభిషేకంలో నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో పుట్టల వద్దకు మహిళలు యువతులు పెద్దలు బారులు తీశారు. పుట్టలను పసుపు, పూలు, దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. నాగేంద్ర కాలనీలో నాగేంద్ర గుడి వద్ద అభివృద్ధి సేవా సంఘం అధ్యక్షులు సాంబమూర్తి నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

**గోల్కొండ అక్టోబర్ 25, ప్రభాతవార్త**



నాగుల చవితి పర్వదినం పురస్కరించుకొని చవితి వేడుక భక్తి శ్రద్ధలతో ప్రజలు నిర్వహించుకున్నారు. రైతులకు ఆరాధ్యంగా కొలిచే నాగేంద్రుడు పొట్టలో పాలు పోసేందుకు తమ పంట పొలాల్లో ఉన్న పుట్టలను శుభ్రం చేసుకుని పండగకు సిద్ధం చేసుకున్నారు. నాగుల చవితి పండగ ప్రతి ఇంటిలో కుటుంబ సమేతంగా తమ పంట పొలాల్లోకి తరలివెల్లి పుట్టలను శుభ్రపరచుకొని ముగ్గు వేసుకుని పుట్టకన్నాలను అలంకరిస్తారు. విఘ్నేశ్వరుని ప్రతిష్టించి అనంతరం చవితి పూజ ప్రారంభించారు. ముందుగా ఇంటి వద్ద వంటలు తయారు చేసి పితృదేవతలకు వడ్డించి కుటుంబ సమేతంగా నమస్కరించుకొని అనంతరం చవితి వేడుకలకు పంట పొలాలకు తరలి వెళ్తారు. పుట్టల వద్ద చలివిడి, చిమ్మిడి, వడపప్పు వడ్డించి అనంతరం పొట్టలో గుడ్లు పాలు వేసి నాగేంద్రుడు సమర్పించారు. రైతులు తన పనివేళల్లో కాపాడాలని తమ కుటుంబ సభ్యులను వెంటండి చల్లగా చూడాలని ఆశిస్తూ మొక్కులు సమర్పించారు.

## పేటలో కుటుంబ సమేతంగా నాగదేవతలకు క్షీరాభిషేకం చేసిన ఉప సర్పంచ్ జగతా శ్రీనివాస్

**పాయకరావుపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త**





హిందూ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే నాగుల చవితి పర్వదిన సందర్భంగా పాయకరావుపేట ఉప సర్పంచ్ జగతా శ్రీనివాస్ కుటుంబ సమేతంగా కార్తీక శుద్ధ చవితి శనివారం నాడు పట్టణంలోని వ్యవసాయ క్షేత్రంలో గల పుట్ట మీద నాగదేవతలకు ఘనంగా క్షీరాభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగుల చవితి పండుగలో భాగంగా ముందుగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి పసుపు,కుంకుమ తదితర పూజాదికాలతో పుట్టను అలంకరించారు. ఆ తర్వాత నాగ దేవతలకు పుట్ట మీద పళ్ళు, కాయలు, క్షీరాన్నం నైవేద్యంగా పెట్టిన మీదట పుష్పాలు, పాలు,చలిమిడి, చిమ్మిడి, తాటి గుంజెలతో ఉప సర్పంచ్ శ్రీనివాస్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగ దేవతలను సేవించిన తర్వాత తీర్థప్రసాదాలు స్వీకరించారు.నాగుల చవితి పర్వదినం రోజు నభక్త జనాలు నాగదేవతలను పూజించడం ద్వారా కూడా శివునిపై తమకున్న భక్తి పారవశ్యాన్ని చాటుకుంటారన్నది మన పూర్వీకుల ఉవాచ.నాగుల చవితి రోజున పుట్టలో పాలు పోసి,శివుని నాగేంద్రుడిగా భావించి పూజిస్తే సర్వరోగాలు నయం అవుతాయని నమ్మకం.ప్రధానంగా పుట్టలు భూమిలో తేమను పెంచుతాయి కనుక ఇది పంటలకు చాలా అవసరం. అందుకే అధిక శాతం రైతులు నాగదేవతలను పూజిస్తారని కూడా పెద్దలు చెబుతుంటారు. నాగుల చవితి రోజున పుట్టలో పాలు పోసి నాగదేవతలను పూజించడం ద్వారా నాగుల చవితికి సంబంధించిన దోషాలు తొలగిపోతాయన్నది భక్తుల నమ్మకం. నాగుల చవితిని ప్రకృతిని ఆరాధించే పండుగగా కూడా జరుపుకుంటారు. పాములు భూమికి మేలు చేస్తాయని, అందుకే వాటిని దేవతలుగా భావించి పూజించడం ఒక సంప్రదాయంగా కొనసాగుతోందన్నది పండితుల కథనం బట్టి తెలుస్తోంది. హిందూ సంస్క ృతి సాంప్రదాయాలకు అనుగుణంగా భక్త జనాలు ఎంతో భక్తి పారవశ్యంతో పండగ వాతావరణంలో నాగుల చవితి పర్వదినాన్ని జరుపుకోవడం ఏనాటి నుంచో ఆనవాయితీగా వస్తోన్న విషయం తెలిసిందే.అందుకే భక్త జనాలు ప్రతి ఏటా కార్తీక శుద్ధ చవితి రోజున వచ్చే నాగుల చవితి పర్వదినం నాడు నాగ దేవతలను సేవించి తరిస్తున్నారు.

## ఫిర్యాదులపై విచారణ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం లోని దేవవరం గ్రామ పంచాయతీ శివారు చిన రామ భద్రపురం గ్రామం నందు డ్రైనేజీ గురించి వచ్చిన పి జి ఆర్ ఎస్ దరఖాస్తు విషయమై ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో కే .చలపతి రావులు కలిసి శనివారం గ్రామ పెద్దలు సమక్షంలో విచారణ నిర్వహించారు.ఈ విచారణ విషయమై డ్రైనేజీ వద్దకు వెళ్లి పూర్తిస్థాయిలో పరిశీలించారు. ఈ విచారణలో ఇరు వర్గాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారితోపాటు కార్యదర్శి, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

## నాగుల చవితి వేడుకల్లో రాష్ట్ర హోం మంత్రి "అనిత"

**నక్కపల్లి, ప్రభాతవార్త**





నాగుల చవితి పర్వదినాన్ని పరిష్కరించుకొని విజయవాడలోని ఒక ఆలయంలో నాగుల చవితి వేడుకలను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత శనివారం నిర్వహించారు. నాగుల చవితి సందర్భంగా స్వామివారికి పూజలు చేసేందుకు వచ్చిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు ఆలయ పురోహితులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అనితమ్మ కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించి పుట్టలో పాలు వేసి నాగుల చవితిని ఆచరించారు .అనంతరం ఆలయ మర్యాదలు ప్రకారం సత్కరించి ప్రసాదం అందజేశారు.

## సమాజానికి రమేష్ మాస్టర్ సేవలు అవసరం: "తోట నగేష్"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నేటి సమాజానికి రాయి రమేష్ మాస్టర్ లాంటి వ్యక్తి సేవలు అవసరమని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ అన్నారు. సంఘ సేవకులు, విశ్రాంతి ఉపాధ్యాయులు రాయి రమేష్ మాస్టర్ 60 సంవత్సరాల జన్మదిన వేడుకల్లో భాగంగా పాయకరావుపేటలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న పలువురు దైవ సేవకులు, ఇతర మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాస్టర్ తల్లిదండ్రులు ఈ సమాజానికి చేసిన సేవలను ముందుగా గుర్తు చేసుకుని ఆ బాటలో రమేష్ మాస్టర్ తో పాటు భార్య సమత ఎంతోమంది పేదలను చేరదీసి వారికి విద్యను అందించి వారు ఉన్నత స్థితులకు చేరుకున్నట్లు చేశారని కొనియాడారు. స్వర్గీయ తల్లి రత్నమ్మ పాయకరావుపేట ప్రాంతం తో పాటు ఇతర ప్రాంతాల్లో ఆమె గతంలో చూపించిన మార్గాన్ని కుటుంబ సభ్యులు ఆచరించి ఈనాటికి కొనసాగించడం గర్వించదగ్గ విషయమని పలువురు గుర్తు చేశారు. తోట నగేష్ మాట్లాడుతూ రాయి రమేష్ మాస్టర్ కుటుంబ సభ్యులు సమాజానికి అందిస్తున్న సేవలు ఎప్పుడు ఆ విధంగా కొనసాగించాలని ఆశీర్వదించారు. అనంతరం రమేష్ మాస్టర్ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర నాటక పరిషత్ డైరెక్టర్ విలియం కేరి ,ఐటీసీ గ్యాస్ ఏజెన్సీ అధినేత గార ప్రసాద్, మండల, పట్టణ టిడిపి నాయకులు చించరపు పద్దు, యాలవరహాలు, పలువురు ఎంఈఓ లు, యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులతోపాటు పలు ఉపాధ్యాయ సంఘం నాయకులు, పట్టణానికి చెందిన పలువురు రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

## లక్ష్మణేశ్వర స్వామిని తాకిన సూర్యకిరణాలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



కార్తీకమాసం కార్తీక మాసం ప్రారంభం కావడంతో మండలంలోని ఉపమాకలో ఉన్న లక్ష్మణేశ్వరస్వామిని సూర్యకిరణాలు తాకాయి. శనివారం ఉదయం అర్చకులు ఆలయంలో పూజలు చేయగా,కిరణాలు స్వామిని తాకాయి. పెద్ద ఎత్తున భక్తులు పూజలు నిర్వహించారు.

## భూలోకమాంబ అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

**ఎలమంచిలి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

పట్టణంలోని తులసీ నగర్ వీధిలో వేంచేసి ఉన్న భూలోకమాంబ అమ్మవారి పంచరాత్ర మహోత్సవాలలో భాగంగా శనివారం మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు . ఈ సందర్భంగా గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ గ్రామదేవతల పండుగలు కుటుంబ సభ్యులతో పాటు బంధువులతో కలయిక అని అన్నారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో వైయస్సార్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డెడ ప్రసాద్ , వైసిపి నాయకులు పిల్లా త్రినాధ్, కౌన్సిలర్లు రాపేటి సంతోష్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ దూది నరసింహమూర్తి, కోడిగుడ్డు రమణ, పందూరి గోవింద్, పిల్ల అప్పలనాయుడు,పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 10/25/2025 11:07 PM Page 1



## మత్స్యకారుల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని
# బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేయాలి

**నక్కపల్లి, ప్రభాతవార్త**

ఎస్.రాయవరం మండలం, ధర్మవరం అగ్రహారం లో శనివారం రాజయ్య పేట మత్స్యకారుల నాయకులు తో జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ శుక్రవారం రాజయ్య పేట లో అనకాపల్లి జిల్లా కలెక్టర్ అధ్యక్షత న జరిగిన సమావేశంలో రాజయ్య పేట మత్స్యకారులు చెప్పిన అంశాలు, వారు ఆవేదనను, వారి కి ఔషధ కంపెనీ వలన జరిగిన నష్టాన్ని, బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో జరిగే నష్టాన్ని పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం వెంటనే బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయవద్దని మత్స్యకారులు ఆవేదనను దృష్టిలో తీసుకుని వెంటనే రద్దు చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ గాజువాక పెదగంట్యాడ ప్రాంతంలో అదాని



అంబుజా సిమెంట్ సిమెంట్ కంపెనీని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు కాబట్టి మేము కూడా సిమెంట్ కంపెనీకు వ్యతిరేకం అని ప్రకటించారు. అదేవిధంగా రాజయ్య పేట గ్రామంలో మత్స్యకారులు చేస్తున్న పోరాటాన్ని రాష్ట్ర హోం మంత్రి పరిగణనలోకి తీసుకుని ముఖ్యమంత్రి దృష్టి తీసుకుని వెళ్లి బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.మహేష్, బాబు,జి.సోమేశ్వరరావు, ఎస్.మేష్, మాధవరావు, నానాజీ,సత్తియ్య, వెంకటేష్,గురయ్య, కాశీ రావు తదితరులు పాల్గొన్నారు.

## పాయకరావుపేటలో ఘనంగా నాగేంద్రునికి క్షీరాభిషేకాలు
### - పుట్ట మీద నాగదేవతలకు క్షీరాభిషేకం చేసిన వైసిపి జిల్లా అధికారి ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా

**పాయకరావుపేట అక్టోబర్ 25, ప్రభాతవార్త**





కార్తీక శుద్ధ చవితి నాగుల చవితి పర్వదినం సందర్భంగా మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో భక్త జనులు వ్యవసాయ క్షేత్రాల్లోని పుట్టల వద్ద నాగేంద్రునికి ప్రత్యేక పూజలు, క్షీరాభిషేకాలు శనివారం ఘనంగా నిర్వహించారు. నాగుల చవితి పర్వదినం సందర్భంగా వైఎస్ఆర్సీపి జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా కుటుంబ సమేతం సహా బంధుగణంతో పట్టణంలోని వ్యవసాయ క్షేత్రంలో గల పుట్ట మీద నాగ దేవతలకు ఘనంగా క్షీరాభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా ఆయన కుటుంబ సభ్యులు, బంధుగణంతో కలిసి పసుపు,కుంకుమ తదితర పూజాద్రవ్యాలతో పుట్టను అలంకరించారు. ఆ తర్వాత నాగ దేవతలకు పుట్ట మీద పళ్ళు,కాయలు,క్షీరాన్ని నైవేద్యంగా పెట్టిన మీదట పుష్పాలు, పాలు,చలిమిడి,చిమ్మిడి,తాటి గుంజెలతో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయి బాబా ప్రత్యేక పూజలు నిర్వహించారు.నాగ దేవతలను సేవించిన తర్వాత తీర్థప్రసాదాలు స్వీకరించారు. నాగుల చవితి పర్వదినం రోజు నక్షత్ర జనులు నాగదేవతలను పూజించడం ద్వారా కూడా శివున్ని తమకున్న భక్తి పారవశ్యాన్ని చాటుకుంటారన్నది మన పూర్వీకుల ఉవాచ.నాగుల చవితి రోజున పుట్టలో పాలు పోసి,శివుని నాగేంద్రుడిగా భావించి పూజిస్తే సర్వరోగాలు నయం అవుతాయని నమ్మకం.హిందూ సంస్కృతి సాంప్రదాయాలను అనుసరించి భక్త జనులు ఎంతో భక్తి పారవశ్యంతో పండగ వాతావరణంలో నాగుల చవితి పర్వదినాన్ని జరుపుకోవడం ఏనాటి నుండో ఆనవాయితీగా వస్తోన్న విషయం తెలిసిందే.ఆదుకే భక్త జనులు ప్రతి ఏటా కార్తీక శుద్ధ చవితి రోజున వచ్చే నాగుల చవితి పర్వదినం నాడు నాగ దేవతలను సేవించి తరిస్తారు.

## ఘనంగా నాగేంద్రునికి క్షీరాభిషేకాలు.. తరలి వెళ్లిన కుటుంబాలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



కార్తీక శుద్ధ చవితి నాగుల చవితి పర్వదినం సందర్భంగా మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో భక్త జనులు వ్యవసాయ క్షేత్రాల్లోని పుట్టల వద్ద నాగేంద్రునికి ప్రత్యేక పూజలు, క్షీరాభిషేకాలు శనివారం ఘనంగా నిర్వహించారు. నాగుల చవితి పర్వదినం సందర్భంగా పూర్వం నుండి వస్తున్న ఆచారం ప్రకారం ఆ ఇంటి గల పేరు గొట్ల, వియ్యపు కుటుంబీకులు అందరూ వ్యవసాయ క్షేత్రంలో గల పుట్ట మీద నాగ దేవతలకు ఘనంగా క్షీరాభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా ఆయన కుటుంబ సభ్యులు, బంధుగణంతో కలిసి పసుపు,కుంకుమ తదితర పూజాద్రవ్యాలతో పుట్టను అలంకరించారు. ఆ తర్వాత



నాగ దేవతలకు పుట్ట మీద పళ్ళు,కాయలు,క్షీరాన్ని నైవేద్యంగా పెట్టిన మీదట పుష్పాలు, పాలు,చలిమిడి,చిమ్మిడి,తాటి గుంజెలతో ఎంపిటిసీ గొర్ల దుర్గ, గోవిందు, ముకుంద రాజుపేట సర్పంచ్ శ్రీను ,నక్కపల్లి లో కొలనాటి అప్పారావు, శివ తదితర కుటుంబీకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.నాగ దేవతలను సేవించిన తర్వాత తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఎమ్మెల్సీ కర్రి పద్మను కలిసిన "మెరుగు"

**నక్కపల్లి, ప్రభాతవార్త**




మత్స్యకారుల సమస్యల పైన వాటి పరిష్కార దిశగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ ఎమ్మెల్సీ కర్రి పద్మ ను పెద్ద తీనార్ల ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు శనివారం మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఆమెకి తెలియజేశారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పాయకరావుపేట నియోజకవర్గం తో పాటు నక్కపల్లి మండలంలోని మత్స్యకారుల సమస్యల పైన పూర్తిస్థాయిలో దృష్టి పెట్టారని, ఇప్పటికే మంత్రి కొల్లి రవీంద్ర తో చర్చించారని ఆమెకు తెలియజేశారు. శాసనమండలి లో మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టిలో తీసుకెళ్లేటట్టు కృషి చేయాలని ఎంపీటీసీ నాగేశ్వరరావు తోపాటు ఆ గ్రామానికి చెందిన మత్స్యకార నాయకులు కోరారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం
# పోస్టర్ను ఆవిష్కరించిన వైఎస్ఆర్సిపి నాయకులు

**ఎటపాక, ప్రభాతవార్త**



మండలంలోని తోటపల్లి గ్రామంలో శనివార. 17 మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా" ప్రజా ఉద్యమం " పోస్టర్ను ఎటపాక మండల వైఎస్ఆర్సిపి నాయకులు ఆవిష్కరించడం జరిగింది. ఈనెల 28వ తేదీన రంపచోడవరం నియోజకవర్గ కేంద్రంలో గౌరవ ఎంఎల్సి అనంతబాబు నియోజకవర్గ ఇన్చార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించే వైఎస్ఆర్సిపి "ప్రజా ఉద్యమం " కార్యక్రమానికి రంపచోడవరం నియోజకవర్గం పరిధిలో ఉన్నటువంటి వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో ఈ ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆకలి వెంకటరామారావు, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, గుండాల ఉపసర్పంచ్ తోట శశి కుమార్, మారాసు వెంకట సత్యనారాయణ, మాజీ సర్పంచ్ తేజ వత్ శుక్రు నాయక్, సుక్క అప్పల రెడ్డి , చిరంజీవి, ఆకుల దయాకర్, ధారా రమేష్ కాకాని సురేష్ ,ముత్తి బోయిన రాము, మోట వంశీ, కడియాల శేషగిరిరావు, పులుసు వేరయ్య, మారాసు నాగేశ్వరరావు, బోళ్ల సూరిబాబు, మాణికల బాలకృష్ణ, మేడిపల్లి శ్రీనివాసరావు, అల్లాడి పాపారావు, ఇనుముల శ్రీనివాసరావు, రాచకొండ నరసింహారావు, సంపతి రామారావు బాసిపోయిన రవి బైరు పెద్దబాబు బుద్ధ చిన్న కామేశ్వరరావు, జమ్మల సాయి, పులిపాటి ప్రసాద్ గజ్జల వెంకటరమణ, మేడిపల్లి చిన్న శీను ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు..

## భారీ వర్షాలు కారణంగా ఏజెన్సీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రంపచోడవరం, అక్టోబర్ 25: ప్రభాతవార్త**



రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కారణంగా ఏజెన్సీలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. శనివారం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిన కారణంగా రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అందుకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ తుపాను కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశమునందున వాగులు వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున వాగులు మారుమూల గ్రామాలకు చెందిన ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో వాగులు తగ్గేవరకు వాగులు దాటవద్దని ఆయన అన్నారు. ఈ భారీ వర్షాలు కారణంగా పర్యాటక ప్రాంతాలు వర్షాలు తగ్గేవరకు మైదాన ప్రాంతాల నుండి వచ్చే పర్యటకులు పర్యటక ప్రాంతాలకు రావద్దని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. ఐటీడీఏ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ఎక్కడైనా వరదల్లో బాధపడుతున్న వారు కంట్రోల్ రూమ్ నెంబర్ 08864242114కు సంప్రదించవచ్చని ఆయన అన్నారు.

## వందన వికాస కేంద్రాల్లో ద్వారా గిరిజనులకు చేయూత

**రంపచోడవరం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**




ఏజెన్సీలో వందన్ వికాస్ కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి ప్రాసెస్ చేసిన జీడిపప్పును వినియోగ దారులకు విక్రయించే విధంగా ప్రోత్సహించాలని రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. శనివారం రాత్రి స్థానిక యూనియన్ బ్యాంక్ సమీపంలోని మహిళా మార్టును ప్రాజెక్ట్ అధికారి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ రంపచోడవరం ఏజెన్సీలోని వందన్ వికాస కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన జీడిపిక్కలను ప్రాసెస్ చేసి సరసమైన ధరలకు అమ్మాలని మహిళా మార్ట్ ప్రతినిధులను ఆయన ఆదేశించారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన మహిళా మార్ట్ లో వివిధ రకాలైన నిత్యవసర వస్తువులు సరసమైన ధరలకు విక్రయించి మహిళా సంఘాలను ప్రోత్సహించాలని ఆయన అన్నారు. వివిధ రకాలైన నిత్యవసర వస్తువులు ఏయే ధరలకు అమ్ముచున్నది ఆయన ఆరా తీశారు.

## ఓ యువత మేలుకో, జీవితాన్ని నిలుపుకో

**రంపచోడవరం అక్టోబర్ 25 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు రంపచోడవరం డిఎస్పి జి. సాయి ప్రశాంత్ పర్యవేక్షణలో రంపచోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. సన్యాసినాయుడు ఆధ్వర్యంలో శనివారం రంపచోడవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న జూనియర్ కాలేజ్ విద్యార్థులకు గంజాయి, మత్తు పదార్థాలు వలన కలిగే అనర్ధాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం రంపచోడవరం జూనియర్ కాలేజ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ గా వెళ్లి మానవహారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాటులకు దూరంగా ఉండాలని, కష్టపడి చదివి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై రాజ్ కోటి, అడిషనల్ ఎస్ఐ భూషణం, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్, లెక్చరర్స్ విద్యార్థులు పాల్గొన్నారు



## విద్యార్థులకు తపాలా శాఖ ఇన్సూరెన్స్‌పై అవగాహన...!

**కొయ్యూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**




కంపెనీలు, ఆర్థిక రంగ సంస్థలు ఎలా పనిచేస్తాయన్న అంశాలపై విద్యార్థి దశనుండే అవగాహన ఉండాలని కొయ్యూరు తపాలాశాఖ అధికారి శ్యామ్ మహేష్ విద్యార్థులకు సూచించారు. ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలబాలుర 1లో 9 మరియు 10వ తరగతి విద్యార్థులకు తపాలా శాఖ విధుల గురించి వివరించారు. తపాలా కార్యాలయంలో జరుగుతున్న బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసులు, ఇన్సురెన్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆధార్, ఏటీఎం పై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## సాంకేతిక కారణాలతో
## పిఎం జన్మన్ గృహాలు బిల్లులు ప్రభుత్వం నిలుపుదల
### - గృహనిర్మాణ సంస్థ అల్లూరి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ బి.బాబు

**పాడేరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల భాగ స్వామ్యంతో అమలు జరుగుతున్న పథకం ప్రధాన జనజాతి న్యాయ మహాన్ అభియాన్ (పీ ఏం జన్మన్)పథకంలో 3480 లబ్ధిదారులకు సంబంధించి సాంకేతిక కారణం దృష్ట్యా గృహాలు మొదలు పెట్టడానికి సాధ్యపడటంలేదని గృహనిర్మాణ సంస్థ అల్లూరి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ బి.బాబు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సాంకేతిక సమస్య పరిష్కరించాలని అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ద్వారా లేఖ ద్వారా కేంద్ర ఆర్బుత్వానికి నివేదించడం జరిగిందనీ పీడి తెలిపారు.కేంద్ర ప్రభుత్వం సాంకేతిక సమస్య పరిష్కరించిన వెంటనే పైన పేర్కొన్న లబ్ధిదారులందరికీ గృహాలు మంజూరు కానున్నాయి.కావునా సాంకేతిక సమస్య ఉత్పన్నం అయినా లబ్ధిదారులు ఎట్టి పరిస్థితిలో ఆందోళన చెందనవసరం లేదని ప్రాజెక్టు. డైరెక్టర్ బాబు తెలియజేశారు.ప్రస్తుతం అమలు లో ఉన్న ప్రగతిలో ఉన్న లబ్ధిదారులు కూడా ఈ నెల8 వ తేదీ నుండి పరిపాలన సంబంధిత సాంకేతిక కారణం దృష్ట్యా ప్రభుత్వం బిల్లులు నిలుపుదల చేసి ఉందని ఈ సాంకేతిక లోపాలను లబ్ధిదారులు గమనించాలని పిడి బాబు విజ్ఞప్తి చేసారు.

## సమ్మె విరమించిన పీహెచ్‌సీ వైద్యులు
### - తుఫాన్ ప్రభావంతో అప్రమత్తంగా ఉండాలి

**పాడేరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



గత నెల 28 నుంచి పీహెచ్‌సీ (ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు) వైద్యులు ఆందోళన బాట పట్టి తదనుగుణంగా 3 నుండి నిరవధిక సమ్మెను చేపట్టిన వైద్యులతో మంత్రి సత్యకుమార్ చర్చలు జరిపిన వృత్తి సబంధ డిమాండ్ల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో నిరవధిక సమ్మెను విరమించడం జరిగిందని కావున అల్లూరి జిల్లా పరిధి వైద్యాధికారులు సోమవారం ఈనెల 27 వ తేదీ నుంచి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయానికి వచ్చి రిపోర్ట్ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం తుఫాన్ కారణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది అప్రమత్తం ఉండాలన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో మంతా తుఫాన్ ప్రభావం కారణంగా రాగల నాలుగు రోజులు సంభవించనున్న భారీ తుఫాను దృష్ట్యా రంపచోడవరం, చింతూరు, చింతపల్లి, పాడేరు, అరకు డివిజన్ల పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, రాబోయే 4 రోజులలో భారీ తుఫాను సంభవించే అవకాశం ఉన్నందున అల్లూరి జిల్లా పరిధి 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న వైద్యాధికారులు, సి.హెచ్.ఓ లు, ఆరోగ్య విస్తరణ అధికారులు మరియు ఆరోగ్య పర్య వేక్షకులు మరియు క్షేత్ర స్థాయి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ముందస్తు చర్యలుగా అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా ఫార్మసిస్ట్ లు చూసుకోవాలని అయన సూచించారు. కాన్పునకు సిద్ధంగా ఉన్న గర్భిణిలను సుఖ ప్రసవాల కోసం బర్త్ వెయిటింగ్ హాల్‌కి తక్షణమే తరలించాలని, గర్భిణి స్త్రీలు, బాలింతలు, శిశువులు, అత్యంతర ప్రమాదకర కేసులను గుర్తించి సురక్షిత ప్రదేశంలో బద్రంగా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలన్నారు. భారీ తుఫాను ప్రభావంతో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం అటవీ ప్రాంత రోడ్డు మార్గాల (పాడేరు, అరుకు, చింతపల్లి) లో చెట్లు పడే అవకాసమున్నందున రాత్రి సమయాలలో వాహనాల రాకపోకలను సాయింత్రం గం. 7:00 నుండి ఉదయం గం. 6:00 వరకు నిషేదించడం జరుగునని కావున వాహన దారులు గమనించాలని అయన సూచించారు. వాగులు, కాలువలు పొంగి ప్రవహించడం జరుగునని అత్యవసర పరిస్దితులలో తప్ప ఎవ్వరు ఇతర ప్రాంతాలకు కాలువలు, వాగులు దాటి ప్రయాణించకుండా కుటుంబ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పాము కాటు పరిస్దితులను ఎదుర్కొనేందుకు ఏ.ఎస్.వి. వ్యాక్సిన్ తగినంత నిల్వ ఉండేలా చూసుకోవాలని అన్నారు. అన్ని రకాల అత్యవసర పరిస్థితులకు సన్నద్ధంగా ఉండాలని మరియు క్రిటికల్ కేర్ రవాణా సేవలు కింద 108 అంబులెన్స్ మరియు ఐటిడిఎ అంబులెన్స్ ల సహాయాన్ని ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.నాయక్ సూచించారు.

## కంబిడి హరినాధ్ కుటుంబాన్ని పరమర్శించి,ధైర్యంగా ఉండాలని భరోసా
### - రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు,అక్టోబర్25, ప్రభాతవార్త**



హుకుంపేట మండలం గూడ పంచాయతీ గూడ గ్రామంలో యువకుడు కంబిడి హరినాధ్ హటత్మరణం పొందరని తెలుసుకున్న రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కంబిడి హరినాధ్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకోని రావాలని ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు అనంతరం సర్పంచ్ కంబిడి జ్ఞాప్రకాష్,కంబిడి సరోజ దేవి దంపతులు ద్విచక్రా వాహనంలో ప్రమాద వసతు పడిపోయారని తెలుసుకుని రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాజీ మంత్రి,టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ గూడ గ్రామంలో సర్పంచ్ నివాసనికి వెళ్లి పరామర్శించి యోగ క్షేమలు అడిగి తెలుసుకున్నారు గాయలను పరిశీలించి వైద్యుని సలహాలు తీసుకోవాలని ధైర్యంగా ఉండాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ భరోసా ఇచ్చారు జీసీసీ చైర్మన్ వెంట బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు,శోభకోట సర్పంచ్ పలాసి శశి భూషణం నాయుడు,మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం, ఎంపీటీసీ కొమ్మ రమ, పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి,గూడ వైస్ సర్పంచ్ రాంబాబు, వార్డు మెంబెర్ రాంబాబు క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్,టీడీపీ యువ నాయకులు మురళి సాగర్ తదితరులు పాల్గొన్నారు

## నాగదేవత చల్లని ఆశీస్సులు అందరిపై ఉండాలి
### - టిడిపి డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

**పాడేరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కేంద్రంలో నాగుల చవితి సందర్భంగా నాగదేవత ను పూజిస్తూ పుట్టలో పాలు పోసి, ప్రజలందరిపై నాగదేవత చల్లని ఆశీస్సులు ఉండాలని టిడిపి డివిజన్ నాయకులు దారేలా సర్పంచ్ పాంగి,పాండురంగ స్వామి కోరారు భగవంతుని శివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని శివుని ఆజ్ఞ లేనిదే చీమకుడ పుట్టదని పెద్దలు అంటారని, అలా భగవంతుని ఆశీస్సులు లేకుండా ఏమి జరగదని శివుని నాగదేవత చల్లని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని భగవంతుని మనస్ఫూర్తిగా కోరుతున్నానని ఈ సందర్భంగా పాండురంగ స్వామి అన్నారు ఈ కార్యక్రమంలో అన్నాజీ తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## రైతులే మార్గదర్శకులు

**ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రబంధకులు ఎం.శ్రావణ్ కుమార్ నాయుడు**

గరుగుబిల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త



గరుగుబిల్లి మండలంలోని తోటపల్లి జట్టు కార్యాలయం వద్ద ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ల శిక్షణా కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ మాస్టర్ ట్రైనర్ 10 మంది రైతులతో పంటల నమూనాలు వేయించాలనీ, ప్రతీ నెలకు 25వేల రూపాయలు ఆదాయం సుమారుగా సంపాదించాలే ప్రణాళికా బద్దంగా చేయాలన్నారు. రైతులే శాస్త్ర వేత్తలుగా తయారు అవ్వాలన్నారు. కార్యకర్తలు అన్నిరకాల పద్ధతులు పాటిస్తూ ఆ అనుభవంతో ఇతరులకు చెప్పాలన్నారు. పొలంలో ప్రాక్టీస్ చేస్తూ అధిక దిగుబడులు సాధిస్తేనే చెప్పినప్పుడు అర్హత కలిగి ఉంటుందని, తూచా తప్పకుండా అన్ని రకాల ప్రధాన పంటలో, అంతర పంటలుగా పలు రకాల పంటలు వేసుకుని 365రోజులు భూమిని కప్పి ఉంచే విధానం రైతులు పాటించేటట్లు ప్రతి ఫార్మర్ సైంటిస్ట్ ఆదర్శంగా ఉండాలని సూచించడం జరిగింది. ఎన్ఎఫ్ఏలు, యంగ్ ప్రొఫెషనల్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఘనంగా కంచమ్మ తల్లి జాతర

మెరకముడిదాం, అక్టోబర్ 25, ప్రభాతవార్త



మండలంలో కొండలావేరు గ్రామం ఇలవేల్పు అయినా కంచమ్మ తల్లి జాతర నాగుల చవితి నాడు ప్రతి ఏట ఘనంగా నిర్వహించడం జరిగింది. కొండపైన ఉన్న కంచమ్మ తల్లిను వేలాది మంది భక్తుల దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసరు ఇటువంటి ఆటంకాలు కలగకుండా పోలీసు వ్యవస్థతో చర్యలు చేపట్టారు. వేలాది మంది భక్తులకు అ సౌకర్యాలు కలగకుండా కమిటీ సభ్యులు తగు ఏర్పాట్లు చేశారు. అలాగే కొండపై త్రాగటానికి మంచినీరు ఏర్పాటు చేయడం వలన భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు..



శృంగవరపుకోట, అక్టోబర్ 25, ప్రభాతవార్త

నాగుల చవితి వేడుకలు మండల ప్రజలు శనివారం అత్యంత ఘనంగా జరుపుకున్నారు.తెల్లవారు 7.30గంటల ప్రాంతం నుంచి కుటుంబ సభ్యులతో పుట్ట వద్దకు చేరుకున్నారు. అనంతరం పుట్టను పువ్వులతో అలకరించి నాగేంద్రుడుకు ఇష్టమైన పాలు,గుడ్లు,సిమిడి,చలివిడి తదితర పదార్థాలను పుట్టలో వేసి ఘనంగా పూజలు నిర్వహించారు.ఇక రైతులు విషయానికొస్తే పుట్ట వద్ద పూజలు నిర్వహించి అక్కడే కుటుంభ సభ్యులతో వనభోజనాలు చేపట్టారు.అనంతరం పెద్ద ఎత్తున బాణా సంచి కాల్చారు.మొత్తం మీద నాగుల చవితి వేడుకలు ప్రజలు అత్యంత ఘనంగా నిర్వహించారు.

## మంత్ తుఫాన్ పై అప్రమత్తంగా ఉండండి..

బొబ్బిలి అక్టోబర్ 25 ప్రభాతవార్త





24 గంటల్లో మంత్ తుఫాన్ హెచ్చరికలు అందరూ గమనించి అప్రమత్తంగా ఉండాలని బొబ్బిలి మండల స్పెషల్ ఆఫీసర్ జి.మురళి నాథ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ లో శనివారం మండల సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి 28 29 తేదీల్లో మంత తుఫాన్ గురించి చర్చించారు తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన నియమాలు ఎంపీడీవో రవికుమార్‌తో వారు చెప్పెనుతో సమావేశమయ్యారు. సిబ్బందికి ఏ విధమైన సెల వులు ఉండవని చెప్పారు అందరూ అగర్బందీగా వచ్చి తుఫాన్ ఉన్న జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు

## ఘనంగా నాగుల చవితి వేడుకలు

నెల్లిమర్ల, అక్టోబర్ 25, ప్రభాతవార్త.



మండల కేంద్రం నెల్లిమర్లతో పాటు అన్ని గ్రామాల్లో ప్రజలు శనివారం నాగుల చవితి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయమే ఇంటిల్లపాది పూజ సామగ్రి తో పాటు పాలు, గుడ్లు, వడపప్పు, నువ్వు ముద్ద పట్టుకొని గ్రామాంతరాల్లోనే పొలాలు, తోటల్లో ఉన్న పాము పుట్టల వద్దకు చేరుకొని పుట్టల వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. నాగదేవతకు పూజలు చేశారు. ప్రజలందరూ పుట్టల కోసం పొలాలు, తోటలకు వెళ్లడంతో ఆయా ప్రాంతాలు భక్తులతో కళకళలాడాయి. ప్రధానంగా నెల్లిమర్ల ఫ్లైఓవర్ వంతెన సమీపంలో ఉన్న భూలోకమ్మ తల్లి పుట్ట వద్దకు నెల్లిమర్ల రామతీర్థం జంక్షన్, అలబాను వీధి, చంద్రబాబు నగర్ కాలనీ, డైట్ కాలనీ ప్రాంతాల ప్రజలు చేరుకొని నాగదేవతకు శాస్త్రోక్తంగా పూజలు చేశారు.

## బలిజిపేటకు డిగ్రీ కళాశాల మంజూరు : ఎమ్మెల్యే విజయ్ చంద్ర



బలిజిపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త

నియోజకవర్గంలో ఉన్నత విద్యకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర కళాశాల విద్యా డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తాను కలిసి బలిజిపేట మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు వినతిపత్రం అందజేశామన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో పీజీ కళా శాల మంజూరు చేయాలని ఉన్నతాధికా దృష్టికి తీసుకురడం జరిగిందన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఎస్విడి కళాశాలలో పీజీ తరగతులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో ఉన్నత విద్య అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు వివరించారు. వెనుకబడిన ప్రాంతంగా ఉన్న నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మారుమూల ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను దరి చేర్చడమే తన లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మండలంలో పలువురు డిగ్రీ కళాశాల రావడంపై హర్షం వ్యక్తం చేశారు.

## కొత్తవలసలో ఘనంగా జరుపుకున్న నందమ్మ ఊరేగింపు సంబరాలు

పాచిపెంట, అక్టోబర్ 25, ప్రభాతవార్త



కోటికి పెంట పంచాయతీ కొత్తవలస గ్రామంలో నందమ్మ సంబరాలు ఘనం గా జరుపుకున్నారు. ఈ గ్రామ ఆరాధ దైవమైన నందమ్మ ప్రతిమను గౌరీ పౌర్ణమి కి గ్రామంలో పెట్టి నాగుల చవితి రోజున నందమును ఊరేగించి నందమ్మ ప్రతిమను అనపకం చేయడం ఈ గ్రామస్తులు ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తుంది. ఈ పది రోజులు భక్తిశ్రద్ధలతో భక్తులు నందమూరి కొలుస్తూ వారి మొక్కులు తీర్చుకొని నాగుల చవితి రోజున గ్రామంలో ఊరేగించి నందమ్మకీ మహిళలు ఉపవాసాలతో పూజలు చేసి నందమ్మ ఆశీర్వాదం తీసుకుంటారు. గ్రామంలో సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేసి గ్రామస్తులందరూ ఊరేగింపులో పాల్గొన్నారు.

## హెల్త్ సైన్స్ కోర్సులకు అధిక ప్రాధాన్యత - ప్రొఫెసర్ మార్క్

నెల్లిమర్ల, అక్టోబర్ 25, ప్రభాతవార్త





రానున్న కాలంలో హెల్త్ సైన్స్ కోర్సులకు అధిక ప్రాధాన్యత ఉంటుందని ఆస్ట్రేలియా మోనాష్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ మార్క్ అన్నారు. శనివారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేధ ప్రభావం ఆరోగ్య రంగం పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి, డీన్ ప్రొఫెసర్ ఎం ఎల్ ఎన్ ఆచార్యులు, డీన్ విజయ్ బాబు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## జెడ్పీ చైర్మన్ దృష్టికి కొండపాలెం సమస్యలు



గరివిడి అక్టోబర్,25 ప్రభాతవార్త

కొండపాలెం(గరివిడి) మేజర్ పంచాయతీలో నెలకొన్న సమస్యలను జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు దృష్టికి స్థానిక నాయకులు తీసుకు వెళ్లారు. కొండ పాలెం ఎంపిటిసి ప్రతినిధి,గరివిడి మండల వైకాపా కార్యదర్శి బొంపల్లి వెంకట రావు ఆధ్వర్యంలో కొండపాలెంకి చెందిన నాయకులు, ప్రజా నీకం జెడ్పి చైర్మన్ మజ్జిని కలసి సమస్యలు వివరించారు. అలాగే రాబోయే పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థి ఎంపిక విషయాన్ని కూడా స్థానికులు చిన్న శ్రీను దృష్టికి తీసుకువెళ్లారు.సమస్యలు పరిష్కారానికి ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. కాగా చిన్న శ్రీనుని కలసిన వారిలో మాజీ డిసిసిబి డైరెక్టర్ శివుకు కాంతారావు,మాజీ కొండపాలెం ఉప సర్పంచ్ సాగి భాస్కరరాజు,వార్డు సభ్యులు వల్లే శ్రీను, మాజీ ఏ ఎంసి డైరెక్టర్ బుజ్జి, జమ్ము బంగారి,ప్రసాద్,ములగాపు సతీష్,మాజీ ఎంపిటిసి సంచాన వెంకట రమణ ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి...

గజపతినగరం, అక్టోబర్ 25 (ప్రభాతవార్త)



హిందువుల పవిత్ర పండగల్లో ఒకటైన నాగుల చవితి పర్వ దినాన్ని శనివారం మండలంలో ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపు కున్నారు. సాంప్రదాయ వస్త్రధారణతో కుటుంబ సమేతంగా పుట్టల వద్దకు వెళ్లి పూజలు జరిపారు. పుట్టలను అలంకరించి పుట్టలో పాలు, గుడ్లునూ ముద్దలు వేసి పూజలు చేశారు. పుట్ట వద్ద బాణాసంచా కాల్చారు. వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నర్సయ్య కుటుంబ సమేతంగా పుట్ట వద్ద నాగేంద్రునికి పూజలు జరిపారు.

## ఘనంగా నందేమ్మ సంబరాలు



దత్తిరాజేరు అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని నాగుల చవితి పర్వదిన సందర్భంగా అన్ని గ్రామాల్లో నాగుల చవితి పండగను ఘనంగా నిర్వహించారు శనివారం ఉదయం భక్తులు కుటుంబ సమేతంగా పుట్ట వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు పుట్టలో నాగదేవత కు పాలు గుడ్లు చిమిలిపుట్టలో వేశారు. నాగదేవత దీవెనలు ప్రజలందరిపై ఉండి చల్లగా చూడాలని భక్తులు కోరుకున్నారు పుట్ట వద్ద టపాసులు పేల్చి పండుగలా జరిపారు సాయంకాలం పురవీధుల్లో శివుడు గౌరమ్మ గంగమ్మ నందమ్మను ఊరేగించి పలు సంస్కృతి కార్యక్రమాలుద్వారా ఊరేగించి. రాత్రికి చెరువులో నిమజ్జనం చేయడం జరుగుతుందన్నారు.

## ప్రైవేటీకరణ వల్ల ఎస్సీ, ఎస్టీలు నష్టపోతారు.. జైహింద్ కుమార్ ఆవేదన



గజపతినగరం, అక్టోబర్ 25 (ప్రభాతవార్త)

రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటీకరణ చేయడం వలన రాష్ట్రం లోనీ ఎస్సీ,ఎస్టీలు తీవ్రంగా నష్టపోతారని జిల్లా వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షులు పీరుబండి జైహింద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక పార్టీ కార్యాల యంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రైవేటీకరణ ఆలోచనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. గూగుల్ డేటా సెంటర్ కోసం 22 వేల ఐదు వందల కోట్ల రూపాయలు సబ్సిడీ ప్రభుత్వము ఇవ్వడం వల్ల రాష్ట్రానికి కలిగే ప్రయోజనము ఏమిటని ప్రశ్నించారు 5000 కోట్ల రూపాయలు మంజూరు చేస్తే, రాష్ట్రంలోని ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి కావడం ద్వారా ఎస్సీ, ఎస్టీలకు బీసీలకు ఎంతో మేలు జరిగేది అన్నారు. తమ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ బాబు ఆదేశాల మేరకు ,ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా ఈనెల 25 నుంచి 30 తేదీ వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.

## రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో సారిపల్లి విద్యార్థుల ప్రతిభ

నెల్లిమర్ల, అక్టోబర్ 25, ప్రభాతవార్త



విజయవాడలో జరిగిన 'కళా ఉత్సవ్ 2025' పోటీల్లో మండలం లోని సారిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థుల బృందం అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించింది. గ్రూప్ ఇన్స్ట్రుమెం టల్ మ్యూజిక్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించి భువనేశ్వర్‌లో త్వరలో జరగనున్న జాతీయస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల బృందం తాలాడ యువరాజు, బి.తేజ, ఎం.దుర్గాప్రసాద్, సిహెచ్. అజిత్ తదితరుల ను విద్యాశాఖ అధికారి యు.మాణిక్యం నాయుడు అభినందించారు. వారిని ప్రోత్సహించిన స్కూల్ కమిటీ చైర్మన్ సారిపల్లి వెంకట్రావును, ప్రధానోపాధ్యాయిని పద్మాదేవిని, గైడ్ టీచర్స్ శ్రీనివాసరావు, రవిలను డీఈఓ మాణిక్యం నాయుడు, గ్రామ పెద్దలు ప్రశంసించారు.

## ఘనంగా గైరమ్మ సంబరాలు



గజపతినగరం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

నాగుల చవితి పర్వదినం సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించే గైరమ్మ సంబరాలు శనివారం మండలంలో ఘనంగా జరిగాయి. స్థానిక ఎగువ వీధిలోనీ మేదర వీధిలో కొలువై ఉన్న శివపార్వతులు, నందమ్మ విగ్రహాలను పులి వేషాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాల నడుమ ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఏడాది ఈ సంబరాలు రుంకాన భాస్కర్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ ఉత్సవాలను చూసేందుకు మండలంలోని ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. స్థానిక మేదర వీధి నుంచి ప్రారంభమైన ఊరేగింపు సిమెంటు రోడ్డు, పొట్ట వారి వీధి, దిగువ వీధి, కుమ్మర వీధి, బూర్లి వీధి గుండా సాగింది. ఊరేగింపు అనంతరం శివపార్వతులు, నందమ్మ విగ్రహాల అనుపోత్సవ కార్యక్రమం చేపట్టారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## అత్యున్నత విద్యాబోధనే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

నెల్లిమర్ల, అక్టోబరు 24 , ప్రభాతవార్త



రాష్ట్రంలోని విద్యార్థులందరికీ అత్యున్నత విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. వేణుగోపాల పురం ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ (డైట్)లో రూ.745.68 లక్షలతో నిర్మించనున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ భవన సముదాయానికి మంత్రి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. దీనిలో అత్యున్నత విద్యాశిక్షణను అందించేందుకు గాను భారీ ఆడిటోరియం, సెమినార్ హాల్, లైబ్రరీ, అదనపు తరగతి గదులు, హాస్టల్ భవనాలను నిర్మించనున్నారు. అదేవిధంగా ఇక్కడ రూ.65.25 లక్షలతో నిర్మించిన నాలుగు తరగతి గదులను, రూ.61.10 లక్షలతో నిర్మించిన ప్రహరీగోడను మంత్రి ప్రారంభించారు. మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యారంగంలో ఎన్నో విప్లవాత్మక సంస్కరణలకు తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చెప్పారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గురువులకు అత్యున్నత శిక్షణ ఇవ్వడానికి, ఆధునిక బోధనా పద్దతులను నేర్పించడానికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విజయనగరం శాసన సభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు, ఏఎంసి ఛైర్మన్ కర్రోతు వెంకట నరసింగ రావు, టిడిపి నాయకుడు ఐవీపీ రాజు, డిఈఓ యు.మాణిక్యం నాయుడు, సమగ్ర శిక్ష ఏపిసి డా.ఏ. రామారావు, డైట్ ప్రిన్సిపల్ డా.కె.రామకృష్ణారావు, పలువురు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఎలాంటి ప్రాణ నష్టం జరక్కూడదు..

**మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళద్దు.. ప్రజలు సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలి... అధికారులకు కలెక్టర్ రాంసుందర్ రెడ్డి ఆదేశం**

విజయనగరం, అక్టోబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి



వచ్చే కొన్ని రోజుల్లో మోంత తుఫాను కాకినాడ, విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉన్న నేపథ్యంలో దాని ప్రభావంతో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని, అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయి అప్రమత్తతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. శనివారం రెండు విడతలుగా నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లలో కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, తుఫాను తాకిడి తీరప్రాంత జిల్లాల్లో ఉండే అవకాశం ఉందన్న సమాచారం మేరకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని అన్నారు. కలెక్టర్ కొన్ని సూచనలుజారీ చేసారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ శాఖలు మానవ నష్టం జరగకుండాఅన్నీ ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఇరిగేషన్ శాఖ వర్షాల అంచనాలను బట్టి కాల్వల్లో ప్రవాహం, రిజర్వాయర్ల నిల్వ స్థాయిలను పర్యవేక్షించాలని, వ్యవసాయ శాఖ రైతులకు పంట పరిరక్షణ కు సంబందించిన హెచ్చరికలు చేసి జాగ్రత్త చర్యలు సూచించాలని పేర్కొన్నారు. పౌర సరఫరాల శాఖ అవసరమైన బియ్యం, నిత్యావసరాలు, పెట్రోల్, డీజిల్ నిల్వలను తగిన చోట్ల సిద్ధంగా ఉంచాలని, ఆర్‌డబ్ల్యుఎస్, మున్సిపాలిటీ శాఖలు తాగునీటి ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఏపీఈపిడీసీఎల్ శాఖ విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా హైఅలర్ట్‌లో ఉండాలని, కలెక్టర్ కార్యాలయం, ఆర్డిఓ, మున్సిపాలిటీలు, తహసీల్దార్ కార్యాలయాలు, విద్యుత్, అగ్నిమాపక శాఖల్లో 24/7 కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఫైర్ డిపార్ట్‌మెంట్, పోలీస్ శాఖలు అప్రమత్తంగా ఉండి సమన్వయం చేసుకోవాలని, ఆరోగ్య శాఖ వైద్యసేవలను 24 గంటలు అందుబాటులో ఉంచాలని, ఏ అధికారి అయినా అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయం వదిలి వెళ్ళ కూడదని కలెక్టర్ విస్పష్టంగా హెచ్చరించారు. జిల్లా యంత్రాంగం ప్రజల భద్రతను ప్రధాన లక్ష్యంగా తీసుకుని పూర్తి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులు రద్దు చేసినట్లు కలెక్టర్ ప్రకటించారు.

## జిందాల్ సంస్థపై ఎందుకంత ప్రేమ..నిర్వాసితులు ఆరోపణ..

శృంగవరపుకోట,అక్టోబర్25,ప్రభాతవార్త



జిందాల్ సంస్థపై ప్రభుత్వం ఎందుకంత ప్రేమ చూపిస్తుందో అర్థం కావడం లేదని నిర్వాసితులు ఆరోపించారు. మండలంలోని బొడ్డవరలో జిందాల్ నిర్వాసితులు చేపడుతున్న నిరసన, నిరాహారదీక్షలు శనివారంతో 127వ రోజుకు చేరుకుంది. నిర్వాసితులు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని గత నాలుగు నెలలుగా నిరసనలు వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవలేదని ఆరోపించారు. ఎంతసేపు ప్రభుత్వం జిందాల్ సంస్థకు వత్తాసు పలుకుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా మాసమస్యలు పట్టించుకోలేదని అందరూ జిందాల్ సంస్థకు సహకరించడం తగదన్నారు.జీఓ నెంబర్14ను వెంటనే రద్దు చేయాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు.

## 28న నిరసన ర్యాలీకి కార్మిక వర్గం తరలి రావాలి

**వైసిపి కార్మిక విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మణరావు**

నెల్లిమర్ల, అక్టోబర్ 25, ప్రభాతవార్త



వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా తలపెట్టిన కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ ఈనెల 28వ తారీఖున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిరసన ర్యాలీలు, కోటి సంతకాల ఉద్యమంలో పాల్గొనాలని వైఎస్సార్సీపీ కార్మిక విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ధవళ లక్ష్మణరావు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. నెల్లిమర్లలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైయస్ఆర్ టియుసి బ్యానర్స్ ద్వారా వినూత్నమైన కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్మిక వర్గం కృషి చేయాలని, ఒక పద్ధతి ప్రకారంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. పేదలకు తీవ్ర నష్టం చేసే కూటమి ప్రభుత్వ దురాలోచన ను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని లక్ష్మణరావు సూచించారు. వైసిపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా, వైసీపీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు గౌతమ్ రెడ్డి సూచనల మేరకు వైసిపి 28న తలపెట్టిన నిరసన ర్యాలీ, అధికారులకు వినతి పత్రాల అందజేత కార్యక్రమాలను విజయవంతం లక్ష్మణరావు కోరారు. కోటి సంతకాల ఉద్యమంలో ప్రతి ఒక్క ట్రేడ్ యూనియన్ కార్యకర్త పాలుపంచుకోవాలని లక్ష్మణరావు సూచించారు.

## పేలుళ్ల బాధితులకు 9.75 లక్షల ఆర్థిక సాయం..ఫలించిన ఎమ్మెల్యే ప్రయత్నం

పార్వతీపురం, అక్టోబర్25, ప్రభాతవార్త

పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పార్శిల్ కౌంటర్ వద్ద ఈనెల 19న దీపావళి సామగ్రి పేలుడు చోటు చేసుకున్న విషయం తెలిసిందే.ఈ దుర్ఘటనలో గాయపడి, వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అండగా నిలిచారు. శుక్రవారం ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ను కలిసి, రాష్ట్ర రవాణా శాఖామంత్రి ఎం.రామ్ ప్రసాద్ రెడ్డికి ఫోన్ ద్వారా ఆర్థిక సహాయానికి చేసిన ప్రయత్నం ఫలించి ఎమ్మెల్యే మాట్లాడిన గంటల వ్యాధిలోని ప్రభుత్వం రూ.9.75 లక్షలు విడుదల విడుదల చేసింది దీనిపై స్పందించిన ఎమ్మెల్యే, మంత్రి, ఆర్టీసీ ఎండీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బాధితులకు న్యాయం చేస్తామని, కూటమి ప్రభుత్వంలో ప్రతి పేదవాడికీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇందులో విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఎస్.రవి (డ్రైవర్)కి-రూ.50 వేలు, కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న రెడ్డి రమేష్ (హమాలీ)రూ.5 లక్షలు, విజయనగరం కాస్వి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కె రమేష్ (టాటా మ్యాక్సీ)-4 లక్షలు, పార్వతీపురం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బి. సుందరరావు (రిక్షా కార్మికుడు) - రూ.25 వేలు మంజూరయ్యాయి.

## కుటుంబ సభ్యులతో నాగేంద్రుడి పుట్టకు పూజలు : మంత్రి

సాలూరు అక్టోబర్25 ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో నాగులు చవితి పండగ రాష్ట్ర మంత్రి కుటుంబ సభ్యులతో ఎంతో వేడుకగా జరుపుకున్నారు. శనివారం ఉదయం మంత్రి సంధ్యారాణి కుటుంబ సభ్యులు అలాగే సహచరులతో కలసి పుట్టదగ్గరకు చేరుకొని పూజలు నిర్వహించారు. అందులో భాగంగా మంత్రి చేతులు మీదుగా పసుపు కుంకుమ ఇంకా పూలతో నాగదేవత పుట్టను అలంకరించారు. అనంతరం ఆ దేవునికి ఇష్టమైన పాలు,గుడ్లు,సిమిడి,చలివిడి ఉండలుగా చేసి మంత్రి సంధ్యారాణి దంపతులు ఇంకా కుమార్తె పుట్టలో వేసి భక్తితో పూజలు నిర్వహించారు. నాగులచవితి పండుగ అందరూ ఆనందంగా జరుపుకోవాలని అలాగే రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ నాగేంద్రుడిని కోరుకున్నానని మంత్రి సంధ్యారాణి తెలియజేసారు.

## విద్యార్థి మృత దేహంతో పాఠశాల వద్ద ఆదివాసీలు ఆందోళన

### ఐటీడీఏ పీవో చొరవతో సద్దుమణిగిన వివాదం



*సీతంపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త*

హడ్డుబంగి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధాన గేటు వద్ద విద్యార్థి మృతదేహంతో ఆదివాసీలు ఆందోళనకు దిగారు. హడ్డుబంగి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థి మండంగి కవిత అనారోగ్యంతో బాధపడుతూ విశాఖపట్నం కెజిహెచ్‌లో శుక్రవారం మృతి చెందింది. విద్యార్థి మృతి జీర్ణించుకోలేని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాస్టల్ వద్దకు విద్యార్థి మృత దేహంతో డొంబెంగివలస గ్రామం నుంచి శనివారం ఉదయం చేరుకున్నారు. విద్యార్థిని మృతికి పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణమని నిరసిస్తూ ఆదివాసీలు మృతదేహంతో పాఠశాల ప్రధాన గేటు వద్ద ఆందోళనకు దిగారు. పెద్ద సంఖ్యలో ఆదివాసీలు పాఠశాలకు మృతదేహంతో చేరడంతో పరిస్థితి విషమించింది. ఈ విషయం తెలుసుకున్న ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూపర్ స్వప్న జగన్నాథ్, డిడి అన్నదొర పాఠశాలకు చేరుకున్నారు. విద్యార్థి మృతికి సంబంధించి అన్ని విధాల వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందించడం జరిగిందని ఈ సంఘటన బాధాకరమని పిఓ ఆదివాసీలకు స్పష్టం చేశారు. యాజమాన్యం తప్పు ఏమీ లేదని వేడుకున్నారు. దీంతో ఆదివాసీలు మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని ఆదివాసీలు పట్టుబట్టారు. ఆదివాసి కుటుంబాలతో పిఓ చర్చలు జరిపి లక్ష రూపాయలు నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ఉపాధి అవకాశం కల్పించడం పాఠశాలలో హెల్త్ వాలంటీర్ నియామకం చేయడం జరుగుతుందని పిఓ హామీ ఇచ్చారు. దీన్ని అంగీకరించిన ఆదివాసీలు ఆందోళన విరమించి విద్యార్థి అంత్యక్రియలకు అంగీకారం తెలిపారు. ఇదిలా ఉండగా మన్యం జిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యులు తిరుపతిరావు, దారపాడు సర్పంచ్ జీలకర్ర సుందరమ్మ, పత్రిక కుమార్ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వాలంటీర్లు నియామకం లేకపోవడం విద్యార్థులు ఆరోగ్యం పట్ల పూర్తి స్థాయి దృష్టి సారించకపోవడం వలన విద్యార్థులు తరచు మృత్యువాత పడుతున్నారని ఇప్పటి వరకు మన్యం జిల్లాలో ఆరుగురు గిరిజన విద్యార్థులు అనారోగ్యంతో మృతి చెందారని ఆరోపించారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొదటి సంతకం ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వర్కర్లు నియమిస్తామని హామీ ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు అమలు కాలేదని మంత్రి కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మృతుని కుటుంబానికి 50 లక్షల రూపాయలు నష్టపరిహారం కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెద్ద ఎత్తున హాస్టల్ వద్దకు ఆదివాసీలు చేరుకోవడంతో బత్తిలి సీతంపేట పాలకొండ ఎస్సైలు అమ్మన్నారావు, అప్పారావు, ప్రయోగమూర్తి పాలకొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ప్రసాదరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హడ్డుబంగి ఆశ్రమ పాఠశాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వివిధ పోటీలలో విజేతలు వీరే



**సంతబొమ్మాళి, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం మరియు క్విజ్ పోటీలలో పలువురు విద్యార్థినిలు విజేతలుగా నిలిచారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీలలో జి.శృతి, బి.మమత, ఎన్.నాగేశ్వరి లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఇక్కడ ఎంపికైన విద్యార్థినిలు నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు చిన్న వాడు అర్జునుడు, చందనరావు, సూరిబాబు, శంకర్రావు, సూర్యనారాయణ, సాంబమూర్తి పాల్గొన్నారు.

## చదివే వాళ్లే భవిష్యత్తుకు ఆనవాళ్లు



**కంచిలి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**

విద్యార్థి దశలో క్రమశిక్షణ, సమయ పాలన, సంకల్ప వైఖరితో చదివే వాళ్ళే భవిషత్తుకు ఆనవాళ్లుగా మిగులుతారని, ఎట్టి పరిస్థితుల్లో చదువును నిర్లక్ష్యం చేయకుండా క్రమబద్ధంగా చదువుకొని, సకల సద్గుణ శోభితులై రాణించాలని ప్రముఖ మనోవికాస నిపుణులు మరియు జాగృతి స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాంబుడ్డి గణపతి విద్యార్దులకు ఉద్బోధించారు. శనివారం కంచిలి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ సంక్షేమ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దుర్గాప్రసాద్ పాడి అధ్యక్షతన జరిగిన మనోవికాస తరగతులల్లో ముఖ్యంగా పదవ తరగతి విద్యార్దుల నుద్దేశించి రాంబుడ్డి గణపతి మాట్లాడుతూ జీవితంలో సుఖ దుఃఖాలు వెలుతురు, చీకటిలా వచ్చి పోతుంటాయని, సమస్యలకు భయపడి పారిపోకుండా నిర్మల చిత్తంతో, సృజనాత్మకత ఆలోచనలతో ఎదురొడ్డి విజయ తీరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంనకు హాజరైన గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాస్టర్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్దులు గణితంలో నూటికి నూరు మార్కులు ఎలా సాధించవచ్చునో, గణితంలో మెలుకువలు విద్యార్దులకు సూక్ష్మంగా వివరించారు. ఈ సందర్భంగా మనోవికాస నిపుణులు రాంబుడ్డి గణపతికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది గోపి, దాసరి తిరుపతిరావు, చైతన్య, సహదేవ్ గౌడ్, విజయకుమార్, సిగ్గుయాని ప్రధాన్, జగన్నాథం, మల్లేష్, రామ శంకర్, సరసపాడి, అశోక్ సవర, మరియు విద్యార్దులు పాల్గొన్నారు.

## వాడవాడల నాగేంద్రునికి పూజలు



**కోటబొమ్మాళి, అక్టోబర్ 25 ప్రభాతవార్త :**

నాగులచవితి సందర్భంగా శనివారం వాడవాడల నాగేంద్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలం నిమ్మాడ తన స్వగ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, తన సతీమణి, మాజీ సర్పంచ్ కింజరాపు విజయమాధవి కుమారులతో కలిసి పుట్టలో పాలు పోసి నాగేంద్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలనాటి ఆచార వ్యవహారాలు అంతరించిపోతుండడం వల్లనే మనుషుల మధ్య సత్సంబంధాలు దూరమవుతున్నాయని ఇటువంటి పండగల సమయాలలోనైనా ఎక్కడ ఉన్నవారైనా స్వగ్రామానికి వచ్చి అందరితో సంతోషాలను పంచుకోవాలని హితవు పలికారు. మండలం వ్యాప్తంగా నాగులచవితి పూజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణ, నగర వాసులు సమీపంలోని తమ స్వగ్రామాలకు తరలివెళ్ళి, నాగేంద్రునికి ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబసభ్యులతో కలిసి, గ్రామీణ ప్రాంతాలలోనే సంతోషాల నడుమ జరుపుకున్నారు. నాగేంద్రుడు పుట్టలో పాలుపోసి, కోడిగుడ్లు, వడపప్పు, నువ్వు, తెలగపిండితో చేసిన ప్రసాదాలు సమర్పించారు. మొక్కు ప్రకారం కొందరు నాగేంద్రుడికి ప్రత్యేక వంటకాలు, వస్త్రాలు సమర్పించుకున్నారు. ఆయనతోపాటు మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ ఒఎస్డి కింజరాపు ప్రభాకర్, నిమ్మాడ సర్పంచ్ కింజరాపు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా నాగుల చవితి వేడుకలు



**వీరఘట్టం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**

మండలంలో నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించు కొని శనివారం ప్రజలు ఎంతో భక్తి భావాలతో ఘనంగా వేడుకల్ని జరుపుకున్నారు. కార్తీక మాసంలో వచ్చే నాగుల చవితి రోజున భక్తులు ఎంతో నిష్ఠగా పుట్టల వద్దకు వెళ్లి పాలు, నువ్వుల ముద్ద, గుడ్లు, అరటిపండు వంటి మొక్కుబడులున్న వస్తువులను పుట్టలో వేయటం ఆనవాయితీ. శనివారం తమ పొలాల్లో ఉన్న పుట్టల వద్దకు, అలాగే అందుబాటులో ఉన్న పుట్టల వద్దకు వెళ్లి మొక్కులు తీర్చుకొని అన్ని విధాల తమ కుటుంబాన్ని ఆశీర్వదించాలని ప్రార్థనలు గావించారు. గ్రామాల్లో నాగుల చవితి రోజున పెద్ద పండుగ వాతావరణమే కనిపిస్తుంది. ఇంటిల్లిపాది పుట్టల వద్దకు వెళ్లి తమను చల్లగా చూడాలని దీవించాలని నాగేంద్రుని వేడుకుంటూ పెద్ద ఎత్తున పూజలు చేశారు.

## నాగుల చవితికి నాగేంద్ర నీకు పొట్టనిండా పాలు పోసాము తండ్రి



**సరుబుజ్జిలి, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

మండలంలో అన్ని గ్రామాల్లో సనాతన ధర్మ సాంప్రదాయ పదంగా కార్తీక మాసంలో నాగుల చవితి శనివారం నాగేంద్రుని పుట్టలో పాలు పోసి వేడుకలు జరిపారు. తెల్లవారు జామున లేచి తలంటి స్నానాలు చేసి, కొత్త బట్టలు వేసుకుని సకుటుంబ సమేతంగా పాలు, గుడ్లు, పువ్వులు, నైవేద్యాలు, పటాకుని పుట్ట వద్దకు పోయి పుట్టలో నాగేంద్రునికి పాలు పోస్తూ 'ఓం శ్రీ నాగదేవతాయ నమః' నాగుల చవితికి నాగేంద్ర నీకు పొట్టనిండా పాలు పోసాము తండ్రి అని మొక్కుకుంటూ, నాగేంద్ర అన్నివేలా మేము మా పిల్ల పాపలు పంట పొలాల్లోనూ పొదలలో గుట్టలలో వాగులలో తిరుగుతుంటారు. అందులకు మీకు కనబడినా, మిమ్మల్ని మేము చూడక తాకిన మా మీద కసి చేరా ఎప్పుడైనా కాటేయ్యవద్దని బాణసంచాను కాలుస్తూ మొక్కుకున్నారు. నాగుల చవితి రోజు తయారు చేసే నువ్వుల ప్రసాదం శనగపిండి ప్రసాదం అందరూ బహు ఇష్టపడతారు.

## కోరిన కోర్కెలు నెరవేర్చిన నందెన్న



**జలుమూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**

మండలంలోని రామకృష్ణాపురంలో నందెన్న ఉత్సవాలు ఘనంగా జరిపారు. ఎన్నో సంవత్సరాల నుండి ఆనవాయితీగా ఆ గ్రామస్తులు నందెన్నను తెచ్చి పూజలు చేసి పగటివేషాల వేషాలతో పాటు రాత్రివేళ కూడా వేషాలు వేసారు. ఈ సంవత్సరం బూరి బాలకృష్ణ దంపతులు నందెన్నను తెచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో ఇది ఎంతో ఖర్చుతో కూడిన పని అయినప్పటికీ కూడా ఆచార సాంప్రదాయాలను పాటిస్తున్నారు గ్రామస్తులు. వివర రోజాలా నందెన్నను ఊరేగింపు దిశగా మేళ తాళాలతో ఊరేగించి కోయరాజులు తాటేరాజుగా ఎన్నో సంవత్సరాల నుండి ఆనవాయితీగా రేగాను జగన్నాథం ఈ వేషమును వేసేవారు, అతని కుమారుడు రేగాన రాంబాబుతో పాటు ఇసాయిలుగా సీపాన సూర్యనారాయణ, సవలాపురపు ధర్మ స్వామి, కలివల రాంబాబు, ముత్యాల నుండి వేషాలు ఈ కుటుంబాలు తప్ప వేరేవరూ వేయరని పలువురు గ్రామస్తులు అంటున్నారు. ఈ వేషం ఎంతో ఖర్చుతో కూడిన పని అవుతున్నా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి రేగన శ్యాంసుందర్, ఎంపీటీసీ ప్రతినిధి ఆదిబాబు, గోవిందరావు, గ్రామస్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిరసన ర్యాలీ విజయవంతం చేయండి

### యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పిలుపు



**నరసన్నపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**

నరసన్నపేట వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో ఈ నెల 28వ తేదీన నరసన్నపేట పట్టణంలో నిర్వహించనున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ పేదవారి కోసం వైఎస్ జగన్ 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుడితే వాటిని ప్రైవేటీకరణ చేసి సొమ్ము చేసుకోవాలనుకోవడం దారుణమని అన్నారు. చంద్రబాబు తన రాజకీయ జీవితంలో పేదల కోసం ఆలోచన చేసిన సందర్భం ఒక్కటి కూడా లేదని గుర్తు చేశారు. తన తాబేదారులకు మెడికల్ కాలేజీలు అప్పగించి జేబులు నింపుకోవాలనే ఆలోచన పక్కన పెట్టాలని హితువు పలికారు. కోటి సంతకాల సేకరణలో ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని పేర్కొన్నారు. ఒక పెద్ద ఉద్యమంలా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టామని పేర్కొన్నారు. ప్రైవేటీకరణ ఆగే వరకు పోరాడుతామని తెలిపారు. చంద్రబాబు వైఫల్యాన్ని అందరికీ తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఎంపీపీలు, జెడ్పీటీసీలు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మండలాల అనుబంధ విభాగాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో కూడా ప్రథమస్థానంలో నిలవాలి



**కంచిలి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**

రాష్ట్రస్థాయి కళా ఉత్సవాల్లో శుక్రవారం విజయవాడలో జరిగిన పోటీలలో ఏ గ్రేడ్ కళాకారులు, ఆముదాల వలసకు చెందిన బ్రహ్మశ్రీ మావుదూరు సూర్యప్రసాద్ శర్మ ఆశీస్సులతో శ్రీ మహతి సాంస్కృతిక కళాసేవా సంస్థ ప్రచార కార్యదర్శి, ప్రముఖ మృదంగ విద్వాంసుడు జాతీయ స్థాయిలో మృదంగ ప్రదర్శనలు చేస్తూ మన ప్రాంతానికి వన్నెతెచ్చిన చలపరాయి వినోద్ కుమార్ శిష్యుడు జాడుపూడికి చెందిన బోయిరిశెట్టి మోహన్‌రావు కుమారుడు బోయిరిశెట్టి గౌతం రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థాయిలో నిలిచి జాతీయస్థాయిలో ఎంపికైనందుకు గురువు చలపరాయి వినోద్ కుమార్‌ని శ్రీ మహతి సాంస్కృతిక కళాసేవా సంస్థ ఆధ్వర్యంలో శుభాభినందనలు తెలియజేస్తూ జాతీయస్థాయిలో కూడా ప్రథమ బహుమతి సాధించి మన ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని కోరుతున్నట్లు జాడపూడి మాజీ సర్పంచ్ పిలక చిన్న బాబు తెలిపారు.

## 26న టెక్కలిలో డివిజన్ మాజీ సైనికుల సమావేశం



**టెక్కలి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**

ఈ నెల 26న టెక్కలిలోని ఎన్టీఆర్ కాలనీలో ఉన్న మాజీ సైనికుల కార్యాలయంలో ఉదయం 9:30 గంటలకు టెక్కలి డివిజన్ మాజీ సైనికుల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు టెక్కలి డివిజన్ మాజీ సైనికుల సంఘ అధ్యక్షులు నంబాల గోవిందరావు తెలిపారు. ఈ మేరకు టెక్కలిలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి మాజీ సైనికులతో పాటు ఫ్యామిలీ పెన్షన్ తీసుకుంటున్న వితంతువులు అందరూ తప్పనిసరిగా హాజరై తమ సమస్యలు, సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు ఎన్.జి. పట్నాయక్, సత్తారు నారాయణరావు ఉన్నారు.

## జలజీవన్ మిషన్‌పై సమీక్షసమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గౌతు శిరీష



**శ్రీకాకుళం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**

శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జలజీవన్ మిషన్‌పై నియోజకవర్గ ఎమ్మెల్యే గౌతు శిరీష ఆధ్వర్యంలో అధికారులు మరియు నాయకులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా జలజీవన్ మిషన్‌కు వచ్చిన నూతన ఎస్ఈ అధికారి శంకర్‌బాబు ఎమ్మెల్యేను గౌరవంగా కలిసి పూల బొకేను అందించారు. అనంతరం జలజీవన్ మిషన్‌లో మూడు మండలాల్లో జరుగుతున్న పనులపై సమీక్షించారు. ఇంకా ట్యాంకులు కోసం కొన్ని గ్రామాల్లో స్థలాలు లేవని తెలిపారు. అయితే స్థానిక ఎమ్మార్వోతో కోఆర్డినేట్ చేసుకొని ఆయా గ్రామాల్లో ట్యాంకుల కోసం సర్వే చేయాలని ఆదేశించారు. ఇప్పుడు జరుగుతున్న పనులు త్వరగా పూర్తిచేసి ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే విధంగా త్వరగా పనులు చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు డీఈసూర్యనారాయణ, జేఈ సతీష్, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, పీరుకట్ల విఠల్, గాలి కృష్ణారావు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పని చేసే చోట వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**

పని చేసే చోట లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని జూనియర్ సివిల్ జడ్జి పి.ఫరీష్‌కుమార్ అన్నారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పని చేసే చోట సమస్యలు ఎదుర్కొంటున్న వారి పట్ల చట్టం అమలులో ఉందని వివరించారు. ఫోక్సో చట్టం గురించి వివరించారు. తెలియని వ్యక్తులు అసభ్యకరంగా మాట్లాడితే అధికారులకు గాని, తల్లిదండ్రులకుగాని తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటరావు, సీఐ చిన్నంనాయుడు, న్యాయవాదులు సోమశేఖర్‌రెడ్డి, ఉలాల భారతిదివ్య, ప్రేమలత, దక్కత కృష్ణమూర్తిరెడ్డి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**కోటబొమ్మాళి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**

మహిళల కోసం రూపొందించబడిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు లఖినేని శ్రీనివాస్ అన్నారు. స్థానిక జూనియర్ సివిల్ కోర్డు జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షులు ఎం.రోషిణి ఆదేశాలు మేరకు శనివారం స్థానిక కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు, మహిళలకు సంబంధించిన చట్టాలపై ఆయన అవగాహన కల్పించారు. ర్యాగింగ్‌కు పాల్పడిన, ప్రోత్సహించిన అలాంటి వారికి రెండేళ్ల జైలుశిక్షతో పాటు రూ.10వేలు జరిమానా విధించటం జరుగుతుందని అమె తెలిపారు. లైగింక వేధింపులు, మహిళల యొక్క అపహరణ, మానవ అక్రమ రవాణా చేస్తే కఠిన శిక్షలు ఉన్నాయని అమె విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది వి.అప్పలనాయుడు, పాఠశాల ప్రిన్సిపాల్ కె.లక్ష్మిప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అడ్డుకట్ట వేసేందుకు థర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ

### మరో కోణంలో క్రెడిట్ దక్కలేదని ప్రతిపక్షం.. పరిశ్రమల రూపకల్పనతోనే అభివృద్ధికి నాంది



**సరుబుజ్జిలి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**

థర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ వాభాయోగి శుక్రవారం పవర్ ప్లాంట్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఇచ్చిన ప్రకటనను ఖండిస్తూ జిల్లా డీసీసీబీ చైర్మన్, స్థానిక సీనియర్ టీడీపీ నాయుకులు శివ్వాల సూర్యనారాయణ శనివారం సరుబుజ్జిలి మండల కేంద్రంలో పాత్రికేయులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ మీ మనుగడ కోసం చౌకబారు విమర్శలు చేస్తూ, ప్రజా అభివృద్ధి వ్యతిరేక కార్యక్రమాలు చేయటం వలన అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. కేంద్రప్రభుత్వ ఆదేశాలు మేరకు పవర్ ప్లాంట్ ఎంతవరకు ఈ ప్రదేశంలో అనుకూలం అనే విషయాలపై సర్వే జరుగుతుందని, ప్రభుత్వ ఆస్తులు మొదటగా నిర్ధారణ జరిగాక, పర్యావరణ కలుషితం లేని ఈ కొత్త టెక్నాలజీ థర్మల్ ప్లాంట్ నిర్మాణ అనుకూలతలపై అవగాహన కల్పించి, స్థానిక ప్రభుత్వాలతో చర్చించి, గ్రామ సభ నిర్వహిస్తారని అన్నారు. ఇందులో స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ పాత్ర ఉందని, చీకటిలో డ్రోన్‌లు ఎగుర వేస్తున్నారని తప్పుడు ప్రకటనలు చేసి స్థానికులకు రెచ్చగొట్టే పరిణామాలు చేస్తే తగిన మూల్యం తప్పదని అన్నారు. ప్రభుత్వ భూములు గుర్తించటం కోసమే పట్టపగలే డ్రోన్ ఎగర వేశారని శివ్వాల సూర్యనారాయణ అన్నారు. మొదట మండల టీడీపీ అధ్యక్షులు అంబళ్ల రాంబాబు మాట్లాడుతూ స్థానిక పరిస్థితులకు అవసరమైన, అభివృద్ధికి ఉపయోగకరమైన పరిశ్రమలు అవసరమని అన్నారు. ఎటువంటి పరిశ్రమలు రావాలన్న ముందుగా మౌళిక వసతులు, విద్యుత్ సౌకర్యం అవసరమనే విషయాన్ని గుర్తెరిగి మాట్లాడాలని, ప్రజలకు తప్పు త్రోవ పట్టించే వాదనలు తగవని అన్నారు. ఈ కొత్త టెక్నాలజీ థర్మల్ ప్లాంట్ పర్యావరణ కలుషితం లేని ప్లాంట్ అని ఇలాంటి థర్మల్ పరిశ్రమలు ప్రపంచంలో నగరి మధ్యలో నిర్మించి ఉన్నాయని, అభివృద్ధి, ఉద్యోగత, వ్యాపారం పారిశ్రామికరణ వలనే సాధ్యమని అన్నారు. టిడిపి నాయకులు కూన గణపతి మాట్లాడుతూ స్వతంత్రం వచ్చాక మన శ్రీకాకుళం జిల్లాను 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న సామెతకు సరిపడా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఎన్ని ప్రభుత్వాలు మారాయి కానీ ఇలాంటి పెద్ద పరిశ్రమల రూపకల్పనకు కూటమి ప్రభుత్వం చేకూరుస్తుంటే దాని క్రెడిట్ ఈ ప్రభుత్వానికి చెందుతుందన్న దృక్పథంతో, మరో కోణంలో ఆ క్రెడిట్ దక్కలేదని అసూయ భావంతో ప్రతిపక్షం. ఈ నవయుగంలో యువతకు ఉద్యోగం, వ్యాపారం, మౌళిక వనరుల అభివృద్ధికి ఇలాంటి పెద్ద పరిశ్రమల స్థాపన వలనే జరుగుతుందని అన్నారు. ఏఎంసీ డైరెక్టర్ ప్రతినిధి ఎండ రామారావు మాట్లాడుతూ షుగర్‌ఫ్యాక్టరీ తెరిపించాలని పలువురు వాఖ్యానిస్తున్నారని, షుగర్ ఫ్యాక్టరీలకు తయారీ వ్యయం ఎక్కువ, ఉత్పత్తి తక్కువ కావడంతో ముడి సరుకులు సక్రమంగా లభించక పరిశ్రమలు మూతపడుతున్నాయని, ఏ పరిశ్రమకైనా ముందుగా కావలసినది విద్యుత్ సౌకర్యం. అందులకు పవర్ ప్లాంట్ ద్వారా పారిశ్రామికకరణకు దోహద పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇల్లాకుల ప్రభాకర్, పల్లి సురేష్, కోర్ను సూర్యనారాయణ, కోమానాపల్లి రవి కుమార్, కందుల వెంకటరమణ, గుర్రాల చిన్నబాబు, బాన్న గురువులు, గుర్రాల నాగరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## నడగాంలో రామాయణం ప్రవచనం



**జలుమూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**

కార్తీకం అన్ని మాసాల్లోకి పవిత్రమైన మాసంగా భావించబడుతుంది. 'న కార్తీక సమో మాసః' అని అత్రి మహాముని వచనము. కార్తీక మాసమునకు సమానమైన మాసము లేదని అర్థం. కార్తీక మాసములో చేయదగిన పుణ్య కార్యక్రమాలలో నదీ స్నానం ఉపవాసం, పురాణ పఠణం, శ్రవణం, దీపారాధన, దీప దానం, తులసి మాల ధారణం, సాలగ్రామ పూజ, దైవ పూజ, వనభోజనం వీటిలో విశేష పుణ్య ఫలాలను ఇచ్చేది కార్తీక స్నానం అని తెలిపారు. ఇంత ప్రతిష్ట కలిగినటువంటి ఈ మాసమున నడగాము గ్రామంలో 'రామాయణం ప్రవచనం' ఇప్పిలి రామకృష్ణ శర్మ నగిరి కటకం వాస్తవ్యులు అద్భుతంగా చెప్పుదురు. కోదండ సీతారామ కళ్యాణం ఈ నెల 26 నుంచి 28వ తేదీ మంగళవారం సాయంత్రం వరకు, ఈ రోజులలో సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు ప్రవచనాన్ని విన్నవిస్తారు. ఈ కార్యక్రమానికి యావన్మంది భక్తులు విచ్చేస్తారని కమిటీ సభ్యులు కోరారు.

## 108 దంపతులచే నాగ బంధ ప్రతిష్ట



**కోటబొమ్మాళి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**

మండలం చిన్నహరిశ్చంద్రపురం గ్రామంలో గల శ్రీపంచధామ క్షేత్రంలో శనివారం నాగుల చవితి సందర్భంగా 108 దంపతులచే నాగ బంధ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంతాన సాఫల్యం, లోక కళ్యాణం నిమిత్తం సంతానలేమితో భాధపడుతున్న దంపతులచే గ్రహదోష నివారణ కోసం 100 నాగబంధాలు 108 దంపతులచే ప్రతిష్టించటం జరిగిందని ఆలయ ధర్మకర్త ఉప్పాడ కనకరాజు తెలిపారు.

## శ్రీముఖలింగేశ్వర స్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తులు



**జలుమూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**

దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వర స్వామిని శనివారం హైకోర్టు న్యాయమూర్తులు సుబ్బారెడ్డి శెట్టి, గేదెల తుహిన్ కుమార్ దర్శించుకున్నారు. వారి పేరున గోత్రనామాలు చదివి పసుపు,కుంకుమ, పూలతో పూజలు చేశారు. ఆలయ ప్రతిష్టతను పురోహితులు వివరించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట, పాతపట్నం మెజిస్ట్రేట్‌లు పాల్గొనగా, స్థానిక ఎస్సై అశోక్ బాబు, పోలీస్ సిబ్బంది, తదితర అధికారులు, పురోహితులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగులు చవితి పండుగ



**కంచిలి, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

హిందువుల్లో ముఖ్యమైన పండగల్లో నాగుల చవితి ఒకటి. శనివారం నాగుల చవితి పండగ సందర్భంగా ప్రజలు పాము పట్ట వద్ద నాగదేవతలను పూజించి పూట్టల్లో గుడ్లు పాలు పోసి పూజలు చేశారు.

## విద్యార్థులకు పోటీలు



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. హెడ్‌కానిస్టేబుల్ వల్లభరావు, గిరిబాబు పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ నవ్యశ్రీ పోటీలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, రజనీకుమారి, కరుణాకరరావు, ప్రసాదరావు, సునీత, లత, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

## కవిటిలో కోటి సంతకాల సేకరణకు ప్రజల మద్దతు



**కవిటి, అక్టోబర్ 25 (ప్రభాతవార్త)**

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమానికి కవిటి ప్రజలు విస్తృత మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌చార్జ్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పించి సంతకాలు సేకరించారు. తరువాత పార్టీ గ్రామ, అనుబంధ కమిటీల నియామకంపై నాయకులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కడియాల ప్రకాష్, పూడి నీలాచలం, కర్రి గోపయ్య, యలమంచి నీలయ్య, జల్లు యుగంధర్, పూడి అబ్బాయి తదితర నాయకులు పాల్గొన్నారు.

## బాలల లైంగిక వేధింపుల రక్షణ చట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సు



**కొత్తూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**

జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో శనివారం బాలల లైంగిక వేధింపుల రక్షణ చట్టంపై మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు మరియు జూనియర్ సివిల్ జడ్జి కందికట్ల రాణి ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల లైంగిక వేధింపుల చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహనతో పాటు ప్రచారం తప్పనిసరని అన్నారు. 18 సంవత్సరాల లోపు బాల బాలికలపై నేరాలు జరిపితే శిక్షార్హులౌతారని ఆమె ఈ సందర్భంగా హెచ్చరించారు. బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి పూర్తిస్థాయి అవగాహనతో పాటు పలు సూచనలు,జాగ్రత్తలను ఆమె తెలియజేసారు. అనంతరం కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చింతాడ ప్రసాద్ మాట్లాడుతూ బాలలపై అఘాత్యాలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని, అలాగే జీవితకాల శిక్ష అనుభవించాల్సి ఉంటుందని హాజరైన సభ్యులకు ఆయన అవగాహన కల్పించారు. వీటితో పాటు బాల్యవివాహాలు చేయకూడదని, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ తదితర అంశాలపై తెలియజేశారు. ఈయనతో పాటు కొత్తూరు ఇంచార్జ్ తహశీల్దార్ జోగారావు మాట్లాడుతూ చట్టాలు కఠినంగా ఉంటాయని మన నడవడికలో మంచి ప్రవర్తనను కలిగి ఉండాలని చట్టవ్యతిరేక పనులకు పాల్పడిన యెడల శిక్షార్హుల అవుతారని తెలియజేశారు. న్యాయవాదులు మాట్లాడుతూ సెల్‌ఫోన్ ఉపయోగాలు మరియు అనర్థాలు, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ లైసెన్సులు పొంది ఉండాలని, అప్పుడే వాహనాలు నడుపుటకు మీరు అర్హులని తెలియజేసారు. దీంతోపాటు ట్రాఫిక్ సిగ్నల్స్, నియమ నిబంధనలపై అందరికీ అవగాహన అవసరమని సూచించారు. మనోవర్తి కేసులు గృహ వ్యవస్థ కేసులు గురించి, ప్రామిసరీ నోటు కేసుల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు బార్ ప్రెసిడెంట్ ఎం.అప్పారావు, న్యాయవాదులు గేదెల ఫల్గుణరావు, ధర్మారావు, రాడ రాజు, సుధాకర్, ఉమామహేశ్వరరావు, హరిబాబు, ప్రసాద్, కొత్తూరు సీఐ చింతాడ ప్రసాద్, ఇన్‌చార్జ్ తహసిల్దార్ వై.జోగారావు, ఇంచార్జ్ ఎంపీడీవో బి.సుదర్శన, తహశీల్దార్ కార్యాలయ సిబ్బందితో పాటు గ్రామ సచివాలయం కార్యదర్శులు వీఆర్వో, పంచాయతీ కార్యదర్శులు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో ఘనంగా నాగులచవితి

**సంతబొమ్మాళి, అక్టోబర్ 25 ప్రభాతవార్త**



నాగులచవితి పర్వదినం సందర్భంగా సంతబొమ్మాళి మండలంలోని ప్రజలు శనివారం భక్తి శ్రద్ధలతో పుట్టకు పూజలు చేశారు. మండల కేంద్రంతో పాటు ప్రతి పల్లె గ్రామాలలో నాగుల చవితి ఘనంగా నిర్వహించారు. కార్తీక శుద్ధ చతుర్థి పర్వదినం రోజున నాగుల చవితి వేడుకలు జరుపుతారు. ఈ పర్వదినాన నాగేంద్రుడికి ఇష్టమైన పాలు, గుడ్డు, చలివిడి ముద్దలను పుట్టలో వేసి నైవేద్యం సమర్పించారు. కేసునాయుడుపేటలో జడ్పీటీసీ పాల వసంతరెడ్డి కుటుంబ సభ్యులు, ఉమిలాడలో ఎంపీపీ మేరుగు రాజేశ్వరి కుటుంబ సభ్యులు నాగదేవతకు పూజలు చేశారు. నాగేంద్రునికి పాలు పోస్తే సర్వదోషాలు పోతాయని తాతల కాలం నుండి వస్తున్న ఆచారం. ప్రతి పల్లెలో పొద్దున్న సరికే ఇంటిల్లిపాది సందడిగా పుట్టల వద్దకు వెళ్లడంతో ఎక్కడ చూసిన పండగ వాతావరణంతో కిటకిటలాడింది. కుటుంబాలు సమేతంగా పుట్టల వద్దకు వెళ్లి మా కుటుంబాలను కాపాడాలంటూ జనాలు నాగేంద్రునికి వేడుకున్నారు. పుట్టల వద్ద ప్రసాదాలు ఒకరికి ఒకరు పంచుకుంటూ ఆనందంగా గడిపారు. చిన్నారులు యువకులు బాణాసంచా కాల్చి సందడి చేశారు.